ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Srikakulam Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
19-12-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 318 పేజీలు: 16 వెల: 6.50

# 'రిజిస్ట్రేషన్'లో కొత్త మార్పులు

**భూ కబ్జా ఫిర్యాదులపై వెంటనే నిర్ణయాలు తీసుకోవాలి**

**22ఎ భూములపై సర్వే జరపండి**

**చెరువులన్నీ నీటితో నిండడం సంతోషకరం**

**రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు**



గురువారం సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టరుల సమావేశంలో సిఎం చంద్రబాబు, సిఎస్ విజయానంద్

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రెవెన్యూ రికార్డులన్నీ ట్యాంపరింగ్ వీల్లేకుండా డిజిటలైజ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ల విధానం, నీటి భద్రత వంటి విషయాలు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. 10 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి తమను పంపించేశారని, అదనంగా రూపాయి కూడా తీసుకోలేదని తనకు ఫోన్ వచ్చిందని సిఎం చెప్పారు. అలాగే తిరుపతికి వెళ్తున్న మార్గంలో చెరువులన్నీ నీటితో నిండిపోయాయని, తమకు చాలా సంతోషంగా ఉందని, ఎనర్జీ లెవల్స్ కూడా పెరిగాయని తనకు చెప్పారని సిఎం గుర్తు చేశారు. ఇలాంటి ఫీడ్ బ్యాక్ వస్తున్నప్పుడే మరింత ఉత్సాహంగా పని చేయగలమని సిఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. సిఎం చంద్రబాబు అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సదస్సు కొనసాగుతోంది. ఈ సందర్భంగా వివిధ అంశాలపై తనకు వచ్చిన ఫీడ్ బ్యాక్‌ను కలెక్టర్ల కాన్ఫరెన్సులో పంచుకున్నారు. నెల్లూరుజిల్లా కలెక్టర్ ఇంటివెనుక అతి పెద్ద వాటర్ బాడీ ఉందని ఆయనకు >>2

**సిఎం చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు** 2లో


గురువారం మస్కట్‌లో ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

## భారత్, ఒమన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

**వ్యూహాత్మక సహకారంపైనా అంగీకారం**

**ప్రధాని మోడీ సమక్షంలో ఎంఒయు**

**మోడీకి అత్యున్నత ఒమన్ పురస్కారం**

**మస్కట్, డిసెంబరు 18:** గల్ఫ్ దేశాలతో ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి ఒమన్‌తో భారత్ సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం చేసుకుంది. ఈ క్రమంలో భారత్-ఒమన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. భారత్, ఒమన్ ప్రతినిధులు గురువారం మస్కట్‌లో ప్రధాని మోడీ సమక్షంలో ఈ డీల్‌పై సంతకాలు చేశారు. వ్యూహాత్మక సహకారానికి సంబంధించిన సంయుక్త >>2

## ఢిల్లీలో సిఎం చంద్రబాబు

**నేడు ఆరుగురు కేంద్ర మంత్రులతో భేటీ**

**విజయవాడ, డిసెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు కేంద్ర సాయంపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు సిఎం చంద్రబాబు గురువారం సాయంత్రం ఢిల్లీ వెళ్లారు. శుక్రవారం వరుసగా ఆరుగురు కేంద్ర మంత్రులతో సిఎం సమావేశం కానున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర జల్ శక్తి మంత్రి సిఆర్ పాటిల్, పెట్రోలియం సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, కేంద్ర నౌకాయాన, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో భేటీ అవుతారు. తిరిగి శుక్రవారం రాత్రి అమరావతి చేరుకుంటారు.


గురువారం కోటిసంతకాల ప్రతులను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు అందజేస్తున్న మాజీ సిఎం జగన్, బొత్స

## పిపిపికి వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రతులు

**గవర్నర్ నజీర్‌కు సమర్పించిన మాజీ సిఎం జగన్** 2లో

## స్కూళ్లకు స్మార్ట్ కిచెన్ల ద్వారా ఆహారం

**కలెక్టర్ల సమావేశంలో మంత్రి లోకేష్**



**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా అన్నిస్కూళ్లకు స్మార్ట్ కిచెన్ల ద్వారా ఆహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. సచివాలయంలో జరుగుతున్న జిల్లా కలెక్టర్లుల సమావేశంలో నారా లోకేష్ మాట్లాడుతూ స్మార్ట్ కిచెన్ల నిర్మాణం కోసం భూములను పరిశీలించాలన్నారు. కడపలోని స్మార్ట్ కిచెన్ విధానాన్ని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు చూపించామన్నారు. ఆయనకు ఈ విధానం నచ్చిందని అన్నారు. లోకేష్ ఆదేశాల మేరకు కడప జిల్లాలో చేపట్టిన స్మార్ట్ కిచెన్ ఫర్ ఆల్ ద స్కూల్స్ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ వివరించారు. స్మార్ట్ కిచెన్ స్మార్ట్ హెల్త్ స్మార్ట్ చిల్డ్రన్ అన్నట్టుగా ఈ విధానాన్ని తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు కడప స్మార్ట్ కిచెన్లను సందర్శించాలని కోరారు. స్మార్ట్ కిచెన్ కు సర్టిఫికేషన్ కూడా తీసుకోవటం అభినందనీయమని టీటీడీ తరహాలోనే తనిఖీ వ్యవస్థ ఉండాలని తెలిపారు. రైతు బజార్లలోనూ నాచురల్ ఫార్మింగ్ ఉత్పత్తులురావాలని, సర్టిఫికేషన్‌తోపాటు డోర్ డెలివరీ వచ్చేలా ఉండాలన్నారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా అంగన్‌వాడీలు, సంక్షేమహాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలకూ ఆహారం అందిం >>2



19-12pg2exHMNWJQE.qxd:19-12pg2exHMNWJQE.qxd 1/1/02 6:45 AM Page 1





బిజెపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్ నబీన్ గురువారం ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న దృశ్యం

# స్మార్ట్ కిచెన్ల ద్వారా ఆహారం

>> చాలని సూచించారు. కడపలోని అన్ని స్కూళ్లలో చిన్నారులకు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పూర్తిస్థాయిలో ఈ బెస్ట్ ప్రాక్టీసెస్ మరింతగా విస్తరిస్తే ప్రజలకు ఉపయోగం కలుగుతుందని సీఎం అన్నారు. రిజిస్ట్రేషన్ శాఖలోనూ వినూత్న మార్పు వచ్చిందని 22ఏ భూముల విషయంలో ఏలూరు, బాపట్ల తదితర ప్రాంతాల్లో చేసిన మెరుగైన ఇతర ప్రాంతాల్లోనూ చేయాలని ఆదేశించారు. రెవెన్యూ రికార్డుల డిజిటైజేషన్‌లో ఎఐ వినియోగం ప్రాజెక్టుపై అనంతపురం కలెక్టర్ ఆనంద్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రెవెన్యూ ఆఫీస్ టూల్ తయారు చేసి యూజర్లకు అనువుగా మార్చామని వివరించారు. అనంత జిల్లాలో గ్రామస్థాయిలో రెవెన్యూ రికార్డుల లైబ్రరీ సిద్ధంగా ఉందని వెల్లడించారు. వివిధ అంశాలపై తనకు వచ్చిన ఫీడ్ బ్యాక్‌ను సీఎం కలెక్టర్ల కాన్ఫరెన్సులో పంచుకున్నారు. రిజిస్ట్రేషన్ల విధానం, నీటి భద్రత వంటి విషయాలు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు. 10 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి తమను పంపించేశారని అదనంగా రూపాయి కూడా తీసుకోలేదని తనకు ఫోన్ వచ్చిందని సీఎం చెప్పారు. తిరుపతికి వెళ్తున్న మార్గంలో చెరువులన్నీ నీటి నిండిపోయాయని, తమకు చాలా సంతోషంగా ఉందని, ఎన్టర్ లెవల్స్ కూడా పెరిగాయన్నారు. మానవ వనరుల సద్వినియోగం చేసుకుంటూ చాంపియన్ ఫార్మర్ అనే వినూత్న ప్రయోగం బాగుందని ప్రశంసించారు. అమరావతిలోనే ఉండటాని హిమానున్న కోరానని కానీ ఒక జిల్లాలో ఇంపాక్ట్ కలిగిస్తాని కలెక్టరు చెప్పే చక్కగా పని చేస్తున్నారన్నారు. రైతు సేవా కేంద్రం, స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ల ద్వారా రైతులకు ప్రయోజనం కల్పించే ఇలాంటి విధానాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు అవగాహన కల్పించాలని సూచించారు. చాంపియన్ ఫార్మర్ ద్వారా సాయపడే సంఘాలను ఏర్పాటు చేయడమో లేదా ఎంఎస్ఎంఈలను తీర్చిదిద్దడమో చేయాలన్నారు. సీజనల్ పంటలతో పాటు హార్టికల్చర్ పంటలకు ఈ విధానాలను విస్తరించాలని రైతులకు వ్యయం తగ్గాలని అత్యధిక ఆదాయం అందాలని సీఎం అన్నారు. ఇక స్వర్ణాంధ్ర2047 10 సూత్రాలపైనా కలెక్టర్ల సదస్సులో చర్చ జరిగింది. జీరో పావర్టీ, పాపులేషన్ మేనేజ్‌మెంట్, నైపుణ్యంఉపాధి కల్పన, నీటి భద్రత, అగ్రిటెక్, లాజిస్టిక్స్, ఇంధన నిర్వహణ, ప్రొడెక్టు పర్ఫెక్షన్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పీ4 ద్వారా జీరో పావర్టీ లక్ష్యాన్ని సాధించటంతో పాటు ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా ఫ్యామిలీ కార్డు జారీ, ప్రజారోగ్యం తదితర అంశాలపై ప్రజెంటేషన్‌లు ఇచ్చారు.





విబి జి రామ్‌జి బిల్లుకు వ్యతిరేకంగా గురువారం పార్లమెంటు వద్ద ప్రదర్శన జరిపిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఎంపి సోనియాగాంధీ తదితరులు

# కొత్త మార్పులు

>> మరింత ఎనర్జీ లెవల్స్ ఉంటాయని ఐఏఎస్ స్పెషల్ సిఎస్ సాయి ప్రసాద్ నవ్వుతూ వ్యాఖ్యానించారు. రెవెన్యూ సహా వివిధ అంశాల్లో తనకే తెలియని మరిన్ని బెస్ట్ ప్రాక్టీసెస్‌ను కొందరు కలెక్టర్లు అమలు చేయడం చాలా సంతోషంగా ఉందని సాయి ప్రసాద్ అన్నారు. సీనియర్ల దరూ ఇదే విధంగా రియలైజైతే ఇబ్బందే ఉండదని సిఎం చంద్రబాబు నవ్వుతూ కామెంట్ చేశారు.

**22 ఎ భూముల వివాదాల పరిష్కారానికి హై ప్రయార్టీ ఇవ్వాలని సిఎం సూచన..**

వచ్చే కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశంలో 22ఎ భూముల వివాదాల పరిష్కారంపైనే మొదటి అజెండాగా చేపడతామని సిఎం చంద్రబాబు అన్నారు. విశాఖపట్నంలో కొన్ని భూ వివాదాల్లో కొందరి రాజకీయ నాయకుల ప్రమేయం ఉంటోందనే అంశంపై తనకు ఫిర్యాదులు అందాయని సిఎం దృష్టికి తెచ్చిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్. ఈ సంద ర్భంగా భూవివాదాల్లో పొలిటికల్ నేతలజోక్యాన్ని ఎంత మాత్రమూ సహించొద్దని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు సిఎం చంద్రబాబు ఆదేశించారు. భూవివాదాల్లో రాజకీయ నేతలు జోక్యం చేసుకున్నారనే ఫిర్యాదులు రాకూడదని సిఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పిజిఆర్ఎస్ గ్రీవెన్సులు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో రెవెన్యూ క్లీనిక్స్ పెట్టారు. అన్ని రిజిస్ట్రేషన్ అండ్ ఆస్తి పత్రాలు డిజిటలైజేషన్ ప్రక్రియ జరుగుతోంది. లింక్ డాక్యుమెంట్సు డేటా వేర్ హౌసింగ్‌లో పెడుతున్నాం. ఉమ్మడి ఎపిలో రెవెన్యూ రికార్డులు నిర్వహణ అత్యుత్తమంగా నిర్వహించాం, 2019-24లో భూ రికార్డులు అస్తవ్యస్తం చేశారన్నారు. తమకు దక్కాల్సిన భూములు దక్కకుంటే... వాటిని లిటిగేషనులో పెట్టేందుకు భూములన్నీ 22ఎలో పెట్టి వివాదంలోకి నెట్టారన్నారు. గత పాలనలో అస్తవ్యస్త పరిస్థితుల వల్ల ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల అన్నీ భూ వివాదాలకు సంబంధించే వస్తున్నాయి...భూ సమస్యలను వందశాతం పరిష్కరించి ప్రజలకు సమగ్ర డాక్యుమెంట్లు ఇవ్వాల్సిన బాధ్యత కలెక్టర్లదే అన్నారు. కొందరు ప్రొఫెషనల్స్ కావాలనే ఈ భూవివాదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు...అవసరమైతే పీడీయాక్టు పెట్టి కఠినంగా వ్యవహరించం డన్నారు. 22ఏ భూముల విషయంలో సర్వే చేసి సెటిల్ చేయండి. జాయింట్ ఎల్పీఎం భూముల విషయంలో నిర్దేశిత గడువులోకా పూర్తి చేయాలన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా భూవివాదాలులేని పరిస్థితి ఉండాలన్నారు. ప్రస్తుతం పెండింగులో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు జారీచేద్దాం ప్రింటింగ్ చేసిన చోటు నుంచే పట్టాదారు పాస్‌పుస్తకం నేరుగా రైతుకు వెళ్లేలా చర్యలు తీసుకుందామన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న డాక్యుమెంట్లు కూడా నేరుగా యజమానులకు చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

హౌసింగ్‌లో పొజిషన్ సర్టిఫికెట్లను కూడా త్వరితగతిన క్లియర్ చేసేయాలన్నారు. 20-30 ఏళ్లుగా నివసిస్తున్న ఇళ్లకు పొజిషన్ సర్టిఫికేషన్ జారీ చేయాలన్నారు. విశాఖ, అనకాపల్లి సహా ఐదారు జిల్లాల్లో భూ కబ్జాలు లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్‌లో ఎఐ వాడకంపై అనంతపురం కలెక్టర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రెవెన్యూ ఆఫీసను టూల్ యూజర్లకు అనువుగా మార్చామని తెలిపారు. గ్రామస్థాయిలో రికార్డుల లైబ్రరీ సిద్ధంగా ఉందన్నారు. భూ రికార్డులను స్టోరేజీ లలో ఉంచటం ద్వారా అక్రమాలు అరికట్టవచ్చని తెలిపారు.

# రాష్ట్రంలో నేరాలు తగ్గుముఖం

**● 5.5 శాతం తగ్గిన క్రైమ్ రేటు ● 16 జిల్లాల్లో గణనీయంగా తగ్గిన నేరాలు ● ఎస్సీ, ఎస్టీలపై నేరాల్లో 25 శాతం తగ్గుముఖం ● మహిళలపై నేరాలూ గణనీయంగా తగ్గుదల ● డిజిపి హరీష్ గుప్త వెల్లడి**

**విజయవాడ, డిసెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నేరాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని రాష్ట్ర డిజిపి హరీష్ గుప్త చెప్పారు. కలెక్టర్ల సమావేశంలో శాంతిభద్రతల అంశంపై ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది నేరాలు 5.5 శాతం తగ్గుదల నమోదైందన్నారు. 2023 డిసెంబరు నుంచి నవంబరు 2024 వరకు 110111 నేరాలు నమోదైతే, డిసెంబరు 2024 నుంచి నవంబరు 2025 మధ్య కాలంలో 104095 నేరాలు నమోదయ్యాయని తెలిపారు. ప్రధానంగా 26 జిల్లాల్లో నేరాల చాలా తక్కువగా నమోదయ్యాయని చెప్పారు. ఇందులో గొడవలు, అల్లర్లు వంటి సంఘటనలు గణనీయంగా తగ్గాయన్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది 52.4 శాతం తగ్గుదల నమోదైందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలపైన నేరాలు తగ్గాయని చెప్పారు. గత ఏడాదితో పోల్చితే ఈ నేరాలు 22.35 శాతం తగ్గాయని చెప్పారు. మహిళల భద్రత కూడా పెరిగిందని చెప్పారు. క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్‌లో 4శాతం తగ్గుదల నమోదైందని చెప్పారు. అదృశ్యమైన మహిళల ఆచూకీ కనుగోనడంలో కూడా పోలీసు శాఖ విశేష కృషి చేసి ఫలితాలు రాబడుతోందన్నారు. నాలుగు నెలల కాలంలో మొత్తం 2,483 మంది అదృశ్యమైన మహిళల ఆచూకీ కనుగొన్నామని, అందులో 1177 మంది యువతులున్నారని తెలిపారు. నేరాలలో 56 శాతం మేర డిటెక్షన్ రేటు ఉందని, 55 శాతం మేర రికవరీ రేటు సాధించామన్నారు. ఎన్టీఆర్, పశ్చిమ గోదావరి జిల్లాలు సహా ఐదు జిల్లాల్లో సీసీటీవీ కెమెరాల అనుసంధానం పటిష్ట పర్యవేక్షణ, టెక్నాలజీ వినియోగంతో నేరాలు క్రమంగా తగ్గుముఖం పట్టాయన్నారు. విజయవాడ నగరంలో నిఘా కోసం 10వేల సీసీ కెమెరాలతో డ్యాష్ బోర్డు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# పిపిపికి వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రతులు

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన కోటి సంతకాల ప్రతులను గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌కు మాజీ సిఎం జగన్ గురువారం సాయంత్రం అందజేసారు. పిపిపి విధానంలో వైద్యకళాశాలలను ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ఆలోచనను వైఎస్సార్సీపీ వ్యతిరేకిస్తుంది. ఈ క్రమంలో ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా కోటి సంతకాలను వైఎస్సార్సీపీ సేకరించింది. ఈ సంతకాల పత్రులను గవర్నర్‌కు అందజేస్తామని మాజీ సిఎం జగన్ ప్రకటించారు. ఈ క్రమంలో ఆయన, తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. కేవలం రెండు నెలల్లో కోటి నాలుగు లక్షలకు పైగా సంతకాలు సేకరించడం చారిత్రాత్మకమని, ఇది ప్రజా ఉద్యమంగా మారిందని పార్టీ శ్రేణులను అభినందించారు. అనంతరం సంతకాల ప్రతులతో కూడిన వాహనాలను జెండా ఊపి లోక్‌భవన్‌కు పంపారు. సుమారు 40 మంది పార్టీ నాయకులతో కలిసి గవర్నర్‌ను కలిసిన జగన్, ప్రజల వ్యతిరేకతను ఆయనకు వివరించారు. ఈ ఉద్యమం ప్రజల నుంచి పుట్టిందని, పేదల హక్కులను కాపాడే వరకు కొనసాగుతుందని వైఎస్సార్సీపీ నేతలు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్ అని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల పబ్లిక్‌ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సేకరించిన కోటి సంతకాల ప్రతులను నేడు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించామని జగన్‌వెల్లడించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్, చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తూ, రైతులను మోసం చేస్తూ, ఇప్పుడు పేదల వైద్య విద్యను కూడా దూరం చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఒక్కో కాలేజీకి ఏటా రూ.120 కోట్ల జీతాలను ప్రభుత్వమే చెల్లిస్తూ, దాని నిర్వహణను ప్రైవేటుకు అప్పగించడం భారీ కుంభకోణమని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. ఈ ప్రైవేటీకరణ వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్‌ను కలిసిన వారిలో శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ ఉన్నారు.

## ఎన్నికల్లో పోటీ చేయడం కంటే.. కుటుంబ సభ్యులతో పోటీ కష్టంగా ఉంది - మంత్రి నారా లోకేష్

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** మంత్రి నారా లోకేష్ ఇవాళ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో ఆసక్తికర ట్వీట్ చేశారు. తన కుటుంబ సభ్యులకు అవార్డులు రావడంపై లోకేష్ ఎక్స్‌లో స్పందించారు. ఎన్నికల్లో పోటీ చేయడంకంటే.. కుటుంబ సభ్యులతో పోటీ కష్టంగా ఉందని లోకేష్ సరదా వ్యాఖ్యలు చేశారు. నాన్న బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును గెలుచుకున్నారు. అమ్మ గోల్డెన్‌పీకాక్ అవార్డును ఇంటికి తీసుకువస్తుంది. భారతదేశంలోని వ్యాపార రంగంలో అత్యంత శక్తివంతమైన మహిళలలో భార్య కూడా ఉంది. ఈ కుటుంబంతో పోటీ పడటం.. ఎన్నికలు ఎదుర్కోవడంకన్నా కష్టమని నాకు అర్థమైంది అని నారా లోకేష్ వ్యాఖ్యానించారు.

# పప్పుదినుసుల కొనుగోలుకు ఓకే

## గిట్టుబాటు ధర కల్పిస్తాం: కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

**విజయవాడ, డిసెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర రైతులకు మేలు చేసే కీలక నిర్ణయంగా పప్పుదినుసుల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని పప్పు రైతులకు గిట్టుబాటు ధర లభించనుండగా, వారి ఆదాయం పెరిగే అవకాశాలు మెరుగుపడ్డాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిరంతర కృషి, కేంద్ర ప్రభుత్వంతో చేసిన సమన్వయ ప్రయత్నాల ఫలితంగా ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి పప్పుదినుసుల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంత్రి అచ్చెన్నాయుడుకి రాసిన లేఖ ద్వారా స్పష్టం చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు కేంద్రానికి పంపిన లేఖ ఆధారంగా, ప్రైస్ సపోర్ట్ స్కీమ్ (పిఎస్ఎస్) కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీస మద్దతు ధర (ఎంఎస్పి) వద్ద 1,16,690 మెట్రిక్ టన్నుల కందులు (తూర్పు), 903 మెట్రిక్ టన్నుల పెసలు (మూంగ్), 28,440 మెట్రిక్ టన్నుల మినుములు (ఉరద్) కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి శివరాజ్ లేఖలోపేర్కొన్నారు. ఈనిర్ణయం పూర్తిగా రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చేసిన నిరంతర ప్రయత్నాల వల్లే సాధ్యమైందని కేంద్ర మంత్రి ప్రశంసించారు. దీని ద్వారా రాష్ట్రంలోని కందులు, పెసలు, మినుములు పండించే రైతులకు గిట్టుబాటు ధర లభించడంతో పాటు, తక్కువ ధరలకు పంటలను విక్రయించాల్సిన పరిస్థితినుంచి వారు తప్పించుకోగలుగుతారని పేర్కొన్నారు. రైతులకు కనీస మద్దతుధర భరోసా కల్పించేందుకు, అవసరమైనప్పుడు మార్కెట్‌లో జోక్యం చేసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ నిర్ణయం వల్ల ఖరీఫ్ 2025-26 సీజన్‌లో ఆంధ్రప్రదేశ్ రైతులకు గణనీయమైన మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**రైతుల ఆదాయం పెరిగే అవకాశాలు మెరుగుపడ్డాయి: మంత్రి అచ్చెన్నాయుడు**

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో పప్పు రైతులకు గిట్టుబాటు ధర లభించనుండగా, వారి ఆదాయం పెరిగే అవకాశాలు మెరుగుపడ్డాయని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో పప్పుదినుసుల కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన చేపట్టి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి అచ్చెన్న పేర్కొన్నారు

# సిఎం చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు

## అభినందనలు తెలిపిన మంత్రులు, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లు

**విజయవాడ, డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు నాయుడుకు 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు లభించింది. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార అనుకూల విధానాల అమలు, పారిశ్రామిక సంస్కరణలు, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నందుకు గానూ ఈ అవార్డును అందిస్తున్నట్లు ఎకనామిక్ టైమ్స్ పత్రిక వెల్లడించింది. మార్చిలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఈ అవార్డును చంద్రబాబుకు ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డును దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఆర్థిక నిపుణులు, న్యాయవేత్తలతో కూడిన అత్యున్నత స్థాయి జ్యూరీ ఎంపిక చేసింది. ఈసారి జ్యూరీలో భారతీ గ్రూప్ చైర్మన్ సునీల్ భారతీ మిట్టల్, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్, కోటక్ మహీంద్రా బ్యాంక్ వ్యవస్థాపకులు ఉదయ్ కోటక్, నారాయణ హెల్త్ వ్యవస్థాపకులు డాక్టర్ దేవిశెట్టి, సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, టాటా ట్రస్ట్స్ చైర్మన్ నోయెల్ టాటా వంటి ప్రముఖులు సభ్యులుగా ఉన్నారు. జ్యూరీకి డెలాయిట్ సంస్థ సలహాదారుగా వ్యవహరిస్తోంది.

ఈ అవార్డును 2024లో కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, 2023లో ఎస్. జైశంకర్, 2021లో నిర్మలా సీతారామన్, 2019లో మహారాష్ట్ర మాజీ సిఎం దేవేంద్ర ఫడణవీస్, 2017లో కేంద్ర మాజీ మంత్రి అరుణ్ జైట్లీ, 2015లో పీయూష్ గోయల్ వంటి వారు అందుకున్నారు. ప్రతిష్టాత్మక అవార్డు అందుకోవడంపై ప్రముఖులు, మంత్రి వర్గ సహచరులు ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబును ఎకనామిక్ టైమ్స్ సంస్థ 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు వరించడం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని మంత్రి లోకేష్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, తమ కుటుంబానికి ఇది ఎంతో ప్రతిష్టాత్మకమని ఆయన అన్నారు. దేశంలో సంస్కరణల ప్రయాణాన్ని స్పష్టత, ధైర్యం, స్థిరత్వంతో ముందుకు తీసుకెళ్లిన అరుదైన నాయకుల్లో చంద్రబాబు ఒకరని జ్యూరీ ప్రశంసించిందని తెలిపారు.

**ఇటువంటి అవార్డు ఎప్పుడు తీసుకోలేదు**

ఈతరహా అవార్డులు ఎప్పుడూ తానుతీసుకోలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. విదేశీ యూనివర్సిటీలు డాక్టరేట్ ఇస్తామన్నా సున్నితంగా తిరస్కరించానని గుర్తు చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలో గతంలో గుజరాత్ మొదటిస్థానంలో నిలిచిందని, ఆ తర్వాత ప్రతీ ఏడాదీ ఏపీనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఎన్నిసార్లు నిబంధనలు మార్చినా మనమే నెంబర్ వన్‌గా ఉన్నామని తెలిపారు. మనం ఇప్పుడు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని వెల్లడించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పూర్తి సహకారం అందిస్తున్నారని, ఇక కేంద్రం ఇస్తున్న సహకారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మరువకూడదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించగలుగుతారా? అని చాలా మంది అనుమానాలు వ్యక్తం చేశారని, రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని చెప్పి చేసి చూపిస్తున్నామన్నారు.

**సిఎంకు పలువురి అభినందనలు**

ఏ విజనరీ లీడర్ చంద్రబాబు ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక కావడం తెలుగు వారందరికీ గర్వకారణమని మంత్రులు గొట్టిపాటి రవి, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, అనిత, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, వాసంశెట్టి సుభాష్, గుమ్మడి సంధ్యారాణి, మండిపల్లి, బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక సంస్కరణలతో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. సీఎం చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతోనే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల హబ్ గా తీర్చిదిద్ది దేశానికి ఆదర్శంగా నిలిపిన నాయకుడు చంద్రబాబు అని మంత్రులు పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

19-12-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
●అమావాస్య పూర్తి
జ్యేష్ఠ రా.10.50, మూల కార్తె
వర్జ్యం : మ.12.21-2.07
దు.ఉ.8.45-9.30
2) మ.12.28-1.13
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగంలో నూతన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి పై అధికారుల ప్రశంసలు పొందుతారు. వస్త్రలాభం.

**వృషభం:** నూతన వ్యాపారాలు పరిశ్రమలను ప్రారంభిస్తారు. మిత్రుల కలయికతో విందు, వినోదాలు పాల్గొంటారు.

**మిథునం:** ప్రముఖవ్యక్తి ద్వారా ఒక ముఖ్యమైన వ్యవహారాన్ని విజయవంతంగా పూర్తిచేస్తారు. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కర్కాటకం:** పనులు వాయిదా పడే సూచనలు ఉన్నాయి. మిత్రులు ఒత్తిడి వలన కొంత బాధకలుగుతుంది.

**సింహం:** కుటుంబంలో శుభకార్యాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మిత్రుల కలయిక.

**కన్య :** ఓర్పుతో, ధైర్యముతో చేయవలసిన పనిని సఫలము చేయగలుగుతారు. సంఘంలో ప్రత్యేక గౌరవం పొందుతారు.

**తుల :** విధి నిర్వహణలో గాని, వ్యాపారములో గాని మార్పులు జరుగవచ్చును. క్రయ విక్రయాలలో లాభాలు.

**వృశ్చికం:** రాజకీయాలు, సంఘములు, యూనియన్‌లు మొదలగు కార్యక్రమాలకు అనుకూలకాలము. క్రయ విక్రయాలలో లాభాలు.

**ధనుస్సు:** వైరి వర్గంలోని అనైక్యత మీకు లాభిస్తుంది. మొండి బాకీలు రాబట్టుకోవడానికి కొత్త విధానాలు అవలంభిస్తారు.

**మకరం:** ముఖ్యమైన విషయాలలో పెద్దల సలహాలు తీసుకుంటారు. కొన్ని అవకాశాలు అప్రయత్నంగా కలిసివస్తాయి.

**కుంభం:** కార్యాలయాలలో సహోద్యోగుల సహాయ సహకారాలు అందిస్తారు. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**మీనం:** స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ఆరోగ్యం జాగ్రత్త.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఐదు జిల్లాలకు డిస్ట్రిక్ ఇన్‌చార్జిలుగా సీనియర్ ఐఎఎస్ అధికారులు

**విజయవాడ, డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఐదు జిల్లాలకు సీనియన్ ఐఎఎస్ అధికారులను ప్రభుత్వం జిల్లా ఇన్‌చార్జిలుగా నియమించింది. సీనియర్ ఐఎఎస్ అధికారులు జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు పాటించాల్సిన విధానాలను అమలు చేయడం, ఇంటర్ డిపార్ట్‌మెంట్స్ కో ఆర్డినేషన్ కోసం పని చేయాల్సి ఉంటుంది. తూర్పుగోదావరి జిల్లాకు జి.వీరపాండియన్, కాకినాడ జిల్లాకు ప్రసన్న వెంకటేశ్, బాపట్ల జిల్లాకు మల్లికార్జున్, శ్రీసత్యసాయి జిల్లాకు గంధం చంద్రుడు, నంద్యాల జిల్లాకు సి.హెచ్.శ్రీధర్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# భారత్, ఒమన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

>> విజన్‌డాక్యుమెంట్‌పైనా ఇరుదేశాలు సంతకాలుచేశాయి. అలాగే వ్యవసాయరంగ ఆవిష్కరణలు, ఆహార పరిశ్రమల విభాగంలో పరస్పర సహకారానికి సంబంధించిన ఒప్పందాన్ని కూడా భారత్- ఒమన్ కుదుర్చుకున్నాయి.

సముద్ర మార్గ వారసత్వం, మ్యూజియంలు, శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణలు, నైపుణ్య వికాసం, వాణిజ్య సహకారం, వ్యవసాయ విభాగాల్లో ఒమన్‌కు చెందిన ఛాంబర్ ఆఫ్ కామర్స్, భారత్‌కు చెందిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) నాలుగు అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఇరుదేశాల మధ్య ఆర్థిక సంబంధాలు స్థిరంగా విస్తరిస్తున్న తరుణంలో ఈ ఒప్పందాలు జరిగాయి. ఒమన్‌కు 20 యేళ్లలో ఇది మొదటి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం. ఈ ఒప్పందం ద్వారా భారతీయ వస్తువులకు ఒమన్ మార్కెట్‌లో పన్ను రాయితీలు లభించడంతో పాటు ఎగుమతులు పెరుగుతాయి. దీనివల్ల మన దేశంలోని రైతులు, వ్యాపారులు, ఎగుమతిదారులకు భారీ లాభాలు చేకూరుతాయి. అలాగే పెట్టుబడులు పెరగడం వల్ల కొత్త ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు మారుతున్న వేళ వస్తువుల సరఫరా ఆగిపోకుండా ఉండేందుకు ఈ స్నేహపూర్వక ఒప్పందం ఎంతో కీలకం. భారత్, ఒమన్ మధ్య 2024 ఆర్థిక సంవత్సరంలో ద్వైపాక్షి క వాణిజ్యం 8.947 బిలియన్ డాలర్లుగా ఉండగా, 2025 ఆర్థిక సంవత్సరంలో ఇది 10.613 బిలియన్ డాలర్లకు పెరిగింది. అదే సమయంలో ఒమన్‌లో 6,000 కంటే ఎక్కువ భారత్ఒమన్ సంయుక్త సంస్థలు పనిచేస్తుండటంతో పెట్టుబడి సంబంధాలు కూడా బలంగా ఉన్నాయి. ప్రస్తుతం 80 శాతానికి పైగా భారతీయ వస్తువులు సగటున 5 శాతం సుంకంతో ఒమన్‌కు ఎగుమతి అవుతున్నాయి. అయితే కొన్ని రకాల మాంసాలు, మద్యం, పొగాకు వంటి ఎంపిక చేసిన ఉత్పత్తులపై సుంకాలు సున్నా నుంచి 100 శాతం వరకు ఉన్నాయి.

**వైవిధ్యమే భారతీయ సంస్కృతికి బలమైన పునాది**

"భారతీయులు ఎక్కడికి వెళ్లినా వైవిధ్యాన్ని గౌరవిస్తారు. ఆ వైవిధ్యమే భారతీయ సంస్కృతికి బలమైన పునాది" అని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఉద్ఘాటించారు. గత 11 ఏళ్లలో భారత్ తన ఆర్థిక డిఎన్ఏను మార్చుకుందని అన్నారు. ఈ మార్పు వల్లే ప్రపంచంలోని అత్యంత పోటీతత్వ మార్కెట్లలో ఒకటిగా భారత్ ఎదిగిందన్నారు. ద్వైపాక్షి క స్వేచ్ఛా వాణిజ్యాన్ని పెంచేందుకు భారత్ కుదుర్చుకుంటున్న సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాలు (సిఇపిఎ) భాగస్వామ్య దేశాల్లో కొత్త విశ్వాసాన్ని నింపాయని పేర్కొన్నారు. గురువారం ఒమన్ రాజధాని మస్కట్‌లో నిర్వహించిన భారత్- ఒమన్ బిజినెస్ ఫోరం సదస్సులో ప్రధాని మోడీ మాట్లాడుతూ, "ఈ సదస్సు భారత్-ఒమన్ భాగస్వామ్యానికి కొత్త దిశను, వేగాన్ని అందిస్తుందని విశ్వసిస్తున్నా. ఇరుదేశాల భాగస్వామ్యం కొత్త ఎత్తులను అందుకుంటుందని ఆశిస్తున్నా. గత 11 ఏళ్లలో భారత్ కేవలం విధానాలనే మార్చుకోలేదు. తన ఆర్థిక డిఎన్ఏను కూడా మార్చుకుంది. దివాలా బ్యాంక్ రప్టీ కోడ్(ఐబిసి), జీఎస్టీ వంటి విప్లవాత్మక చొరవల ద్వారా భారత్ వికాసం దిశగా అడుగులు వేసింది. జీఎస్టీ వ్యవస్థ వల్ల యావత్ భారత్‌లోని మార్కెట్ ఏకీకరణ జరిగింది. దివాలా బ్యాంక్ రప్టీ కోడ్ వల్ల సంస్థలకు ఆర్థిక క్రమశిక్షణ పెరిగింది. దీనివల్ల వాటి వ్యాపార కార్యకలాపాల్లో పారదర్శకత మెరుగుపడింది. దీనివల్ల భారత మార్కెట్‌పై పెట్టుబడిదారులకు విశ్వాసం పెరిగింది" అని వివరించారు.

ఒమన్‌లోని ప్రవాస భారతీయులతో మస్కట్ నగరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలోనూ ప్రధాని మోడీ ప్రసంగించారు. దీపావళి పండుగకు యునెస్కో 'సాంస్కృతిక వారసత్వ' ట్యాగ్ లభించడంపై ఆయన హర్షం వెలిబుచ్చారు. ఇప్పుడు భారతీయ దివ్వెలు కేవలం భారతీయుల ఇళ్లనే కాకుండా, యావత్ ప్రపంచానికి వెలుగులను పంచుతాయని మోడీ వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ దేశాల పర్యటన గురువారంతో ముగిసింది. ఒమన్‌తో వాణిజ్య ఒప్పందంపై చర్చలు, సంతకాలు

# తన తప్పులను కలెక్టర్లపైకి నెట్టేస్తున్న సిఎం చంద్రబాబు

## -మాజీ సిఎం జగన్ విమర్శ



**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు ప్రభుత్వంపై వైఎస్సార్సీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కోటి సంతకాల ఉద్యమం చారిత్రక విజయం సాధించిందని, ఇంత పెద్ద సంతకాల ఉద్యమం దేశ చరిత్రలోనే జరగలేదని అన్నారు. ముఖ్యంగా, మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు కట్టబెట్టడం అతిపెద్ద స్కాం అని ఆయన ఆరోపించారు. పార్టీ ముఖ్య నేతలతో గురువారం సమావేశమైన ఆయన మాట్లాడుతూ... "ప్రైవేటుకు కాలేజీలు ఇచ్చి, మళ్లీ రూ.120 కోట్ల ప్రజాధనాన్ని జీతాల కింద ఎలా ఇస్తారు? ఇంతకంటే పెద్ద స్కాం ఉంటుందా? అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ ఉద్యమంలో భాగంగా కోటి 4 లక్షల 11 వేల 136 మంది సంతకాలు చేశారని, ఇది ఒక చరిత్ర అని పేర్కొన్నారు. ఉద్యమాన్ని విజయవంతం చేసిన గ్రామస్థాయి కార్యకర్త నుంచి ప్రతి ఒక్కరికీ ఆయన అభినందనలు తెలిపారు. చంద్రబాబు గ్రాఫ్ పడిపోతోందని స్వయంగా ఆయనే చెప్పుకున్నారని జగన్ వ్యాఖ్యానించారు. కూటమి పాలనలో రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టినా ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. తమ హయాంలో అమలు చేసిన ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు భరోసా వంటి పథకాలను రద్దు చేశారని ఆరోపించారు. ప్రైవేటీకరణ అంటే దోపిడీ అని, విద్య, వైద్యం ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని జగన్ స్పష్టం చేశారు. తాము ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి బతికించామని, కానీ నేడు అన్ని వ్యవస్థలు తిరోగమనంలో ఉన్నాయని అన్నారు. చంద్రబాబు తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కలెక్టర్లపైకి నెట్టేస్తున్నారని ఆరోపించారు.

## వల్లభనేని వంశీపై విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్‌లో కొత్తగా మరో కేసు నమోదు



విజయవాడ, డిసెంబరు 18,(ప్రభాత వార్త)ప్రతినిధి వైసీపీ నేతన్యాయం మాజీ ఎమ్మెల్యే, వల్లభ నేని వంశీపై విజయ వాడలోని మాచ వరం పోలీస్ స్టేషన్‌లో కొత్తగా మరో కేసు నమోదైంది. గత ఏడాది జులై నెలలో తనపై వంశీ, ఆయన అనుచరులు దాడి చేశారంటూ సునీల్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేసినట్లు కీలక సమాచారం. బాధితుడు సునీల్ ఇటీవల పోలీసులను ఆశ్రయించి తనపై జరిగిన దాడి గురించి ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా వల్లభనేని వంశీని ప్రధాన నిందితుడిగా పేర్కొంటూ, ఆయనతో పాటు మరో ఎనిమిది మంది అనుచరులపై కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది. కాగా, వల్లభనేని వంశీ ఇప్పటికే పలు కేసులను ఎదుర్కొంటున్నారు. గతంలో ఓ టీడీపీ కార్యకర్త కిడ్నాప్, బెదిరింపు కేసులో ఈ ఏడాది ఫిబ్రవరి 16న అరెస్ట్ అయ్యారు. ఆ తర్వాత ఆయనపై వరుసగా కేసులు నమోదయ్యాయి. మొత్తం 11 కేసుల్లో నిందితుడిగా ఉన్న ఆయన, 140 రోజుల పాటు జైలులో గడిపి బెయిల్ పై విడుదలైన విషయం తెలిసిందే.

### కిడ్నీ రాకెట్ కేసులో డాక్టర్ శాశ్వతిని 24 దాకా అరెస్ట్ చేయొద్దు : హైకోర్టు

మదనపల్లి క్రైమ్ డిసెంబర్ 18 ప్రభాతవార్త. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కిడ్నీ రాకెట్ కేసులో ఎనిమిదవ నిందితురాలుగా ఉన్న డాక్టర్ శాశ్వతీని ఈనెల 24 వరకు అరెస్టు చేయొద్దంటూ హైకోర్టు ఇంటీరిమ్ రిలీఫ్ ఆర్డర్ ను జారీ చేసింది. కిడ్నీ రాకెట్ కేసులో డాక్టర్ శాశ్వతి నిందితురాలుగా పరారీలో ఉంది.

# 'ముస్తాబు' కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో అమలు చేయాలి

## సిఎం చంద్రబాబు



విజయవాడ, డిసెంబరు 18,(ప్రభాతవార్త)ప్రతినిధి: విద్యాశాఖ రూపొందించిన ముస్తాబు వంటి ఉత్తమ విధానాలను అన్ని జిల్లాల కలెక్టర్లు అనుసరించాలని సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. అన్ని భూ రికార్డులు స్టోరేజ్ లేదా క్లౌడ్ లో ఉంచటం ద్వారా అక్రమాలు అరికట్టవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఖర్చుపెట్టే ప్రతిపైసాకు వక్కని ఫలితం ఉండాలని పాలనాయంత్రాంగానికి సూచించారు. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో కలెక్టర్లు అమలు చేస్తున్న కొన్ని విధానాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సు 2వ రోజు సీఎం చంద్రబాబు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. వివిధ జిల్లాల్లో అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను ఆయా జిల్లాల కలెక్టర్లతోనే ప్రజెంటేషన్ ఇప్పించారు. 6 జిల్లాల కలెక్టర్లు ప్రదర్శించిన విధానాలు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ఆదేశించారు. రొటీన్‌గా కాకుండా ప్రజలకు ఉపయోగపడేలా కలెక్టర్ల కాన్ఫరెన్సులో చర్చ జరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వివిధ అంశాలపై అల్లూరి, పార్వతీపురం మన్యం, ఏలూరు, నెల్లూరు, కడప, అనంతపురం జిల్లాల కలెక్టర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లాల్లో అత్యుత్తమ విధానాల ద్వారా సేవలందిస్తున్న కలెక్టర్లను సీఎం అభినందించారు. వచ్చే కలెక్టర్ల సమావేశం నాటికి ప్రజలకు ఉపయోగపడే మరిన్ని వినూత్న ఆలోచనలు, కార్యక్రమాలతో రావాలని పిలుపునిచ్చారు. సాంకేతికత ద్వారా వినూత్న ఆలోచనలతో ప్రజలకు ప్రయోజనం కలిగించాలని దిశానిర్దేశం చేశారు.

# ఆరోగ్య రంగంలో ఎఐ పాత్రను డబ్ల్యూహెచ్ఓ ప్రోత్సహిస్తోంది

## - ఎఐ స్ట్రాటజీ నిపుణుడు డాక్టర్ కార్తీక్ అడపా



విజయవాడ, డిసెంబరు 18,(ప్రభాత వార్త)ప్రతినిధి: ఏఐ వినియోగంలో భారత్ గేమ్ ఛేంజర్‌గా మారా లంటే మరింత శ్రమించాలని, వినూత్న ఆవిష్కరణలను అందుబాటులోకి తేవాలని ,పంజాబ్ రాష్ట్ర పూర్వ వైద్యారోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి, డిజిటల్ హెల్త్ కేర్, ఏఐ స్ట్రాటజీ నిపుణుడు డాక్టర్ కార్తీక్ అడపా అన్నారు. ఆరోగ్య రంగంలో ఏఐ పాత్రను డబ్ల్యూహెచ్‌వో ఎలా ప్రోత్సహిస్తోందదన్నారు. విజయవాడలో నిర్వహించిన దక్షి ణ భారతదేశ బహుళ భాగస్వామ్య సమన్వయ ప్రాంతీయ కార్యశాలకు పంజాబ్ రాష్ట్ర పూర్వ వైద్యారోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి, డిజిటల్ హెల్త్ కేర్, ఏఐ స్ట్రాటజీ నిపుణుడు డాక్టర్ కార్తీక్ అడపా హాజరయ్యారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధ (ఏఐ) వినియోగంలో ప్రపంచంలో ప్రస్తుతం భారత్ టాప్10లో ఉందన్నారు. మనం టాప్ 1 2, 3ల్లోకి రావాలంటే చాలా కృషి చేయాలని తెలిపారు. అంతరాలు మొత్తం తొలగకపోయినా ఎక్కువ మందికి ఎదురయ్యే సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఏఐ సొల్యూషన్స్ తయారు చేస్తే సమస్యలు ఎక్కువగా ఎదుర్కొంటున్న పేదలకు న్యాయం జరుగుతుందని అడపా అభిప్రాయం వ్యక్తం చేశారు. సామాన్యులు ఎక్కువగా ఎదుర్కొనే ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టమని ప్రభుత్వానికి సూచిస్తున్నట్లు వివరించారు. ఎయిమ్స్‌లో వైద్యం అందించే డాక్టర్ ఏ టూల్స్ వాడుతున్నారో క్షేత్ర స్థాయిలో పని చేసే ఆశా కార్యకర్తకు కూడా అవే టూల్స్ అందుబాటులోకి తేగలగాలన్నారు. ఎక్కువ మందిని వేధిస్తున్న క్యాన్సర్ లాంటి సమస్యలకు ఏఐ సేవలు అందుబాటులోకి తేవాలని, అప్పుడే నిర్దేశించుకున్న లక్ష ్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. రోగుల డేటా గోప్యతను కాపాడడంలో సవాళ్లను ఎలా ఎదుర్కొంటారంటే? ఏఐ సొల్యూషన్స్‌ను విదేశాల నుంచి భారతదేశానికి రానీయకూడదని, మన దేశంలో అభివృద్ధి చేసినవి అదీ మన రాష్ట్రంలో అభివృద్ధి చేసినవి వాడాలని ఆయన వివరించారు. ఎక్కడికక్కడ సాంకేతికత వినియోగించే ప్రయత్నం చేయాలని కార్తీక్ అడపా సూచించారు. లోకల్ డేటాతో లోకల్ మోడల్స్ రూపొందించాలన్నారు. సమాచారానికి ఎలా భద్రత కల్పించాలి? సైబర్ సెక్యూరిటీ ద్వారా ఎలా రక్షణ కల్పించాలి? అనే అంశాలనూ ఏఐ స్ట్రాటజీ డాక్యుమెంట్‌లో పొందుపరిచినట్లు వివరించారు. ఆరోగ్య రంగంలో ఏఐ వినియోగం, ఇతర అంశాలపై 300 పేజీల ఏఐ వ్యూహ పత్రాన్ని (ఏఐ స్ట్రాటజీ డాక్యుమెంట్) డబ్ల్యూహెచ్‌వో, భారత ప్రభుత్వం తరఫు నుంచి డబ్ల్యూహెచ్‌వో రూపొందించిందని ఆయన అన్నారు. ఈ డాక్యుమెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు అందించినట్లు పేర్కొన్నారు. వారిచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా ఈ డాక్యుమెంట్ ఇంకా అభివృద్ధి చేస్తామని ఆయన వివరించారు. ఫౌండేషనల్ డాక్యుమెంట్‌కు పూర్తి స్వరూపం తీసుకొచ్చే కసరత్తు ప్రస్తుతం జరుగుతోందని, ఆ పరిపూర్ణ ఏఐ డాక్యుమెంట్‌ను ఫిబ్రవరి 19న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆవిష్కరిస్తారని కార్తీక్ అడపా స్పష్టం చేశారు. ఒక డాక్టర్ వినియోగించే ఏఐ టూల్ సురక్షి తమా? కాదా? అనేది తేల్చేందుకు క్లినికల్ ట్రయల్ ఉంటుందని కార్తీక్ వివరించారు. అలాగే ఏఐ ఆధారిత వైద్యసేవల్లోనూ

# రాజంపేట జిల్లా చేసే వరకు పోరాటం

## - జనసేన నాయకుడు ఎల్లటూరు శ్రీనివాసరాజు
## - నేడు జెఎసి ఆధ్వర్యంలో ప్రజాగర్జనకు పిలుపు

కడప, డిసెంబర్ 18, ప్రభాతవార్త రాజంపేటను జిల్లా చేసేంతవరకు పోరాటం ఆగదని రాజంపేట జనసేన పార్లమెంట్ సమన్వయకర్త ఎల్లటూరు శ్రినివాసరాజు పేర్కొన్నారు. రాజంపేటను జిల్లాగా ఏర్పాటు చేయాలని జెఎసి ఆధ్వర్యంలో నేడు ప్రజాగర్జనకు పిలుపునిచ్చారు. శుక్రవారం రాజంపేట పట్టణంలో వ్యాపార దుకాణాలు, ప్రైవేట్ విద్యాసంస్థలు, వివిధ ప్రజా సంఘాలు, కులసంఘాలతోపాటు నేడు జరగబోయే ప్రజాగర్జనకు మద్దతు ఇవ్వడం జరిగిందని, భారీ ఎత్తున రాజంపేట పాత బస్టాండులో ప్రజాగర్జనను నిర్వహిస్తున్నట్లు శ్రీనివాసరాజు తెలిపారు. ఈ ప్రజాగర్జనకు రాజంపేట నియోజకవర్గంలోని మండలాలతో పాటు రైల్వేకోడూరు నియోజకవర్గంలోని మండలాల నాయకులతోపాటు కూటమి నాయకులు, ప్రజలు భారీ ఎత్తున తరలిరానున్నారు. పాతబస్టాండు కూడలిలో భారీ ఎత్తున ర్యాలీ చేపడుతున్నట్లు జెఎసి నాయకులు తెలిపారు. రెండు నియోజకవర్గాలలోని ప్రజలు రాజంపేటను జిల్లా చేయాలని డిమాండు చేస్తూ నేడు భారీ ఎత్తున ప్రజలు చేపడుతున్నట్లు, అన్ని మౌలిక వసతులు కలిగిన రాజంపేటను జిల్లా చేయాలని కోరనున్నారు.

# కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం అవాస్తవం

## - కృష్ణా2 ట్రిబ్యునల్ ఎదుట ఎపి వాదనలు వినిపించిన ప్రభుత్వం

విజయవాడ, డిసెంబరు 18,(ప్రభాతవార్త)ప్రతినిధి కృష్ణా జలాల కేటాయింపుల్లో తెలంగాణకు చారిత్రక అన్యాయం జరిగిందన్నది అబద్ధమని కృష్ణా ట్రైబ్యునల్ ఎదుట ఏపీ వాదనలు వినిపించింది. నీటి కేటాయింపులకు నిర్దిష్ట విధానాలు ఉన్నాయని ఏపీ తరఫున న్యాయవాది జయదీప్ గుప్తా వాదించారు. .రాజకీయ కారణాలతో నీళ్ల కేటాయిస్తే జలయుద్ధాలు జరుగుతాయని స్పష్టం చేసారు. ఎస్ఎల్‌బీసీ పూర్తికానందుకే ఎలిమినేటి మాధవరెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మించారని స్పష్టం చేశారు. నీటి కేటాయింపులపై దిల్లీలో బ్రిజేష్ ట్రిబ్యునల్ ఛైర్మన్ జస్టిస్ బ్రిజేష్‌కుమార్, సభ్యులు జస్టిస్ రామమోహన్‌రెడ్డి, జస్టిస్ తాలపత్రల ఎదుట ఏపీ వాదనలు వినిపించింది. గతంలో తెలంగాణ వినిపించిన వాదనలను ఒక్కొక్కటిగా ప్రస్తావిస్తూ అవి ఏరకంగా సహేతుకం కాదో వివరిస్తూ ఏపీ తరఫున సీనియర్ న్యాయవాది జయదీప్ గుప్తా వాదించారు. రాజకీయ ఉద్దేశాలతో రాష్ట్రాల విభజన జరిగినప్పుడు అదే ప్రాతిపదికన నీటి కేటాయింపులు చేస్తే నీటి యుద్ధాలు వస్తాయని తెలిపారు. అంతర్రాష్ట్ర నదుల్లో రాజకీయ కారణాలతో నీళ్లివ్వడం సాధ్యం కాదని ఏ రాష్ట్రానికి కేటాయించాలన్నా నదీజల వివాద చట్టాలు, ట్రిబ్యునల్ కేటాయింపులు, అందుకు తగ్గ సూత్రాలు, అప్పటికే ఉన్న వినియోగం వంటి అంశాలు కీలకమవుతాయనన్నారు కృష్ణా నీటి కేటాయింపులకు సంబంధించి తెలంగాణ వాదన అర్థరహితమన్నారు. ఉమ్మడి ఏపీలో పదేళ్ల కాలంలో శ్రీశైలం ఎడమ గట్టు కాలువ పూర్తికాలేదని ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్లయినా ఆ ప్రాజెక్టును పూర్తి చేసుకోలేకపోయారని వివరించారు. అందుకు సాంకేతిక కారణాలున్నాయే తప్ప ఆ రాష్ట్రానికి అన్యాయం చేయడమన్న ఉద్దేశం లేదన్నారు. ఎస్ ఎల్ బీసీ పూర్తి చేయనందువల్లే ఎలిమినేటి మాధవరెడ్డి ఎత్తిపోతల ఏర్పాటు చేసి అవే ప్రయోజనాలు అందించారని ఇందులో అన్యాయం ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. తెలంగాణలో 6.60 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలని భావించారు. ప్రారంభంలో 6.02 లక్షల ఎకరాలకే నీళ్లు అందినా, ఆ తర్వాత కాలంలో వైరా ఆయకట్టు, ఇతర అనధికారిక ఆయకట్టు క్రమబద్ధీకరణ ద్వారా మొత్తం నీరు అందుతోంది.

సాగర్ ఎడమ కాలువ కింద తెలంగాణలో ఆయకట్టు తగ్గిందన్న వాదన తప్పని వాదనలు వినిపించారు. ఒక పరీవాహక ప్రాంతం నుంచి మరో పరీవాహక ప్రాంతానికి నీళ్లు తీసుకువెళ్లడానికి వీల్లేదు అని తెలంగాణ వాదించింది. కృష్ణా నుంచి పెన్నాకు నీళ్లు తీసుకు వెళ్లేందుకు వీల్లేదని పేర్కొంది. అదే తెలంగాణ గోదావరి నుంచి పెన్నాకు నీళ్లు తీసుకువెళ్లండి అని చెబుతోందని అని అన్నారు. ఇదేం తీరు గోదావరి నుంచి పెన్నాకు తీసుకువెళ్లండి అని చెబుతూనే పోలవరం బనకచర్ల, పోలవరంనల్లమలసాగర్ అనుసంధానానికి అనుమతించ వద్దంటూ సుప్రీంకోర్టులో కేసులు దాఖలు చేస్తోందని పేర్కొన్నారు.

# స్పోర్ట్స్ మీట్‌లో పూర్తయిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

## ఉత్కంఠ భరితంగా చదరంగం పోటీలు: క్వార్టర్ ఫైనల్స్‌కు టెన్నిస్



శ్రీకాళహస్తి, డిసెంబర్ 18 ప్రభాతవార్త తిరుపతి ఐఐటిలో ఈ నెల 14నుంచి జరుగుతున్న స్పోర్ట్ మీట్‌లో గురువారం సాయంత్రం అందిన సమాచారం మేరకు టెన్నిస్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. కాగా వెయిట్ లిఫ్టింగ్ పోటీలు పూర్తి కాగా చదరంగం పోటీలు ఉత్కంఠంగా సాగుతున్నాయి. వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పలు ఐఐటి విద్యార్థులు పోటీలు పడ్డారు. వెయిట్ లిఫ్టింగ్ పోటీలు పూర్తి అయ్యాయి. ఈ నెల 21న ఫైనల్ పోటీలు నిర్వహించుటకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. ఉత్కంఠ భరితంగా జరుగుతున్న పోటీల్లో చదరంగం పోటీల్లో ఎవరు గెలుపొందుతారన్నది ప్రశ్నార్థకంగా మారింది. అయితే వెయిట్ లిఫ్టింగ్‌లో 71,79 + 79కిలోల పోటీలకు సంబంధించి నిర్వాహకులు ప్రకటించారు. డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ ఈ పోటీలకు హాజరైన క్రీడాకారులకు సదుపాయాల కల్పనలో ఎంతో చొరవ చూపుతున్నారు. అలాగే క్రీడాకారులకు బస సదుపాయాల కల్పనలో రాజీ లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. పూర్తి అయిన వెయిట్ లిఫ్టింగ్: నాలుగు రోజుల పాటు నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులుగా రూర్కెలకు చెందిన అభిషేక్ కుమార్ కాన్పూర్‌కు చెందిన ధారువ్‌షెట్టి రూర్కెలాకు చెందిన దాస్ అనుప్ కుమార్, నౌలాక్‌లు ఉత్తమ వెయిట్ లిఫ్టర్‌గా ఎంపికయ్యారు. కాగా 71కిలోల్లో రూర్కెలకు చెందిన దాస్ అనుప్ బిహెచ్‌యుకు చెందిన పరమేష్ రాణా, ముంబాయికు చెందిన అనిష్‌కుమార్ సాను రోపార్‌కు చెందిన సాహిల్ భరద్వాజ మెన్స్ పోటీలు 79కిలోల పోటీల్లో కాన్పూర్‌కు ధరూవ్ షెట్టి, ముంబాయికి చెందిన ప్రతీక్ కుమార్ బిహెచ్‌యుకు చెందిన అనురాగ్ సింగ్ రూర్కెలాకు చెందిన వీరు సింగ్ మెన్స్ +79 కిలోల పోటీల్లో రూర్కెలకు చెందినఅమన్‌కుమార్‌జి, రోపార్‌కు చెందిన కార్తికేయ్‌సాహు, నపేంద్ర సోలంకి గాంధీనగర్‌కు చెందిన అమర్‌తయ్యలు ఎంపిక చేసారు. చదరంగం పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతుండగా టెన్నిస్ పోటీలు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది.

# ప్రజలందరికీ శ్రీవారి ఆశీస్సులు కలగాలి : ప్రముఖులు



తిరుమల, డిసెంబర్ 18(ప్రభాతవార్త)ప్రతినిధి: ( శ్రీవారి ఆలయంలో భక్తులందరికీ టిటిడి అధికారులు చక్కటి దర్శనం చేయిస్తున్నారని, కూటమిప్రభుత్వంలో భక్తులు సంతృప్తిగా శ్రీవారిని దర్శించుకుంటున్నారని ప్రముఖులు తెలిపారు. కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. అందరూ సంతోషంగా ఉండాలని తెలిపారు. గురువారం ఉదయం రాష్ట్రమంత్రి పి.నారాయణ, ఎమ్మెల్యే ఉమా మహేశ్వర రావు, సినీ దర్శకుడు ఏఎం రత్నం ,నిర్మాత దిల్‌రాజు, నటుడు రవితేజ అనుచరులు. కుటుంబంతో కలసి వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జీవితాలను అంధకారంలోకి నెట్టిన 'లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్'

### - విసన్న పేటలో అధిక వడ్డీల పేరిట పెట్టుబడులు సేకరించి పరారైన మహిళ

విజయవాడ, డిసెంబరు 18,(ప్రభాతవార్త)ప్రతినిధి: ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట కేంద్రంగా సాగిన 'లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ సంస్థ గుట్టురట్టయింది. ఈ వ్యవహారంలో కొందరు పోలీసుల అధికారుల పాత్రపైన అనుమానాలున్నాయి. అధిక వడ్డీలు ఇస్తామని ఆశచూపి, అందినకాడికి దండుకుని చడీచప్పుడు కాకుండా చెక్ చేసారు. డిపాజిటర్ల ఒత్తిడి తట్టుకోలేక సంస్థ సీఈవో శివాని రాత్రికి రాత్రే పరారయ్యారు. ఆమె ప్రస్తుతం హైదరాబాద్‌లో ఆశ్రయం పొందినట్లు సమాచారం. ఈ సంస్థ ఎంత మేర వసూళ్లు చేసిందన్న దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు దాదాపు 1,200 మంది నుంచి ఈ సంస్థ డిపాజిట్లు సేకరించింది. ఇందులో ఎంత మందికి తిరిగి చెల్లించారు? ఇంకా ఎంత బాకీ ఉంది? అనే లెక్కలు తీస్తున్నారు. సంస్థలో పనిచేసిన కొందరు ఉద్యోగులను స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారు. వారి నుంచి ప్రాథమికంగా కీలక సమాచారాన్ని రాబట్టినట్లు తెలిసింది. విస్సన్నపేటలోని లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ పేరుతో సంస్థను ఏర్పాటు చేసి మూసివేసిన యజమానులపై స్థానిక ఎన్టీఆర్ కాలనీకి చెందిన బాధితుడు అట్టదేవర రాజేశ్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన తరువాత వాస్తవాలు ఒక్కొక్కటిగా బయటకు వచ్చాయి.. ఆ సంస్థ నిర్వాహకులైన దుర్గాప్రసాద్, శివాని దంపతులకు రాజేశ్ రూ.5,00,000లు పెట్టుబడి నిమిత్తం ఇచ్చారని దానికి సంబంధించి లాభాలు ఇవ్వకుండా ఉండటంతో రాజేశ్ పోలీసులను ఆశ్రయించారని తెలిపారు. మోసపోయామని గ్రహించిన బాధితులు లబోదిబో మంటున్నారు. విస్సన్నపేట పోలీస్ స్టేషన్‌కు బాధితులు పోటెత్తుతున్నారు. కేవలం విస్సన్నపేట నుంచే కాకుండా విజయవాడ, ఏలూరు, నంద్యాల వంటి దూర ప్రాంతాల నుంచి కూడా బాధితులు తరలివస్తున్నారు. బుధవారం కూడా పలువురు బాధితులు స్టేషన్‌కు వచ్చి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఇప్పటివరకు సుమారు 20 మందికి పైగా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేస్తే కేసులు పెడతాం: మరోవైపు ఈ కేసులో కొత్త కోణం వెలుగులోకి వచ్చింది.

# తిరుమల సమాచారం

## 23న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### 22న విఐపి బ్రేక్ సిఫార్సులు రద్దు



తిరుమల, డిసెంబర్ 18(ప్రభాత వార్త)ప్రతి నిధి కలియుగవైకుంఠ వాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి చేపట్టే కోయిల్ ఆళ్వార్ తిరుమం జనం 23వతేదీ మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమం చేపట్టడం సంప్రదాయం. ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేస్తారు. ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొని ఆలయంలోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహాద్వారం వరకు నీటితో శుభ్రంగా కడుగుతారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేస్తారు. 23న ఆలయంలో జరగాల్సిన అష్టదళపాదపద్మారాధన సేవ రద్దయ్యింది. ఏడాదిలో వైకుంఠ ఏకాదశి, ఉగాది ఆస్థానం, వార్షిక బ్రహ్మోత్సవాలు, ఆణివార ఆస్థానం ముందువచ్చే మంగళవారాల్లో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టడం ఆనవాయితీ. 22వతేదీ విఐపి బ్రేక్ సిఫార్సులేఖలు రద్దుచేశారు.

## 'ఆధార్'తోనే శ్రీవారి సేవలు !

### - మధ్యవర్తులు, దళారుల నియంత్రణకు చర్యలు

తిరుమల, డిసెంబర్ 18(ప్రభాతవార్త)ప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేసే భక్తులకు టిటిడి కల్పిస్తున్న దర్శనం, వసతి తదితర సేవలు దళారుల ప్రమేయం లేకుండా మరింత పారదర్శకంగా నేరుగా అందించేందుకు టిటిడి కార్యచరణ రూపొందించింది. ఇందులో భాగంగా భక్తులకు ఆఫ్‌లైన్(కౌంటర్‌సేవలు), ఆన్‌లైన్ (వెబ్‌పోర్టల్) రెండింటిల అందించే సేవలు అనేకమంది వ్యక్తులు భక్తులను మోసంచేసి భారీ మొత్తంలో డబ్బులు వసూలుచేస్తున్నారు. భక్తులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా టిటిడి అందిస్తున్న సేవలలో పారదర్శకతను పెంచేందుకు అధికారులు ఆధార్ ఆధారంగా సేవలందించేందుకు చూడాల్సి ఉంది. ఆఫ్‌లైన్‌లో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు పొందే దళారులు, మధ్యవర్తులపై టిటిడి చర్యలు చేపట్టింది. బల్క్ బుకింగ్‌లకు ఉపయోగించే మొబైల్‌నంబర్లు, మెయిల్ ఐడి ప్రూఫ్‌లు రద్దుచేశారు. ఫేక్ మొబైల్ నంబర్లు, మెయిల్ ఐడిలు ,ఐడి ప్రూఫ్‌లు ఉపయోగించి ఇప్పటికే బుక్‌చేసిన సేవలను ఉపయోగించడానికి అనుమతింపబడవని తెలిపారు. నిజమైన భక్తులు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ఉపయోగించి మధ్యవర్తి లేకుండా సేవను నేరుగా పొందేలా టిటిడి కార్యాచరణ రూపొందించింది, సరైన ధృవీకరణ కోసం ఆదార్‌సేవలను ఉపయోగించేలా టిటిడి చర్యలు తీసుకుంటోంది.

## 29నుండి కపిలేశ్వరస్వామి తెప్పోత్సవాలు



తిరుమల, డిసెంబర్ 18(ప్రభాతవార్త)ప్రతినిధి: ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 29వతేదీ నుండి 2026 జనవరి 2వతేదీ వరకు కపిలేశ్వరస్వామి తెప్పోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఐదురోజులపాటు జరిగే ఈ తెప్పోత్సవాల్లో మొదటిరోజు డిసెంబర్ 29వతేదీ వినాయక స్వామి, చంద్రశేఖర్‌స్వామి పుష్కరిణిలో తొమ్మిదిచుట్లు విహరిస్తారు. రెండవరోజు 30న వళ్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి తొమ్మిదిచుట్లు, 31న సోమస్కంధస్వామి తొమ్మిదిచుట్లు, జనవరి 1వతేదీ కామాక్షిఅమ్మవారు , 2న చండికేశ్వరస్వామి, చంద్రశేఖరస్వామి తెప్పలపై తొమ్మిదిచుట్లు విహరించి భక్తులను కటాక్షించనున్నారు. ఇందుకు కపిలేశ్వరస్వామి ఆలయంలోని పుష్కరిణిని ముస్తాబుచేస్తున్నారు.

## 21న తిరుమలలో పల్స్‌పోలియో చుక్కలు



తిరుమల, డిసెంబర్ 18(ప్రభాత వార్త)ప్రతినిధి: దేశంనుండి పోలియో మహ్మరిని శాశ్వతంగా తరిమి కొట్టేందుకు ఈ ఏడాది చివరగా 21వ తేదీ ఆదివారం పల్స్‌పోలియో చుక్కలు వేసే కార్యక్రమం చేపడుతున్నారు. పుణ్యక్షేత్రం తిరుమలలో యాత్రికులకు చెందిన 0-5ఏళ్ళలోపు చిన్నారులకు పోలియోచుక్కలు వేయించేందుకు టిటిడి వైద్యఆరోగ్యవిభాగం చర్యలు చేపడుతోంది. తిరుమల ఆలయం ముందుభాగంతోబాటు పరిసరాల్లో, సిఆర్ఒ, జిఎన్‌సి టోల్‌గేట్, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు, కల్యాణకట్ట, మేదరమిట్ట, పాపవినాశనం, సుపథం ,ఆలయం లోపల ఇలా ఆరోజు చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయించనున్నారు.

## ఎన్‌టిఆర్ జిల్లాలో పల్స్‌పోలియో విజయవంతానికి కృషి : వైద్య ఆరోగ్య అధికారి సుహాసిని

విజయవాడ (గన్నవరం), డిసెంబర్ 18, ప్రభాతవార్త : ఈనెల 21వతేదీ నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎన్‌టిఆర్‌జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సుహాసిని సిబ్బందికి పిలుపునిచ్చారు. పల్స్‌పోలియో ఏర్పాట్లపై గురువారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విజయవాడలోని పిహెచ్‌సిల వైద్యులు, సూపర్‌వైజర్‌లు, ఏఎన్‌యంలు, బూత్ వాలంటీర్లకు శిక్షణా సదస్సు నిర్వహించారు. సుహాసిని మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుండి 5ఏళ్ళలోపు పిల్లలందరికీ అదనపు రెండు చుక్కలు పోలియో డోస్ వేయించాలని సూచించారు. తగ్రమైన జలుబు, దగ్గు, జ్వరం ఉన్న చిన్నారులకు వైద్యుల సూచనల మేరకు పోలియో చుక్కలు వేయాలన్నారు.


**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**

(పూర్వపు ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరి ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరి (ఈస్ట్), ముంబై-400093
ఇ-మెయిల్: -connect@niwashfc.com CIN నంబర్: U65990MH2016PTC271587 సంప్రదించు నం.: శ్రీ కాగిత కిషోర్-9966111777

NIWAS HOUSING FINANCE

**[అనుబంధం-IV-A] స్థిరాస్తుల యొక్క అమ్మకానికి విక్రయ ప్రకటన [8(6) నిబంధనకు ఏర్పాటు చూడండి]**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకానికి ఇ-వేలం విక్రయ ప్రకటన. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 క్రింద NHFPL అధీకృత అధికారిచే రుణగ్రహీత(లు) నుండి రుణబకాయి మొత్తం వసూలు కొరకు ఇక్కడ క్రింద పేర్కొనబడిన సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనంలోకి తీసుకొనుట విషయమై సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు)కు ఇందుమూలముగా ప్రకటన జారీచేయడమైనది. దిగువ సంతకందారునిచే క్రింద ఇక్కడ వివరింపబడిన విధంగా స్థిరాస్తి కొనుగోలు నిమిత్తం మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి Credresolution ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనగా credauction.com యొక్క వెబ్ పోర్టల్ పైన ఆన్లైన్ దాఖలుకు ఆఫర్లు కోరబడుతున్నవి. సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి సమయ లభ్యతకు సంబంధించి చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క ఉప-సెక్షన్ (8) యొక్క ఏర్పాటు విషయం రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది. 'ఏది ఎక్కడ ఉన్నదీ అక్కడ అలా', ప్రాతిపదికన ఏది ఎలా ఉన్నదీ అలా ప్రతిపాదికన అక్కడ ఉన్నది అలా' ప్రాతిపదికన, సహాయంపై ఆధారపడకుండా ప్రాతిపదికన సదరు ఆస్తి భౌతికంగా స్వాధీనం చేసుకోబడింది. దాని వివరాలు ఇక్కడ క్రింద పేర్కొనబడిన విధంగా.

| రుణగ్రహీత(లు) వివరాలు | డిమాండ్ నోటీసు 13(2) యొక్క మొత్తం మరియు తేదీ | రిజర్వ్ ధర బయానా బిడ్ పెంపు మొత్తం | ఇ-వేలం తేదీ & సమయం |
|---|---|---|---|
| LNANDLAP-06210017171 బ్రాంచి : ఆంధ్రప్రదేశ్-విజయనగరం రుణగ్రహీత: జగదీష్ తాప సహ-రుణగ్రహీత(లు): బేక్ తాప | 24.02.2023 రూ.5,13,631/- (రూపాయలు ఐదు లక్షల పదమూడు వేల ఆరు వందల ముప్పై ఒక్కటి మాత్రమే) 10.02.2023 నాటికి తిరిగి చెల్లింపు వరకు ఆపై తదుపరి వడ్డీ మరియు చార్జీలతోసహా | రూ.5,35,000/- రూ.53,500/- రూ.10,000/- | 07.01.2026 సమయం: ఉ.10.30 నుండి మ.12.30 గం.కు 5 నిమిషాల యొక్క అపరిమిత పొడిగింపుతో |

**ఆస్తి కలిగి ఉన్నది:** ఇ.నం.4-4-67, వార్డ్ 4, బ్లాక్, RCC స్లాబ్ బిల్డింగ్, 48 చ.గ. విస్తీర్ణంలో నివాసిత భవనం, TS నం.153-2, ఇ.నం.4-67, Adm 429 చ.అ. కొండపాలెం, గరివిడి మండలం, విజయనగరం-535101, **నాలుగు సరిహద్దులు: ఉత్తరం:** CC రోడ్, **దక్షిణం:** మంచు సూర్యారావు ఇల్లు, **తూర్పు:** బొత్సా రాములు ఇల్లు, **పడమర:** కెల్లా సూర్యారావు ఇల్లు.

**ఇ-వేలం యొక్క నియమాలు మరియు నిబంధనలు :**
1. విక్రయం యొక్క సవివరమైన నియమాలు మరియు నిబంధనలకు దయచేసి www.niwashfc.com పై ఏర్పాటు చేయబడిన లింక్‌కు రిఫర్ చేయండి మరియు మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్, Credauction.com యొక్క NHFPL వెబ్‌సైట్‌కు.
2. మా పోర్టల్స్ https://www.niwashfc.com/Auction-Notices లింక్ క్రింద అవన్నీ ప్రచురింపబడినవి.
3. కాగోరు బిడ్డర్లు ఇ-వేలానికి సంబంధించి ఏ విచారణకైనా, ఆస్తి యొక్క సమాచారం & తనిఖీకి, సపోర్ట్, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణకు మా సేల్స్ & మార్కెటింగ్ విభాగం మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి యొక్క క్లైంట్ సర్వీస్ డెలివరీ (CSD) విభాగాన్ని సంప్రదించవచ్చును.
**Credresolution ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ టెలి. నం.: +91 9137100020 & 9819167197 మరియు ఇ-మెయిల్ ID: balram@credsolv.com లేదా amit@credsolv.com NHFPL యొక్క అధీకృత అధికారి కాగిత కిషోర్ - 9966111777 ద్వారా.**
* గమనిక :- NHFPL విక్రయ ప్రకటనను రుణగ్రహీత(లు) అందరికీ స్పీడ్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా జారీ చేస్తున్నారని దయచేసి గమనించ కోరుతున్నాము. ఎవరైనా పార్టీలకు అవి అందని పక్షంలో ఈ విక్రయ ప్రకటన యొక్క ప్రచురణ సర్వీస్ యొక్క పద్ధతికి ప్రత్యామ్నాయంగా పరిగణించబడుతుందని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

ప్రదేశం : విజయనగరం, ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి
తేదీ : 19.12.2025 నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

19 -12 pg4.qxd:19 -12 pg4.qxd 1/1/02 5:55 AM Page 1



వార్త


విద్యలేకపోయినప్పటికీ గర్వించేవాడు, దరిద్రుడైనప్పటికీ పెద్దఎత్తులు వేసేవాడు, పనులు చేయనప్పటికీ ధనాన్ని ఆశించేవాడు మూర్ఖుడు.

న-లావోసు

# పేరుమారిన 'గ్రామీణ ఉపాధి'


ఇప్పుడు గ్రామీణ ఉపాధి పథకం పేరు మారింది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫుడ్ రోజ్‌గార్ అండ్ అజీవకా మిషన్ గ్రామీణ్ (విబిజి రామ్ జి)గా గురువారం లోక్‌సభలో విపక్షాల నిరసనల హోరు మధ్య బిల్లుకు ఆమోదం లభించింది. పేరొక్కటే మార్చుకుంటే ప్రభుత్వాలు మారినప్పుడల్లా పథకాల పేర్లు మార్చడం మామూలేగా అని సరిపెట్టుకునే వీలుంది. కానీ ఆపథకంలోని విధివిధానాలు మారిపోనుండటమే ప్రస్తావించుకోవాల్సి ఉంది. ఎంతో మంది గ్రామీణ పేదలు ఉపాధి కూలీలుగా తమ జీవన విధానాన్ని విజయవంతంగా మార్పు చేసుకోగలిగారు. అంటే కొంతలో కొంత వద్దికగా ఐదువేళ్లూ వారి కుటుంబానికి నోట్లోకి చేరాయి. చాలా మంది పొలం పనులకు వెళ్లేవారు కూడా ఉపాధి కూలీకి వెళ్లి పొట్టపోసుకున్నారు. ఉపాధి కల్పన పథకం కొన్ని చిన్న చిన్న అంశాల్లో కాస్త వెసులుబాటు ఉన్నా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాయనే అంచనాఉంది. గత 20ఏళ్లలోనూ గ్రామీణ మౌలిక వసతుల కల్పనలో గణనీయమైన మార్పులను గుర్తించి ఎప్పటికప్పుడు ప్రతిపాదనలు, అంచనాల మేరకు నిధుల కేటాయింపు వేగంగా జరిగి గ్రామాల అభివృద్ధి బాగా జరిగిందన్న అభిప్రాయం సర్వత్ర వ్యక్తమైంది.కొత్తగామహాత్మా గాంధీ పేరు స్థానే 'వీబి- జీరామ్‌జీ' పేరిట మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త విధి విధానాలు రూపొందించింది. అవన్నీ గతంకన్నా భిన్నంగా ఉండడంతోనే అసలు చిక్కొచ్చిపడింది. ఉపాధి దినాలను 100నుంచి 125కి పెంచడం బాగానే ఉంది. కానీ మిగిలిన షరతులన్నీ ఏమాత్రం మెరుగైన ఉపాధి కల్పించే స్థాయిలో లేవు.గతంలో మొత్తమంతా కేంద్రమే భరించేది.ఇప్పుడైతే రాష్ట్రాల వారీకొంత మేరకు కేంద్రం నిధులు సమకూరుస్తుంది. ఆ నిధులున్నంతవరకే ఎలాంటి ఉపాధి పనులైనా జరిపించుకోవచ్చు. రాష్ట్రాలకు నిధుల కేటాయింపు మేరకే పనులు జరిపించుకోవాలి. తప్పితే అంతకన్నా నిధులు ఎక్కువ అవసరమైతే ఆ సొమ్మును రాష్ట్ర ఖజానా నుంచే ఖర్చు పెట్టుకోవాల్సి ఉంటుంది.ఇవన్నీ పంచాయతీ అవసరాలకేఖర్చు చేయాలి. ఏమాత్రం తేడా ఉన్నా నిధులు ఆగిపోతాయి. వ్యవసాయ సీజన్‌లో 'ఉపాధి హామీ'కి హాలిడే ప్రకటించాలన్న నిబంధన కొత్తగా చేర్చాయి. గతంలో ఇలాంటి హామీలేనందున వ్యవసాయ కూలీలు ఎవరూఅందుబాటులో ఉండేవారు కాదు. కొత్త విధానాన్ని బట్టి వ్యవసాయ కూలి పనులకు అవసరమైనంత మేరకు కూలీలు దొరకుతారు. ఇదొక్కటే మంచి మార్పు. గతంలో వ్యవసాయ కూలీలు దొరక్క కొత్తగా వచ్చేవారికి కూలిరేట్లు పెంచి తీసుకోవడంలో రైతులకు ఎక్కువ సాగు ఖర్చయ్యేది. అంతేకాదు కూలీలు దొరకని సందర్భంలో యాంత్రీక వ్యవసాయం వైపు రైతులు దృష్టి సారించారు. అంతకు ముందు ఈ ఉపాధి పథకం ఉనికిలోలేని సమయంలో గ్రామీణ ప్రాంతాల్లోకి యాంత్రాలొస్తేనే పేదలు ఉద్యమించేవారు. కొన్ని అధికార గణాంకాలుతీసుకుంటే పేదరికం తగ్గిందన్నమాటకు ప్రత్యామ్నాయంగా గ్రామీణ ఉపాధి పథకాన్నే గుర్తుంచుకోవాల్సి వస్తుంది. అలాంటిది ఆ పథకానికి తూట్లు పొడవడానికి ఏ విపక్ష నాయకుడు కానీ రైతులు కానీ అంగీకరించరు. సర్పంచ్‌లనడిగినాఇదే చెబుతారు. కానీ కేంద్ర పాలకులు రూపురేఖావిలాసాలతో సహా 'నరేగా'ను మార్చాల్సిందేననే ధోరణి వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకంలో అమలు క్రమంలో బయటపడిన డొల్లతనం కానీ, లోపాలు కానీ లేవని అనుకోలేం. అలా అని ఉపాధిపథకానికి 90శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలే సమకూర్చుకోవాలని ప్రతిపాదించడమంటే ఒక కాలు విరగ్గొట్టడమే అవుతుంది. నిధులుంటే సరే సరి. లేకుంటే ఆ పథకమూ, పథకం వల్ల కలిగే ప్రయోజనాల పరిస్థితి కుంటినడకే! తాజాగా ఉపాధి హామీ పథకం 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆ జీవికా మిషన్- గ్రామీణ్ (వి.బి జీరామ్‌జీ)గా మారుతుంది. ఈ పథకానికి మంగళం పాడేందుకే పేరు మార్పు పథక విధివిధానాల మార్పు అని అధికార పక్షం అంటుందని కాంగ్రెస్‌తదితర విపక్ష నేతలు విమర్శిస్తున్నారు. పేదల సంక్షేమం,ఉపాధి పెంపు కోసమే బిల్లును తాజాగా ప్రవేశపెట్టినట్లుప్రభుత్వం చెబుతోంది. అధికార పక్షం చేసే అంశాలపై తనదైన శైలిలో కొన్నిటిని ప్రశంసిస్తూ, కొన్నిటికి ఆమోదముద్ర వేస్తూ వచ్చిన కాంగ్రెస్, ఎంపీ శశిథరూర్ మాత్రం ఆ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించడం, పథకానికిదాదాపు స్వస్తి చెప్పే ఆలోచనతో చేస్తున్న మార్పులని వ్యతిరేకించారు. గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత, వలసల తగ్గింపు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి సాధన అనే మూలసూత్రాలతో అమలవుతున్న 'ఉపాధి'ని ఏక మొత్తంగా మార్పు చేయడం తగదని కాంగ్రెస్ ఎంపీలు ముక్త కంఠంతో ప్రభుత్వాన్ని కోరారు. కొత్తబిల్లు ప్రకారం కేంద్రం, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు 60:40 దామాషాలో ఖర్చులుభరించుకోవాలి. ఉత్తరాఖండ్ హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకాశ్మీర్‌తో సహా ఈశాన్య,హిమాలయన్ రాష్ట్రాలు మాత్రం 10 శాతం నిధులు సమకూర్చుకోవాలి. ఈపథకం అమలు పర్యవేక్షణ కేంద్ర గ్రామీణ ఉపాధి హామీ కౌన్సిల్, రాష్ట్ర గ్రామీణ ఉపాధి హామీ కౌన్సిల్‌లు పర్యవేక్షిస్తాయి. సాగు సీజన్‌లలో పరిస్థితులను బట్టి వాటిని రాష్ట్ర ప్రభుత్వాలే తాత్కాలికంగా నిలిపివేసుకోవచ్చు. మహిళలు,వృద్ధులు, పిల్లలకు ప్రత్యేక కూలీ రేట్లు ప్రభుత్వమే ప్రతిపాదిస్తోంది.దరఖాస్తు చేసుకున్న 15 రోజులోపల ఉపాధిని కల్పించలేని పరిస్థి తులలో వారికి రోజువారీ నిరుద్యోగభృతిని చెల్లించాల్సి ఉంటుంది. ఇలా కొన్ని కొత్త విధానాలను, అవకాశాలను వెలుసుబాటు చూపింది. ఏమయితేనేం కేంద్రం నిర్దేశించిన ప్రాధాన్యతలు ఈ పథకం స్వరూపం మారిపోయే అవకాశం ఉంటుందని పలువురు చేస్తున్న విమర్శల గూర్చి కేంద్రం పునరాలోచన చేయాల్సి ఉంటుంది.

మన మంచి గుణాలను మనం మరచిపోవచ్చు. కాని దేవుడు మాత్రం మరవడు.



షేక్స్పియర్

అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.



శ్రీరమణ మహర్షి

# ఆర్థిక సమానత్వంతోనే సామాజికాభివృద్ధి

అసమానతలను పట్టించుకోని అభివృద్ధి చివరకు ప్రజాస్వా మ్యానికే ప్రమాదం.ఇది కేవలం ఆర్థిక నివేదిక కాదు, ఇది పాలకులకు ఒక హెచ్చరిక లాంటిది, ప్రజలకు ఒక అద్దం లాంటిది, రాజ్యాంగానికి ఒక స్మరణ లాంటిది. భారతదేశం ఈ హెచ్చరికను గమనిస్తే సమా నత్వం ఉన్న దేశంగా మారే అవకాశం ఉంది. అంబేద్కర్ హెచ్చరికలు నేటికీ నిజమవుతు న్నాయి. అసమానతలపై పోరాటం లేకుండా భారత ప్రజా స్వామ్యం నిలబడదని, భారతదేశం ఒకసమానత్వప్రయోగం. ఆ ప్రయోగం విజయం సాధించాలంటే రాజకీయ పార్టీలు రాజ్యాంగానికి విధేయులవ్వాలి, ప్రజలు సమానత్వానికికాప లాదారులవ్వాలని వక్కాణించారు. అసమానతలను పట్టించు కోని అభివృద్ధిచివరకు ప్రజాస్వామ్యానికే ప్రమాదం,అందుకే రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ ప్రభుత్వం, వ్యవస్థలు చేసే తప్పులను ప్రజలే పోరాటాల రూపంలో ఎత్తిచూపిస్తూ అన్నింటిలోనూ సమానత్వాన్ని సాధించుకోవాలి.

డా. ఎ . భాగ్యరాజ్

భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా గుర్తింపు పొందిన దేశం. కానీ అదే సమయంలో ప్రపంచంలో అత్యధిక ఆర్థిక, సామాజిక, లింగ, ప్రాంతీయ అసమానతలు ఉన్న దేశాలలో ఒకటిగా కూడామారుతోంది. ప్రపంచం అభివృద్ధి, వృద్ధి రేటు, జాతీయ స్థూల ఉత్పత్తి (జీడీపీ) అనే పదాలతో మత్తెక్కిపోతున్న ఈ కాలంలో, ఈ ప్రశ్నకు నిర్ద్వంద్వమైన సమాధానం చెప్పే రీతిలో ఉన్నదే ప్రపంచ అసమానతల నివేదిక (వరల్డ్ ఇనీక్వాలిటీ రిపోర్ట్). "అభివృద్ధి అనే పదం గణాంకాల్లో మెరుస్తున్నా, ఆ అభివృద్ధి ఫలాలు సమానంగా ప్రజలందరికీ అందుతున్నాయా? అభి వృద్ధి ఫలాలు ఎవరి చేతుల్లోకి వెళ్తున్నాయి? అనే ప్రశ్న మరింత కీలకంగా మారింది. ఈ రోజు భారత సమాజం ముందు నిలిచిన కఠిన సత్యం. వరల్డ్ ఇనీక్వాలిటీ రిపోర్ట్ తాజా నివేదిక, గత కొన్నేళ్ల గణాంకాలు ఒక స్పష్టమైన సంకేతం ఇస్తున్నాయి.ప్రపంచ సంపద పెరుగుతోంది, కానీ సమానత్వం తగ్గుతోంది. ఈ ప్రపంచ ధోరణిలో భారత దేశం ఒక ప్రధాన ఉదాహరణగా నిలుస్తోంది. వేగవంతమైన ఆర్థిక వృద్ధి, డిజిటలైజేషన్, మౌలిక సదుపాయాలనిర్మాణం ఇవన్నీ ఒకవైపు కనిపిస్తే, మరోవైపు పెరుగుతున్న అసమానతలు భారత ప్రజాస్వామ్యానికి సవాలుగా మారుతున్నాయి. అసమానతలు సంఖ్యల సమస్య కాదు,సమాజ నిర్మాణ సమస్య. అసమానత అనగానే చాలామంది దానిని పేద, ధనిక మధ్య తేడాగా మాత్రమే చూస్తారు. కానీ ప్రపంచ అసమానతల నివేదిక (వరల్డ్ ఇనీక్వాలిటీ రిపోర్ట్) చెబుతున్నది వేరే విషయం. అసమానతలంటే ఆదాయంలో తేడా, సంపదలో కేంద్రీకరణ, అవకాశాలలో లోపం, విద్య, ఆరోగ్యం, ఉపాధిలో అసమాన పంపిణీ, కుల,లింగ, ప్రాంతీయ వివక్షలు. ఇవన్నీ కలిసినప్పుడు ఒక దేశం నిజంగా అభివృద్ధి చెందిందా లేదా అన్నది తెలుస్తుంది. భారతదేశం స్వాతంత్రం పొందిన తరువాత ప్రజలందరికి ఒక గొప్ప హామీ ఇచ్చింది.ఆ హామీ పేరు సమానత్వం. కులం,మతం, లింగం, ఆర్థిక స్థితి ఆధారంగా ఎవ్వరూ వెనుకబడకూడదు అన్నది డా. బి.ఆర్. అంబేద్కర్ దృష్టిలో అసమానత ఒక ఆర్థిక సమస్య కాదు. ఆయన అసమానతను కేవలం ఆదాయం లేదా పేదరిక సమస్యగా చూడలేదు. ఆయనదృష్టిలో అసమానత అనేది సామాజిక నిర్మాణం, కుల వ్యవస్థ ఫలితం, ఆర్థిక దోపిడీకి పునాది,రాజకీయ ప్రజాస్వామ్యానికి ప్రధాన అడ్డంకి అని స్పష్టంగా చెప్పారు. సామాజిక సమానత్వం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం నిలబడదు అని స్పష్టంగా చెప్పారు. అంటే రాజకీయంగా సమానత్వం, సామాజికంగా అసమానత ఈ విరుద్ధత కొనసాగితే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు. నేడు అదే జరుగుతోంది. డా.బి.ఆర్. అంబేద్కర్ దృష్టిలో సమానత్వంభారత రాజ్యాంగం ఆర్టికల్ 14 (సమానత్వం), ఆర్టికల్ 15 (వివక్ష నిషేధం), ఆర్టికల్ 17 (అంటరానితనం రద్దు) చేసింది. కానీ వాస్తవంలో కుల అవకాశాలు సమానంగా లేవు అంబేద్కర్ భయపడిన పరిస్థితి ఇదే. ఆర్థిక అసమానతలపై అంబేద్కర్ ఆలోచన ఒక అపోహని తీవ్రంగా ఖండించారు.ముందు ఆర్థిక సమానత్వం వస్తే,సామాజిక సమానత్వం వస్తుంది అన్న వాదనను ముందుచారు. కానీఆయన చెప్పింది సామాజిక అసమానత ఉన్నంత కాలం, ఆర్థిక సమానత్వం అసాధ్యం. భూమి, వనరులు, పరిశ్రమలు కొద్దిమంది చేతుల్లో ఉంటే, పేద వర్గాలు ఎప్పటికీ విముక్తి పొందలేరని ఆయనవెల్లడించారు. అంబేద్కర్ రాజకీయ పార్టీలను ప్రజాస్వామ్యానికి అవసర



మైన సాధనంగా చూశారు. కానీ ఆయన ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పారు. నేడు రాజకీయ పార్టీలు అధికార సాధనకే పరిమితమవుతున్నాయి కానీ, కులం, మతం, భావోద్వేగాల మీద రాజకీయాలు చేస్తున్నాయి. అసమానతలమూలాలపై మాట్లాడటం లేదు. ఇది అంబేద్కర్ ఆశించినరాజకీయ సంస్కృతి కాదు. భారతదేశంలోని అసమానతల మూలం కుల వ్యవస్థ. కులం జన్మతో నిర్ణయించబడుతుంది, వృత్తి జన్మతోనే బంధించబడుతుంది. గౌరవం కూడా కులంతోనే కొలవబడుతుంది. ఇది ఆర్థిక అసమానతకు మాత్రమేకాదు, మనుషుల మధ్య మానవత్వం లేని విభజనకు కారణమవుతుంది. అంబేద్కర్ కుల వ్యవస్థను ఒకరు పైగా, మరొకరు కిందగా ఉండే వ్యవస్థ అని వెలిబుచ్చారు. ప్రపంచంలో, భారతదేశంలోని అత్యంత ధనిక ఒక శాతం వర్గం అపూర్వమైన సంపదను సొంతం చేసుకుంటోంది, మధ్యతరగతి వర్గం క్రమంగా క్షీణిస్తోంది. కోవిడ్ అనంతరం పేదరికం తగ్గినట్టు కనిపించినా,అసమానత మరింత పెరిగింది. ప్రభు త్వాలు పన్ను విధానాల ద్వారా సంపదను పునర్విభజించ డంలో విఫలమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో భారతదేశం "ఎమర్జింగ్ ఎకానమీగా ప్రశంసలు పొందుతున్నప్పటికీ, అస మానతల విషయంలో ప్రపంచంలోనే ముందంజలో ఉన్న దేశాల జాబితాలోకి చేరుతోంది. భారత ఆర్థిక వ్యవస్థ వేగం గా పెరుగుతోందని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. కానీ వరల్డ్ ఇనీక్వాలిటీ నివేదిగాక వెల్లడించేది ఈ వృద్ధి ఎవరి జీవితాలను మార్చింది అని. భారతదేశంలో సంపద కేంద్రీకరణ అత్యంత ధనిక ప్రజలు దేశ సంపదలో భారీ భాగాన్ని నియంత్రిస్తున్నారు, మరోవైపు, దేశంలోని క్రింది 50 శాతం ప్రజలకు కలిపి ఉన్న సంపద అత్యంతస్వల్పం. ఇది స్వాతంత్ర్యానంతరం ఎప్పుడూ లేని స్థాయిలో సంపద కేంద్రీకరణ పెరిగిందని నివేదికల ధోరణులు సూచిస్తున్నాయి. ఆదాయంకంటే సంపదలోనే తీవ్ర అసమానత, భారత దేశంలో ఆదాయ అసమానత కంటే సంపద అస మానత చాలా ప్రమాదకరంగా మారింది.సంపద అంటే భూమి,ఇళ్లు, పరిశ్రమలు, షేర్లు,వారసత్వ ఆస్తులు, ప్రభుత్వ భూములు, ఖనిజ సంపదలు, ఈ ఆస్తులు కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతున్నాయి. దీని ఫలితంగా పేద కుటుంబాలు తరతరాలుగా పేదలుగానే మిగిలిపోతున్నాయి, ధనిక కుటుంబాలు మరింత ధనికులవుతున్నాయి, ఇది సామాజిక చలనశీలతను పూర్తిగా దెబ్బతీస్తోంది.భారత దేశంలో విద్య,ఆరోగ్యం ఖర్చులు క్రమంగా పెరుగుతున్నాయి.ఉద్యోగ భద్రత తగ్గుతోంది, ఆదాయం స్థిరంగా పెరగడం లేదు, సామాజిక అసంతృప్తి పెరుగుతోంది. ఇది దీర్ఘకాలంలో దేశస్థిరత్వానికే ముప్పుగా మారే ప్రమాదముంది. ఉపాధి లేని వృద్ధితో అసమానతలకు ప్రధాన కారణం, భారతదేశ ఆర్థిక వృద్ధి ఒక ప్రధాన లోపంతో ముందుకెళ్తోంది. యువతలో నిరుద్యోగం పెరుగుతోంది, అనధికార రంగం విస్తరిస్తోంది, కాంట్రాక్ట్, గిగ్ ఉద్యోగాలు పెరిగి భద్రత తగ్గుతోంది.వరల్డ్ ఇనీక్వాలిటీ రిపోర్ట్ సూచన ఏమిటంటే ఉద్యోగాలు సృష్టించని అభివృద్ధి అసమానతలను తప్పనిసరిగా పెంచుతుందని.కులం,లింగం, ప్రాంతం ఇలా బహుముఖ అసమానతలు, భారత అసమానత కేవలం ఆర్థికమేకాదు,అది సామాజికంగా కూడా ఉంది. మహిళల శ్రామికంగా పాల్గొనే రేటు తక్కువ. మహిళల ఆదాయం పురుషులతో పోలిస్తే గణనీయంగా తక్కువ, కుల అసమానత, ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఇంకా భూమి, విద్య, ఉపాధిలో వెనుకబడి ఉన్నాయి. ప్రాంతీయ అసమానతలు కొన్ని రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతుంటే, మరికొన్ని రాష్ట్రాలు మౌలిక సదుపాయాలకే నోచుకోలేకపోతున్నాయి. ఇవన్నీ కలిపి భారతదేశాన్ని బహుముఖ అసమానతల దేశంగా మారుస్తున్నాయి.ప్రపంచ అసమానతల నివేదిక ప్రకారం భారతదేశానికి ఇచ్చే సందేశం సుస్పష్టంగా తెలియజేసింది, అసమానతలను పట్టించుకోని అభివృద్ధి చివరకు ప్రజాస్వామ్యానికే ప్రమాదం.ఇది కేవలం ఆర్థిక నివేదిక కాదు, ఇది పాలకులకు ఒక హెచ్చరిక లాంటిది, ప్రజలకు ఒక అద్దం లాంటిది, రాజ్యాంగానికి ఒక స్మరణ లాంటిది. భారతదేశం ఈ హెచ్చరికను గమనిస్తే సమానత్వం ఉన్న దేశంగా మారే అవకాశం ఉంది. అంబేద్కర్ హెచ్చరికలు నేటికీ నిజమవుతున్నాయి. అసమానతలపై పోరాటం లేకుండా భారత ప్రజాస్వామ్యం నిలబడదని,భారతదేశం ఒకసమానత్వప్రయోగం. ఆ ప్రయోగం విజయం సాధించాలంటే రాజకీయ పార్టీలు రాజ్యాంగానికి విధేయులవ్వాలి, ప్రజలు సమానత్వానికికాపలాదారులవ్వాలని వక్కాణించారు. అసమానతలను పట్టించుకోని అభివృద్ధిచివరకు ప్రజాస్వామ్యానికే ప్రమాదం,అందుకే రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ ప్రభుత్వం, వ్యవస్థలు చేసే

# వ్యవసాయంలోనూ సంస్కరణలు అవసరం

బుగ్గన మధుసూదనరెడ్డి

ఇప్పటివరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి కొద్దో గొప్పో ప్రాముఖ్యత ఇచ్చే పనిలో భాగంగా పీఎం కిసాన్ నిధి,రైతు భరోసా,కొన్ని పంటలకు మాత్రమే ఇస్తున్న నష్ట పరిహారం,రైతు పండించే పంటలకు అతి కొద్దిశాతం మాత్రమే ఇచ్చే సబ్సిడీ విత్తనాలు, ట్రాక్టర్, వ్యవసాయ పరికరాల కొనుగోలు వంటి వాటిపై అరకొరగా మాత్రమే రైతులకు సబ్సిడీగా అందజేస్తున్నారు అనే మాట సత్య దూరం కాదు. అయితే దేశ వ్యాప్తంగా 60 శాతానికి పైగా ప్రజానీకం ఇప్పటికి వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నేపథ్యంలో అయా రంగ అభివృద్ధిపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరింతగా శ్రద్ధ కనబరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. ఎందుకంటే దేశవ్యాప్తంగా వున్న రైతులలో చాలా మటుకు ఎక్కువ భాగం చిన్న,సన్నకారు రైతులు వున్న నేపథ్యంలో వారికున్న అరకొర ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి పెన్షన్ సౌకర్యం కలిగించడంతో పాటు ఏదేని కుటుంబాన్ని పోషించే రైతు అనుకోని పరిస్థితుల్లో ఏదేని ప్రమాదం వల్లనో లేక అన్యూహమైన రీతిలో ఆ రైతుకు మరణం సంభవించినప్పుడో ఆ రైతు తరపున ఆ కుటుంబానికి ఆర్థిక వెసులుబాటు లభించేలా ఆ రైతు తరపున లైఫ్ ఇన్సూరెన్సు సౌకర్యం మన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడితే వారి జీవితాలకు ఎనలేని భరోసాను కల్పించిన వారవుతారు. అదేవిధంగా ఒక చిన్న,పెద్ద కుటుంబాన్ని పోషించే రైతు దురదృష్టవశాత్తు అనారోగ్యం పాలు అయితే ఆయనపై ఆధారపడిన కుటుంబం ఆ రైతుకు వచ్చిన జబ్బును నయం చేసేందుకు తగినంత ఆర్థిక వనరులు వారి దగ్గర లేకపోవొచ్చు. అలాంటి సందర్భాలలో హెల్త్ ఇన్సూరెన్సు అత్యంత అవశ్యకం. ఈ స్కీమ్ సైతం అమలు చేసేందుకు కేంద్రప్రభుత్వాలు ఆలోచించాల్సిన అవశ్యకత ఎంతైనా వుంది. ఇంకా చెప్పుకుంటూపోతే రాత్రనక, పగలనక, వాననక, ఎండనక ఆరుగాలాలు శ్రమించి పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లభించేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర కృషి సల్పాల్సిన గురుతర బాధ్యత వారి



భుజస్కంధాలపై ఎంతైనా వుంది. అదేవిధంగా రైతు సోదరులు పంటలు విత్తే విషయంలో వారు తీసుకునే విత్తనాలపై సబ్సిడీ సౌకర్యం, అలాగే పంటవేసిన తరువాత వాటిని కాపాడే నిమిత్తమై వాడే బయో ఫర్టిలైజర్,బయో ఫెస్టిసైడ్స్ మందులపై సబ్సిడీ సౌకర్యాన్ని ప్రవేశపెడితే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సోదరులకు ఎంతో మేలు చేసిన వారవుతారు. ఇలాంటి సౌకర్యాలు అన్ని ప్రతి రైతు పొందేలా వారికి ఒక ప్రత్యేక కార్డును అందజేస్తే ఎలాంటిపొరపాట్లకు తావు లేకుండా ప్రతిఒక్క రైతు వీటివల్ల లబ్ధి పొందగలడు. అన్నింటికి మించి ఇప్పటి కాలంలో వ్యవసాయరంగం అనేది మోయలేని భారం వంటిది అని ప్రతి ఒక్కరూ భావిస్తూ ఆయా రంగం వైపు వెళ్లాలంటేనే జంకే పరిస్థితులుప్రస్తుతం నెలకొన్న నేపథ్యంలో, ప్రస్తుత యువతరం సైతం ఈ రంగంపైఅనాసక్తి కనబరుస్తున్న నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ఒకటికి, రెండు సార్లు ఆలోచించి ఎలాంటి స్ఫూర్తిదాయకమైన సంస్కరణలు వ్యవసాయరంగంలో చేపడితే యువత వ్యవసాయరంగంపై మొగ్గు చూపుతారో,ఆయా వ్యవసాయ నిపుణులతోచర్చించి మరీ కసరత్తు చేయాల్సిన తక్షణ కర్తవ్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలపై ఎంతైనా వుంది. ఏదిఏమైన అనాదిగా భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలలో ఒక భాగంగా వుంటూ రావడమే కాదు నిన్న,మొన్నటి వరకు ఒక వెలుగువెలిగిన వ్యవసాయ రంగం అనేక కారణాలరీత్యా, ప్రస్తుతం తీవ్ర గడ్డుపరిస్థితులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వ్యవసాయరంగం తిరిగి పూర్వపు వైభవం దిశగా పయనించేలా, అది ప్రస్తుత,రాబోయే తరం యువతకు మంచి లాభదా యకమైన వృత్తిగా మారేలా చేయాల్సిన గురుతర బాధ్యత మాత్రం ముమ్మాటికీ మన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పెద్దలదే అనడంలో ఇసుమంతైనను సందేహంలేదు.ఏమైనాయావత్ దేశానికి పట్టెడు అన్నం పెట్టే అన్నదాతలు తమ వ్యవసాయ రంగంలో ఎలాంటి ఇబ్బందులు,ఒడిదుడుగులు, ఆటుపోట్లు, ప్రతికూల, దయనీయ పరిస్థితులు ఎదుర్కొనకుండా పచ్చగా, సుభి క్షంగా ఉంటేనే మనదేశం అభివృద్ధి పథంలో దూసుకుపోయేది అనేమాట అక్షరసత్యం. ఇప్పటికి దేశావ్యాప్తంగా కూడా మెజారిటీ ప్రజలు ఎక్కువగా ఆధారపడేది వ్యవసాయ మీదే. కాబట్టి మన దేశ పాలకులు ఎక్కువగా వ్యవసాయరంగం మీద ఫోకస్ చేసి, యుద్ధ ప్రాతిపదికన ఆ రంగ అభివృద్ధికి పెద్దపీట వేయాలి.

# విద్యార్థుల వైఫల్యానికి బాధ్యులు ఎవరు?

తిప్పర్తి శ్రీనివాస్

సమాజంలో తరచుగా వినిపించే ప్రశ్నవిద్యార్థి ఎందుకు విఫలమయ్యాడు? పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చినా, ఆశించిన ఫలితాలు రాకపోయినా, భవిష్యత్తుపై నమ్మకం కోల్పోయినా వెంటనే ఆ విద్యార్థినే తప్పుపట్టే ధోరణి మనలో ఎక్కువగా కనిపిస్తుంది. కానీ నిజంగా విద్యార్థి వైఫల్యానికి విద్యార్థి ఒక్కడేబాధ్యుడా?లేక కుటుంబం, ఉపాధ్యాయులు, విద్యావ్యవస్థ, సమాజం అన్నీకలిసి ఈ వైఫల్యానికి కారణమవుతున్నాయా? ఈ ప్రశ్నకు సమాధానం వెతకాల్సిన అవసరం ఉంది. చదువుపై ఆసక్తి లేకపోవడం, క్రమశిక్షణ లోపించడం, సమయాన్ని వృథా చేయడం, మొబైల్ ఫోన్లు-సోషల్ మీడియాకు బానిసకావడం వంటి కారణాలు కొంతవరకు విద్యార్థి వైఫల్యానికి దారితీస్తాయి. లక్ష్యనిర్దేశం లేకుండా చదవడం, కష్టపడాలనే తపన లేకపోవడం కూడా ఫలితాలపై ప్రభావం చూపుతాయి. అయితే ఇవన్నీ విద్యార్థి స్వయంగా ఏర్పరుచుకున్న లోపాలా? లేక అతడిని చుట్టు ముట్టిన పరిస్థితుల ఫలితమా అన్నది ఆలోచించాలి.విద్యార్థి ఎదుగుదలలో కుటుంబం కీలకపాత్ర పోషిస్తుంది. తల్లిదండ్రుల ప్రోత్సాహం, అవగాహన, మార్గనిర్దేశం విద్యార్థి భవిష్యత్తును నిర్దేశిస్తాయి. అయితే కొంత మంది తల్లిదండ్రులు తమ ఆశలను పిల్లలపై బలవంతంగా మోపుతారు. పిల్లల అభిరుచులు, సామర్థ్యాలు గమనించకుండా ఒకే రకమైన కోర్సులు, ఒకే లక్ష్యాలను విధిస్తారు.మరికొందరు చదువుపై శ్రద్ధ చూపకుండా పూర్తిగా ఉపాధ్యాయులపై బాధ్యత నెట్టేస్తారు. ఆర్థిక ఒత్తిళ్లు, కుటుంబ కలహాలు, తల్లిదండ్రుల నిర్లక్ష్యం కూడా విద్యార్థి మనసుపై తీవ్ర ప్రభావం చూపి వైఫల్యానికి దారి తీస్తాయి. కాబట్టి విద్యార్థి పాత్రను విస్మరించలేం. ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు చెప్పే వ్యక్తిమాత్రమే కాదు, విద్యార్థి జీవితానికి మార్గదర్శి. అయితే నేటి విద్యావ్యవస్థలో కొంతమంది ఉపాధ్యాయులు బోధనను కేవలం ఉద్యోగంగా మాత్రమే భావిస్తున్నారు.



విద్యార్థుల మనోస్థితిని అర్థం చేసుకోకుండా, వ్యక్తిగత శ్రద్ధ చూపకుండా యాంత్రికంగా పాఠాలు పూర్తిచేస్తున్నారు. పరీక్షల మార్కులకే పరిమితమై, సృజనాత్మకతను, ఆలోచనా శక్తిని పెంపొందించడంలో విఫలమవుతున్నారు. ఉపాధ్యాయుడు విద్యార్థిని ప్రోత్సహించాల్సినచోట, నిరుత్సాహపరిస్తే అది విద్యార్థి వైఫల్యానికి కారణమవుతుంది. విద్యావ్యవస్థ కూడా విద్యార్థి వైఫల్యంలో ప్రధానపాత్రపోషిస్తుంది. మన విద్యావిధానం ఇప్పటికీ మార్కుల కేంద్రంగా కొనసాగుతోంది. పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించడమే విజయంగా భావించే పరిస్థితినెలకొంది.విద్యార్థి ప్రతిభను, నైపుణ్యాలను, ఆసక్తులను గుర్తించడంలో వ్యవస్థ విఫలమవుతోంది. రాటుదేల్చే పద్ధతి, భారం మోపే పాఠ్యాంశాలు, ఒత్తిడిని పెంచే పరీక్షా విధానం విద్యార్థులను మానసికంగా బలహీనులను చేస్తోంది. కొంతమంది విద్యార్థులు ఈ ఒత్తిడిని తట్టుకోలేక పూర్తిగా వెనుకబడిపోతున్నారు.ఇది విద్యార్థి తప్పుకంటే వ్యవస్థ వైఫల్యంగా భావించాలి. సమాజ ప్రభావం కూడా విద్యార్థి జీవితాన్ని ప్రభావితంచేస్తుంది.సమాజం విజయాన్ని ఒకే కొలమానంతో కొలుస్తోంది.డాక్టర్,ఇంజనీర్, ప్రభుత్వ ఉద్యోగం. ఈ పరిమిత దృక్పథం విద్యార్థుల్లో అనవసరమైన పోటీని,ఒత్తిడిని పెంచుతోంది.వృత్తివిద్య, కళలు, క్రీడలు వంటి రంగాలను తక్కువగా చూడటం వల్ల అనేక మంది విద్యార్థులు తమ సహజ ప్రతిభను వెలికితీయలేకపోతున్నారు. సమాజం అంగీకారం లేకపోవడం వల్ల వారు విఫలులుగా ముద్ర వేయబడుతున్నారు. ఇక సాంకేతిక పరిజ్ఞానం విషయానికి వస్తే, అది విద్యార్థికి వరమా శాపమా అన్నది వినియోగంపై ఆధారపడి ఉంటుంది. సరైన మార్గ నిర్దేశం లేకపోతే ఇంటర్నెట్, సోషల్ మీడియా విద్యార్థిని చదువు నుంచి దూరం చేస్తాయి. ఈ విషయంలో కూడా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది. అంతిమంగా చెప్పాలంటే, విద్యార్థివైఫల్యానికి ఒకరిని మాత్రమే బాధ్యుడిగా చూపడం సరికాదు. విద్యార్థి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యావ్యవస్థ, సమాజం అందరూ కలిసి బాధ్యత వహించాలి. విద్యార్థిని అర్థంచేసుకొని, అతని సామర్థ్యాలకు అనుగుణంగా మార్గనిర్దేశం చేయగలిగితే వైఫల్యం తగ్గుతుంది. తప్పులను చూపించడమే కాకుండా, సరిదిద్దే అవకాశాలు కల్పించాలి. అప్పుడు మాత్రమే విద్యార్థి నిజమైన విజయాన్ని సాధించగలడు. వైఫల్యం అంతిమం కాదు. అది ఒక పాఠం. ఆ పాఠాన్ని

# ప్రజావాక్కు



## ఆర్థిక వెసులుబాటు అవసరం

ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి యువ ఇండియా పాఠశాలల కోసం రుణ పరిమితిని మాఫీచేయాలని కోరడం విద్యారంగంలో ప్రాధాన్యత కలిగిన అంశంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న విద్యా సంస్కరణల వివరాలను కేంద్రానికి తెలియజేస్తూ, ఈ పాఠశాలలు రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణంలో ఎంతకీలకమో ముఖ్యమంత్రి స్పష్టంగా వివరించారు. యువ ఇండియాపాఠశాలలు ఆధునిక మౌలిక వసతులు, నాణ్యమైన బోధన,డిజిటల్ సాంకేతికతతో కూడిన తరగతులద్వారా విద్యార్థులను ప్రపంచస్థాయి పోటీలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఏర్పాటు అవుతున్నాయి. గ్రామీణ- పట్టణ ప్రాంతాల మధ్య ఉన్నవిద్యా అంతరాన్ని తగ్గించి, ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠను పెంచడంలో ఇవి కీలక పాత్ర పోషించనున్నాయి.

- టి. శ్రీనివాస్, చొప్పదండి

## రాష్ట్రాలకు నిధులు పెంచాలి

ఉపాధిపైన తీవ్ర గందరగోళంనెలకొన్న పరిస్థితి కనబడుతుంది.ఒకవేళ ప్రభుత్వం చెపుతున్నట్టుగా ఆస్తుల సృష్టికి తగ్గట్టు ఖర్చు ఎక్కువ అవుతుంది అనుకుందాం. అప్పుడు నేషనల్ లెవల్ మానిటరింగ్ కమిటీలు ఏమి చేస్తున్నట్టు. అసలు చిక్కుఏమిటి కేంద్రం తమబాధ్యతల నుండి తప్పుకోవడమే కదా రాష్ట్రాల ఆదాయాలను లెక్కలోకి తీసుకొనే కొత్త బిల్ తీసుకోస్తాం అని మొత్తుకుంటున్నా అది ఎంత వరకునిజం అనేది అసలుప్రశ్న. రాష్ట్రాలకు తమ అవసరాలకు తగ్గట్టుపనులు చేసుకునే స్వేచ్ఛఇస్తారా లేక ఆర్థిక భారం మాత్రమే మోపుతారా అనేది కూడా అసలు ప్రశ్నే.

- భారత అవినాష్, జనగామ

## పోస్టులను భర్తీ చేయాలి

ఆంధ్రప్రదేశ్ జూనియర్ కళాశాలలో పూర్వకాలంలో లైబ్రేరియన్ పోస్టు జూనియర్ లెక్చరర్ ఇన్ లైబ్రరీ సైన్స్‌గా మార్చారు. శాశ్వత ప్రాతిపదికన ఖాళీలు నింపడానికి సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ ఇచ్చారు. అందులో జోన్ రెండు జోన్ మూడులలో షెడ్యూల్డ్ ట్రైబ్ కేటగిరిలో రెండు పోస్టులు నింపడానికి నోటిఫికేషన్ ఇచ్చారు. క్యారీ ఫార్వర్డ్ పోస్టులను ఓపెన్ క్యాటగిరిగా మార్చమని అర్హత గల నిరుద్యోగులు అందరికీ అవకాశం కల్పించాలి.

- కె.హరికృష్ణ, విజయవాడ

## ఆధార్ సురక్షితమేనా?

దేశంలో ప్రభుత్వ,ప్రైవేటుసేవలకు ఆధార్ తప్పనిసరి గుర్తింపు పత్రంగామారడంతో,దీని వినియోగం విశిష్టస్థాయికి చేరుకుంది. ఈ విస్తృత వినియోగమే ఆధార్‌ను అత్యంత శక్తిమంతమైన సాధనంగా మార్చింది. అదే సమయంలో, ఇది కోట్ల మంది భారతీయుల సున్నితమైన వ్యక్తిగత సమాచారాన్ని కలిగి ఉన్న అతిపెద్దడేటాబేస్‌గామారింది.దీంతో,ఈడేటా ఎంత సురక్షి తం? అనే ప్రశ్న బలంగా వినిపిస్తోంది. ఆన్‌లైన్ ధృవీకరణలో యూఐడీఏఐ సర్వర్ల వద్ద భద్రత ఉన్నప్పటికీ, ప్రధాన సమస్య ఆఫ్‌లైన్ వినియోగంలోనే ఉంది. హోటళ్లు, ప్రైవేటు సంస్థలు ఫోటోకాపీలు, స్కానింగ్‌ల రూపంలో ఆధార్‌ను నిర్లక్ష్యంగా సేకరించి నిల్వ చేయడం డేటా భద్రతకు తీవ్ర ముప్పుగా మారుతోంది. ఇది చట్టబద్ధమైన అవసరమా, దుర్వినియోగమా అన్నదానిపై స్పష్టత కొరవడింది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ప్రైవేట్ పాఠశాలలపై నియంత్రణ అవసరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం విద్యాశాఖలోవినూత్న మార్పులకు శ్రీకారం చుట్టింది. బ్లాక్ బోర్డ్ స్థానంలో గ్రీన్ బోర్డులు వాటికి అనుసంధానంగా ఎలక్ట్రానిక్ పానెల్ బోర్డ్స్ అమర్చారు. ఇంటర్నెట్ కనెక్షన్‌తో ఎంతో ఉపయోగకరమైన సమాచారాన్ని విస్తృతంగా అందరికీ అందించగలుగుతున్నారు. ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు మెరుగైన జీతాలు మంచి సౌకర్యాలు కల్పించినప్పటికీ వారుచక్కగా బోధిస్తూ ఉన్నప్పటికీ విద్యార్థిని విద్యార్థులకు కనీసం నైపుణ్యాలైన చదవడం రాయడం చతుర్విధ ప్రక్రియలుసరిగారావడం లేదు. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల బాటను అధికారులు అనుసరిస్తూ రిజల్ట్స్ పరీక్షల్లో పాస్ మార్కులు శత శాతం రావాలని తీవ్రమైన ఒత్తిడి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కల్పిస్తున్నారు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## కుటుంబ నిర్వహణ ఒక కళ

కుటుంబ నిర్వహణ ఒక కళ. అది అందరికీ లేకపోవడం వల్ల కుటుంబ వ్యవస్థ అతలాకుతలం కావడానికి కారణమౌతుంది. సాటి మానవ ప్రవర్తనపై కనీస అవగాహనలేని దుస్థితి వచ్చింది. మొరటు ప్రవర్తన,సుఖలాలసత్వం,సుఖాలకు అడ్డు పడే రక్తసంబంధీకులనైనా చంపడానికి వెనుకాడకపోవడం. అంత్య నిష్ఠూరంకంటే ఆది నిష్ఠూరమే మంచిదని పిల్లలకు పెళ్లి కాగానే ఇంట్లో వేరుపడేయటం ఆచారమైనది..

-డా. దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# విబి జి రామ్‌జి బిల్లుకు లోక్‌సభ సై



- ఉపాధి హామీ చట్టం రద్దు పట్ల సభ్యుల తీవ్ర ఆందోళన
- ప్రతులను చించేసిన విపక్షాలు
- స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం
- సభాసంప్రదాయాలు పాటించాలని వినతి
- విపక్షాల ఆరోపణలను తిప్పికొట్టిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్
- సభ నేటికి వాయిదా

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. "వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్(గ్రామీణ్ (విబి జి రామ్ జి) పేరుతో రూపొందించిన ఈ బిల్లుపై గురువారం సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. అయితే, బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, డిఎంకే నాయకులు టిఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ధర్మేంద్ర యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల సభ్యులు.. జి రామ్‌జి బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా సభలో ఆందోళన చేపట్టారు. ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడంఅంటే జాతిపితను అవమానించడమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుతో రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ఆరోపించారు.

మరోవైపు జి రామ్‌జి బిల్లును కేంద్ర మంత్రి శివ రాజ్ సింగ్ చౌహాన్ సమర్థించారు. బిల్లుపై లోక్‌సభలో మాట్లాడిన శివరాజ్ సింగ్.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలకు నెహ్రూ పేరును పెట్టిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి పేర్లు మార్చాలనే దురుద్దేశం ఉందంటూ ప్రియాంక గాంధీచేసిన వ్యాఖ్యలనుసైతం ఆయన ఖండించారు. పేర్లు మార్చాలనే ఉద్దేశం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం కేవలం పనిపై మాత్రమే దృష్టి పెడుతోందని చెప్పుకొచ్చారాయన. ఎంజిఎన్‌ఆర్ ఇజిఎ అవినీతి సాధనం తప్ప మరొకటి కాదని, అందరితో చర్చించిన తర్వాతే కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు. కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కామెంట్స్‌పై ప్రతిపక్ష సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు ఎంపీలు సభ వెల్‌లోకి ప్రవేశించి.. బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బిల్లు ప్రతులను చించేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓంబిర్లా మాట్లాడుతూ.. 'కాగితాలను చించివేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడికి పంపలేదు. దేశం మిమ్మల్ని చూస్తోంది'. అని విపక్ష సభ్యులను హెచ్చరించారు. బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని చెప్పారు. దీంతో మరింత ఆగ్రహానికి గురైన విపక్ష సభ్యులు.. బిల్లు ప్రతులను చించిపడేశారు. వీరిఆందోళనల మధ్యే బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. అనంతరం సభను వాయిదా వేశారు.

సభ వాయిదా పడిన తరువాత పార్లమెంట్ వెలుపల ప్రియాంక గాంధీ వాద్రా మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జి రామ్‌జి బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. "బిల్లులోని వివరాలను చదివిన ఎవరికైనా గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎలా పూర్తి కాబోతోందో అర్థమవుతుంది. ఈ బిల్లు వలన రాష్ట్రాలపై మరింత ఆర్థిక భారం పడనుంది. రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశంఉంది. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ పథకం పేదలకు అండగాఉండేది. కానీ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లు పేదలకు పూర్తి వ్యతిరేకంగా ఉంది"అంటూ కేంద్రప్రభుత్వం తీరుపై ప్రియాంక గాంధీ తీవ్ర విమర్శలు చేశారు.

కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ మాట్లాడుతూ.. లోక్‌సభలో విపక్ష సభ్యులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో బిల్లు కాగితాలను చించివేశారని.. ఇది ఖండించాల్సిన అంశమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు చోటు లేదన్నారు. జీ రామ్‌జీ బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని.. అయినప్పటికీ విపక్ష సభ్యులు బిల్లు ప్రతులను చించడం దారుణమన్నారు. ప్రజల ప్రయోజనాల కోసమే ఈ బిల్లును తీసుకురావడం జరిగిందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట్లాడుతూ.. లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు ఏమాత్రం ఆమోదనీయం కాదన్నారు. మీకు వ్యతిరేకించే హక్కుఉంది. కానీ, ఈ రకమైన ప్రవర్తనసరికాదు. బిల్లు ప్రతులను చించివేయడం, విమానాలు తయారుచేయడం, స్పీకర్‌పై విసరడంసరికాదు. దేశంలోనేఅతిపురాతన పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్‌పార్టీ సభ్యులు.. ఇలా ప్రవర్తించడం గర్హనీయం. బిల్లుకు పెట్టిన పేరును విపక్ష సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. కానీ, రాముడి పేరు ఆ మహాత్మా గాంధీకి ఎంతో ఇష్టమైన పేరు. ఆయన తుదిశ్వాస విడిచే సమయంలోనూ హే రామ్ అనే అన్నారు అంటూ కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఇక లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు.



# యుట్యూబర్ ఇంట్లో ఇడి సోదాలు

## కోట్ల విలువైన కార్లు సీజ్

## పిఎంఎల్ఎ కింద కేసు నమోదు

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఓ యూట్యూబర్ ఇంట్లో సోదాలు చేసింది. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ యాప్‌ల ద్వారా కోట్ల రూపాయలు సంపాదించినట్లు అందిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేసినట్లు తెలిపింది. ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్‌కు చెందిన అనురాగ్ ద్వివేది అనే యూట్యూబర్ ఇంట్లో సోదాలు నిర్వహించి లంబోర్ఘిని ఉరుస్, బీఎండబ్ల్యూ జెడ్4, మెర్సిడెస్ బెంజ్ వంటి తొమ్మిది ఖరీదైన స్పోర్ట్స్ కార్లను స్వాధీనం చేసుకుంది.

అనురాగ్ తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా 'స్కై ఎక్స్ఛేంజ్' వంటి పలు నిషేధిత బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసేవాడని ఇడి అధికారులు తెలిపారు. దేశంలో ఆన్‌లైన్ బెట్టింగ్ చట్టవిరుద్ధమైనప్పటికీ, అతని ప్రచార వీడియోలు చూసి పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ యాప్‌లలో చేరినట్లు దర్యాప్తులో తేలింది. ఈ యాప్‌ల ద్వారా వచ్చిన అక్రమ సంపాదనను మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద దర్యాప్తు చేస్తున్నారు. హవాలా ఆపరేటర్లు, బినామీ బ్యాంకు ఖాతాలు (మ్యూల్ అకౌంట్స్), మధ్యవర్తుల ద్వారా నగదు రూపంలో చెల్లింపులు స్వీకరించినట్లు అది కారులు గుర్తించారు.

ఈ డబ్బును చట్టబద్ధమైనదిగా చూపించేందుకు ప్రయత్నిస్తూ లగ్జరీ కార్లు, ఇతర ఖరీదైన వస్తువులు కొనుగోలు చేసినట్లు తేలింది. అంతేకాకుండా, ఈ అక్రమ సంపాదనతో దుబాయ్‌లో స్థిరాస్తులు కొనుగోలు చేసినట్లు కూడా ఇడి దర్యాప్తులో వెల్లడైంది. ఈ నెట్‌వర్క్‌పై పశ్చిమ బెంగాల్ పోలీసులు కూడా సిలిగురిలో సోదాలు నిర్వహించారు. సోను కుమార్ ఠాకూర్, విశాల్ భరద్వాజ్ అనే మరో ఇద్దరు నిందితులను గుర్తించారు. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరు ఉన్నారు, ఎంత మొత్తం అక్రమంగా సంపాదించారనే కోణంలో ఇడి దర్యాప్తు ముమ్మరం చేసింది.

# నాకిష్టమైన పదం టారిఫ్స్

## 10 నెలల్లో 8 యుద్ధాలు ఆపా: అమెరికా అధ్యక్షుడు ట్రంప్



**వాషింగ్టన్, డిసెంబరు 18:** ఇంగ్లీష్ భాషలో నాకు అత్యంత ఇష్టమైన పదం 'టారిఫ్స్' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఆ టారిఫ్‌లతోనే తాను అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఎనిమిది యుద్ధాలను ఆపానని పేర్కొన్నారు. సుంకాల వల్లే ఇది సాధ్యమైందని ట్రంప్ పునరుద్ఘాటించారు. తన ముందు అధ్యక్షుడిగా ఉన్న జో బైడెన్ దేశాన్ని గందరగోళ పరిస్థితుల్లోకి నెట్టి తన చేతుల్లో పెట్టారని ఆయన తీవ్రంగా విమర్శించారు. దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన 79 ఏళ్ల ట్రంప్ తన ప్రభుత్వ 2026 అజెండాను ఆవిష్కరించారు. కెనడా, మెక్సికో, భారత్ వంటి దేశాలపై విధించిన టారిఫ్‌ల వల్లే అమెరికా ఆర్థిక వ్యవస్థకు మేలు జరిగిందని సమర్థించుకున్నారు. "టారిఫ్‌ల వల్ల మేం అనుకున్నదానికంటే చాలా ఎక్కువ డబ్బు సంపాదించాం" అని తెలిపారు. వలసలు, ద్రవ్యోల్బణం వంటి సమస్యలకు బైడెన్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. తాను అధికారం చేపట్టే నాటికి దేశం గందరగోళంలో ఉంది. ఇప్పుడు దాన్ని నేను సరిదిద్దుతున్నాని ట్రంప్ పేర్కొన్నారు.



# ఎఐ రాక... అందరికీ మంచిదే

## - ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, డిసెంబరు 18:** టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతున్న వేళ... ఎఐ రాకతో అందరికీ మంచే జరుగుతుందని ప్రపంచ కుబేరుడు, టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్ అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ప్రజలు డబ్బు ఆదా చేసుకోవాల్సిన అవసరమే ఉండదని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాకతో "యూనివర్సల్ హై ఇన్‌కమ్" (అందరికీ అధిక ఆదాయం) అందుబాటులోకి వస్తుందని మస్క్ జోస్యం చెప్పారు. ఎఐ, రోబోటిక్స్ రంగాల్లో వస్తున్న విప్లవాత్మక మార్పుల వల్ల పేదరికం పూర్తిగా తొలగిపోతుందని, సంప్రదాయ ఉద్యోగాల అవసరం కూడా తగ్గుతుందని పునరుద్ఘాటించారు. ఉత్పాదకత విపరీతంగా పెరిగితే, గాలి మాదిరిగానే డబ్బే అసంబద్ధంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

అయితే, మస్క్ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 600 బిలియన్ డాలర్ల సంపద కలిగిన వ్యక్తి, ఇతరులకు డబ్బు దాచుకోవద్దని సలహా ఇవ్వడం విడ్డూరంగా ఉందని పలువురు నెటిజన్లు ఎద్దేవా చేస్తున్నారు. "అన్నీ ఉచితంగా లభిస్తే, వస్తువులను ఉత్పత్తి చేయడానికి ఎవరికి ప్రోత్సాహం ఉంటుంది?" అని ఒకరు ప్రశ్నించగా, "అందరికీ ఆదాయం వచ్చినా, అధిక ఆదాయం అనే నిర్వచనం ఎప్పటికప్పుడు మారుతూనే ఉంటుంది" అని మరొకరు అభిప్రాయపడ్డారు.

# బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు భారత్‌కు

- అధికారికంగా జనవరి 1న స్వీకరణ
- బదలీ చిహ్నాం అందించిన బ్రెజిల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** బ్రిక్స్ అధ్యక్ష పదవి తాజాగా భారత్‌కు దక్కింది. బ్రెజిల్ నుండి భారత్‌కు ఈ బాధ్యత బదిలీ అయ్యింది. 2026 జనవరి 1న భారత్ అధికారికంగా బ్రిక్స్ అధ్యక్షపదవిని చేపట్టనుంది. బ్రిక్స్ అధ్యక్ష పదవి బదిలీచిహ్నాల ద్వారా బ్రెజిల్ బలమైన సందేశాన్ని అందించింది. 2024లో రష్యా నుండి అందుకున్న ఉక్కు సుత్తి తర్వాత, బ్రెజిల్ అమెజాన్ రెయిన్‌ఫారెస్ట్ నుండి రీసైకిల్‌చేసిన కలపతో తయారు చేసిన సుత్తిని భారత దేశానికి బహూకరించింది. బ్రెజిల్‌కు చెందిన బ్రిక్స్ ప్రతినిధి మోరిసియో లిరియో మాట్లాడుతూ, ఈచిహ్నాం స్థిరమైన అభివృద్ధి, భాగస్వామ్యాల బలం, భారతదేశ నాయకత్వంపై విశ్వాసాన్ని సూచిస్తుందని అన్నారు. డిసెంబర్ 11-12 తేదీలలో బ్రెసిలియాలో నిర్వహించిన బ్రిక్స్ షెర్పాస్ సమావేశం, కేవలం ప్రతీకాత్మక అంశాలపై కాకుండా, నిర్దిష్ట పురోగతిని సమీక్షి ంచడంపై దృష్టి సారించింది. 2025 వరకు బ్రెజిల్ అధ్యక్ష పదవిలో సాధించిన విజయాలను 11సభ్యదేశాల ప్రతినిధులు సమీక్ష నిర్వహిం చారు. బ్రెజిల్ విదేశాంగమంత్రి మోరో వియెరామాట్లాడుతూ, బ్రిక్స్ ఔచి త్యాన్ని ఇకపై కేవలం దౌత్య ప్రకటనలద్వారా కొలవలేమని, సాధారణ ప్రజల జీవితాలపై దానినిజమైన ప్రభావంద్వారా ఆధారపడి

# వివాహ వివాదం.. తల్లిదండ్రులను చంపి, ముక్కలుగా నరికిన కిరాతకుడు

## ఉత్తర ప్రదేశ్‌లో దారుణం



**లక్నో, డిసెంబరు 18:** ముస్లిం భార్య వల్ల వివాదం నేపథ్యంలో ఓ వ్యక్తి అత్యంత దారుణా నికి పాల్పడ్డాడు. గ్రైండింగ్ రాయితో తల్లిదండ్రు లను కొట్టిచంపాడు. మృతదేహాలను ముక్కలుగా నరికాడు. ఆభాగాలను సిమెంట్ సంచుల్లో పట్టు కెళ్లినదిలోపడేశాడు. వృద్ధదంపతుల మిస్సింగ్‌పై దర్యాప్తుచేసిన పోలీసులు చివరకు నిందితుడిని అరెస్టుచేశారు. యుపిలోని జౌన్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 62 యేళ్ల శ్యామ్ బహదూర్ రిటైర్డ్ రైల్వే ఉద్యోగి. 60 యేళ్ల భార్య బబితతో కలిసి అహ్మద్‌పూర్‌లో నివసిస్తున్నాడు. వారికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కాగా, ఐదేళ్లకిందట ఇంజినీర్ అయినకొడుకు అంబేష్ కోల్‌కతాకు చెందిన ముస్లిం మహిళను పెళ్లిచేసుకున్నాడు. ఈ జంటకు ఇద్దరు పిల్లలు. అయితే కొడుకు మతాంతర వివాహాన్ని తల్లి దండ్రులు అంగీకరించలేదు. ముస్లిం భార్యను విడిచిపెట్టాలని కొడుకుఅంబేష్‌కు తండ్రి తెగేసి చెప్పాడు. దీంతో ఈ విషయమై చాలాకాలంగా ఆ కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి. మరోవైపు ముస్లిం భార్యను వదిలేయాలని అంబేష్ నిర్ణయించాడు దీనికి ఆమెకూడా అంగీకరించింది. భరణం కింద రూ. 5లక్షలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో అంబేష్ మూడు నెలల కిందట కోల్‌కతానుంచి సొంత గ్రామానికి చేరుకున్నాడు. తల్లిదండ్రుల ఇంట్లో ఉంటున్నాడు. భార్యకు భరణంఇచ్చేందుకు రూ.5లక్షలు ఇవ్వాలని తల్లిదండ్రులతో గొడవ పడుతున్నాడు. ఈనెల 8న డబ్బువిషయమై తల్లి దండ్రులు, అంబేష్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆగ్రహించిన అతడు గ్రైండింగ్ రాయిలో తల్లి బబితతలపై కొట్టడంతో ఆమె కుప్పకూలిపోయింది. ఇదిచూసి తండ్రి శ్యామ్ ఆందోళన చెందాడు అరిచి స్థానికులను అప్రమత్తం చేశాడు. అయితే అదే గ్రైండింగ్‌రాయితో తండ్రితలపై పలుమార్లు కొట్టిచంపాడు. తర్వాత మృతదేహాలను రంపంతోనరికాడు. సిమెంట్ సంచుల్లో శరీరభాగాలను మూటకట్టి కారులో తీసుకెళ్లి సమీపంలోని నదిలో పడేశాడు.



# సూపర్ పవర్ అంత ఈజీ కాదు

## ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** భారతదేశం సూపర్ పవర్ హోదా వైపు దూసుకుపోతున్నప్పటికీ, ఇంకా చేయాల్సిన పని చాలా ఉందని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో ఆయన మాట్లాడుతూ, రాబోయే 30 సంవత్సరాల కాలంలో దేశ ప్రజలందరూ ఎంతో కష్టపడినప్పుడే ఆ లక్ష్యాన్ని చేరుకోగలుగుతామని అన్నారు. ప్రస్తుతం మనంసాధిస్తున్న వృద్ధిని చూసి అలసత్వం ప్రదర్శించరాదంటూ ఉద్యోగ, నైపుణ్య కల్పనలోను, నాణ్యమైన విద్య, ఉత్పాదకత వంటి విషయాల్లోను ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నట్టు చెప్పారు. ప్రస్తుత వృద్ధి గణాంకాలు చూసి మనం ఆర్థిక బలంగా ఉన్నట్టు భావించకూడదని వ్యాఖ్యానించారు. భారతదేశం సూపర్ పవర్‌కాదని, అలా అనుకోవడం పరిణతి లేనితనానికి నిదర్శనమని రాజన్ అన్నారు.

# బెల్జియం కోర్టులో మెహుల్ చోక్సీకి పెద్ద షాక్

## త్వరలోనే భారత్‌కు అప్పగింత



**బ్రస్సెల్స్, డిసెంబరు 18:** పంజాబ్ నేషనల్ బ్యాంకు రూ.13 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడి పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు, వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీకి బెల్జియంలో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. భారతదేశానికి తనను అప్పగించకుండా నిలువరించాలంటూ దాఖలు చేసిన అప్పీల్‌ను బెల్జియంలోని అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ కసేషన్ తిరస్కరించింది. భారత్‌లో తనకు న్యాయం దక్కదని, తీవ్రంగా హింసకు గురి చేస్తారని చోక్సీ చేసిన వాదనలకు ఎలాంటి ఆధారాలు లేవని న్యాయస్థానంస్పష్టంచేసింది. చోక్సీపై భారత్‌లో కోర్టులు సక్రమంగా పనిచేస్తున్నాయి. అతడికి అన్యాయం జరిగే అవకాశంలేదని పేర్కొంది. అలాగే, అతడు ప్రస్తావించిన 'ఫ్లాగ్రంట్ డినైల్ ఆఫ్ జస్టిస్', హింస, అవమానకరమైన ప్రవర్తనకు సంబంధించిన ఆరోపణలు నమ్మదగినవిగా లేవని స్పష్టం చేసింది. అప్పీల్‌ను తిరస్కరించడమేకాకుండా, చోక్సీకి 104 యూరోల జరిమానా కూడా విధించింది. అయితే, అంతకుముందు అంట్వెర్ప్ కోర్ట్ ఆఫ్ అప్పీల్‌లోని ఇండిక్ట్‌మెంట్ ఛాంబర్ ఇచ్చిన తీర్పును కోర్ట్ ఆఫ్ కసేషన్ సమర్థించింది. మెహుల్ చోక్సీసమర్పించిన పత్రాలు, భారత్‌లో అతడికి వాస్తవంగా తీవ్రమైన ప్రమాదం ఉందని నిరూపించేందుకు సరిపోవని ఇప్పటికే దిగువ కోర్టు తేల్చింది. కోర్టు ఆఫ్ కసేషన్ పాత్ర చట్టం సరిగ్గా అమలైందా? న్యాయపరమైన ప్రక్రియలు పాటించబడ్డాయా?అన్నదాన్ని మాత్రమే పరిశీలించడమేనని స్పష్టంచేస్తూ, ఈకేసులో ఎలాంటి చట్టపరమైన లోపాలు లేవని వెల్లడించింది.

ఇక, మెహుల్ చోక్సీ తన అప్పీల్‌లో అంటిగ్వా నుంచి తనను కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించారన్న ఆరోపణలు, ఇంటర్‌పోల్ రెడ్ నోటీసు తొలగింపు, మీడియా కథనాలు, భారత్‌లో న్యాయమైన విచారణ జరగదన్న వాదనలను ప్రస్తావించాడు. అయితే, 2022 నవంబరులో ఇంటర్‌పోల్‌కు చెందిన సిసిఎఫ్ అతడి పేరును రెడ్ నోటీసు జాబితా నుంచి తొలగించి నప్పటికీ, అది ఈ కేసుపై ప్రభావం చూపదని బెల్జియం కోర్టు స్పష్టంచేసింది. మొదటిసారి అన్ని వివరాలు సమర్పించక పోయినా, అప్పీల్ దశలో పూర్తి వాదనలు వినిపించే అవకాశం లభించినందున చోక్సీ హక్కును ఉల్లంఘించబడలేదని తెలిపింది. కాగా, ముంబై ప్రత్యేక కోర్టు 2018 మే, 2021జూన్‌లో జారీచేసిన అరెస్టువారెంట్లు చెల్లుబాటవుతాయని ఇప్పటికే బెల్జియంలోని దిగువ కోర్టులు తేల్చిన విషయాన్ని కోర్ట్ ఆఫ్ కసేషన్ మరోసారి ధ్రువీకరించింది.

కాగా, బెల్జియం కోర్టు ఇచ్చిన తీర్పుతో వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీని భారత్‌కు అప్పగించే ప్రక్రియకు మార్గంసుగమమైంది. అయితే, చోక్సీ 2018 జనవరిలో, పిఎన్‌బి కుంభకోణం వెలుగులోకి రావడానికి కొద్ది రోజుల ముందే భారత్‌ను విడిచిపెట్టాడు. ఈ కేసులో సిబిఐ ఆరోపణల ప్రకారం.. మొత్తం రూ. 13 వేల కోట్ల స్కాం కేసులో చోక్సీ ఒక్కరే రూ.6,400 కోట్లను కాజేశాడు. భారత్ అభ్యర్థనమేరకు 2018 డిసెంబరులో ఇంటర్‌పోల్ అతడి పేరును రెడ్ నోటీసులో చేర్చింది. 2024 ఆగస్టు 27న భారత్ బెల్జియంకు అధికారికంగా చోక్సీ అప్పగింత అభ్యర్థన పంపింది. విచారణ సమయంలో అతడి భద్రత, మానవ హక్కులు, వైద్య అవసరాలు, జైలు సదుపాయాలపై బెల్జియంకు ఇండియా హామీలు కూడా ఇచ్చింది. తాజా తీర్పుతో చోక్సీ భారత్‌కు రప్పించే ప్రయత్నాలకు మరింత బలం చేకూరినట్టయింది.

# సంక్షిప్తంగా..

## బంగ్లాదేశ్‌లో మరో రెండు భారత వీసా కేంద్రాలు మూసివేత

**ఢాకా, డిసెంబరు 18:** పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌లో మరో రెండు భారత వీసా కేంద్రాలు మూతపడ్డాయి. రాజ్‌షాహి, ఖుల్నాలోని వీసా కేంద్రాలను భారత్ మూసేసింది. రాజధాని ఢాకాలోని వీసా కేంద్రాన్ని ఇప్పటికే భారత్ మూసివేసిన విషయం తెలిసిందే. బంగ్లాదేశ్ నాయకులు, అసాంఘిక శక్తుల నుంచి బెదిరింపులు నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా వీసా కేంద్రాలను భారత్ మూసివేసింది. భద్రతా పరిస్థితుల దృష్ట్యా రాజ్‌షాహి, ఖుల్నాలోని వీసా కేంద్రాలను మూసివేస్తున్నాం. వీసా దరఖాస్తు కోసం గురువారం బుక్ అయిన అపాయింట్‌మెంట్ స్లాట్‌లను మరో తేదీకి మారుస్తాం' అని భారత్ ప్రకటించింది. మరోవైపు ఢాకాలోని జమున ఫ్యూచర్ పార్క్‌లో భారత వీసా అప్లికేషన్ సెంటర్ భారత్ బుధవారం మూసివేసిన విషయం తెలిసిందే.

## బంగ్లాలో రాజకీయ సంక్షోభం భారత్‌కు ముప్పే: వాజిద్

**ఢాకా, డిసెంబరు 18:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజిబ్‌వాజేద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బంగ్లాలో రాజకీయ సంక్షోభం భారత్‌కు పెద్ద ముప్పు అని పేర్కొన్నారు. ఆ దేశంలో ఇప్పటికే ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నెలకొన్నాయని ఆరోపించారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సాజిబ్‌వాజేద్ ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే యేడాది ఫిబ్రవరిలో బంగ్లాలో ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. దీనిపై స్పందిస్తూ.. ప్రజాస్వామ్యాలను అణగదొక్కేలా ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. ఇస్లామిక్ పార్టీలకు అధికారం కట్టబెట్టాలనే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ మార్పు భారత భద్రతపై ప్రత్యక్షమైన ప్రభావం చూపనుందన్నారు.

## క్షమాపణ చెప్పకపోతే చంపేస్తానని సిఎం నితీష్‌కు వార్నింగ్

**పాట్నా, డిసెంబరు18:** బీహార్‌లో హిజాబ్ వ్యవహారం ముదురుతోంది. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ వ్యవహారశైలిని ఇప్పటికే విపక్ష పార్టీలు దుమ్మెత్తిపోస్తుంటే ఇప్పుడు దాయాది దేశానికి చెందిన ఓ గ్యాంగ్‌స్టర్ బెదిరింపులకు దిగాడు. పాకిస్థాన్‌కు చెందిన ఒక గ్యాంగ్‌స్టర్ షాజాద్ భట్టి వీడియో సందేశం ద్వారా బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను హెచ్చరించారు. వైద్యురాలి హిజాబ్‌ను తొలగించినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాడు. లేదంటే చంపేస్తానంటూ బెదిరించాడు రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి ఇలా ప్రవర్తిస్తాడా? అని ప్రశ్నించాడు. తక్షణమే క్షమాపణ చెప్పాలని కోరాడు. చెప్పకపోతే పరిణామాలు తీవ్రంగా ఉండవచ్చుని వార్నింగ్ ఇచ్చాడు. గ్యాంగ్‌స్టర్ వీడియోను పరిశీలిస్తున్నట్లు బీహార్ డిజిపి వినయ్‌కుమార్ అన్నారు. వీడియోపై పాట్నా డిజి స్థాయిలో విచారణ జరుగుతోందని మిగతా విషయాలు తర్వాత పంచుకుంటామని చెప్పారు.

## ఓల్డ్ కార్లకు ఢిల్లీలో నో ఎంట్రీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. ముఖ్యంగా పాత వాహనాల విషయంలో ఎలాంటి మినహాయింపులకు తావివ్వడం లేదు. ఢిల్లీ సరిహద్దులతో పాటు నగరంలోనూ వివిధ ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నారు. బీఎస్ 4, ఆపై ప్రమాణాలు ఉన్న వాహనాలకు తప్ప మిగతా వాహనాలను ఢిల్లీలోకి అనుమతించడం లేదు. పాత వాహనాలతో వచ్చే వారికి భారీ మొత్తంలో జరిమానాలు విధిస్తున్నారు. బిఎస్ 3 కార్లలో వచ్చే వారికి రూ.20 వేలు ఫైన్ వేస్తామని హెచ్చరిస్తున్నారు. జరిమానా తప్పించుకోవాలంటే సరిహద్దు నుంచే వెనక్కి వెళ్లిపోవాలని ఆదేశిస్తున్నారు. పోలీసుల తనిఖీలతో ఢిల్లీ, ఫరీదాబాద్ వాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాలుష్య నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి తాము మూల్యం చెల్లించాల్సి వస్తోందని వాపోతున్నారు.

## ఇమ్రాన్ ఖాన్ చెల్లెళ్లపై ఉగ్ర కేసు

**ఇస్లామాబాద్, డిసెంబరు 18:** పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ చెల్లెళ్లపై అక్కడి పోలీసులు యాంటీ టెర్రరిస్ట్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఇమ్రాన్‌ను కలుసుకోవడానికి అధికారులు నిరాకరించడంతో ఆయన సోదరీమణులు అడియాలా జైలు ముందు ఆందోళన చేయగా పోలీసులు వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వారితో పాటు పిటిఐ నేతలు, కార్యకర్తలపైన కేసు నమోదు చేసినట్లు రావల్పిండి పోలీసులు తెలిపారు. పాకిస్థాన్ పీనల్ కోడ్‌లోని సెక్షన్ 120బి (నేరపూరిత కుట్ర) ఆరోపణలు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఇటీవల ఇమ్రాన్ ఖాన్ జైలులో చనిపోయారని ప్రచారం జరిగింది. దీంతో ఆయన కుటుంబ సభ్యులతో పాటు పార్టీ నేతలు, కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలోనే ఇమ్రాన్ ఖాన్‌ను ఉంచిన రావల్పిండిలోని అడియాలా జైలు ముందు ఆందోళనకు దిగారు.

# దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్‌కు నైపుణ్య శిక్షణ

## - ఉపాధి కల్పనకు ప్రభుత్వం కృషి : మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి



**విజయవాడ, డిసెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్ కి సాధికారత, నైపుణ్యం పెంపునకు, ఉఫాధి కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని దివ్యాంగులు, మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. 21 సెంచరీ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సహకారంతో దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్‌కి ఆన్లైన్ ఎంపవర్మెంట్ స్కిల్ డెవలప్ మెంట్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి డా.స్వామి వెలగపూడి సచివాలయంలో గురువారం నాడు జూమ్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ... .రాష్ట్రంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్‌కి నైపుణ్యం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోటీ పరీక్షలకు అవసరమైన సబ్జెక్ట్ బోధనతో పాటు డిజిటల్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, కెరీర్ గైడెన్స్, మెంటార్ షిప్ పై శిక్షణ అందిస్తారని తెలిపారు. ఈ శిక్షణ వారిలో నైపుణ్యాన్ని పెంపొందించి ఉపాధి, ఉద్యోగకాశాలకు బాటలు వేసేందుకు దోహదపడుతుందన్నారు. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాటుపడుతున్నారన్నారు. ఇటీవల సీఎం చంద్రబాబు నాయుడు దివ్యాంగులకు 7 వరాలు ప్రకటించారన్నారు. దివ్యాంగుల కోసం కలెక్టరేట్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో లిఫ్టులు ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. దివ్యాంగులకు త్వరలో ఉచితంగా త్రీవీలర్స్ పంపిణీ చేస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు రూ.6 వేలు పింఛన్ ఇస్తున్నామన్నారు. ట్రాన్స్ జెండర్స్ కి ఫించన్లతో పాటు గుర్తింపు కార్డులు ,రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్ సమాజంలో ఎవరికీ తక్కువ కాదని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు అందిపుచ్చుకుని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. ఈ శిక్షణను ఉచితంగా అందిస్తున్న 21 సెంచరీ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థ ప్రతినిధులను మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి ఈ సందర్భంగా అభినంధనలు తెలియజేశారు.

# పిల్లలను విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

## - అమ్మకానికి ఉన్న ఐదుగురు పిల్లలు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న శిశువుతో సిపి రాజశేఖరబాబు

**విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 18,ప్రభాతవార్త** విజయవాడ పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబుకు రాబడిన పక్కా సమాచారం మేరకు అక్రమంగా పిల్లలను విక్రయిస్తున్న విజయవాడ,సితార సెంటర్ ప్రాంతానికి చెందిన బగళం సరోజినితో పాటు మరో నలుగురు మహిళలను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి విక్రయించడానికి సిద్ధంగా ఉంచిన ముగ్గురు పిల్లలను స్వాధీనం చేసుకుని,ఒక బాలుని విక్రయించగా వచ్చిన నాలుగు లక్షల రూపాయలను గతంలో స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ ్యంలో ఇందులోని నిందితులైన బలగం సరోజిని,షేక్ ఫరీనాలు జైలు నుండి బెయిలుపై విడుదలయ్యారు. వీరి కదలికలపై నిఘాను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం సిపి రాజశేఖరబాబుకు రాబడిన పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసిపి కె.లతాకుమారి,పశ్చిమ ఏసిపి ఎస్‌వి దుర్గారావు,నార్త్ ఏసిపి స్రవంత్‌రాయ్ ల అధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ,భవానీపురం,నున్న సిఐలు వారి సిబ్బందితో కలిసి ఏకకాలంలో దాడులు నిర్వహించారు. భవానీపురం కుమ్మరిపాలెం సెంటర్ సమీపంలో ఐదుగురిని,నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉడా కాలనీ ఏరియాలో ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారించి వారి నుండి విక్రయించడానికి ఉంచి నలుగురు పిల్లలను రూ.3లక్షల30 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేసులో ప్రధాన నిందితురాలైన సరోజిని ఇచ్చిన సమాచారంపై గురువారం ఉదయం టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని మరో పాపను రక్షించారు. భవానీపురం పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో విజయవాడ సితార సెంటర్‌కు చెందిన బగళం సరోజిని,భవానీపురం,గొల్లపూడి ఏరియాకు చెందిన గరికముక్కు విజయలక్ష్మి,భవానీపురం, కుమ్మరిపాలెం ఏరియాకు చెందిన వాడవల్లి బ్లేస్సీ,తెలంగాణ,నాంపల్లి,ఘట్కేసర్ ప్రాంతానికి చెందిన ముక్తిపేట నందిని,గుంటూరు జిల్లా సత్తెనపల్లి గ్రామానికి చెందిన షేక్ బాబా వలిలను అరెస్ట్ చేశారు. నున్న పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో విజయవాడ,దుర్గాపురం ప్రాంతానికి చెందిన ఆమదాల మణి,విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన షేక్ ఫరీనా,విజయవాడ,కబేళా సెంటర్‌కు చెందిన ఐరి వంశీకిరణ్‌కుమార్,కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో నిందితులైన విజయవాడ గుణదల ఏరియాకు చెందిన శంక యోహాన్,అజిత్‌సింగ్‌నగర్,వాంబే కాలనీకి చెందిన శ్రీనివాసరావులను అరెస్ట్ చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ సితార సెంటర్‌కు చెందిన బలగం సరోజిని సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో పిల్లలు లేని వారికి అక్రమంగా పిల్లలను విక్రయించడం వ్యాపారంగా ఎంచుకుంది. ఢిల్లీకి చెందిన కిరణ్ శర్మ అనే అమ్మాయిని,ముంబాయికి చెందిన కవిత,నూరి,సతీష్ అనే వారిని పరిచయం చేసుకుంది. వారు అక్కడి నుండి విజయవాడకు పిల్లలను తీసుకువచ్చి సరోజినికి లక్ష నుండి రెండు లక్షలకు విక్రయించేవారు. సరోజిని పిల్లలు లేని వారిని,సంతాన లేమితో భాధపడేవారిని లక్ష్యంగా చేసుకొని వారికి నాలుగు నుండి ఐదు లక్షల వరకు బేరం కుదుర్చుకుని పిల్లలను విక్రయించేది. సరోజిని నగరంలోని కొంత మందితో కలిసి ఒక ముఠాగా ఏర్పడి ఢిల్లీ,ముంబాయిల నుండి తీసుకువచ్చిన పిల్లలను విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇతరులకు విక్రయించేది.

సరోజినిపై గతంలో హైదరాబాద్ లోని మేడ్‌పల్లి,గోపాలపురంలో, విజయవాడ నున్న కేసులలో అక్రమంగా పిల్లలను విక్రయించిన కేసులో అరెస్ట్ చేశారు.

# కొబ్బరి ధరలు పతనం

**ప్రభాతవార్త నరసాపురం** కొబ్బరి ధర కేవలం మూడు నాళ్ళు ముచ్చటగానే మిగిలిపోయింది. ఇంకా పెరగకపోయినా పరవాలేదు ఒక రూపాయి అటు ఇటు ఉంటే సరిపోతుందని ఎంతో ఆశపడ్డ రైతులకు కొబ్బరి ధర పూర్తిగా నిరాసేపరిచింది. మూడు నెలలు తిరగకుండానే డమాల్మంటూ పడిపోయింది. ఇంకా ఇంకా లాభాలు గడించవచ్చని ఎన్నో కలలు కన్నా కొబ్బరి వ్యాపారస్తులను పీచుపీచు చేసింది. ఉభయగోదావరి జిల్లాలలో కొబ్బరి వ్యాపారం ప్రతి నెల కోట్ల మీద జరుగుతుంది ఈ ఏడాది ఆరంభం నుండి అర్ధ సంవత్సరం వరకు రైతు వద్ద పది నుండి 12 రూపాయలకు కొన్నారు. జూన్ తర్వాత ధరకు అసలు పగ్గాలే లేవు. కాయ 15 నుండి 20 రూపాయల వరకు పరుగులు పెట్టింది. పండగ సీజన్లో రైతు వద్ద 25 రూపాయలకు కొన్న రోజులు కూడా ఉన్నాయి. 1000 కాయ పడితే రైతు చేతికి 20000 వచ్చేవి. ఆ దెబ్బతో రైతుకున్న రుణాలు తలపోట్లు కూడా తీరాయి. కొబ్బరి చెట్టుకు పడి పడి దండాలు పెట్టారు. పది చెట్లు ఉంటే చాలు పండగే పండగ. ఇలాగే చాలాకాలం నడుస్తుందని అవసరమైతే పెరుగుతుందని వ్యాపారస్తులు చెబుతుంటే రైతులు నిజం అని నమ్మారు. అలాంటి ఆశలన్నీ ఒక్కసారిగా కూలిపోయాయి. రైతుకు కొబ్బరి చెట్టు వద్ద ఇప్పుడు కడుతున్న రేటు కేవలం ఏడు రూపాయలు మాత్రమే. కాస్త సైజు బాగుంటే మరో రూపాయి కడుతున్నారు. ధర ఎంతగా పతనం అయిపోతుందని రైతులు ఎవరూ ఊహించలేదు. రేటు కుప్ప కూలిపోవడం రైతులు కూడా తీవ్రంగా దిగాలు పడ్డారు.

# ప్రజల వైద్యుడు వై. రామసుబ్బయ్య కన్నుమూత

### అనంతలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ కోసం అవిశ్రాంత పోరాటం జరిపిన నేత



డాక్టర్ రామ సుబ్బయ్య ఫైల్ ఫోటో

**అనంతపురం, డిసెంబర్ 18, (ప్రభాతవార్త బ్యూరో)** ఆయనకు కోపం అంటే తెలియదు. ఎప్పుడూ నవ్వుతూ రోగులు ప్రేమతో పలకరిస్తూ సేవలను అందిస్తూ వచ్చారు. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా ఉచితంగా, తక్కువ ఫీజులతో వైద్య సేవలు అందించి ప్రజల డాక్టర్ గా గుర్తింపు పొందిన రిటైర్డ్ అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వై రామసుబ్బయ్య (91) ఇక లేరు.. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. డాక్టర్ రామసుబ్బయ్య మృతదేహానికి శుక్రవారం మధ్యాహ్నం అనంతపురంలోని గుత్తి రోడ్ లో గల హరిచంద్ర ఘాట్ లో అంత్యక్రియలు నిర్వహించినట్లు డాక్టర్ రామసుబ్బయ్య కుమారుడు డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ శశాంక్ ఇతర కుటుంబ సభ్యులు నిర్ణయించారు. డాక్టర్ రామసుబ్బయ్య మృతిపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, టిడిపి జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి, సిపిఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ,వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, వైసీపీ నేత కె.వి రమణ తదితరులు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాజీ సైనికులు ప్రత్యేకంగా డాక్టర్ రామసుబ్బయ్య మృతదేహం వద్ద నివాళులర్పించారు. అనంతపురంలో మెడికల్ కాలేజీ కోసం పట్టు వీడని విక్రమార్కునిలా ప్రయత్నించారు. అనంతపురంలో ప్రైవేట్ రంగంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని గతంలో పాలకులు ప్రయత్నించినప్పుడు ప్రభుత్వ రంగంలో కాలేజీ ఏర్పాటు చేయాలని వివిధ రూపాల్లో జరిగిన ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పరోక్షంగా డాక్టర్ రామసుబ్బయ్య కీలకంగా వ్యవహరించారు. అనంతపురం మెడికల్ కాలేజీ అంటేనే డాక్టర్ రామసుబ్బయ్య గుర్తుకొస్తారు. డాక్టర్ రామసుబ్బయ్య 1933 సంవత్సరం జులై ఒకటో తేదీన జన్మించారు. ఆరోజు వైద్యుల దినోత్సవం కావడం విశేషం. ఆరుగురు అన్నదమ్ముల్లో.. డాక్టర్ రామసుబ్బయ్య నాల్గవ సంతానం. వీరి సతీమణి వై సరస్వతమ్మ మూడు నెలల క్రితమే మరణించగా ఇప్పుడు డాక్టర్ రామసుబ్బయ్య గురువారం మన నుంచి దూరమయ్యారు. డాక్టర్స్ డే రోజున జన్మించిన ఆయన.. కాల మహిమో, యాధృచ్ఛికమో గానీ వైద్య వృత్తిని స్వీకరించారు. ఆ వృత్తిలో అంచలంచెలుగా రాణిస్తూ అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల స్థాపనకు అవిరళ కృషి చేశారు.

# ఎపిఇపిడిసిఎల్‌కు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు

### గిరిజన ఆవాసాలకు విద్యుత్ అందించినందుకు జాతీయ స్థాయి గుర్తింపు

**విశాఖపట్నం, డిసెంబర్ 18** వినియోగదారులకు మెరుగైన సేవలతో పాటు నిరంతర విద్యుత్ సరఫరాను అందిస్తూ విశేష కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్)కు ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి అవార్డు లభించింది. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ) ఆధ్వర్యంలో"ఎంపవరింగ్ గ్రోత్, ప్రిజర్వింగ్ రూట్స్ - ది పీఆర్ విజన్ ఫర్ 2047" అనే నినాదంతో ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన 47వ అఖిల భారత పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్ - 2025లో ఏపీఈపీడీసీఎల్ ప్రతిష్టాత్మక 'భారతరత్న శ్రీ అటల్ బీహారీ వాజపేయి జాతీయ అవార్డు' ను సాధించిందని సంస్థ చైర్మన్ !! మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్ తెలిపారు. ఈ అవార్డులను ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, రాష్ట్ర స్పీకర్ శ్రీమతి రీతూ ఖండూరి భూషణ్, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రమేష్ పోఖ్రియల్ 'నిశాంక్', పర్యావరణ !! అటవీశాఖ మంత్రి శ్రీ శుభోద్ ఉనియల్, పీఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజిత్ పాఠక్ ల సమక్షంలో ప్రదానం చేశారు. పీఆర్ఎస్ఐ ఆధ్వర్యంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో, ఏపీఈపీడీసీఎల్ తరఫున అందుకున్న ఈ జాతీయ అవార్డును సంస్థ చైర్మన్ !! మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్ కు పీఆర్ఓ జి.ఎస్.ఎస్.ఎస్.వాసు అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ పృథ్వీతేజ్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖల సహకారంతో ఈపీడీసీఎల్ లో పలు రకాల పథకాల్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ సదుపాయం లేని పీవీటీజీ గిరిజన అవాసాలకు మోలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ గిరిజన న్యాయ మహా అభియాన్ కార్యక్రమం ద్వారా, విద్యుత్ నెట్వర్క్, రహదారులు, రవాణా సదుపాయాలు లేని మారుమూల గిరిజన ప్రాంతాలకు అవసరమైన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు తదితర సామగ్రిని తరలించి, సుమారు 23 వేల గిరిజన కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సదుపాయం కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యుత్ శాఖ సిబ్బంది కృషికి ఆయన అభినందనలు తెలిపారు.

# తోటి విద్యార్థి పెట్టే ఇబ్బందులు తాళలేక విద్యార్థిని ఆత్మహత్య

**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** తోటి విద్యార్థి చేసే ఇబ్బందులు తాళలేక ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిన్న బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే.. ఫత్తేఖాన్‌పేటలో ఎన్ తిరుపాల్ కుటుంబం నివాసం ఉంటోంది. ఆయనకు భార్య స్వాతి, కుమారుడు నాగచైతన్య, కుమార్తె లావణ్య (15)లు ఉన్నారు. లావణ్య సమీపంలోని ప్రియాంక ఇంగ్లీష మీడియం స్కూల్‌లో పదోతరగతి చదువుతోంది. సుమారు నాలుగు నెలల కిందట అదే స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న బాలుడు ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఐలవ్‌యూ అంటూ సందేశం పంపారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు స్కూల్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. యాజమాన్యం పెద్దగా పట్టించుకోలేదు. ఈ క్రమంలోనే పదిహేను రోజుల కిందట బాలిక స్కూల్‌లో బ్లేడ్‌తో ఆత్మహత్యాయత్నం చేసుకుంది. మరోసారి కుటుంబ సభ్యులు స్కూల్ యాజమాన్యంను నిలదీయగా వారు బాలుడికి సపోర్టుగా మాట్లాడారు. ఈ క్రమంలో గురువారం బాలిక స్కూల్‌కు వెళ్లింది. అనంతరం ఏం జరిగిందో ఏమో తెలియదుకాని ఆమె ఇంటికి వెళ్లి చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పనులకు వెళ్లిన కుటుంబసభ్యులు ఈవిషయం తెలుసుకుని, హుటాహుటిన ఇంటికి చేరుకుని బాలికను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# క్విజ్ విజేత కడప, వక్తృత్వపు పోటీలో విజేత తిరుపతి సర్కిల్

## 21న తిరుపతిలో మంత్రి గొట్టిపాటిచే బహుమతుల ప్రదానం



**తిరుపతి రవాణ, డిసెంబర్ 18 ప్రభాతవార్త** ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో కడప జిల్లా విద్యార్థులు, వక్తృత్వ పోటీల్లో తిరుపతి సర్కిల్ విద్యార్థి విజేతలుగా నిలిచారని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ !! మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి వెల్లడించారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ఇంధన పరిరక్షణ అంశంపై జిల్లా స్థాయిల్లో క్విజ్, వక్తృత్వపు పోటీలను నిర్వహించారు. జిల్లాల పరిధిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అయా జిల్లా కార్యాలయాల ద్వారా ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీస్ నుంచి బుధవారం సాయంత్రం ఫైనల్ రౌండ్ పోటీలను నిర్వహించారు. క్విజ్ పోటీల్లో కడప జిల్లా నుంచి జీవీవీ నాగిరెడ్డి (10వ తరగతి, ఏపీ మోడల్ స్కూల్, ఖాజీపేట), ఇ. నాగ రిషిత (10వ తరగతి ఏపీ మోడల్ స్కూల్, ఖాజీపేట), వై. ప్రణీత్ రెడ్డి (9వ తరగతి, ఎస్పీ సీఎం మున్సిపల్ హై స్కూల్, రామేశ్వరం, ప్రొద్దటూరు), వి. వైష్ణవి (9 వ తరగతి, వై వి ఎస్ మున్సిపల్ హై స్కూల్, ప్రొద్దటూరు) బృందం విజేతగా నిలిచింది. ఇక ఎస్. అఫీఫా ఫిర్దౌజ్ (9వ తరగతి), ఎంసీ సాయికిరణ్ (9వ తరగతి), పి సమీరా భాను (9వ తరగతి), కె ప్రణీత సాయి శ్రీ యాదవ్ (8వ తరగతి), రవీంద్ర విద్యానికేతన్ కర్నూలు బృందం ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే పి. ధాత్రి సాయి (9వ తరగతి) కే. మోక్షి త (9వ తరగతి, జిల్లా పరిషత్ హై స్కూల్, వరిగొండ), జి. రూపిక (9వ తరగతి) ఎస్కే సనీలా (9వ తరగతి, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల కావలి) బృందం తృతీయ స్థానంలో నిలిచింది. వక్తృత్వపు పోటీల్లో విజేతగా తిరుపతి సర్కిల్ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వక్తులతో పోటీల్లో తిరుపతి సర్కిల్ గూడూరులోని సిఎస్ ఎం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జె. అద్రిజా రావు మొదటి స్థానంలో నిలువగా, చిత్తూరు జిల్లా పైపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కే. మనీషా ద్వితీయ స్థానాలు.

# రాష్ట్ర భవిష్యత్ నిర్మాణానికి కలెక్టర్ల సదస్సు ఉపయుక్తం

### - స్వర్ణాంధ్ర 2047-10 సూత్రాలపై విస్తృత చర్చ - ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల విద్య, ఆరోగ్య రక్షణకు అధిక ప్రాధాన్యత: మంత్రి కొలుసు పార్థసారథి

**విజయవాడ, డిసెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకోవడం అభినందనీయమని మంత్రి కొలుసు పార్థసారథి హర్షం వ్యక్తం చేశారు. ఏపీ సచివాలయంలోని ప్రచార విభాగంలో మంత్రి పార్థసారథి రెండు రోజుల పాటు నిర్వహించిన 5వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ విశేషాలను గురువారం మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవస్థలన్నీ నిర్వీర్యమైన స్థితిలో అధికారం చేపట్టిన దార్శనీకుడు చంద్రబాబు నాయుడు కేవలం 18 నెలల వ్యవధిలోనే రాష్ట్రంలో వ్యవస్థలన్నింటినీ పట్టాలెక్కించారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించి, ఆర్థికంగా బలోపేతం చేసి 11 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను తీసుకువచ్చారని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిగా రెండు రోజుల కలెక్టర్ల సమావేశం జరిగిందని, కలెక్టర్ల మధ్య అబివృద్ధి, సంక్షేమంలో పోటీ తత్వాన్ని పెంపొందించేలా చర్చలు జరిగాయని మంత్రి పార్థసారథి వివరించారు. ప్రజలకు వేగంగా సుపరిపాలన అందించేలా, పలు సమస్యల పరిష్కారం దిశగా సమావేశం జరిగిందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ గా కలెక్టర్ ప్రారంభించిన ముస్తాబు కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలుచేయాలని సీఎం ఆదేశించారన్నారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీ విద్యార్థుల విద్య, ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వారి భవిష్యత్తు కోసం ప్రత్యేకంగా ఐఐటీ, నీట్ తదితర పోటీ పరీక్షలకు శిక్షణ తరగతులు నిర్వహించాలని సీఎం ఆదేశించారని తెలిపారు. పీజీఆర్ ఎస్ లో లక్షల సంఖ్యలో సమస్యలు ప్రభుత్వం దృష్టికి వస్తున్నాయని, ఆ సమస్యల పరిష్కారానికి లాజికల్ పద్ధతిలో పరిష్కరించాలని, ఆర్థికేతర సమస్యలన్నింటినీ వీలైనంత త్వరలో పరిష్కరించాలని సీఎం ఆదేశించారని తెలిపారు. నిర్దిష్ట కాల పరిమితి లో రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని, రీసర్వే, 22 ఎ, పాస్ పుస్తకాల జారీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారని మంత్రి తెలిపారు.

# భారీగా పట్టుబడిన గంజాయి

**ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో, డిసెంబర్18,ప్రభాతవార్త** తూర్పుగోదావరి జిల్లా గోకవరంలో గంజాయి భారీగా పట్టుబడింది. గోకవరం మండలం కామరాజు పేట గ్రామ శివారులో 22 బస్తాలలో సుమారు 405 కేజీల గంజాయిని గోకవరం పోలీసులు సీజ్ చేసారు. మహీంద్రా మ్యాక్సీ పికప్ వ్యాన్‌లో గంజాయి తరలిస్తుండగా దాడి చేసి పోలీసులు పట్టుకున్నారు పోలీసుల రాకను గమనించి వ్యాన్ వదిలి ఇద్దరు నిందితులుపరారయ్యారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ. 2 కోట్ల 2 లక్షల 50 వేల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గోకవరం ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు .



# సిఎం..డిసిఎం చిత్రపటాలకు పట్టుగూళ్లతో అభిషేకం

**రామకుప్పం,డిసెంబర్ 18 ప్రభాతవార్త** చిత్తూరు జిల్లా రామకుప్పంలోని వెలుగు కార్యాలయంలో గురువారం పట్టుసాగు రైతులు, ప్రజాప్రతినిధులు సిఎం చంద్రబాబునాయుడు,డిసిఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పట్టుగూళ్లతో అభిషేకం నిర్వహించారు.ప్రభుత్వ విప్‌డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌చైర మ్‌న్ పిఎస్ మునిరత్నం,పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు మాట్లాడుతూ రాయలసీమలో అత్యధికంగా పట్టుగూళ్ల సాగు చేసే కుప్పం రైతులను ఆదుకునేందుకు గత ప్రభుత్వ పాలనలో బకాయిలు ఉన్న 1.74కోట్ల నిధులను సిఎం చంద్రబాబునాయుడు విడుదల చేశారన్నారు.హంద్రీ-నీవా జలాలతో కుప్పంను సస్యశ్యామల ం చేస్తున్నారన్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే ప ంటలపై రైతులు మక్కువ చూపాలన్నారు. పట్టుసాగు చేపట్టే రైతులకు అందిస్తున్న రాయితీలను వివరించారు.

# తిరుమలలో ఆలయం ముందు తమిళనాడు రాజకీయ బ్యానర్ ప్రదర్శన

### - చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించిన టిటిడి

**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రఖ్యాతిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకొండపై కొందరు తమిళభక్తులు ప్రదర్శించిన రాజకీయనేతల బ్యానర్ వివాదాస్పదంగా మారింది. ఏకంగా దేవదేవుని ఆలయం ముందు గొల్లమండపం సమీపంలోనే తమిళనాడు భక్తులు ఈ బ్యానర్‌ను పట్టుకుని ప్రదర్శించడం మహా అపచారంగా భక్తులు భావిస్తున్నారు. అనూహ్యంగా జరిగిన పరిణామంతో తమిళనాడు భక్తులపై చట్టపరమైన చర్యలుంటాయని టిటిడి అధికారులు హెచ్చరిక చేశారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పవిత్రతను కాపాడటమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం చట్టం కూడా అమలుచేస్తోంది. పుణ్యక్షేత్రంలో గోవింద నామం తప్ప మరేలాంటి నినాదాలు,ఉచ్చరణలు వినిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పలు దఫాలు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ప్రస్తుత టిటిడి ధర్మకర్తలమండలి కూడా ఈ చట్టం కఠినంగా అమలుచేసేలా ఆలయం ముందు రాజకీయనాయకులుగానీ, ప్రజాప్రతినిధులుగానీ ఎటువంటి రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని చట్టం తీసుకువచ్చారు.




రాజకీయాలకు సంబంధించిన ఎటువంటి ప్రదర్శనలు గానీ నిషేధం. దీని పర్యావసానంగా గత ఏడాదిగా తిరుమలలో రాజకీయ వ్యాఖ్యలు,విమర్శలు వినిపించడంలేదు. అలాంటిది తాజాగా గురువారం ఉదయం శ్రీవారి ఆలయం ముందు గొల్లమండపం సమీపంలో తమిళనాడులోని ఏఐఏడిఎంకె విద్యార్థి విభాగం నాయకులు పి.గజమురుగన్, ఎం.బాల పేర్లతో తమిళనాడు మాజీ సిఎం పళనిస్వామి, దివంగత సిఎం జయలలిత "మధురై జిల్లా తిరుపరకున్రం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఆ పార్టీ మాజీమంత్రి ఫోటోలతో తమిళనాడులో 2026 ఎన్నికల్లో మాజీ సిఎం ఎడపాటి పళనిస్వామి ముఖ్యమంత్రి కావాలని, ఆయన నాయకత్వంలో పార్టీ అధికారంలోకి రావాలని బ్యానర్‌ను సినిమాటిక్ శైలిలో చూపించే రీల్స్‌ను సృష్టించారు. ఇదీ కాస్త సామాజికమాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఏకంగా ఆ పార్టీ విద్యార్థివిభాగం నాయకులు ఇబ్బందుల్లో పడ్డారు. ఏకంగా శ్రీవారి ఆలయం ముందు భారీ బ్యానర్ ప్రదర్శించడం ఆలయ భద్రత వైఫల్యాన్ని మరోసారి స్పష్టం చేసింది.

# చిరుధాన్యాల వివిధ అంశాలపై లఘు చిత్రం

### - అనంత సుస్థిర వ్యవసాయ వేదిక కన్వీనర్ వై.వి.మల్లారెడ్డి

**అనంతపురం బ్యూరో, డిసెంబరు 18 ప్రభాతవార్త** అనంత సుస్థిర వ్యవసాయ వేదిక ఆధ్వర్యంలో చిరుధాన్యాల యొక్క వివిధ అంశాలపై 60 సెక్షన్ల లఘు చిత్రం (షార్ట్ ఫిల్మ్) రీల్ తయారీ పోటీ లను నిర్వహించడం జరుగుతోందని ఆసక్తిగలవారు పాల్గొనాలని వేదిక కన్వీనర్ వై.వి.మల్లారెడ్డి కోరారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వై.వి.మల్లారెడ్డి మాట్లాడుతూ చిరుధాన్యా లను పెంచడం, చిరుధాన్యాల విలువ జోడింపు, చిరుధాన్యాల యొక్క పంట/వంటకాలు, చిరుధాన్యాల వినియోగం-ఆరోగ్య ప్రయోజనాలు, చిరుధా న్యాల యొక్క వినూత్న మార్కెటింగ్ అంశాల్లో ఏదో ఒక అంశంపై లఘు చిత్రం రీల్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. రీల్స్‌ను తెలుగు, హిందీ, ఇంగ్లీషులో తయారు చేయవచ్చన్నారు. అన్ని వయసుల వారు పాల్గొన వచ్చని, అయితే ప్రతి వ్యక్తి ఏదైనా ఒక భాషలో, ఒక అంశంమీద మాత్రమే సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఆడియో, వీడియో ఫైల్ ఎంపీ4 ఫార్మెట్ లో ఉండాలన్నారు. ఈ ఎంట్రీ లను, ఫైళ్లను ఈనెల 22వ తేదీ మధ్యాన్నం 12 గంటలులోగా సమర్పించాల్సి ఉంటుందన్నారు. ప్రతి కేటగిరిలో మోదటి రెండు ఎంట్రీలకు 2026 జనవరి రెండవ వారంలో అనంతపురంలో జరిగే మిల్లెట్ మేళా యొక్క మూడవ ఎడిషన్‌లో ప్రశంసా పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. అన్ని రీల్స్, షార్ట్ ఫిల్మ్‌లను మూడు రోజుల పాటు వేదికవద్ద ప్రదర్శించి సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తామని వై.వి.మల్లారెడ్డి వివరించారు. మీ వీడియోలను ఏదైనా సమాచారం కొరకు 7981391575 ఫోన్ నంబరును సంప్రదించాలన్నారు.

# ఎసిబికి పట్టుబడ్డ బిసి వెల్ఫేర్ డిడి

ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో, డిసెంబర్18,ప్రభాతవార్త జిల్లా కేంద్రం కాకినాడ లో జిల్లా బిసి సంక్షేమ శాఖ కార్యాలయంలో ఏసిబి అధికారుల అకస్మిక దాడిచేశారు.ఈ దాడిలో రూ. 40 వేలు లంచం తీసుకుంటూ డిప్యూటీ డైరెక్టర్ లల్లి, సీనియర్ అసిస్టెంట్ కారెపు సూర్యశివప్రసాద్ లు ఏసిబి అధికారులకు చిక్కారు.

కారుణ్య నియామకం,పెన్షన్ సెటిల్మెంట్ విషయం లో కాట్రేనికోన మం. అడవిపేట కు చెందిన గెద్దాడ చక్రవర్తి నుంచి రూ40 వేలు డిమాండ్ చేయగా ఏసీబీ అధికారులను చక్రవర్తి ఆశ్రయించారు.మాజీ ఉద్యోగి యాదల సత్యనారాయణ ను మధ్యవర్తి గా డిడి లల్లి లంచావతారం ఎత్తారు.

చక్రవర్తి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగి లంచం తీసుకుంటుండగా ఏసిబి డిఎస్పీ కిషోర్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ముగ్గరిని అదుపులోకి తీసుకుని ఏసిబి అధికారులు రిమాండ్ కి తరలించారు.

## నితీష్ కుమార్ రాజీనామా చేయాలి : వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ మగ్దూమ్ మొహిద్దీన్

**గూడూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఇటీవల ఆయన చేస్తున్నటువంటి వింత చేష్టలు అందరికీ విస్మయాన్ని కలిగిస్తున్నాయి. 5 సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన అపార అనుభవం వున్న ముఖ్యమంత్రి నితీష్ కుమార్ మానసిక స్థితి సరిగా లేనందు వల్లే వివాదాస్పద పనులు చేస్తున్నారని వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ మగ్దూమ్ మొహిద్దీన్ పేర్కొన్నారు.

ఇటీవల నూతనంగా ఎంపికైన డాక్టర్లకు నియామక పత్రాలను అందజేసే సమ్వాద్ కార్యక్రమంలో ఆ వేదిక మీద రాజకీయ ప్రతినిధులు, వేదిక ముందు మీడియా, ప్రజలు, మరి ఆ డాక్టర్లకు సంబంధించినటువంటి కుటుంబ సభ్యులు కూడా ఉన్నారన్నారు.

19-12P□g7exHMNWJQE.qxd:19-12P□g7exHMNWJQE.qxd 1/1/02 7:00 AM Page 1



# లోకాయుక్త కర్నూలులోనే.. మానవహక్కుల కార్యాలయం కూడా అక్కడే

## హైకోర్టుకు వివరించిన రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** లోకాయుక్త, ఏపీ మానవ హక్కుల సంఘం కార్యాలయాలను కర్నూలులోనే కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) ఎస్.ప్రణతి హైకోర్టుకు నివేదించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త ఏర్పాటు వ్యవహారం ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని, పాలసీ నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకునేందుకు కొన్ని పరిమితులు ఉంటాయని అని వ్యాఖ్యానించింది. లోకాయుక్త, హెచ్‌ఆర్‌సీ తరలింపు వ్యవహారంపై 2021లో ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్ ప్రతి కోర్టు రికార్డుల్లోకి చేరలేదు. దీంతో విచారణ వాయిదా పడింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది.

రాష్ట్ర విభజన చట్ట నిబంధనలకు విరుద్ధంగా లోకాయుక్త, హెచ్‌ఆర్‌సీ కార్యాలయాలను కర్నూలులో ఏర్పాటు చేయడాన్ని సవాలు చేస్తూ డాక్టర్ మద్దిపాటి శైలజ 2021లో హైకోర్టులో పిల్ వేసిన సంగతి తెలియందే. ఇదే అంశంపై ఏపీ సివిల్ లిబర్టీస్ అసోసియేషన్ (ఠిశిదిలితి) సంయుక్త కార్యదర్శి ఏకేఎన్ మల్లేశ్వరరావు అప్పట్లో పిల్ దాఖలు చేశారు.

ఈ వ్యాజ్యాలు తాజాగా హైకోర్టులో విచారణకు వచ్చాయి. పిటిషనర్ల తరఫు న్యాయవాది డీఎస్ఎన్వీ ప్రసాదబాబు వాదనలు వినిపించారు. హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త కార్యాలయాలను హైదరాబాద్ నుంచి నేరుగా విజయవాడకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు కూడా చేశారన్నారు. అందుకోసం రూ.కోట్లలో ఖర్చు చేశారని ఆయన తెలిపారు. ఆ ప్రయత్నాన్ని విరమించుకుని, కర్నూలులో ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. శ్రీకాకుళం నుంచి కర్నూలుకు వెళ్లాలంటే శ్రమతో కూడుకొన్న విషయం అని అందువల్ల న్యాయస్థానాలు, ట్రైబ్యునళ్లు, న్యాయ సంబంధ సంస్థలు అన్నీ రాజధాని అమరావతిలోని జస్టిస్ సిటీలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వాదించారు. మరోవైపు కర్నూలులో లోకాయుక్త, మానవ హక్కుల సంఘం కార్యాలయాల ఏర్పాటు వ్యవహారం తామిచ్చే తుది తీర్పునకు లోబడి ఉంటామని గతంలో హైకోర్టు స్పష్టం చేసింది. కర్నూలులో ఆ కార్యాలయాలు ఏర్పాటు చేయాలనే ప్రభుత్వం నిర్ణయం అంతిమం కాదని వ్యాఖ్యానించింది. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సవాలు చేస్తూ డాక్టర్ మద్దిపాటి శైలజ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. పిటిషనర్ తరఫు న్యాయవాది డీఎస్ఎన్వీ ప్రసాదబాబు కూడా తన వాదనలు వినిపించారు. కర్నూలులో లోకాయుక్త , ఏపీ హెచ్ ఆర్సీ ఏర్పాటు చేయడం ఏపీ విభజన చట్ట నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ తరఫున వాదించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో పాలన వికేంద్రీకరణ, సీఆర్డీఏ రద్దు చట్టాలను తీసుకురావడం వల్ల ఆ చట్టాలపై హైకోర్టు స్టేటస్ కో ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో కర్నూలులో లోకాయుక్త, హెచ్ సీ ఏర్పాటు సరికాదని తెలిపారు. ప్రభుత్వం తరఫున ఏజీ ఎస్.శ్రీరామ్ వాదనలు వినిపించారు. కర్నూలులో ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన అన్నారు. అక్కడ ఏర్పాటుకు సహేతుకమైన కారణాలు ఉన్నాయని వివరించారు. అమరావతి నుంచి కర్నూలుకు తరలించేందుకు నోటిఫికేషన్ కూడా ఇచ్చామన్నారు .

ఇప్పటికే లోకాయుక్త కర్నూలుకు వచ్చిందని ఆయన తెలిపారు. ఇరువైపు వాదనలు విన్న ధర్మాసనం కర్నూలులో ఏపీ లోకాయుక్త , రాష్ట్ర హెచ్ఆర్ సీ ఏర్పాటు అంశంపై మేము ఇచ్చే తుది తీర్పునకు లోబడి ఉంటుందని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.


సిఎం చంద్రబాబును అభినందిస్తున్న డిసిఎం పవన్ కల్యాణ్

# భూ వివాదాల్లో రాజకీయ నాయకుల ప్రమేయంపై చర్యలు తీసుకోండి

## : సిఎంతో డిసిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ, ఉత్తరాంధ్ర జిల్లాల్లోని పారిశ్రామిక ప్రాంతాల్లో కొన్ని భూ వివాదాల్లో రాజకీయ నాయకుల ప్రమేయంపై ఫిర్యాదులు వచ్చాయని,వాటిపై ఎటువంటి ఉపేక్ష లేకుండా చర్యలు తీసుకోవాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. విశాఖ జోన్ లో ఇలాంటివి ఎక్కువగా జరుగుతున్నాయి. జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హోంశాఖపై చర్చ సందర్భంలో ఈ విషయాన్ని ప్రస్తావించారు.ఎరాజకీయ నాయకుల ప్రమేయం వల్ల అధికారులు కూడా ఏమీ మాట్లాడలేకపోతున్నారు.

భూ వివాదాల్లో రాజకీయ నాయకుల జోక్యాన్ని ఎంత మాత్రమూ సహించొద్దని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు ఆదేశించిన చంద్రబాబు నాయుడు. విశాఖ, విజయనగరం, అనకాపల్లి తదితర జిల్లాల్లో రాజకీయ నాయకుల జోక్యంపై ఫిర్యాదులు రాకూడదని, ఎవరి మీద ఫిర్యాదు వచ్చినా వదిలిపెట్టవద్దని ముఖ్యమంత్రి ఆదేశం.

సౌండ్ పొల్యూషన్ పై ఈ సమావేశంలోనే సౌండ్ పొల్యూషన్ గురించి పవన్ కళ్యాణ్ ౧ ప్రస్తావించారు

మతం పేరుతో విపరీతమైన సౌండ్ పెట్టి కార్యక్రమాలు, వేడుకలు, ప్రార్థనలు చేయడం తప్పు.

ఎక్కడైనా కేవలం చట్టం మరియు సుప్రీంకోర్టు ఆదేశం మాత్రమే అమలులో ఉంటాయి. నిర్దేశించిన డెసిబుల్స్ లోనే సౌండ్ ఉండాలి. ఇందుకు సంబంధించి ఉన్న సుప్రీం కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి. ప్రముఖ ఆంగ్ల దినపత్రిక ˘ది ఎకనామిక్ టైమ్స్ అందించే ప్రతిష్ఠాత్మక ˘బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ పురస్కారం ఏపీ సీఎం చంద్రబాబుకు లభించడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. చంద్రబాబును ఒక దార్శనిక నేతగా పవన్ కళ్యాణ్ అభివర్ణించారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, ఐటీ, గ్రీన్ ఎనర్జీ రంగాలను ప్రోత్సహించడం, పాలనలో సంస్కరణలు తీసుకురావడంలో ఆయన చూపిన చొరవ, కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఖిస్వర్ణాంధ్ర 2047ఖి లక్ష ్య సాధనకు మార్గం సుగమం చేస్తున్నాయని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో పయనించేందుకు చంద్రబాబు చేస్తున్న కృషికి మరింత శక్తి చేకూరాలని ఆకాంక్షి స్తున్నట్లు పవన్ కళ్యాణ్ తన సందేశంలో తెలిపారు. ఆయన మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు.

# . రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ వైపు శరవేగంగా అడుగులు

## : ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ వైపు శరవేగంగా అడుగులు పడుతున్నాయని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సిఎస్ కె.విజయానంద్ అన్నారు. జిల్లా కలెక్టర్ల సమావేశంలో కాస్ట్ ఆప్టిమైజేషన్ ఫ్యూయల్ మరియు ఎనర్జీ కి సంబంధించి ప్రెజెంటేషన్ ఇస్తూ. డీజిల్,పెట్రోల్ వంటి శిలాజ ఇంధనాల ధరలు తగ్గేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.రాష్ట్రంలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులు పూర్తి చేస్తే వినియోగదారులకు సరసమైన ధరలకే వివిధ రకాల ఇంధనాలు అందుబాటులోకి తెచ్చేందుకు వీలు కలుగుతుందని తెలిపారు.

పియం కుసుమ్ పథకం గురించి సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ వివిధ ప్రాజెక్టులు పూర్తయితే ఇంధన ధరలు తగ్గే వీలుందని చెప్పారు.రాష్ట్రం అన్ని విద్యుత్ వనరులు సౌర, గాలి మరియు పంప్డ్ హైడ్రో ఉపయోగించి గ్రీన్ ఎనర్జీకి మార్చడం, నెట్ జీరో ఎమిషన్స్ వైపు ముందుకు సాగడం, రైతులు, పరిశ్రమలు మరియు ఇళ్లకు సరసమైన, నమ్మదగిన విద్యుత్ సరఫరా చేయడం, స్మార్ట్/మైక్రో గ్రిడ్‌లు మరియు సోలార్ రూఫ్‌టాప్ కార్యక్రమాల ద్వారా స్థానిక స్థాయి శక్తి స్వయం సమృద్ధి సాధించడం లక్ష ్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు.

పీఎం కుసుమ్ స్కీమ్ కింద వ్యవసాయ ఫీడర్ సోలరైజేషన్ ద్వారా రాష్ట్రంలో రైతులకు రోజుకు 9 గంటల పగటి వేళ ఉచిత విద్యుత్ సరఫరా అందించడానికి 2,93,587 పంపుల లక్ష ్యంతో 1,162.80 ఎండబ్ల్యూపీ సామర్థ్యానికి పనులు కేటాయించామన్నారు. రూఫ్‌టాప్ సోలార్ స్థాపనలో 20.5 లక్షల మంది ఎస్సీ/ఎస్టీ వినియోగదారులకు ఒక్కొక్కరికి సుమారు 2జూ యూనిట్ సైజ్‌తో 1,198.21 ఎండబ్ల్యూపీ కి పనులు కేటాయించామని, 27.59 లక్షల మంది బిసి వినియోగదారులకు సుమారు 2జూ యూనిట్ సైజ్‌తో సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని వివరించారు.

ప్రభుత్వ ఆస్తులకు సంబంధించిన భవనాలైన పాఠశాలలు, కళాశాలు ఆసుపత్రులు, కార్యాలయాలకు సుమారు 150 లీజూ సాధ్యమైన సామర్థ్యంతో సేకరణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. వయబులిటీ గ్యాప్ పెండింగ్ కింద ఇంట్రాస్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌కు అనుసంధానించిన 1.5 జీడబ్ల్యు / బిడబ్ల్యుహెచ్ బీఎస్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమాల అమలు వల్ల, వచ్చే 3సంవత్సరాల్లో విద్యుత్ కొనుగోలు ఖర్చులో సుమారు రూ.957 నుంచి రూ.2,368 కోట్ల పొదుపు సాధించబడుతుంది. ఇది 26 ఆర్థిక సంవత్సరం ధరల స్థాయిలో మూడు ఆర్థిక సంవత్సరాల్లో విస్తరించి సుమారు రూ..4,635 కోట్ల టారిఫ్‌లలో సంభావ్య తగ్గింపుకు దారి తీస్తుంది. విద్యుత్ కొనుగోలు ఖర్చు 26 ఆర్థిక సం.లో 4.80 రూపాయలు/యూనిట్ నుంచి నీ29 నాటికి 3.99 రూపాయలు/యూనిట్‌కు తగ్గుతుంది. జిల్లా కలెక్టర్లు ఎస్సీ,ఎస్టీ,బీసీ వినియోగదారులతో సహా అన్ని వినియోగదారుల కోసం రూఫ్‌టాప్ సోలార్ సంస్థాపనలను సమీక్షి ంచాలని, పర్యవేక్షి ంచాలని, పీఎం కుసుమ్ అమలు కోసం భూమి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, బీసీస్ సకాలంలో అమలు చేయడాన్ని నిర్ధారించాలని కోరారు.

# పిఎంఎవై గ్రామీణ్‌కు 10 లక్షల మంది దరఖాస్తు

## - గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) గ్రామీణ్‌కు రాష్ట్ర వ్యాప్తంగా 10.42 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ తెలిపారు. వీటిని కేంద్ర ప్రభుత్వం వచ్చే ఫిబ్రవరిలో మంజూరు చేసే అవకాశముందని పేర్కొన్నారు. 2029 నాటికి అర్హులైన ప్రతి ఒక్కరికీ స్థలం,సొంతిల్లు ఉండాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో అజయ్ జైన్ గృహ నిర్మాణ శాఖపై ప్రెజెంటేషన్ ఇచ్చారు.'కూటమి అధికారం లోకి వచ్చిన తర్వాత 3.10 లక్షల గృహాల్ని పూర్తి చేసి,లబ్ధిదారులకు అందించాం. మరో 5.68 లక్షల ఇళ్ల నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయి. చిత్తూరు,శ్రీకాకుళం,అనకాపల్లి,విజయనగరం,పశ్చిమగోదావరి జిల్లాల్లో ఇళ్ల నిర్మాణ పురోగతి బాగుంది. అల్లూరి సీతారామరాజు,ఎన్టీఆర్,గుంటూరు,బాపట్ల,కృష్ణా జిల్లాల్లో ఇళ్ల నిర్మాణ పురోగతి బాగుంది. అ ల ్లా రి సీతారామరాజు,ఎన్టీఆర్,గుంటూరు,బాపట్ల,కృష్ణా జిల్లాల్లో ఇళ్ల నిర్మాణ పురోగతి బాగుంది. అ ల ్లా రి సీతారామరాజు,ఎన్టీ ఆర్,గుంటూరు,బాపట్ల,కృష్ణా జిల్లాల్లో కేటాయించిన గృహాల్లో 53 శాతం కంటే తక్కువ పురోగతి నమోదైంది. వచ్చే ఉగాది నాటికి మరో 5 లక్షల గృహాల్ని పూర్తి చేయాలని సిఎం లక్ష్యాన్ని నిర్దేశించారు. జిల్లాల వారీగా పూర్తి చేయాల్సిన గృహాలకు సంబంధించి లక్ష్యాలు నిర్దేశించాం. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. గృహ నిర్మాణానికి సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ల పనితీరుపై ప్రజల్లో కొంత అసంతృప్తి ఉంది. దీనిపై కూడా దృష్టిపెట్టాలి'అని సూచించారు.

# మూడవ ప్రపంచ తెలుగు మహా సభలకు జస్టిస్ ఠాకూర్ కు ఆహ్వానం

## -ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు, డా.గజల్ శ్రీనివాస్

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 3,4,5 జనవరి 2026 లో శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణంలో జరుగనున్న 3 వ ప్రపంచ తెలుగు మహా సభలకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ గారిని వారి కార్యాలయంలో కలసి 3 జనవరి 2026 ఉదయం 10 గంటలకు తెలుగు మహా సభల ప్రారంభోత్సవ సభకు ఆహ్వానించినట్లు పరిషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు. అలాగే జస్టిస్ మానవేంద్ర రాయ్, జస్టిస్ బి.కృష్ణ మోహన్ , జస్టిస్ చల్లా గుణరంజన్ లను కూడా కలసి ఆహ్వానించినట్లు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.

### గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలు గడువు పెంపు..

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు స్పౌజ్ గ్రౌండ్ కారణాలతో ఇంటర్ డిస్టిక్ ట్రాన్స్ఫర్ దరఖాస్తుల గడువును 22 డిసెంబర్ 2025 వరకు పొడిగించారు.

..ఇప్పటికే దరఖాస్తు చేసినవారు, ఇంకా చేయని వారు ఈ పొడిగించిన గడువులోపు తమ ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చునని సంబంధిత అధికార వర్గాలు తెలిపాయి.

# రాష్ట్రంలో వచ్చే నెలలో పది హోటళ్ల నిర్మాణానికి ఒకేసారి శంఖుస్థాపన

## పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వెల్లడి

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** పది హోటళ్ళ నిర్మాణానికి వచ్చే నెలలో ముఖ్యమంత్రి,మంత్రులు ఒకేసారి శంఖుస్థాపన చేయనున్నారు. 2024-29 పర్యాటక విధానంలో కొత్త హోటళ్ళ నిర్మాణం కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున అనుమతులిస్తోంది. ఈ విషయాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ బుధవారం కలెక్టర్ల సమావేశంలో వెల్లడించారు. కొత్త విధానం ప్రకటించాక ఏడాది వ్యవధిలో 27 కొత్త హోటళ్ళకు అనుమతులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఇందులో మూడు హోటళ్ళు ప్రారంభమైనట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చెప్పారు.

హోం స్టే విధానాన్ని ఇప్పటికే ప్రారంభించాం. ఇందుకు సంబంధించిన పోర్టల్ కూడా అందుబాటులో ఉంది. జిల్లాల్లో హోంస్టేల ఏర్పాటుకు ఎక్కువ మంది ముందుకు వచ్చేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి..ఏడు పర్యాటక హబ్‌లు,25 సర్క్యూట్లు ఇప్పటికే ప్రకటించాం.తొలి దశలో కొండపల్లి,మంగళగిరి,కూచిపూడి,ఏటికొప్పాక తదితర ప్రాంతాల్లో ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు ప్రారంభించనున్నాం. ఎడ్వంచర్ టూరిజం,హౌస్ బోట్లకు కూడా అనుమతులు ఇస్తున్నాం..ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రభుత్వ,ప్రైవేట్ భాగస్వామ్యంలో హోటళ్ళ నిర్మాణం కోసం స్థలాలను కలెక్టర్లు గుర్తించాలి. రెవిన్యూ,ఆర్ అండ్ బీ,జలవనరులు,ఇతర ప్రభుత్వ శాఖల స్థలాలు సేకరించి సిద్ధం చేయాలన్నారు.వీటి వివరాలు వెబ్‌సైట్‌లో పెట్టి హోటల్ నిర్మాణానికి ముందుకు వచ్చే అనుభవం గల సంస్థలకు కేటాయిస్తాం.తిరుపతి,విశాఖపట్నం,బాపట్ల,సూర్యలంకలో హోటళ్ళ నిర్మాణానికి పలు సంస్థలు ముందుకొస్తున్నాయి.బొర్రా గుహలు,సూర్యలంక,సింహాచలం,అన్నవరం,గండికోట,అఖండ గోదావరి,అహోబిలం వంటి ప్రాజెక్టుల పనులు కేంద్ర ప్రభుత్వ సాయంతో చేపడుతున్నాం. వచ్చే జూన్ నాటికి వీటిని పూర్తి చేయాలి. పనుల పురోగతిపై కలెక్టర్లు దృష్టి పెట్టాలి.జిల్లా పర్యాటక మండలి సమావేశాలు నిర్వహించాలి. ఈవెంట్ల నిర్వహణపై కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలి'అని పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ సూచించారు.

# 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' రూపశిల్పి రామ్ సుతార్ కన్నుమూత

## నోయిడాలో కుమారుడి నివాసంలో తుదిశ్వాస విడిచిన సుతార్

## రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ సహా పలువురు సంతాపం

**హైదరాబాద్, డిసెంబరు 18 ప్రభాతవార్త:** గుజరాత్‌లోని స్టాట్యూ ఆఫ్ యూనిటీ, హైదరాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహాల రూపశిల్పి పద్మశ్రీ, పద్మభూషణ్ పురస్కారాల గ్రహీత, ప్రఖ్యాత భారతీయ శిల్పి రామ్ వి. సుతార్ (100) కన్నుమూశారు. వయోభారంతో బాధపడుతున్న ఆయన నోయిడాలోని తన కుమారుడి నివాసంలో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గుజరాత్‌లోని ప్రపంచ ప్రసిద్ధ స్టాట్యూ ఆఫ్ యూనిటీ, హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై కొలువుదీరిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారీ విగ్రహాలకు రూపకల్పన చేసింది రామ్ సుతార్ కావడం విశేషం. 1925 ఫిబ్రవరి 19న మహారాష్ట్రలోని గోందూర్ గ్రామంలో ఒక సాధారణ విశ్వకర్మ కుటుంబంలో రామ్ సుతార్ జన్మించారు. తన అద్భుతమైన ప్రతిభతో శిల్పకళా రంగంలో శిఖరాలను అధిరోహించారు. ఆయన రూపొందించిన అనేక కళాఖండాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. ముఖ్యంగా గుజరాత్‌లోని నర్మదా నదీ తీరంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ గౌరవార్థం నిర్మించిన 182 మీటర్ల స్టాట్యూ ఆఫ్ యూనిటీ విగ్రహం ఆయనకు ప్రపంచవ్యాప్త ఖ్యాతిని తెచ్చిపెట్టింది. అదేవిధంగా, హైదరాబాద్ నగరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 125 అడుగుల అంబేద్కర్ మహా విగ్రహాన్ని కూడా రామ్ సుతార్ తీర్చిదిద్దారు. శిల్పకళా రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1999లో పద్మశ్రీ, 2016లో పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది. ఆయన మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహా పలువురు రాజకీయ, కళారంగ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# యజమానులకు ఇపిఎఫ్ఓ శుభవార్త

## ఉద్యోగుల నమోదుకు ఇఇఎస్2025 పేరుతో ప్రత్యేక పథకం

## ఆరు నెలలపాటు యజమానులకు అవకాశం

**ముంబై, డిసెంబరు 18:** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇపిఎఫ్ఓ) తాజాగా సంస్థల యజమానులకు ఒక కీలకమైన అవకాశాన్ని కల్పించింది. గతంలో వివిధ కారణాల వల్ల తమ ఉద్యోగులను ప్రావిడెంట్ ఫండ్ (పిఎఫ్) పరిధిలోకి తీసుకురాలేని సంస్థల కోసం 'ఎంప్లాయిస్ ఎన్‌రోల్‌మెంట్ స్కీమ్ (ఇఇఎస్)2025' పేరుతో ఒక ప్రత్యేక పథకాన్ని గురువారం ప్రకటించింది. దీని కింద అర్హులైన ఉద్యోగులను స్వచ్ఛందంగా పిఎఫ్ ఖాతాలో నమోదు చేయడానికి యజమానులకు ఆరు నెలల సమయం ఇచ్చింది.ఈ పథకం 2025 నవంబర్ నుంచి ఆరు నెలల పాటు అమల్లో ఉంటుంది. 2017 జూలై 1 నుంచి 2025 అక్టోబర్ 31 మధ్య కాలంలో పీఎఫ్ పరిధిలోకి రాని ఉద్యోగులకు ఈ పథకం వర్తిస్తుంది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని పాత బకాయిలను సులభంగా చెల్లించవచ్చని ఇపిఎఫ్ఓ సూచించింది. ఈ పథకం కింద యజమానులకు భారీ ఊరట కల్పించారు. గతంలో ఉద్యోగి వాటాను జీతం నుంచి మినహాయించని పక్షంలో, యజమాని కేవలం తన వాటా, వర్తించే వడ్డీ, పరిపాలనా ఛార్జీలతో పాటు నామమాత్రంగా రూ.100 జరిమానా చెల్లిస్తే సరిపోతుంది.

ఇప్పటికే విచారణ ఎదుర్కొంటున్న సంస్థలు కూడా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని ఇపిఎఫ్ఓ స్పష్టం చేసింది. 'అందరికీ సామాజిక భద్రత' అనే జాతీయ లక్ష్యాన్ని సాధించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ పథకంపై యజమానుల్లో అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపింది. అలాగే ఎస్ఎంఎస్, ఈమెయిల్స్ ద్వారా సమాచారం అందిస్తామని వివరించింది.

# వ్యవసాయ ఉద్యోగులకు ఫేషియల్ రికగ్నిషన్ యాప్

## వ్యవసాయ కార్యదర్శి సురేంద్ర ఉత్తర్వులు

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వ్యవసాయ, దాని అనుబంధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సమయ పాలన నిమిత్తం ప్రత్యేక యాప్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది. వ్యవసాయ, అనుబంధ శాఖలు, కార్పొరేషన్ల కార్యాలయాల్లో రాష్ట్ర స్థాయి నుండి డివిజన్ వరకూ సంబంధిత కార్యాలయాల్లో ఉద్యోగుల హాజరుపై నిరక్ష ్యం లేకుండా ఉండేలా పనిచేస్తున్న ఉద్యోగుల హాజరుపై నిరక్ష ్యం తావులేకుండా బయో మెట్రిక్, ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ఏర్పాటు చేసింది.

ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ ఉత్తర్వులు విడుదల చేశారు. దీన్ని విధిగా ఉద్యోగులందరూ అమలు చేసేలా చూడాలని వ్యవసాయ, అనుబంధ కార్పొరేషన్ల అధికారులకు స్పష్టం చేశారు.

ఇందుకు బయో మెట్రిక్ ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ప్రత్యేకించి ఏర్పాటు చేయాలని సంబంధిత విభాగాల హెచ్ఓడీ లకు ఆదేశాలు జారీ చేశారు. విధులకు ఆలస్యంగా హాజరయ్యే ఉద్యోగుల పట్ల తీసుకున్న యాక్షన్ టేకెన్ రిపోర్టు లు అందించాల్సిందిగా స్పష్టం చేశారు. ఇందుకు ఐటీ శాఖ ఆధ్వర్యంలో డాష్ బోర్డు ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు.ఉద్యోగుల హాజరుపై ఆన్ లైన్ లో సమాచారం ఉండే విధంగా డాష్ బోర్డు పనిచేయాలని ఐటీ డిపార్ట్ మెంట్ వారికి పనులు అప్పగించారు. కొద్ది రోజుల్లో వ్యవసాయ, అనుబంధ కార్పొరేషన్ల.

# విబిజిరామ్‌జి-2025 బిల్లును వ్యతిరేకిస్తూ సిపిఎం నిరసన

**హైదరాబాద్ (చిక్కడపల్లి) డిసెంబరు 18, ప్రభాతవార్త :** కేంద్రం ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చి నిర్వీర్యం చేసే కుట్రను ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ పేరుతో ఉన్న నరేగా పేరును వీబీజీరామ్‌జీ గా మార్చడాన్ని తప్పుబట్టారు. ఇలా చేయడం అంటే గాంధీని అవమానపర్చడమేనన్నారు. దాన్ని యధావిధిగా చట్ట రూపంలోనే ఉంచి నిధులను పెంచాలనీ, పేరును మార్చొద్దని డిమాండ్ చేశారు. ఆ చట్టం పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలు చేస్తామని ప్రకటించారు. ఆ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురువారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులో సీపీఎం ఆధ్వర్యంలో వీబీజీరామ్‌జీ2025 బిల్లును వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేశారు. ఆ బిల్లు ప్రతులను దహనం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షి ంచాలి.... వీబీజీరామ్‌జీ బిల్లును వెనక్కి తీసుకోవాలి...మోడీ సర్కారు ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలి.. అని నినదించారు.



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్, రాష్ట్ర నాయకులు వెంక్రటాములు, భూపాల్‌బి.ప్రసాద్, ఆశయ్య, శ్రీరామ్ నాయక్, ఉడుత రవీందర్,ఎం.శ్రీనివాస్, బాబూరావు, కోట రమేశ్, విజయ్, పద్మ, ప్రజానంఘాలనాయకులు, నగర కార్యదర్శి వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జాన్ వెస్లీ మాట్లాడారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభు త్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో వికసిత్ భారత్ - రోజ్ గార్, ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు2025 (వీబీగ్రామ్‌జీ బిల్లు)ను తీసుకురావాలనే దుర్మా ర్గపు చర్యను ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపు నిచ్చారు. మహాత్మాగాంధీపేరును తొలగించి, దాని స్థానంలో జీ రామ్ జీ అనే సంక్షిప్త నామాన్ని తీసుకురావడాన్ని వ్యతిరేకించారు. వెనాన పూరిత బిల్లు నుతక్షణ వే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఓవైపురాష్ట్రప్రభుత్వాలఆర్థిక వనరులను దెబ్బతీస్తూ 40శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలని కేంద్రం వమసాయిదా బిల్లులో పెట్టడం దుర్మార్గమన్నారు.

# విచారణలో నోరు విప్పిన ఐ బొమ్మ రవి

## శాటిలైట్ లింక్, క్యూబ్ నెట్‌వర్క్ హ్యాక్ చేసినట్లు వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, డిసెంబరు 18:** ఐ బొమ్మ వెబ్ సైట్ నిర్వాహకుడు రవి కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పోలీసుల విచారణలో అతడు సినిమా పైరసీకి పాల్పడిన విధానాన్ని వెల్లడించాడు. టెలిగ్రామ్ ఛానల్ ద్వారా కొత్త సినిమాల పైరసీ ప్రింట్లతో వ్యాపారం చేసినట్లు ఒప్పుకున్నాడు. గురువారం జరిగిన విచారణలో పైరసీకి సంబంధించిన కీలక వివరాలను రవి వెల్లడించాడు. కేవలం సాధారణ ప్రింట్లే కాకుండా, ఏకంగా క్యూబ్ నెట్‌వర్క్‌ను, శాటిలైట్ లింక్‌ను హ్యాక్ చేసి సినిమాలను హెచ్‌డీ ఫార్మాట్‌లో రికార్డు చేసినట్లు తెలిపాడు. ఈ విధంగా పైరసీ చేసిన సినిమాలను అమ్మేందుకు హెచ్‌డీ హబ్ పేరుతో ప్రత్యేకంగా ఒక టెలిగ్రామ్ ఛానల్ ఏర్పాటు చేసినట్లు చెప్పాడు. ఈ ఛానల్‌లో పైరసీ లింకులను అప్‌లోడ్ చేసి, ఒక్కో లింక్‌కు 100 నుంచి 300 డాలర్ల వరకు వసూలు చేసినట్లు స్పష్టం చేశాడు. ముఖ్యంగా హిట్3, కిష్కిందపురి సినిమాలను శాటిలైట్ లింక్ ద్వారానే పైరసీ చేసినట్లు అంగీకరించాడు. ఈ నేపథ్యంలో, మూడు వేర్వేరు కేసుల్లో విచారణ నిమిత్తం నాంపల్లి కోర్టు ఇమ్మడి రవికి 12 రోజుల పోలీస్ కస్టడీకి అనుమతించింది. కోర్టు ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు గురువారం చంచల్‌గూడ జైలు నుంచి అతడిని అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు.

# నేటి నుండి హైదరాబాద్‌లో అంతర్జాతీయ షార్ట్ ఫిలిం ఫెస్టివల్

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** హైదరాబాద్ వేదికగా ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ జరగనుంది. ఈ నెల 19వ తేదీ నుంచి మూడు రోజుల పాటు ఈ ఫెస్టివల్ జరగనున్నాయి. హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ ప్రపంచ వేదికగా ఎదిగింది. ప్రధానంగా ఈ ఫెస్టివల్‌కు యూరప్, అమెరికా వంటి దేశాల నుంచి సైతం సినిమాలు రావడం విశేషం. దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం స్కూల్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ నిర్వహించనున్నామని అంకురం చిత్ర దర్శకుడు ఉమా మహేశ్వర రావు తెలిపారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 705 షార్ట్ ఫిల్మ్స్ వచ్చాయని, వాటిలో 60 షార్ట్ ఫిల్మ్స్ సెలెక్ట్ చేశామని చెప్పారు.

# ఫిరాయింపు ఆధారాలు లేవనడం విడ్డూరం ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో పార్టీ లోకి ఫిరాయించిన ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను ఆధారాలు లేవు అని స్పీకర్ తోసిపుచ్చడం విడ్డూరంగా ఉందని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇది సిగ్గుచేటు.. స్పీకర్‌కు చట్టం తెలుసా? సుప్రీంకోర్టు మీద గౌరవం లేదా? అని పాల్ ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరా యించినా పార్టీ ఫిరాయించలేదని స్పీకర్ నిర్ణయించడం షాక్‌కు గురి చేసిం దని, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తొలుత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

# వరల్డ్ టెన్నిస్ లీగ్ స్వల్ప విజయాలతో రియాల్టీ హాక్స్, ఈగల్స్




**న్యూఢిల్లీ:** ప్రపంచ టెన్నిస్ లీగ్ 2025 లో భారత్ అరంగేట్రం అద్వితీయంగా ప్రారంభమైంది. తొలి రోజు విబి రియాల్టీ హాక్స్, ఎఒఎస్ ఈగల్స్ స్వల్ప విజయాలతో ప్రారంభమయ్యాయి. మాజీ యుఎస్ ఓపెన్ ఛాంపియన్ డేనియల్ మెద్వెదేవ్, భారత దిగ్గజం రోహన్ బోపన్నతో కలిసి పురుషుల డబుల్స్‌లో విజయం సాధించాడు. ఈ ఎడిషన్‌ను విబి రియాల్టీ హాక్స్ ఆస్ట్రేలియన్ మావెరిక్స్ కైట్స్‌పై 25-21 తేడాతో స్వల్ప విజయంతో ప్రారంభించిన తర్వాత, ఎఒఎస్ ఈగల్స్ గేమ్ ఛేంజర్స్ ఫాల్కన్స్‌పై 18-16 తేడాతో విజయం సాధించి ఆ రోజు మ్యాచ్‌ను ముగించింది. తొలి సెట్ ఆడిన స్విటోలినా తన ప్రత్యేక సంకల్పాన్ని ప్రదర్శించి 2-5 తేడాతో వెనుకబడి మార్తా కోస్ట్యుక్‌ను 7-5 తేడాతో ఓడించి హాక్స్‌కు విజయోత్సాహాన్ని అందించింది. ఆ తర్వాత ఉక్రేనియన్ క్రీడాకారిణి 16 ఏళ్ల మాయాతో కలిసి కోస్ట్యుక్-అంకిత రైనాలను ఒకే స్కోరుతో ఓడించింది. పురుషుల డబుల్స్‌లో కైట్స్ జట్టు ప్రతిఘటనను ప్రదర్శించింది. నిక్ కిర్గియోస్, సురేష్ షాపోవలోవ్ మరియు భాంబ్రీలపై 6-4 తేడాతో విజయం సాధించడానికి సర్వింగ్ మాస్టర్‌క్లాస్ ప్రదర్శించారు. సింగిల్స్‌లో షాపోవలోవ్ విజయాన్ని సాధించాడు. సురేష్‌ను 7-5 తేడాతో తన జట్టును ముందంజలో ఉంచాడు. ఈగల్స్, గేమ్ ఛేంజర్ ఫాల్కన్స్ మధ్య రెండో మ్యాచ్‌లో రోహన్ బోపన్న, సుమిత్ నాగల్ మధ్య పోరాటం హైలైట్‌గా నిలిచింది. నాగల్-పౌలా బడోసా మిక్స్‌డ్ డబుల్స్ సెట్‌ను 6-1 తేడాతో గెలుచుకోగా, బోపన్న 6-2 తేడాతో అద్భుతమైన డబుల్స్ పోరులో విజయం సాధించాడు.

# వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో గెలిచిన సాయిరాజ్, శెట్టి



**న్యూఢిల్లీ:** వరల్డ్ టూర్ 2025 ఫైనల్స్‌లో పురుషుల డబుల్స్ మ్యాచ్ గెలిచిన తొలి భారతీయ జంటగా సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి-చిరాగ్ శెట్టి నిలిచారు. చైనాలో జరిగిన ఫైనల్స్‌లో భారత ఏస్ పురుషుల డబుల్స్ జోడీ సాయిరాజ్, శెట్టి విజయంతో తమ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ జంట మూడు గేమ్‌ల హోరాహోరీ పోరులో స్వదేశీ ఫేవరెట్‌లు మరియు పారిస్ ఒలింపిక్ రజత పతక విజేతలు లియాంగ్ వీ కెంగ్-చాంగ్ వాంగ్ జోడీని 12-21, 22-20, 21-14 తేడాతో ఓడించారు. ఒక గేమ్ వెనుకబడి ఉన్నప్పటికీ పోరాడుతూ, సాయిరాజ్, శెట్టి చివరి గేమ్‌లో కొన్ని అద్భుతమైన అటాకింగ్ షాట్‌లను ప్రదర్శించి, వారి 11వ మ్యాచ్‌లో లియాంగ్‌వాంగ్‌పై వారి నాలుగో విజయాన్ని నమోదు చేశారు. తొలి గేమ్‌లో చైనా జంట ఫ్లాట్ ఎక్స్ఛేంజ్‌లతో తలపడటంతో భారత్ జోడీ మ్యాచ్‌ను పేలవంగా ప్రారంభించింది. మొదటి గేమ్‌ను కేవలం 12 నిమిషాల్లోనే ఓడిపోయిన వారు పెద్దగా పోరాడకుండానే పోటీ లేకుండా కనిపించారు. కానీ, రెండవ గేమ్‌లో అద్భుతంగా పునరాగమనం చేసి 18-12 ఆధిక్యాన్ని సంపాదించారు. అయితే, వారు మరోసారి చైనా ద్వయం చేతిలో 19-20తో వెనుకబడ్డారు. కానీ ఆ తర్వాత, భారత జంట తమ దాడిని ప్రారంభించి లియాంగ్-వాంగ్ పై ఒత్తిడిని తెచ్చింది. దీంతో చైనా జంట పట్టు సడలడంతో ఈసారి భారత జంట దానిని పూర్తిగా ఉపయోగించుకుని టోర్నమెంట్‌కు విజయవంతమైన ఆరంభంతో ముగించింది. ఫలితంగా భారత్ జంట గ్రూప్ ఎ లో మలేషియాకు చెందిన ఆరోన్ చియా-సోహ్ వూయియిక్ ద్వయంతో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నారు.

## రోల్ బాల్ వరల్డ్ కప్..

# ప్రపంచ విజేతగా భారత్

**న్యూఢిల్లీ:** రోల్ బాల్ వరల్డ్ కప్-2025లో భారత పురుషుల, మహిళల జట్లు విజేతగా నిలిచాయి. 2023లో పూణేలో జరిగిన ప్రపంచకప్‌లో కెన్యా చేతిలో ఎదురైన ఓటమికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఈసారి దుబాయ్ గడ్డపై భారత్ రెండు విభాగాల్లోనూ క్లీన్ స్వీప్ చేసింది. భారత మూలాలున్న ఈ క్రీడలో భారత్ జట్లు ప్రపంచ స్థాయి ఆధిపత్యాన్ని చెలాయించాయి. దుబాయ్ వేదికగా గురువారం జరిగిన ఈ టోర్నీ ఫైనల్లో భారత పురుషుల జట్టు 11-10 తేడాతో, మహిళల జట్టు 3-2 తేడాతో కెన్యా పురుషుల, మహిళల జట్లను ఓడించాయి. ఈ గెలుపుతో ప్రపంచకప్ టైటిల్స్‌ను ముద్దాడాయి. ఆసాంతం ఉత్కంఠగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కెన్యా భారత పురుషుల జట్టుకు గట్టి పోటీనిచ్చింది. ఒక దశలో భారత్ వెనుకంజలో నిలిచినప్పటికీ, పుంజుకుని ఈ విజయాన్ని కైవసం చేసుకుంది. ఇది భారత పురుషుల జట్టుకు 5వ ప్రపంచకప్ టైటిల్. మహిళలకు మూడో ప్రపంచకప్ టైటిల్. భారత పురుషుల జట్టు విజయంలో రోహన్ దాభాడే, హితేష్ సింగ్, యష్ రాశియా, హార్షల్ ఘుగే కీలక పాత్ర పోషించాడు. ఈ మెగా ఈవెంట్‌లో భారత్, కెన్యా, పోలాండ్, అర్జెంటీనా, సౌదీ అరేబియా, పాకిస్థాన్ వంటి దేశాలు పాల్గొన్నాయి. కాగా రోలా బాల్ అనేది భారత్‌లో పుట్టి వినూత్నమైన క్రీడ. బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, రోలర్ స్కేటింగ్ కలిసిన ఆట. ప్రతి జట్టులో 12 మంది ఆటగాళ్ళు ఉంటారు. కానీ మైదానంలో ఒకేసారి 6 మంది మాత్రమే ఆడతారు. ఇందులో ఒక గోల్ కీపర్ ఉంటాడు.





# వేలం తర్వాత కెప్టెన్ల ఛేంజింగ్

## మూడు జట్లకు కొత్త వారికి ఛాన్స్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 కోసం అన్ని జట్ల కెప్టెన్ల పేర్లు దాదాపు ఖరారయ్యాయి. మూడు జట్లకు కెప్టెన్లను మార్చేందుకు ఫ్రాంచైజీలు నిర్ణయించాయి. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు కెప్టెన్సీ మారనుంది. గత సీజన్‌లో అక్షర్ పటేల్, ఫాఫ్ డు ప్లెసిస్ సంయుక్తంగా కెప్టెన్లుగా వ్యవహరించారు. కానీ, ఈ సంవత్సరం ఫాఫ్ జట్టులో లేకపోవడంతో, అక్షర్‌ను కూడా పక్కన పెట్టే అవకాశం ఉంది. దీంతో వచ్చే సీజన్‌కు ఢిల్లీ తమ కెప్టెన్‌ను మార్చనుంది. కేఎల్ రాహుల్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త కెప్టెన్‌గా నియమించే అవకాశం ఉంది. రాజస్థాన్ రాయల్స్ వచ్చే ఏడాది కొత్త కెప్టెన్ నేతృత్వంలో ఆడనుంది. వారి రెగ్యులర్ కెప్టెన్ సంజు శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్‌లో చేరాడు. అతని నిష్క్రమణతో, జట్టు రియాన్ పరాగ్‌ను పూర్తి సమయం కెప్టెన్‌గా నియమించనుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ గత సీజన్‌ను అవమానకరంగా గడిపింది. పాట్ కమ్మిన్స్ కెప్టెన్సీలో, జట్టు బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ ఇబ్బంది పడింది. అయితే భారత్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ హైదరాబాద్‌లోకి వస్తాడని, అతనికే కెప్టెన్సీ ఇస్తారనే చర్చ జరుగుతోంది. ముంబై ఇండియన్స్ జట్టుకు హార్దిక్ పాండ్యా కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. గత సీజన్‌లో అతని కెప్టెన్సీలో జట్టు రెండవ క్వాలిఫయర్‌కు చేరుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు రజత్ పాటిదార్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. జట్టు 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత 2025లో తన తొలి ఐపీఎల్ టైటిల్‌ను పాటిదార్ అందించాడు. భారత వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ గుజరాత్ టైటాన్స్‌కు నాయకత్వం వహిస్తాడు. గిల్ కెప్టెన్సీలో, గుజరాత్ గత ఐపీఎల్‌లో ప్లేఆఫ్‌కు చేరుకుంది. శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలో పంజాబ్ కింగ్స్ దశాబ్దం తర్వాత టైటిల్‌ను చేరుకుంది. కానీ ఫైనల్‌లో బెంగళూరు చేతిలో స్వల్ప తేడాతో ఓడిపోయింది. లక్నో సూపర్ జెయింట్స్ వికెట్ కీపర్, బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ వచ్చే ఏడాది జట్టుకు కెప్టెన్‌గా కొనసాగుతాడు. గత సీజన్‌లో రిషబ్ కెప్టెన్సీలో జట్టు ప్రదర్శన పేలవంగా ఉన్నా మరోసారి ఛాన్స్ ఇచ్చింది. చెన్నై సూపర్ కింగ్స్‌కు రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్‌గా కొనసాగుతాడు. సంజు సామ్సన్‌ను జట్టులోకి తీసుకున్నప్పటికీ, గైక్వాడ్ కెప్టెన్సీలో ఎల్లో ఆర్మీ అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. గత ఐపీఎల్‌లో అజింక్య రహానే కోల్‌కతా నైట్ రైడర్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. జట్టు ప్రదర్శన పేలవంగా ఉన్నా రహానే అద్భుతమైన బ్యాటింగ్ అతన్ని మళ్లీ కెప్టెన్‌గా నియమించాలని ఫ్రాంచైజీ నిర్ణయించింది.

# పోరాడుతున్న ఇంగ్లండ్

## 158 రన్స్ ఆధిక్యంలో ఆస్ట్రేలియా





**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న యాషెస్ మూడో టెస్టులో ఇంగ్లండ్ పోరాడుతోంది. ఈ ప్రతిష్టాత్మక సిరీస్‌లో ప్రస్తుతం ఆస్ట్రేలియా 158 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఆడిలైట్ వేదికగా రెండో రోజు గురువారం ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ జట్టు 8 వికెట్లు నష్టానికి 213 పరుగులు చేసింది. క్రీజులో కెప్టెన్ బెన్ స్టోక్స్ (45), జోఫ్రా అర్చర్ (30) ఉన్నారు. వీరిద్దరూ తొమ్మిదో వికెట్‌కు 45 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పారు. ఇంగ్లండ్ బ్యాటర్ల పేలవ ప్రదర్శన కొనసాగుతుండటంతో ఇంకా 158 పరుగులు వెనుకబడి ఉంది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో స్టోక్స్, అర్చర్‌తో పాటు, హ్యారీ బ్రూక్ (45), బెన్ డకెట్ (29) ఫర్వాలే దనిపించారు. వైస్ కెప్టెన పోప్ (3), క్రాలీ (9), రూట్ (19) తీవ్ర నిరాశపరిచారు. ఆస్ట్రేలియా బౌలర్లలో కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ 3 వికెట్లు, లియోన్, బోలాండ్ తలా 2 వికెట్లు, గ్రీన్ మరో వికెట్ సాధించారు. అంతకు ముందు 326/8 ఓవర్ నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆస్ట్రేలియా 371 పరుగులకు ఆలౌట్ అయింది. వికెట్ కీపర్ అలెక్స్ కేరీ (106) టాప్ స్కోరర్‌గా నిలవగా, ఖవాజా (82), స్టార్క్ (54) రాణించారు. కాగా ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో అలెక్స్ క్యారీ బ్యాటింగ్ చేస్తుండగా, బంతి స్పష్టంగా బ్యాట్‌కు తాకినప్పటికీ స్నికోమీటర్ సాంకేతిక లోపం వల్ల స్పైక్ రాలేదు. ఇంగ్లండ్ రివ్యూ తీసుకున్నప్పటికీ స్నికోమీటర్‌లో స్పైక్ చూపించకపోవడంతో థర్డ్ అంపైర్ నాటౌట్‌గా ప్రకటించాడు. అయితే ఈ విషయంపై ఐసీసీ సాంకేతిక లోపాన్ని అంగీకరిస్తూ ఇంగ్లండ్ కోల్పోయిన రివ్యూను తిరిగి ఇచ్చింది.

## వాణిజ్యం

# ఇకపై రైల్వే స్టేషన్లలో ఫ్రీ వైఫై సేవలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** రైలు ప్రయాణీకులకు రైల్వే శాఖ శుభవార్త చెప్పింది. దేశవ్యాప్తంగా అన్ని రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫైని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటించింది. ప్రయాణీకులకు మెరుగైన సౌలభ్యం. సురక్షి తమైన ప్రయాణ అనుభవాన్ని అందించేందుకు డిజిటల్, భద్రతా మౌలిక సదుపాయాలు రెండింటినీ నిరంతరం బలోపేతం చేస్తున్నామని రైల్వేమంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. ఇప్పటికే ఉన్న వనరులను ఉపయోగించి, పార్టనర్‌షిప్ మోడల్‌లో రైల్వేస్టేషన్లలో వై ఫై సేవలను ప్రారంభించారు. వెయిటింగ్‌లో ప్రయాణీకులకు ఇంటర్నెట్ సదుపాయం కల్పించడం, డిజిటల్ ఇండియా ప్రచారాన్ని బలోపేతం చేయడమే దీని ఉద్దేశం.

ఈ సౌకర్యం పెద్ద సంఖ్యలో ప్రయాణీకులకు స్టేషన్‌లో టికెట్ బుకింగ్, ప్రయాణ సమాచారం, ఇతర ఆన్‌లైన్ సేవలను సులభంగా యాక్సెస్ చేయడానికి వీలు కల్పిస్తుంది. రైల్వే స్టేషన్లలో వైఫైని యాక్సెస్ చేయడానికి, ప్రయాణీకులు తమ మొబైల్ నంబర్ ద్వారా ఓటీపీని నమోదు చేయాల్సి ఉంటుందని మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. గుర్తింపు రుజువు, ఈమెయిల్ తదితర వ్యక్తిగత సమాచారం ఏమీ అవసరం లేదని స్పష్టం చేసింది. ఈ వ్యవస్థలో ప్రయాణీకుల గోప్యత, డేటా భద్రతను నిర్ధారించనున్నట్లు తెలిపింది.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

## వరుసగా నాలుగో రోజూ నష్టాల్లోకి జారుకున్న సెన్సెక్స్.. ఐటి షేర్లు



**ముంబయి, డిసెంబరు 18:** అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, అమెరికా మార్కెట్లలో నష్టాలు, ఆసియాలోని ఇతర దేశాల మార్కెట్లు కూడా నష్టాల్లోనే ఉండడం దేశీయ సూచీలకు నెగిటివ్‌గా మారింది. దీంతో దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం ట్రేడింగ్‌ను ఫ్లాట్‌గా ముగించాయి. రోజంతా తీవ్ర ఒడుదొడు కులకు లోనైన సూచీలు, చివరికి స్వల్ప నష్టాలతో సరిపెట్టుకున్నాయి. రోజంతా లాభాల్లో కదలాడిన మార్కెట్లు చివరకు నష్టాలతోనే ముగిశాయి. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, అమెరికా మార్కెట్ల లో నష్టాలు, ఆసియాలోని ఇతర దేశాల మార్కెట్లు కూడా నష్టాల్లోనే ఉండడం దేశీయ సూచీలకు నెగిటివ్‌గా మారింది. దీంతో వరుసగా నాలుగో రోజు కూడా సూచీలు నష్టాలతోనే ముగిశాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాలను మూటగట్టుకున్నాయి. ఐటీ షేర్లలో బలమైన కొనుగోళ్లు కనిపించినప్పటికీ.. ఆటో, మెటల్, ఫార్మా రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి మార్కెట్లను కిందకు లాగింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 78 పాయింట్లు నష్టపోయి 84,482 వద్ద స్థిరపడింది. దీంతో సెన్సెక్స్ వరుసగా నాలుగో రోజు కూడా నష్టాల్లో ముగిసినట్లయింది. ఈ నాలుగు రోజుల్లో సూచీ సుమారు 785 పాయింట్లు కోల్పోయింది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ కేవలం 3 పాయింట్ల స్వల్ప నష్టంతో 24,815.55 వద్ద ముగిసింది. ట్రేడింగ్ సమయంలో సెన్సెక్స్ 542 పాయింట్ల పరిధిలో కదలాడింది. ఒక దశలో 84,238 కనిష్ఠ స్థాయికి పడిపోయి, ఆ తర్వాత 84,780 గరిష్ఠ స్థాయికి చేరింది. సెన్సెక్స్ షేర్లలో టీసీఎస్ దాదాపు 2 శాతం లాభపడి టాప్ గెయినర్‌గా నిలిచింది. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్ 1.7 శాతం చొప్పున లాభపడ్డాయి. అదానీ పోర్ట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, యాక్సిస్ బ్యాంక్ కూడా లాభాల్లో ముగిశాయి. మరోవైపు, సన్ ఫార్మా షేరు 2.7 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. కంపెనీకి చెందిన బస్కా ప్లాంట్‌పై యూఎస్ డ్రగ్ రెగ్యులేటర్ ప్రతికూల నివేదిక ఇవ్వడం ఇందుకు కారణమైంది. టాటా స్టీల్, పవర్ గ్రిడ్, ఏషియన్ పెయింట్స్, ఎల్ టీ, ఎన్టీపీసీ షేర్లు కూడా నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే ఐటీ ఇండెక్స్ 1 శాతానికి పైగా లాభపడగా, పవర్ సెక్టార్ 1 శాతం, ఆటో రంగం 0.5 శాతం నష్టపోయాయి. ఇక అమెరికా ద్రవ్యోల్బణం, నిరుద్యోగ గణాంకాలు, ఇతర అంతర్జాతీయ కేంద్ర బ్యాంకుల వడ్డీ రేట్ల నిర్ణయాల కోసం మదుపరులు వేచి చూస్తున్నారని విశ్లేషకులు తెలిపారు. నిఫ్టీకి 25,700 వద్ద మద్దతు, 25,900 వద్ద నిరోధం ఉందని అంచనా వేస్తున్నారు.




# ఆర్‌బిఐ రెపోరేటు తగ్గింపు

## వడ్డీ రేట్లు తగ్గించిన కెనరా బ్యాంక్

## ఎఫ్‌డీపైనా కొత్త వడ్డీ రేట్లు

## అమల్లోకి వచ్చిన సవరణ రేట్లు

**ముంబై, డిసెంబరు 18:** ఆర్‌బిఐ రెపోరేటు తగ్గించిన నేపథ్యంలో ఆయా బ్యాంకులు వడ్డీ రేట్లు తగ్గిసున్నాయి. ఇదే సమయంలో ఫిక్స్‌డ్ డిపాజిట్లపైనా వడ్డీ రేట్లను సవరిస్తున్నాయి. ఇప్పటికే ఎస్‌బిఐ, ఐడిబిఐ బ్యాంకులు వడ్డీ రేట్లను సవరించగా, తాజాగే కెనరా బ్యాంకు కూడా కీలక రుణ రేట్లు సహా ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను సవరించింది. దీంతో ఈ ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్ లింక్డ్ లోన్లపై వడ్డీ రేట్లు తగ్గుతాయి. కొత్తగా లోన్లు తీసుకునే వారికి తక్కువ వడ్డీకే లోన్లు వస్తాయి. ఇంకా ఫ్లోటింగ్ రేటుపై గతంలో లోన్ తీసుకున్న వారికి లోన్ ఈఎంఐ తగ్గుతుంది లేదా టెన్యూర్ తగ్గించుకోవచ్చు. ఇక ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు తగ్గితే.. గతంలో టెన్యూర్ల కంటే ఇప్పుడు రాబడి తక్కువగా వస్తుంది.

కెనరా బ్యాంకులో ఇప్పుడు ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్ 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఆర్బీఐ తగ్గించినట్లుగానే పూర్తి స్థాయిలో 25 బేసిస్ పాయింట్ల కోత విధించింది. దీంతో గతంలో ఇది 8.25 శాతంగా ఉండగా.. ఇప్పుడు 8 శాతానికి చేరింది. ఈ కొత్త రుణ రేట్లు 2025, డిసెంబర్ 12 నుంచే అమల్లోకి వచ్చాయి. అయితే బ్యాంక్.. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లను (ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్) మార్చలేదు. ఎంసీఎల్‌ఆర్ విషయానికి వస్తే ఓవర్‌నైట్ ఎంసీఎల్‌ఆర్ 7.90 శాతంగా ఉండగా.. ఒక నెల, 3 నెలల ఎంసీఎల్‌ఆర్ వరుసగా 7.95, 8.15 శాతంగా ఉంది. 6 నెలల ఎంసీఎల్‌ఆర్ రేటు 8.50 శాతం, ఏడాది టెన్యూర్ ఎంసీఎల్‌ఆర్ 8.70 శాతంగా, రెండేళ్ల ఎంసీఎల్‌ఆర్ 8.85 శాతంగా ఉంది. మూడేళ్ల ఎంసీఎల్‌ఆర్ 8.90 శాతంగా ఉంది. ఇక ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్ల విషయానికి వస్తే రూ.3 కోట్లకు లోబడిన డిపాజిట్ వడ్డీ రేట్లు సవరించింది. కొత్త వడ్డీ రేట్లు డిసెంబర్ 8 నుంచి అమల్లోకి వచ్చాయి. సవరించిన తర్వాత అత్యధికంగా 555 రోజుల టెన్యూర్ డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 6.15 శాతం వడ్డీ అందిస్తుంది. 444 రోజుల డిపాజిట్లపై వీరికి 6 శాతం వడ్డీ రేటు ఉంది. సీనియర్ సిటిజెన్లకు వీరి కంటే 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ అధికంగా వస్తుంది. ఇక్కడ అంతకుముందుతో పోలిస్తే వడ్డీ రేట్లు తగ్గాయి. గతంలో 444 రోజుల ఎఫ్‌డీపైనే వడ్డీ ఎక్కువగా ఉండేది.

# కష్టకాలం ముగిసింది..: ఇండిగో సిఇఓ పీటర్ ఎల్బర్స్

**కోల్‌కతా, డిసెంబరు 18:** దేశీయ విమానయాన సంస్థ ఇండిగో కార్యకలాపాలు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయని, సంస్థ ఎదుర్కొన్న కష్టకాలం ముగిసిందని ఆ సంస్థ సిఇఓ పీటర్ ఎల్బర్స్ గురువారం ప్రకటించారు. ప్రస్తుతం రోజుకు 2,200 విమాన సర్వీసులను పునరుద్ధరించినట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు ఓ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇటీవల విమాన సర్వీసుల్లో ఏర్పడిన అంతరాయాల నుంచి సంస్థ పూర్తిగా కోలుకుందని స్పష్టం చేశారు. ఈ క్లిష్ట సమయంలో ఇండిగో బృందాలు ఐక్యంగా నిలిచి, కార్యకలాపాలను తిరిగి గాడిలో పెట్టేందుకు ఎంతో కృషి చేశాయని పీటర్ ఎల్బర్స్ ప్రశంసించారు. పైలట్లు, క్యాబిన్ సిబ్బంది, ఎయిర్‌పోర్ట్ సిబ్బంది, కస్టమర్ సర్వీస్ విభాగంతో పాటు ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇంత తక్కువ సమయంలో సమస్యను అధిగమించడం తమ బృంద స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.





# ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు అభినందనలు

**విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

ప్రముఖ వార్తా సంస్థ ఎకనామిక్ టైమ్స్ నుంచి బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపికైన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ముఖ్య మంత్రి దక్షతకు ఈ అవార్డు నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. "ముఖ్యమంత్రి పరిపాలనా దక్షతను గుర్తించి ఎకనామిక్ టైమ్స్ ఈ అవార్డును ప్రకటించడం రాష్ట్రానికే గర్వకారణం. ఆయన దార్శనికతకు, ఆర్థిక సంస్కరణల పట్ల ఆయనకున్న నిబద్ధతకు దక్కిన సరైన గౌరవం ఇది," అని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతూ, మరిన్ని విజయ శిఖరాలను అధిరోహించాలని స్పీకర్ ఆకాంక్షి ంచారు. తన తరపున, శాసనసభ తరపున ముఖ్యమంత్రికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు అయ్యన్నపాత్రుడు వివరించారు.

# అనకాపల్లిలో వాజ్ పేయి విగ్రహావిష్కరణకు హాజరవుతున్న సీఎం చంద్రబాబు



**విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం కొనసాగిస్తున్న సమ్మిళిత అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకు చేపట్టిన అటల్ మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా ఈ నెల 20వ తేదీ సాయంత్రం అనకాపల్లి ఫ్లైఓవర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన వాజ్ పాయి కాంక్ష విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ సందర్భంగా వాజ్ పాయి విగ్రహావిష్కరణకు 10వ పేజీలో

# సిరులు తల్లి కనకమ్మకు మార్గశిర శోభ






ఆఖరి గురువారం పూజలకు పోటెత్తిన భక్తులు

# విశాఖ పోర్టును సందర్శించిన అమెరికా కాన్సులేట్ జనరల్




**విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

యునైటెడ్ స్టేట్స్ కాన్సులేట్, హైదరాబాద్, కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ గురువారం విశాఖపట్నం పోర్ట్ అథారిటీని సందర్శించారు. పోర్ట్ డిప్యూటీ చైర్ పర్సన్ దుర్గేష్ కుమార్ దూబే, పోర్ట్ విభాగాధిపతులు, సీనియర్ అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. పోర్ట్‌లో ఉన్న ఆధునిక మౌలిక వసతులు, సముద్ర వాణిజ్యంలో విశాఖపట్నం పోర్ట్ పోషిస్తున్న కీలక పాత్ర వంటి అంశాలను పోర్ట్ అధికారులు కాన్సుల్ జనరల్‌కు తెలియజేశారు. సరుకు నిర్వహణా సామర్థ్యం, పోర్ట్‌లో కొనసాగుతున్న ఆధునికీకరణ, యాంత్రీకరణ పనులు, పోర్ట్ కార్యనిర్వహణ సామర్థ్యాలను మెరుగుపరచడం, పర్యావరణకు పరిరక్షణకు ఉపయోగపడే కవర్డ్ స్టోరేజ్ సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలను వివరించారు. పునరుత్పాదక శక్తి వినియోగాన్ని ప్రోత్సహించి, కార్బన్ ఉద్గారాలను తగ్గించే లక్ష్యంతో 10వ పేజీలో




# విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఏపీ విద్యారంగంలో గుణాత్మక మార్పులు

## వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్

**విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

మంత్రినారా లోకేష్ విజన్‌తో ఏపీ విద్యా వ్యవస్థ దేశానికి ఆదర్శమని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ వివరించారు. యునెస్కో అధ్యయనంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, బోధన నాణ్యత మెరుగుదలను గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. పాఠశాల భవనాలు, తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్ల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట కూటమి ప్రభుత్వం వేసిందన్నారు. స్మార్ట్ క్లాస్‌రూమ్స్‌తో విద్యార్థులకు ఆధునిక బోధనకు డిజిటల్ విద్యకు ప్రాధాన్యమని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల నియామకాలు, శిక్షణతో విద్యా ప్రమాణాలు పెరిగాయన్నారు. విద్యార్థులకు 10వ పేజీలో

# రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు

## రూ.2.5 కోట్లతో సాగర్‌నగర్‌లో నైట్ ఫుడ్ కోర్టు




# గంటా గ్రీవెన్స్‌లో ఎమ్మెల్యే కొండ్రు మురళి

## సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి

10లో

# ఏపీఈపీడీసీఎల్‌కు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు

## గిరిజన ఆవాసాలకు విద్యుత్ అందించినందుకు జాతీయ స్థాయి గుర్తింపు




# గ్రేటర్‌లో సైకిల్ ట్రాక్‌ల నిర్మాణం

## ప్రతిపాదనలు సిద్ధం చేయాలంటూ జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశం



**విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

విశాఖ నగరంలో పలు ప్రాంతాల్లో సైకిల్ ట్రాక్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ పరిధిలోని ముడసర్లోవ, రాడిసన్ బ్లూ నుంచి సాగర్ నగర్ తదితర ప్రాంతాలలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజుతో కలిసి పర్యటించారు. జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ, నగర ప్రజలకు ఆహ్లాదంతో పాటు ఆరోగ్యం ఎంతో అవసరమని అందుకు నగరంలో ముడసర్లోవ పార్కు చుట్టూ ఐదు కిలోమీటర్లు, రాడిసన్ బ్లూ హోటల్ సమీప ప్రాంతం నుంచి

జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

# నియోజకవర్గ సమన్వయకర్తలు

## కలిసిన వారిలో కేకే రాజు, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి తదితరులు





**విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు అన్ని జిల్లాల నుంచి తాడేపల్లి చేరుకున్న సంతకాల పత్రాల వాహనాలను గురువారం గవర్నర్‌కి అందజేసేందుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కేంద్ర పార్టీ కార్యాలయంలో రీజనల్ కో ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ సమన్వయకర్తలతో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమావేశమయ్యారు. అనంతరం విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు, గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, దక్షి ణ నియోజకవర్గ సమ న్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ళ విజయప్రసాద్, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద

# తుపాకులతో బెదిరించి కెనరా బ్యాంకులో దోపిడీకి యత్నం




# ఉక్కు నూతన ఇంచార్జ్ సిఎండిగా మనీష్ రాజ్ గుప్తా



**గాజువాక, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (విశాఖ ఉక్కు కర్మాగారం) నూతన ఇంచార్జ్ చైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా మనీష్ రాజ్ గుప్తా ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ స్టీల్ తరపున ఉత్తర్వులు విడుదల చేశారు. ఆయన జనవరి 1 2026 నుండి ఒక సంవత్సరం పాటు లేదా తరువాతి ఉత్తర్వులు వెలువడే వరకూ ఈ పదవిలో కొనసాగుతారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గుప్తా ప్రస్తుతం సెయిల్ డైరెక్టర్(టెక్నికల్ ప్రాజెక్ట్స్ అండ్‌రా మెటీరియల్స్)గా విధులు నిర్వహిస్తున్నారు. భోపాల్‌లోని మనిట్ సంస్థ 10వ పేజీలో

# కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానమునకు స్టీల్ సింకులు వితరణ చేసిన కరూర్ వైశ్యా బ్యాంక్





## ఉక్కు నూతన ఇంచార్జ్ సిఎండిగా మనీష్ రాజ్ గుప్తా

9వ పేజీ తరువాయి ..

నుంచి మెకానికల్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రులైన గుప్తా 1991వ సంవత్సరంలో దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్ లో ట్రైనీ(టెక్నికల్)గా తన కెరీర్‌ను ప్రారంభించారు. అనంతరం సెయిల్‌లో వివిధ ఉక్కు కర్మాగారాల్లో వివిధ హోదాల్లో పనిచేసిన గుప్తా ప్రస్తుతం సెయిల్‌లో డైరెక్టర్ (టెక్నికల్ ప్రాజెక్ట్) అండ్ రా మెటీరియల్స్‌గా పనిచేస్తున్నారు. కాగా, ప్రస్తుత ఉక్కు ఇంచార్జ్ సిఎండి సక్సేనా ఈ నెలాఖరుకు ఉద్యోగ విరమణ చేస్తుండడంతో, కేంద్ర ప్రభుత్వం గుప్తాను ఆ పదవిలో నియమించింది.

## కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానమునకు ..

**విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

:కరూర్ వైశ్యా బ్యాంక్ నగరంలోని బురుజుపేటలో ఉన్న శ్రీ కనకమహాలక్ష్మి ్మ అమ్మవారి దేవస్థానమునకు మార్గశిర మాసోత్సవము సందర్భంగా 9 స్టీల్ వాటర్ సింకులను వితరణ చేసింది. ఇవి భక్తులకు నీటి సరఫరా చేయడానికి ఉపయోగపడతాయని బ్యాంక్ ఎ.జి.ఎం.ఎస్.మురళీకృష్ణ దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి కె.శోభారాణికి అందజేసారు.

## రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు

**విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

జీవీఎంసీ 8వ వార్డు పరిధిలోని ఎండాడ, రుషికొండ, సాగర్ నగర్, వైఎస్సార్ లే అవుట్, పాత మధురవాడ తదితర ప్రాంతాల్లో 7.74 కోట్లతో ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం శంకుస్థాపన చేశారు. వీటిలో రూ.4.28 కోట్లతో 9 రోడ్లు, రూ. కోటితో 4 డ్రెయిన్లు, రూ.38 లక్షలతో 2 పార్కులు, రూ.1.60 కోట్లతో 2 శ్మశాన వాటికలు ఏర్పాటు సహా రూ. 46 లక్షలతో చెరువు అభివృద్ధి పనులు ఉన్నాయి. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలోని 9 జీవీఎంసీ వార్డుల్లో రూ.150 కోట్లకు పైగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఒక్క నవంబరు నెలలోనే రూ.25 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. రూ. 500 కోట్లతో మధురవాడకు మంచినీటి ప్రాజెక్ట్, రూ. 465 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్ట్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. సాగర్ నగర్ బీచ్ ప్రాజెక్టుకు రూ.16 కోట్ల ప్రాజెక్ట్ డిజైన్ చేశామని, అలాగే 2.5 కోట్లతో సాగర్ నగర్ లో నైట్ ఫుడ్ కోర్టు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక అభివృద్ధి పనులు వెల్లువలా జరుగుతున్నాయన్నారు. మధురవాడ ఐటీ కేరాఫ్ అడ్రస్‌గా మారనుందని, కాగ్నిజెంట్, సత్వా, ఫ్లూయెంట్ గ్రిడ్, ఇమేజినేటివ్ వంటి 9 ఐటీ ఆధారిత కంపెనీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి లోకేష్ ఐటీవలే శంకుస్థాపన చేశారన్నారు. తొందర్లోనే ఇన్ఫోసిస్, యాక్సెంచర్ పూర్తిస్థాయి భవనాలకు శంకుస్థాపన చేయనున్నారని, ఐటీ సంస్థలన్నీ అందుబాటులోకి వస్తే దాదాపు లక్షన్నర నుంచి రెండు లక్షల మంది యువతకు ఉపాధి కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, చెట్టిపల్లి సన్యాసిరావు, శాఖరి శ్రీనివాస్, మంగాదేవి, చెట్టిపల్లి గోపీ, దొరబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తుపాకులతో బెదిరించి కెనరా బ్యాంకులో దోపిడీకి యత్నం

**అనకాపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

అనకాపల్లి రింగ్ రోడ్డు వద్ద ఉన్న కెనరా బ్యాంకులో గురువారం మధ్యాహ్నం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఐదుగురు దుండగులు తుపాకులతో బ్యాంకులోకి చొరబడి సిబ్బందిని బెదిరించి దోపిడీకి ప్రయత్నించారు. ఆ సమయంలో బ్యాంకులో ఉన్న వినియోగదారులు భయపడి బయటకు రాకుండా అడ్డుకున్నట్లు సమాచారం అయితే బ్యాంకు సిబ్బంది అప్రమత్తమై వెంటనే అలారం మోగించడంతో పరిస్థితి ఒక్కసారిగా మారింది. అలారం శబ్దం విని పించడంతో దుండగులు బైకులపై అక్కడి నుంచి పరారై నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు ఘటన మొత్తం బ్యాంకులోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యింది సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు దుండగుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు ఈ ఘటనతో పరిసర ప్రాంతా ల్లో భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేశారు.

## ఏపీఈపీడీసీఎల్‌కు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు

**విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

వినియోగదారులకు మెరుగైన సేవలతో పాటు నిరంతర విద్యుత్ సరఫరాను అందిస్తూ విశేష కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్)కు ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి అవార్డు లభించింది. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ) ఆధ్వర్యంలో "ఎంపవరింగ్ గ్రోత్, ప్రిజర్వింగ్ రూట్స్- ది పీఆర్ విజన్ ఫర్ 2047" అనే నినాదంతో ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన 47వ అఖిల భారత పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్- 2025లో ఏపీఈపీడీసీఎల్ ప్రతిష్టాత్మక 'భారతరత్న శ్రీ అటల్ బీహారీ వాజపేయి జాతీయ అవార్డు'ను సాధించిందని సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్ తెలిపారు. ఈ అవార్డులను ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, రాష్ట్ర స్పీకర్ శ్రీమతి రీతూ ఖండూరీ భూషణ్, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రమేష్ పోఖ్రియల్ 'నిశాంక్', పర్యావరణ అటవీశాఖ మంత్రి శుభోద్ ఉనియల్, పీఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షుడు డా.అజిత్ పాఠక్‌ల సమక్షంలో ప్రదానం చేశారు. పీఆర్ఎస్ఐ ఆధ్వర్యంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో, ఏపీఈపీడీసీఎల్ తరఫున అందుకున్న ఈ జాతీయ అవార్డును సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్‌కు పీఆర్ఓ జి.ఎస్.ఎస్.వాసు అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ పృథ్వీతేజ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖల సహకారంతో ఈపీడీసీఎల్‌లో పలు రకాల పథకాల్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ సదుపాయం లేని పీవీటీజీ గిరిజన అవాసాలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష ్యంగా చేపట్టిన ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ గిరిజన న్యాయ మహా అభియాన్ కార్యక్రమం ద్వారా, విద్యుత్ నెట్వర్క్, రహదారులు, రవాణా సదుపాయాలు లేని మారుమూల గిరిజన ప్రాంతాలకు అవసరమైన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు తదితర సామగ్రిని తరలించి, సుమారు 23 వేల గిరిజన కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సదుపాయం కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యుత్ శాఖ సిబ్బంది కృషికి ఆయన అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో వినియోగదారులకు మరింత ఉత్తమ సేవలు అందించి, ఇలాంటి మరెన్నో ప్రతిష్టాత్మక అవార్డులను ఏపీఈపీడీసీఎల్ సాధించాలని ఆకాంక్షి ంచారు.

## గంటా గ్రీవెన్స్‌లో ఎమ్మెల్యే కొండ్రు మురళి



**మధురవాడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం మధురవాడ జోనల్ ఆఫీస్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో తన సమస్య తెలియజేయడానికి రాజాం ఎమ్మెల్యే కొండ్రు మురళీ మోహన్ హాజరు కావడం అందరి దృష్టిని ఆకర్షించింది. మురళీకి పీఎం పాలెంలో బాబా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (బిట్స్) కాలేజీ ఉంది. దీనికి సమీపంలోని స్మశానం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రీవెన్స్‌లో గంటా దృష్టికి మురళీ తీసుకువచ్చారు. స్మశానానికి ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ విషయాన్ని పరిశీలించి శ్మశాన వాటికను ప్రత్యా మ్నాయ స్థలానికి మార్చే అవకాశాన్ని పరిశీలించాలని అధికారులకు గంటా శ్రీనివాసరావు సూచించారు. ఎండాడ, మధురవాడ తదితర ప్రాంతాల్లో బడ్డీలు తొలగించడం వల్ల 20 ఏళ్ల నుంచి ఉపాధి పొందుతున్న చిరు వ్యాపారులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేస్తూ వినతి పత్రాన్ని అందించారు. డ్రెయిన్లు, రోడ్లు కావాలని.. స్మశానాన్ని అభివృద్ధి చేయాలని.. తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించాలని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు కోరారు. కార్యక్రమంలో ఇంచార్జ్ జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, చిక్కాల విజయ్ బాబు, కార్పొరేటర్లు లొడగల అప్పారావు, పిల్లా మంగమ్మ, మొల్లి హేమలత, పి.వి. నరసింహం, జీవీఎంసీ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ పోర్టును సందర్శించిన అమెరికా కాన్సులేట్ జనరల్

9వ పేజీ తరువాయి ..

చేపట్టిన సౌర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు వంటి గ్రీన్ పోర్ట్ కార్యక్రమాలను వివరించారు. పోర్ట్ ప్రాంగణంలో పారిశ్రామిక అవసరాల కోసం వినియోగిస్తున్న నీటి శుద్ధి కేంద్రం, నీటి పునర్వినియోగ వ్యవస్థ అంశాలను కాన్సుల్ జనరల్‌కు వివరించారు. సీనియర్ అధికారులు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో వాజ్ పేయి విగ్రహావిష్కరణకు ..

9వ పేజీ తరువాయి ..

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరవాలని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ ప్రత్యేకంగా ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా బీజేపీ నేతలు కోరారు.

## గ్రేటర్‌లో సైకిల్ ట్రాక్‌ల నిర్మాణం

9వ పేజీ తరువాయి ..

సాగర్ నగర్ బీచ్ సమీప ప్రాంతం వరకు సైకిల్ ట్రాక్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. ముడసరలోవ చుట్టూ సైకిల్ ట్రాక్‌ను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. బీచ్ రోడ్‌లో సబ్మేరియన్ ఎదురుగా వున్న టియు 142 ఎయిర్ క్రాఫ్ట్ మ్యూజియం సమీపంలో 75 నుంచి 100 మీటర్ల లోపు ఒక జాతీయ జెండా ఏర్పాటుకు అంచనాలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అనంతరం మధురవాడలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి సంబంధించి స్థల పరిశీలన చేశారు. జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు ఏడుకొండలు, ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఎస్సెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ ఏపీ యు ఐ ఏ ఎం ఎల్ ,రీజినల్ హెడ్ చేతన్, జీవీఎంసీ సహాయక ఇంజనీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో..

9వ పేజీ తరువాయి ..

సకాలంలో పుస్తకాలు, యూనిఫాం, విద్యా సామగ్రిని ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకం పెరుగుతున్నదనే అంశం యునెస్కో అధ్యయనంలో తేలిందన్నారు.

## సిరులు తల్లి కనకమ్మకు మార్గశిర శోభ

**విశాఖపట్నం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ కనకమహాలక్ష్మి ్మ అమ్మవారి మార్గశిర మాసం నాలుగో గురువారం పూజలు వైభవంగా జరిగాయి. మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా ఆఖరి గురువారం కావడంతో భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచి క్యూలైన్లలో బారులు తీరి నిల్చొని సిరులు తల్లిని దర్శించుకున్నారు. ఉమ్మడి జిల్లా వాసులతో పాటు ఉత్తరాంధ్రలోని వివిధ ప్రాంతా నుంచి వెల్లువలా తరలిరావడంతో బురుజుపేట వీధులు కిక్కిరిసాయి. అమ్మవారికి అర్ధరాత్రి 12గంటల తరువాత విశేష పంచామృతాభిషేకం, పసుపు, కుంకుమ, పాలు, సుగంధ ద్రవ్యాలు కలిపిన జలాలతో శాస్త్రోక్తంగా పూజలు చేశారు. పూజ అనంతరం ఆలయ ఆవరణలో ఉన్న మండపంలో ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదములు అందజేశారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతి ఇచ్చారు. గురువారం భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ ఈవో కె. శోభారాణి, ఏఈఓలు రాజేంద్ర కుమార్, ఆనందకుమార్, ఈఈ రమణ తదితరుల పర్యవేక్షణలో చర్యలు చేపట్టారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉచిత దర్శనాలతో పాటు పత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేయడమే కాకుండా భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ప్రసాద విక్రయ కౌంటర్లు ఏర్పాటు చేశారు. వీఐపీ, ప్రజాప్రతినిధుల సిఫార్సుల మేరకు వచ్చే భక్తుల కోసం సీతారామచంద్రస్వామి ఆలయం నుంచి ప్రవేశాలు కల్పించారు. వివిధ సేవా గ్రూప్‌కు చెందిన వాలంటీర్లు ఉచిత సేవలు అందించారు. దేవస్థానం కార్యాలయం, విక్టోరియా ఆసుపత్రి, రీడింగ్ రూమ్ వద్ద ఉచిత వైద్య శిబిరాలు అందుబాటులో వుంచారు. పోలీసులతో భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో ఎక్కడా ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మార్గశిర మాసోత్సవాల్లో ఆఖరి గురువారం కావడంతో.. జగన్నాథ స్వామి ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా సింహాద్రినాథుని నిత్యకళ్యాణం



**గోపాలపట్నం, డిసెంబర్ 18,ప్రభాతవార్త**

శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవం, అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో కన్నుల పండువగా జరిగింది. ఈ పవిత్రమైన వేడుకను దర్శించి, స్వామివారి కృపకు పాత్రులయ్యేందుకు భక్తులు విశేష సంఖ్యలో సింహగిరికి తరలి వచ్చి, పులకించిపోయారు. దేవస్థానం ఆర్జిత సేవల్లో అత్యంత ప్రముఖమైన ఈ నిత్య కల్యాణాన్ని ఆలయ అర్చక స్వాములు సకల వైష్ణవ సంప్రదాయాలను పాటిస్తూ, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణ మండపం వేద మంత్రాల పఠనంతో మార్మోగుతుండగా, శ్రీ గోవిందరాజస్వామి వారి ఉత్సవమూర్తిని, వారి ఉభయ దేవేరులైన శ్రీదేవి, భూదేవి అమ్మ వార్లతో సహా దివ్యంగా అధిష్ఠింపజేశారు. ఈ మహోత్సవానికి అంకురార్పణ చేస్తూ, భక్తుల గోత్ర నామాలతో అర్చక స్వాములు ముందుగా పవిత్ర సంకల్పాన్ని పలికారు. అనంతరం, విశ్వక్సేనారాధన,పుణ్యాహవచనంలతో కార్యక్రమానికి శుభారంభం పలికారు. శుభప్రదమైన ఘట్టంలో భాగంగా, స్వామివారికి, అమ్మవార్లకు కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ వంటి వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆ తర్వాత, మంగళ వాయిద్యాలు, మ్రోగుతుండగా, అర్చక స్వాములు మంగళప్రదమైన జీలకర్ర, బెల్లంను (మధుపర్కం) స్వామి, అమ్మవార్ల శిరస్సులపై ఉంచి, వేద మంత్రోచ్చారణల నడుమ మాంగళ్య ధారణ ప్రక్రియను కమనీయంగా నిర్వహించారు. ఈ దృశ్యం భక్తులకు కనువిందు చేసి, వారిలో పారవశ్యాన్ని నింపింది. దివ్య కల్యాణం, లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ, తలంబ్రాల ప్రక్రియను అత్యంత భక్తి శ్రద్ధలతో జరిపించారు. స్వామి, అమ్మవార్ల దివ్య మూర్తుల నుండి తలంబ్రాలు స్వీకరించిన భక్తులు తమ జన్మ ధన్యమైందని భావించారు. కల్యాణం ముగిసిన పిదప, శ్రీ స్వామివారికి మంత్రపుష్పం సమర్పించి, సర్వ శుభాలను కోరుతూ మంగళాశాసనాలు పలికారు. అనంతరం, ఈ నిత్య కల్యాణంలో పాల్గొన్న భక్తులందరికీ స్వామివారి అనుగ్రహ సూచకంగా శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేయడంతో పాటు, అంతరాలయ దర్శనం కల్పించారు.

## బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు సాధించిన సీఎం చంద్రబాబుకి హృదయపూర్వక శుభాకాంక్షలు

### టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ



**యలమంచిలి, డిసెంబర్ 18,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి "బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్" అనే ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు లభించడం యావత్ తెలుగుజాతికి గర్వకారణమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ అన్నారు. పారిశ్రామిక రంగ సంస్కరణలు, పెట్టుబడుల ఆకర్షణలో సీఎం చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వానికి ఈ అవార్డు నిదర్శనమని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలు, న్యాయవేత్తలతో కూడిన అత్యున్నతస్థాయి జ్యూరీ సీఎం చంద్రబాబుని ఈ అవార్డుకు ఎంపిక చేయడం ఆయన పాలనపై దేశవ్యాప్తంగా ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా, దేశంలోనే ఉత్తమ గమ్యస్థానంగా తీర్చిదిద్దే దిశగా సీఎం చంద్రబాబు గారు తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారదర్శక పాలన రాష్ట్రాన్ని వేగవంతమైన అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయని కర్రి సాయికృష్ణ తెలిపారు. సీఎం చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతోనే దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు గారు చేపడుతున్న సంస్కరణలు, అవిశ్రాంత కృషి వల్లే ఈ ఘనత దక్కిందని పేర్కొంటూ, ఈ అవార్డు ఆయన దూరదృష్టి గల నాయకత్వానికి దక్కిన సముచిత గౌరవమని కర్రి సాయికృష్ణ అన్నారు. ముఖ్యమంత్రికి మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

## .ఎన్ఏడి పరిధిలో రేపు పవర్ కట్

**మాధవధార, డిసెంబర్ 18,ప్రభాతవార్త**

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్‌లో దుర్గ పురం,కాకాని నగర్,ఎన్ ఏ డి ఫీడర్ పరిధిలో విద్యుత్ నిర్వహణ పనుల నిమిత్తం డిసెంబర్ 20 శనివారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో ఎన్ ఏ డి, వినోద్ నగర్, మాధవధార ఉడా లే అవుట్,దుర్గ నగర్, కాకాని నగర్, విమాన్ నగర్, వినోద్ నగర్ పరిధిలో శనివారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో కనక మహాలక్ష్మి అమ్మవారికి పూజలు.. అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వెలగపూడి



**ఆరిలోవ, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు ఆరిలోవ కాలనీ ప్రజల ఆరాధ్య దైవం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మార్గశిర మాసం నాలుగో గురువారం పూజలు వైభవంగా జరిగాయి. మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా ఆఖరి గురువారం కావడంతో భక్తులు భక్తిశ్రద్ధలతో తెల్లవారు జాము నుండి క్యూ లైన్ లో బారులు తీరి అమ్మవారిని దర్శించుకున్నారు. తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు పూజల్లో పాల్గొని అమ్మవారికి పంచామృత అభిషేకం, పసుపు, కుంకుమ, పాలు, సుగంధ ద్రవ్యాలు కలిపిన జలాలతో శోస్త్రోక్తంగా పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించి భక్తులకు ప్రసాదం అందజేశారు. వార్డ్ కార్యదర్శి తురకపూడి బాలస్వామి, సీనియర్ నాయకులు పాత్రికొండ ధర్మారావు, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## 20న గాయత్రి కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**విశాఖపట్నం,డిసెంబర్ 18 ప్రభాతవార్త**

గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ, పీజీ కళాశాల (అటామనస్) గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఈనెల 20వ తేదీ నిర్వహిస్తున్నట్టు గాయత్రి విద్యా పరిషత్ ఉపాధ్యక్షులు డి. దక్షిణామూర్తి, సభ్యులు ఆచార్య పి రాజు గణపతి తెలిపారు. ఈ మేరకు గురువారం గాయత్రి కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గాయత్రి కళాశాల ఋషికొండ క్యాంపస్ లోని సెంట్రల్ ఆడిటోరియంలో డిసెంబర్ 20వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు డిగ్రీ ప్రదానోత్సవం' ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ డిగ్రీల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (ఏపీఎస్సీహెచ్ఈ ) చైర్మన్ ఆచార్య మధు మూర్తి హాజరవుతున్నట్టు తెలిపారు. గాయత్రి విద్యా పరిషత్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.యస్. బోస్, జీవీపీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎ. సాయి రూప్, పీఆర్ఓ డి. పద్మజ ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సీఎం ముఖ్యమంత్రికి అరుదైన గౌరవం



**విశాఖపట్నం, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

దేశంలోనే అనుభవజ్ఞుడైన విజనరీ లీడర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అరుదైన గౌరవం దక్కింది. ది ఎకనామిక్ టైమ్స్ అందించే ప్రతిష్టాకరమైన బిజినెస్ రి ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అందుకున్న సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో పరుగులు తీయిస్తున్న ఆయనకు అవార్డు రావడం ప్రతి తెలుగువాడు గర్వించే క్షణమని అన్నారు.


## మోసపోయాం... న్యాయం చెయ్యండి



**గాజువాక,డిసెంబర్ 18,ప్రభాతవార్త**

గాజువాక మండలం దువ్వాడ రెవెన్యూ గ్రామంలో భూమి వివాదం తీవ్ర రూపం దాల్చింది. తాము చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూమిలోకి వెళ్లనీయకుండా అడ్డుకుంటున్నారని బాధితులు గురువారం మీడియా ముందుకు వచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిరసపల్లి అప్పారావు, అమరపిన్ని తాతారావు, వెంకట రమణ, మడక వరహాలు మాట్లాడుతూ దువ్వాడ గ్రామం సర్వే నెం.130/6 లో గంట్ల ముసలయ్య అనే వ్యక్తికి సంబందించిన 8మంది వారసులు కలిసి బచ్చల నూకాలు అనే వ్యక్తి రిజిస్ట్రేషన్ చేసుకున్న డాకుమెంట్ నెం 113/1976 తో జీపీ ఏ తో రిజిస్ట్రేషన్ ఇచ్చారని, అనంతరం రెండు ఎకరాలలో లే అవుట్ వేయగా కాకినాడ కు చెందిన గోడే రత్నం, సాదే గ్రేస్, జాన్ రత్నం లు చెరో రెండేసి ప్లాట్లు చొప్పున క్రయం పొందారని వారి వద్ద నుంచి ఈ ఏడాది మార్చి 19న తాము 800 చదరపు గజాల మేర అగ్రిమెంట్ చేసుకున్నామని, అయితే అక్కడ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు వెళ్తే కొందరు వ్యక్తులు తమను అడ్డుకొని బయటకు పంపారని తెలిపారు. ఈ విషయమై పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామని, అధికారుల సర్వేలో భూమి తమదేనని తేలినప్పటికీ, సమస్యకు ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని వాపోయారు. తప్పుడు పత్రాలు, పాత రిజిస్ట్రేషన్‌లను చూపిస్తూ భూమిపై హక్కు చెబుతున్నారని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఈ భూ వివాదంపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని న్యాయం చేయాలని బాధితులు మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా శ్రీలక్ష్మినీ సత్కరించిన ఒడిస్సా రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు



**విశాఖపట్నం, డిసెంబర్ 18,ప్రభాతవార్త**

డిసెంబర్ 13,14, తేదీలలో బాపట్ల జిల్లాలోని ఆర్ట్స్ ,సైన్స్ కాలేజీ క్రీడా మైదానంలో జరిగిన క్రీడలలో విశాఖపట్నంకి చెందిన అంతర్జాతీయ క్రీడాకారిణి ఎస్ శ్రీలక్ష్మిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. హరిబాబు ప్రసంగిస్తూ ఆరు పదుల వయసులో శ్రీలక్ష్మి, లాంగ్ జంప్, హైయ్ జంప్, 100 మీటర్ల పరుగు పందెం, రిలే మొదలగు క్రీడలలో నాలుగు బంగారు పతకములు సాధించి విశాఖకు వన్నెతెచ్చిన శ్రీలక్ష్మి అభినందన నీయురాలు అని అన్నారు. ఇటీవల క్రికెట్ లో ప్రపంచ కప్ సాధించి మహిళలు దేశ కీర్తిని నలు దిశలకు వ్యాపింప చేశారని అన్నారు. మహిళలు విద్యా, వైద్య, రంగాలలో మరియు 3 చంద్రయాన్ ద్వారా సైంటిస్టులుగాను, రాజకీయ రంగంలో, ఉన్నత ఉద్యోగములో, సామాజిక సేవలో అనేక రంగాలలో ముందుకు సాగుతున్నారని మహిళా సాధికారత కోసం ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని అన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**ఆనందపురం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



ఆనందపురం మండల ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏర్పాటు చేశారు. మండలంలోని 13 ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సమక్షంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా గణేష్, ఉపాధ్యక్షుడిగా రామారావు, కోశాధికారిగా రాధాకృష్ణ, జనరల్ సెక్రెటరిగా చార్లెస్ కుమార్, జాయింట్ సెక్రెటరిగా శ్రీధర్, మీడియా అడ్వయిజర్‌గా లెంక సురేష్ ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ నిబంధనలపై యాజమాన్యాలకు అవగాహన కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే పాఠశాలల మధ్య సమన్వయం పెంచి, విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు హామీ ఇచ్చారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, VADDADI ANANTHA LAKSHMI W/O GURUMURTHY, previously called VADDADHI GOWRI R/O D-3, STAFF COLONY, GANDHIGRAM, VIZAG now changed my name from VADDADHI GOWRI to VADDADI ANANTHA LAKSHMI. Henceforth I will be called as **VADDADI ANANTHA LAKSHMI** for all purposes.
(Ro.No.35008)

★ I, EDUBILLI APPALA NAIDU S/O EDUBILLI GANDHI, previously called EPUBILLI APPLA NAIDU R/O 1-16/2, KOTTURU, VEDULLANARAVA, ANAKAPALLI, now changed my name from EPUBILLI APPLA NAIDU to EDUBILLI APPALA NAIDU. Henceforth I will be called as **EDUBILLI APPALA NAIDU** for all purposes.
(Ro.No.35035)

★ I, GORUPUTI JAYA LAKSHMI, W/O GORUPUTI CHANDRA SEKHARA RAO, previously called GORUPOOTI JAYA LAKSHMI R/O 4-44, THANAM, PARAVADA, ANAKAPALLI, now changed my name from GORUPOOTI JAYA LAKSHMI to GORUPUTI JAYA LAKSHMI. Henceforth I will be called as **GORUPUTI JAYA LAKSHMI** for all purposes.
(Ro.No.35051)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

**భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ**
**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-I వారి కార్యాలయం**
**31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020**

**డిమాండ్ నోటీసు**

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం)

**ఆర్‌సి/343/2020** **తేది.12.09.2025**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి (SARB), సిరిపురం, విశాఖపట్నం
వర్సస్
మెస్సర్స్ శ్రీ దుర్గా డయాగ్నోస్టిక్స్ సెంటర్ మరియు వేరొకరు

టు
**(సిడిఆర్-1) శ్రీ దుర్గా డయోగ్నోస్టిక్స్ సెంటర్, ప్రొప్రయిటర్: శ్రీ కందాల నిరంజన్ రావు**, డి.నెం.50-24-24, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013.
**(సిడిఆర్-2) శ్రీ కందాల నిరంజన్ రావు**, తండ్రి: వెంకటేశ్వరరావు, డి.నెం.50-24-24, టిపిటి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013.

1. ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు **ఓ.ఎ/1274/2018**లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి **రూ.20,51,123/-** (అక్షరాల ఇరవై లక్షల యాభై ఒక వేల నూట ఇరవై మూడు రూపాయలు మాత్రమే) + పెండెంటలైట్ & భవిష్య వడ్డీ **@ 12.85%** చొప్పున నెలవారీ వడ్డీ (నెలవారీ) మరియు ఖర్చుతో కలిపి **తేది:26-12-2018** నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం బకాయిల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.
5. దిగువ పునరుత్పత్తి చేయబడిన ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 16పై దృష్టి సారించబడినది.
**16(1)** రూల్ 2 ప్రకారం డిఫాల్టర్‌పై నోటీసు అందజేయబడినప్పుడు, డిఫాల్టర్ లేదా ఆసక్తి ఉన్న అతని ప్రతినిధి రికవరీ అనుమతితో ఆశించే అతనికి సంబంధించిన ఏదైనా ఆస్తిని తనఖా పెట్టడానికి, ఛార్జ్ చేయడానికి, లీజుకు ఇవ్వడానికి లేదా డీల్ చేయడానికి సమర్థుడు కాదు. అధికారి, లేదా ఏదైనా సివిల్ కోర్టు డబ్బు చెల్లింపు కోసం డిక్రీని అమలు చేయడంలో అటువంటి ఆస్తికి వ్యతిరేకంగా ఎటువంటి ప్రక్రియలను జారీ చేయదు.
**16(2)** ఈ షెడ్యూల్ ప్రకారం అటాచ్‌మెంట్ చేయబడినప్పుడు, అటాచ్ చేసిన ఆస్తి యొక్క ఏదైనా ప్రైవేట్ బదిలీ లేదా డెలివరీ లేదా అందులో ఏదైనా వడ్డీ మరియు అటువంటి అటాచ్‌మెంట్‌కు విరుద్ధంగా ఏదైనా రుణం, డివిడెండ్ లేదా ఇతర డబ్బులను డిఫాల్టర్‌కు చెల్లించడం చెల్లదు. అటాచ్‌మెంట్ కింద అమలు చేయగల అన్ని క్లెయిమ్‌లకు వ్యతిరేకంగా.
(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్, విశాఖపట్నం ముద్రికతో 12వ రోజు సెప్టెంబర్, 2025న జారీచేయబడినది).

సం/- (అవసరాల అనిల్)
రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

**భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ**
**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-I వారి కార్యాలయం**
**31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020**

**డిమాండ్ నోటీసు**

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం)

**ఆర్‌సి/331/2019** **తేది.12.09.2025**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB బ్రాంచ్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
వర్సస్
శ్రీ గొలుగూరి సర్రెడ్డి

టు
**(సిడిఆర్-1) శ్రీ గొలుగూరి సర్రెడ్డి**, డి.నెం.49 42-13, ఎస్‌బిఐ కాలనీ, దాబాగార్డెన్స్, విశాఖపట్నం.

1. ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు **ఓ.ఎ/1075/2018**లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి **రూ.32,76,628.75 పై** (అక్షరాల ముప్పై రెండు లక్షల డెబ్బై ఆరు వేల ఆరు వందల ఇరవై ఎనిమిది రూపాయల డెబ్బై అయిదు పైసలు మాత్రమే) + పెండెంటలైట్ & భవిష్య వడ్డీ **@ 9.50%** చొప్పున నెలవారీ వడ్డీ మరియు ఖర్చుతో కలిపి **తేది:29-10-2018** నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు **రూ.67,755/-** (అక్షరాల అరవై ఏడు వేల ఏడు వందల యాభై అయిదు రూపాయలు మాత్రమే) మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం బకాయిల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.
5. దిగువ పునరుత్పత్తి చేయబడిన ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 16పై దృష్టి సారించబడినది.
**16(1)** రూల్ 2 ప్రకారం డిఫాల్టర్‌పై నోటీసు అందజేయబడినప్పుడు, డిఫాల్టర్ లేదా ఆసక్తి ఉన్న అతని ప్రతినిధి రికవరీ అనుమతితో ఆశించే అతనికి సంబంధించిన ఏదైనా ఆస్తిని తనఖా పెట్టడానికి, ఛార్జ్ చేయడానికి, లీజుకు ఇవ్వడానికి లేదా డీల్ చేయడానికి సమర్థుడు కాదు. అధికారి, లేదా ఏదైనా సివిల్ కోర్టు డబ్బు చెల్లింపు కోసం డిక్రీని అమలు చేయడంలో అటువంటి ఆస్తికి వ్యతిరేకంగా ఎటువంటి ప్రక్రియలను జారీ చేయదు.
**16(2)** ఈ షెడ్యూల్ ప్రకారం అటాచ్‌మెంట్ చేయబడినప్పుడు, అటాచ్ చేసిన ఆస్తి యొక్క ఏదైనా ప్రైవేట్ బదిలీ లేదా డెలివరీ లేదా అందులో ఏదైనా వడ్డీ మరియు అటువంటి అటాచ్‌మెంట్‌కు విరుద్ధంగా ఏదైనా రుణం, డివిడెండ్ లేదా ఇతర డబ్బులను డిఫాల్టర్‌కు చెల్లించడం చెల్లదు. అటాచ్‌మెంట్ కింద అమలు చేయగల అన్ని క్లెయిమ్‌లకు వ్యతిరేకంగా.
(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్, విశాఖపట్నం ముద్రికతో 12వ రోజు సెప్టెంబర్, 2025న జారీచేయబడినది).

సం/- (అవసరాల అనిల్)
రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం




## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలి: ఎస్ఎఫ్ఐ డిమాండ్

**ఎస్.రాయవరం ప్రభాతవార్త**



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు ప్రాంతంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం వల్ల పేద విద్యార్థులకు విద్య దూరమవుతుందని, చదువులు కొనసాగించడం కష్టమవుతుందన్నారు. అందువల్ల ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వ రంగంలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు సుమారు రూ.7 వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని కోరారు. నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి ఇప్పటికీ సొంత భవనం కేటాయించకపోవడం దురదృష్టకరమని, రాష్ట్ర హోమ్ మంత్రి సొంత నియోజకవర్గంలో ఉన్న కాలేజీకి నాలుగేళ్లైనా భవనం లేకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీఓ నెం.77ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చిన్న తాతాజీ, మహేష్, లక్ష్మణ్, దివ్య, పుష్ప, భవాని, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేసే ఉద్యోగికి స్వాగతం లభిస్తుంది: అయినంపూడి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఉద్యోగంలో కష్టపడి పనిచేసే ఏ వ్యక్తికైనా బదిలీపై వెళ్లేటప్పుడు తన పని విధానాన్ని తెలుసుకున్న ఆ గ్రామం నిత్యం స్వాగతం పలుకుతూ ఉంటుందని దానికి నిదర్శనం కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావు అని మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అయినంపూడి బంగారు రాజు మణిరాజు అన్నారు. మండలంలోని వేంపాడు సచివాలయ కార్యదర్శిగా పనిచేసే ఆనందపురం మండలానికి బదిలీపై వెళ్లిన మజ్జి శ్రీనివాసరావును సర్పంచ్ ఏడిద నూకరత్నం, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, వార్డు సభ్యులు ఐనంపూడి సురేష్ రాజు తో పాటు పలువురు వార్డు సభ్యులు సచివాలయం ఉద్యోగులు గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మణి రాజు మాట్లాడుతూ నక్కపల్లి మండలంలో వివిధ గ్రామ సచివాలయాలతో పాటు వేంపాడు సచివాలయంలో కార్యదర్శిగా పనిచేసిన మజ్జి శ్రీనివాసరావు గ్రామాన్ని ఎన్నో విధాలుగా ముందుకు నడిపించడంలో కృషి చేశారని అన్నారు. ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు మాట్లాడుతూ మా పంచాయతీ పాలకవర్గంలో గ్రామ అభివృద్ధి విషయంలో పలు సూచనలిస్తూ ముందుకు నడిపించారని ఆయన ఇచ్చిన ప్రోత్సాహం ఎన్నటికీ మర్చిపోలేము అని అన్నారు. ఎంపీడీవో చైతన్య మాట్లాడుతూ విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేసిన మజ్జి శ్రీనివాసరావు బదిలీపై ఎల్లడం గ్రామానికి లోటు అయినప్పటికీ తన బాటలో వచ్చే వ్యక్తులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఏవో దెందుకూరు సీతారామరాజు మాట్లాడుతూ మంచి మిత్రుడు దూరం అయ్యాడని బాధ ఉన్నప్పటికీ బదిలీ అనేది తప్పదని అన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులతో పాటు పళ్ళ రాంబాబు, సర్పంచ్ కుమారుడు ఏడిది సూర్యనారాయణ, అంగన్వాడీ టీచర్లు పలువురు సచివాలయం ఉద్యోగులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లక్ష్మీనృసింహ స్వామిని దర్శించుకున్న జనసేన నేత గెద్దం బుజ్జి

**పాయకరావుపేట,డిసెంబర్ 18, ప్రభాతవార్త**



జనసేన పార్టీ సీనియర్ నాయకులు, పాయకరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి గెద్దం బుజ్జి జన్మదినం సందర్భంగా గురువారం ఆయన కుటుంబ సమేతంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని దర్శించి తరించారు. ఈసందర్భంగా జనసేన నేత బుజ్జి కుటుంబ సభ్యులతో కలిసి దివ్య క్షేత్రంలో కొలువైన శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి నిజ రూప దర్శనంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజల సంక్షేమంతో పాటు మరింత వేగంగా జరగాలని ఆ స్వామివారిని కోరి ప్రార్థించినట్లు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెద్దం బుజ్జి తెలిపారు.

## పదవ తరగతి మోడల్ పేపర్ పుస్తకాల పంపిణీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్రస్థాయిలో 10వ తరగతి విద్యార్థుల కోసం యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నిష్ణాతులైన వారితో తయారు చేయించిన మోడల్ పేపర్స్ పుస్తకాలను నక్కపల్లి మండలంలో గల అన్ని హైస్కూలకు అందించారు. ఈ మోడల్ పేపర్లో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఉద్దేశంతో యుటిఎఫ్ విద్యార్థులకు పంపిణీ చేసేందుకు ముందుకు వచ్చారు. ప్రతి సంవత్సరం కనీసం 50 నుంచి 65 మార్కులు ఒక్కో సబ్జెక్టులో వచ్చే విధంగా ఈ మోడల్ పేపర్స్ ను డిజైన్ చేశారు. వీటిని బాగా చదివితే 10వ తరగతి విద్యార్థులు కచ్చితంగా పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులు అవ్వడానికి ఉపయోగపడతాయని ఉద్దేశంతో పంపిణీ చేశారు. నక్కపల్లి మండలంలో దాదాపు 12 ఉన్నత పాఠశాలల్లో, కేజీబీవీ పాఠశాలలో, రెసిడెన్షియల్ పాఠశాలలకు కూడా అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గారా రాజబాబు, ప్రధాన కార్యదర్శి కళింగ సతీష్, జిల్లా గౌరవ అధ్యక్షులు పి. వెంకట్రావు, మండల గౌరవ అధ్యక్షులు డి ఆర్ కే .శాస్త్రి, కోశాధికారి దుర్గాప్రసాద్, సహాధ్యక్షులు చిరంజీవి, సీనియర్ నాయకులు సత్యానారాయణ, సత్యానారాయణమూర్తి, నానాజీ, నాయక్, ప్రవీణ్, శ్రీకాంత్, రాజేష్, అప్పారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాను వేదికగా చేసుకుని గల్లీ క్రికెటర్లకు చేరువైన యువ వ్యాపారి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**





తల్లిదండ్రులకు చదువు లేకపోయినా, వారి కుమారుడు మాత్రం ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాడు. ఉద్యోగం చేయడమే లక్ష్యంగా కాకుండా, స్వయం ఉపాధి వైపు అడుగులు వేసి వ్యాపారంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు ఆ యువకుడు. అనకాపల్లి జిల్లా యస్. రాయవరం మండలం రేవుపోలవరం గ్రామానికి చెందిన బొడ్డు నూకరాజు డిగ్రీ పూర్తి చేసిన అనంతరం సాధారణ ఉద్యోగ మార్గాన్ని ఎంచుకోకుండా వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నాడు. సామాజిక మాధ్యమాలను తన వ్యాపారానికి వేదికగా మలుచుకుని ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల ద్వారా వినియోగదారులను ఆకట్టుకుంటున్నాడు. నమస్తే గల్లీ క్రికెటర్స్ అంటూ ఆప్యాయంగా పలకరించే నూకరాజు, క్రీడాభిమానులకు చేరువవుతూ స్పోర్ట్స్ బట్టలు, క్రికెట్ బ్యాట్లు, షూలు, ఇతర క్రీడా సామాగ్రిని ఆన్లైన్ ద్వారా విక్రయిస్తున్నాడు. గల్లీ క్రికెటర్‌గా ప్రారంభమైన నూకరాజు ప్రయాణం, నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. స్వయం కృషితో ఎదిగిన ఆయనను పలువురు అభినందిస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ఉపాధి హామీ పనులుపై ఎంపీడీవో చైతన్య సమీక్ష.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతిష్టాత్మ కంగా జరుగుతున్న ఉపాధి హామీ పనులు విషయమై ఎంపిడిఓ చైతన్య గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష జరిపారు. ఈ మేరకు ఏపీఓ భాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎంపీడీవో చైతన్య ముందుగా గుంతలు, ఇంకుడు గుంతలు,100 రోజుల కుటుంబాలు, ఫామ్ పాండ్స్ మొక్కలు నాటడం పై అంశముల ప్రగతి పై గ్రామము వారిగా చర్చించారు.

# పిపిపి పేరుతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తక్షణమే ఆపాలి

**చోడవరం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



పిపిపి పేరుతో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాన్ని ప్రభుత్వం నిర్మించుకోవాలని పిడిఎఫ్ లో డిమాండ్ చేసింది. కూటమి ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలలో 10 మెడికల్ కాలేజీలను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ పేరుతో ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 21న పిడిఎస్ఓ ఆధ్వర్యంలో విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో రాష్ట్ర సెమినార్ను నిర్వహిస్తున్నది. దీనికి సంబంధించి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద పీడీఎస్ఓ సంఘ నాయకులు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిడిఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. భాస్కర్ మాట్లాడుతూ లోక్ సభ నియోజకవర్గానికి ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని నీతి ఆయోగ్ దిశా నిర్దేశం మేరకు రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలకు అనుమతి ద్వారా ఐదు మెడికల్ కాలేజీలను ప్రారంభించడం జరిగిందన్నారు. అయితే మొగ్గలోనే తుంచి పడేసే విధంగా ఏబి, సి పేరుతో 107, 108 జీవోలను తీసుకొచ్చి సెల్ఫ్ ఫైనాన్స్ పేరుతో సీట్ల అమ్మకానికి వైసిపి ప్రభుత్వం తెరతీసిందన్నారు. మేం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఈ జీవో లను రద్దుచేసి మెడికల్ కాలేజ్ లను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడుపుతామని 100 ఎంబిబిఎస్ సీట్లను ప్రభుత్వ కోటాలో భర్తీ చేస్తామని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారన్నారు. ఈ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21న విజయవాడలో జరుగుతున్న పిడిఎస్ఓ రాష్ట్ర సెమినార్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సెమినార్‌కు వక్తలుగా ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ కన్వీనర్ డాక్టర్ ఏ. వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.శంకర్ , సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ జి.వెంకట్రావు, ఓపిడిఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.హనుమంతరావు, సామాజిక కార్యకర్త డాక్టర్ కొల్ల రాజమోహన్, పిడిఎస్ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సురేష్, కామ్రేడ్ భాను తదితరులు పాల్గొంటారన్నారు. విద్యార్థులు, యువకులు, మేధావులు, ప్రజాతంత్ర వాదులు, డాక్టర్లు ఈ మీటింగ్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ నాయకులు ఎల్. వరహాల నాయుడు, బి.కుమార్, వై. యశ్వంత్, ఎన్. తరుణ్ పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత శిబిరానికి డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపి

**చోడవరం, డిసెంబరు 18, ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వాలంటీరు, కళాశాల విద్యార్థి బల్లంకి కృపాచంద్ జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వి రత్నభారతి, డి మాల్యాద్రి, బి పిచ్చమ్మ తెలియజేశారు. జాతీయ సమైక్యత శిబిరంలో పలు జాతీయ సేవా పథక కార్యక్రమాలు మరియు వివిధ రాష్ట్రాల సంస్క ృతి సాంప్రదాయాలను గురించి విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. ఈ కార్యక్రమం ఎంఎల్ఆర్ విద్యాసంస్థలు, హైదరాబాద్ నందు నిర్వహిస్తున్నట్టు ఆంధ్ర యూనివర్సిటీ జాతీయ సేవా పథకం నిర్వాహకులు డి సింహాచలం తెలిపారు. ఈ శిబిరానికి దేశవ్యాప్తంగా 200 మంది విద్యార్థులు వాలంటీర్లను ఎంపిక చేస్తారు. ఇందులో భాగంగా ఆంధ్ర యూనివర్సిటీ అనుబంధ కళాశాలైన చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బల్లంకి కృప చెందును ఎంపిక చేసినందుకు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ వి రత్న భారతి, డి మాల్యాద్రి, బిచ్చమ్మ ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రెడ్డి సింహాచలం కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరం డిసెంబర్ 22వ తేదీ నుండి 29వ తేదీ వరకు నిర్వహిస్తారు.

## నీటి శుద్ధి యంత్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ రాజాన శేషు

**ఎలమంచిలి డిసెంబర్ 18, ప్రభాతవార్త**



మండలంలోని పులపర్తి గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లోని విద్యార్థుల కోసం నీటిశుద్ధి యంత్రాన్ని జనసేన నాయకుడు భగవాన్ సమకూర్చగా గురువారం ఎంపీపీ రాజన్న శేషు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజాన శేషు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ప్రైవేటు పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యుత్ తో పాటు మౌలిక వసతుల సదుపాయాలు కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే నీటి శుద్ధి యంత్రం వాటర్ ట్యాంకును ఏర్పాటు చేసిన జనసేన నాయకుడు భగవానును అభినందించారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఎంపీపీ రాజాన శేషును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మెగారక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి: మాజీ ఎంపీపీ

**ఎలమంచిలి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 21న పట్టణములోని గుర్రప్ప కళ్యాణమండపంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్ ఇ సి సభ్యులు మాజీ ఎంపీపీ బోదుపు గోవింద్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోదుపు గోవిందు మాట్లాడుతూ ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆదేశాల మేరకు రక్తదాన శిబిరం, పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు. ఈ మెగా రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరూ పాల్గొని రక్త దానం చేయడం వల్ల మరొకరికి ప్రాణదానం చేసిన వారు అవుతారని అన్నారు. యువకులు, వైయస్సార్ పార్టీ అభిమానులు రక్తదాన శిబిరంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బోద్ధపు ఎర్రయ్య దొర, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాధరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, కౌన్సిలర్లు పిట్టా సత్తిబాబు, దూది నరసింహమూర్తి, సంతోష్, వైయస్సార్ పార్టీ నాయకులు వర్మ, పిల్లా త్రినాథ్, మాబు, కొరిబిల్లిశీను, నాయుడు, పాల్గొన్నారు.

## నష్టం చేకూర్చాలనుకున్నవారే.. విచారణ చేపట్టడం అన్యాయం

**మాకవరపాలెం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**



మాకవరపాలెం మండలం తామర రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 78లో సాగుదారులకు న్యాయం చేయాలంటూ ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈమేరకు గురువారం తామరం 78 సర్వే నెంబర్ లో తీడ రిజర్వ్ ఫారెస్ట్ ఆనుకొని గ్యాప్ ఏరియాలో16మంది గత 40 సంవత్సరాలుగా సాగు చేస్తూ తోటలు పెంచుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ భూములు రిజర్వ్ ఫారెస్ట్‌లో ఉన్నాయంటూ ఫారెస్ట్ అధికారులు సాగుదారులపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. రెవిన్యూ ఫారెస్ట్ గ్యాప్ ఏరియాలో 16మంది రైతులు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు, సాగు చేస్తున్న భూమిని సర్వే చేసి పట్టాలి ఇప్పించాలంటూ ముఖ్యమంత్రి ప్రజా ఫిర్యాదుల వేదికలో దరఖాస్తు చేసుకున్నారు. పిజిఆర్ఎస్ ఆదేశాలతో గురువారం సాగుదారుల వద్దకు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రామకృష్ణ దీనిపై విచారణ నిమిత్తం వచ్చారు. విచారణకు వచ్చిన అధికారులతో సాగుదారుల తరఫున జక్కా లక్ష్మణరావు అధికారులను నిలదీశారు. సాగు భూములపై అన్యాయం జరుగుతుందంటూ, ఫారెస్ట్ అధికారులే తమను బెదిరిస్తున్నారని న్యాయం చేయాలంటూ ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. ఎవరి వలన రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయో! వారే విచారణకు రావడం పట్ల సాగుదారులు అభ్యంతరం వ్యక్తపరిచారు. సాగుదారులు తరఫున రైతు జక్క లక్ష్మణరావు మాట్లాడుతూ సీఎం ఓ కార్యాలయంలో ఇచ్చిన ఫిర్యాదుకు, ఫారెస్ట్ అధికారులు చేపట్టిన విచారణకు సంబంధం లేదన్నారు. ప్రభుత్వం, ఇప్పటికైనా స్పందించి సాగుదారులకు న్యాయం చేయాలంటూ లక్ష్మణరావు కోరుతున్నారు.

## ఈ ఆదివారమే పోలియో చుక్కలు పంపిణీ గోడపత్రిక ఆవిష్కరణ...

**గొలుగొండ డిసెంబర్ 18 ప్రభాతవార్త**



ఈ నెల21 ఆదివారం పల్స్ పోలియో చుక్కలు పంపిణీ కార్యక్రమం ఉందని డాక్టర్ శ్యామ్ కుమార్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం గోడపత్రికను ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీగౌరీతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా పోలియో చుక్కల పంపిణీ డిసెంబర్ 21 ఆదివారం అప్పుడే పుట్టిన బిడ్డనుండి ఐదేళ్ల లోపు పిల్లల వరకు పోలియో చుక్కలు ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది ఆశా వర్కర్లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ సత్యానారాయణ, ఫకీరు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మీ ఆలయంలో పోటెత్తిన భక్తులు

**ఎస్.రాయవరం, ప్రభాతవార్త**



ఎస్. రాయవరం మండలం కర్రివానిపాలెం గ్రామంలోని కనకమహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో మార్గశిర మాసం నాల్గవ గురువారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భజన కీర్తనలు అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు సముచిత ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాలు భక్తుల జయజయధ్వానాలతో మార్మోగాయి.

## ఆలయనిర్మాణానికి నిధులు విడుదలపై ఎమ్మెల్యే సుందరపు ధన్యవాదాలు

**ఎలమంచిలి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



నియోజకవర్గం రాంబిల్లి మండలం వెల్చూరు గ్రామంలో 66 లక్షలు శివాలయ నిర్మాణానికి, కట్టు బోలు గ్రామంలో 36 లక్షల రామాలయ నిర్మాణానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా నిధులు మంజూరు చేయడానికి కృషి చేసినందుకు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు రెండు గ్రామాల ప్రజలు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సనాతన ధర్మాన్ని నిలబట్టేందుకు రాష్ట్రంలో ఆయన పడుతున్న కృషిని ఆదర్శంగా తీసుకుని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ నియోజకవర్గం రాంబిల్లి మండలం వెల్చూరు గ్రామంలో శివాలయం, కట్టు బోలు గ్రామంలో రామాలయం నిర్మాణాలు అత్యవసరమని తెలుసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆలయ నిర్మాణాలు ఆవశ్యకతలను తెలియజేసే అత్యుత్తమ సమయంలో నిధులు మంజూరు చేయించుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని దేవాలయాల నిర్మాణాలకు అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని భగవంతుడు ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తెలియజేశారు.

## ఎలమంచిలి కేంద్రముగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుచేయాలి: ఎంపీపీ శేషు

**ఎలమంచిలి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కొండలరావు ఆధ్వర్యంలో మండల అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఎంపీపీ రాజాన శేషు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజాన శేషు మాట్లాడుతూ గత నెలలో ప్రభుత్వం కొత్తగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తున్నామని ఈ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తున్నట్లు నక్కపల్లి కేంద్రంగా ఈ రెవెన్యూ డివిజన్లో 8 మండలాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కొత్త రెవెన్యూ డివిజన్ వల్ల ఎలమంచిలి నియోజకవర్గ ప్రజలు అందరూ చాలా వరకు నష్టపోతారని దీనిని దృష్టిలో పెట్టుకుని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర సమక్షంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కొత్త రెవెన్యూ డివిజన్ కంటే పాత రెవెన్యూ డివిజన్లోనే ఎలమంచిలిక ఉండాలని ప్రతిపాదించారు. దీనిలో భాగంగానే గురువారం మండల కార్యవర్గ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎలమంచిలి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడానికి తీర్మానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ సాధన సమితి అధ్యక్షులు ఊట కూటి రమేష్ నాయుడు, విశ్రాంతి ఉద్యోగులు సిహెచ్ సోమేశ్వరరావు, లాలం సోమనాయుడు, ఆడారి పూరి జగన్నాథం, మల్ల కొండబాబు, ఎల్లపు రాజు, కొటారు శ్రీనివాసరావు, శేషగిరిరావు, సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



నియోజకవర్గ అనకాపల్లి నుండి అచ్యుతాపురం వరకు నూతనంగా చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల ను మునగపాక జంక్షన్ వద్ద ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలను చేశారు. రోడ్డు విస్తరణలో జాప్యం లేకుండా త్వరితగతను పూర్తి చేయాలని నిర్మాణంలో కూడా లోపాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన

**ఎలమంచిలి డిసెంబర్ 18 ప్రభాతవార్త**



మండలంలోని సోమలింగపాలెం గ్రామంలో రాష్ట్రీయ గోకుల మిషన్, పశుగణాభివృద్ధి నిధులతో లేగ దూడల ప్రదర్శన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి రామ్మోహనరావు, ఎలమంచిలి సహాయ సంచాలకులు డాక్టర్ సి హెచ్ ఎం గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. రామ్మోహన్రావు మాట్లాడుతూ లింగ నిర్ధారిత ద్వారా ఆడపిల్లలను పుట్టించడం గురించి పిండ మార్పిడి పద్ధతి గురించి వివరించారు. ఎలమంచిలి సహాయ సంచాలకులు డాక్టర్ సిహెచ్ ఎం ఎం గంగాధర్ మాట్లాడుతూ పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధులు పట్ల పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో 60 లేగ దూడలు ప్రదర్శించగా అందులో మూడు మేలైన లేగ దూడలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ ప్రదర్శనలో దూడలకు నట్ల నివారణ మందులు మినరల్ మిక్సర్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం సహాయ సంచాలకులు డాక్టర్ సిహెచ్ గణేష్, సోమలింగపాలెం పశువైద్యాధికారి డాక్టర్ ఎల్ కన్నయ్య నాయుడు దిమిలి పశువైద్యాధికారి డాక్టర్ బి శిరీష, మొబైల్ వెటర్నరీ క్లినిక్ డాక్టర్ బి హరిప్రియ, వెటర్నరీ అసిస్టెంట్ బి కిషోర్, రైతు సేవా కేంద్రాల సిబ్బంది స్థానిక నాయకులు పాడి రైతులు పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ


**గొలుగొండ డిసెంబర్ 18 ప్రభాతవార్త**



రానున్న పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని నర్సీపట్నం కౌన్సిలర్ చింతకాయల రాజేష్ అన్నారు. కొత్త ఎల్లవరం జడ్పీ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఆయన చేతుల మీదుగా అందజేశారు. గొలుగొండ మండలం తెలుగు దేశం పార్టీ సోషల్ మీడియా ఐ టి డి పి అధ్యక్షులు కొల్లి గణేష్ తమ సొంత నిధులతో స్టడీ మెటీరియల్ సమకూర్చి విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఇటువంటి సహాయ సహకారాలు అందించడం ఆదర్శం అని అలాగే అన్ని పాఠశాలలో కూడా దాతలు ముందుకు వచ్చి విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో కొల్లి గణేష్, సర్పంచ్ కొల్లి రాంబాబు, మాజీ వైస్ సర్పంచ్ కొల్లి గోవిందరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు అల్లూ రమణ, గ్రామ పార్టీ అధ్యక్షులు శెట్టి శివకుమార్, ఉపాధ్యక్షులు తమరనా నాగరాజు, స్కూల్ చైర్మన్ భీమిరెడ్డి రాజులనాయుడు, వైస్ చైర్మన్ శెట్టి సత్యవతి, నాయకులు చింతి శేషుకుమార్, జి. చిన్నబాబు, వలగల సింహాచలం, వార్డు సభ్యులు, ముఖ్య కార్యకర్తలు, యువకులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తండ్రి రుణం తీర్చుకున్న కూతురు

**ఎస్.రాయవరం ప్రభాతవార్త**



ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం శివారు కోనవానిపాలెం గ్రామంలో హృదయాన్ని తాకే సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కొర్ని తాతబ్బాయి అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఆయనకు నలుగురు కుమార్తెలు ఉండగా, మగ సంతానం లేకపోయినా పెద్ద కుమార్తె లక్ష్మి తండ్రికి తలకొరివి పెట్టి కుమారుడి పాత్రను పోషించింది. తండ్రి ఋణం తీర్చుకోవాలన్న సంకల్పంతో ముందుకు వచ్చిన లక్ష్మీకి బంధువులు, గ్రామస్థులు తోడుగా నిలిచి అంత్యక్రియలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సంఘటన గ్రామంలో ప్రశంసలు అందుకుంటోంది.

19-12 pg 9.qxd:19-12 pg 9.qxd 1/1/02 6:15 AM Page 1



# విద్యార్థులకు మార్గదర్శిగా..



**ఓ లక్ష్యాన్ని పెట్టుకుని.. దానికోసం కష్టపడితే, ఆలస్యమైనా విజయం తప్పక వరిస్తుంది. డాక్టర్ వెంకటలక్ష్మి ప్రయాణమే ఇందుకు ఉదాహరణ. ఈమె ఎవరు? ఏం సాధించారో తెలియాలంటే..**

కలల్ని సాకారం చేసుకోవాలంటే చాలా ఓపిక ఉండాలి. కొన్నిసార్లు లక్ష్యం దగ్గర వరకూ వెళ్లినా, అపజయాలు తలుపు తడుతుంటాయి. మధ్యలో చిన్నచిన్న విజయాలూ పలకరిస్తుంటాయి. వాటికి తృప్తి పడి, గమ్యాన్ని వదిలిపడితే.. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేకపోయామే అని తర్వాత పశ్చాతాపపడతాం' అంటారు వెంకటలక్ష్మి. ఈమెది జనగామ జిల్లా, దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి. అమ్మ పూలమ్మ, నాన్న వెంకట్‌రెడ్డి, ప్రైవేట్ ఉద్యోగి. వీళ్లకి నలుగురు సంతానం. వాళ్లలో రెండోవారు వెంకటలక్ష్మి. నాన్న జీతమే మా జీవనాధారం. దాంతో ఏ పూట తింటే మరో పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి. ఇది మారాలంటే చదువుకుని మేం మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలి అనేవారు నాన్న. అందుకే చిన్నప్పట్నుంచి కష్టపడి చదివా. మ్యాథ్స్ నా ఫేవరెట్ సబ్జెక్ట్. కానీ పది పూర్తయ్యాక పై చదువులు చదివించే స్తోమత లేదన్నారు. నేను, అన్నయ్య ట్యూషన్లు చెబుతూ, ఇంటర్ పూర్తిచేశాం. తర్వాత ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సీటు సంపాదించా. అక్కడ కూడా ఉదయం తరగతులకు హాజరై.. సాయంత్రం ట్యూషన్లు చెప్పేదాన్ని. అలా బిఎ (ట్రిపుల్ మ్యాథ్స్), ఎంఎస్సీ పూర్తిచేశా. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుంచి మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్‌డి) పట్టాలను అందుకున్నా. ఈ క్రమంలో ఎన్నో అడ్డంకుల్ని దాటాన'ని గుర్తుచేసు కుంటారు వెంకటలక్ష్మి.

**ప్రొఫెసర్ అవ్వాలని...**

'అన్నయ్య బిఈడి రాసి టీచర్ ఉద్యోగంలో స్థిరపడానడరు. నేనూ రాశా, పాస్ అయ్యాను కూడా రెండుసార్లు దీనిలో ఉత్తీర్ణత సంపాదించా. కానీ నా కల ప్రొఫెసర్ కావాలని. అందుకే ఎన్ని అవకాశాలు వచ్చినా కాదను కున్నా. 2001లో నిర్మల్ జిల్లా లోకేశ్వరానికి చెందిన మనోహర్ రెడ్డితో వివాహమైంది. ఆయన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. పెళ్లయ్యాక ఆయన ప్రోత్సాహమూ తోడైంది. దాంతో 2007లో ఉస్మానియా యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నా కెరియర్‌ను ప్రారంభించా' అనే వెంకటలక్ష్మి 2019లో అసోసియేట్ ప్రొఫెసర్, 2022లో ప్రొఫెసర్‌గా పదోన్నతులు పొందారు. ఇప్పటి వరకు జాతీయ, అంత ర్జాతీయ జర్నల్స్ లో ఈమె చేసిన 44 పరిశోధనా పత్రాలు ప్రచురి తమ య్యాయి.

**పరిశోధనల వైపు ప్రోత్సహిస్తూ....**

ఇప్పటితరం విద్యార్థుల్లో సైన్స్ గ్రూప్స్ మీద ఆసక్తి చూపించే వారు తగ్గిపోతు న్నారు. ఇక్కడా చాలా అవకాశాలు ఉన్నాయి. సరైన విధంగా వినియోగించు కోవాలే కానీ, తొందరగా కెరియర్‌లో స్థిరపడే అవకాశం ఉన్న గ్రూప్స్ ఇవన్నీ. నా దగ్గర చదువుకునే విద్యార్థు లందరికీ అదే చెబుతుంటా. వాళ్లకి ప్రభుత్వ పరీక్షలకు సిద్ధమవ్వడానికి శిక్షణ కూడా ఇస్తుంటా. వాళ్ల ఆసక్తి మేరకు పరిశోధనల వైపూ ప్రోత్స హిస్తుంటా' అనే వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఇప్పటివరకూ ఏడుగురు పిహెచ్‌డి పట్టాను పొందారు. చాలామంది ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ స్థిరపడ్డారు.

# ఈ మాసంలో ముగ్గేద్దాం!

**ధనుర్మాసం వచ్చిందంటే చాలు తెలుగునాట నెలపట్టడం మొదలవుతుంది. రోజుకో ముగ్గు.. ఎవరిది బాగుంది? నీదా..నాదా? పెద్ద ముగ్గు ఎవరిది అంటూ ఎన్ని పోలికలో ఊరంతా సందడిగా మారిపోతుంది. ఇంతకీ ఎప్పటిదీ ముగ్గు? ఈ సంప్రదాయానికి ఆధునిక యుగంలో చోటుందా? తెలుసుకుందాం..**

తెల్లవారుజామున ఇంకా సూర్యుని జాడైనా కనిపించదు. ఆ సమయంలో వాకిలిని శుభ్రం చేసి, చక్కగా కళ్లాపి జల్లి.. అందమైన ముగ్గును వేస్తుంది ఇల్లాలు. ఏ పనైనా దాని తరవాతే. తెల్లారకముందే వేసే ముగ్గు. చీకటి నుంచి వెలుగులోకి ప్రయాణానికి సూచికగా భావిస్తారు. దైవ మంటే నమ్మకం ఉన్నా లేకపోయినా.. ఈ సృష్టిని నడిపే ఓ శక్తి మాత్రం ఉందని అనాదిగా నమ్ముతున్న మాటే! ఆ శక్తినీ.. భూమాతనీ ఆరాధించే మార్గంగానూ 'ముగ్గు'నునమ్ముతారు. ఇప్పటికీ వేడుకలు, పండుగలు, పూజలు.. ఏవైనా రంగవల్లిక వేయడం పరిపాటి.. వీటి ఉనికి రాతియుగం నుంచే ప్రారంభమైంది. పైగా భారతీయ సంప్రదాయంలో ఎదుటివారి కడుపు నింపడం.. **రెండు విధాలా ఆరోగ్యం!** ఎన్నైనా చెప్పండి... ఇది పాతకాలం ఆచారం. మావి జీవితాలు, కాలు బయట పెడితే వాహనంలోకే అలాంటి ఫాస్ట్ జీవితాలకు ముగ్గులు, రంగులద్దడం కుదరదంటారా? మోడరన్ సైన్స్ని అబ్బురపరిచే శక్తి ముగ్గుది. కోపంలో ఉన్నవారిని ఓసారి ముగ్గు చూసి రమ్మనండి. ఆ గీతల్లోని మాయ మెదడుని శాంతపరుస్తుంది. అంటే నెగెటివ్ ఎనర్జీని ఆపగలదని, సరి, బేసి, మధ్యచుక్క అంటూ ఎన్నెన్ని రకాలుగా చుక్కలు పెడతాం ఒక చుక్కని మరోచుంచడి జాగ్రత్తగా కలుపుతాం. లెక్కలంటే కొరుకుడుపడని వారికి చక్కని మార్గం. తదేకంగా చేస్తాం కాబట్టి. ఏకాగ్రత కుదురుతుంది. మెదడుకీ వ్యాయా మం వంగి లేదా కూర్చొని చేస్తూ వేస్తుంటాం కాబట్టి, శరీరానికి కసరత్తులు చేసిన ప్రయోజనం. ఆఫ్రికాలో ఒక జాతి... ఇంటిగోడలు, తమవాళ్ళు ఎక్కువగా తిరిగే చోట్ల ముగ్గును తలపించేలా గీస్తారు. మనదేశంలోనూ కొన్ని ఇంట్లో తలుపులు, గోడలపై ముగ్గులతో అలంకరిం చడం చూస్తుంటాం. వీటి పరమార్థం మనసుని తేలికపరచడమే బిహేవియర్, మెమరీ సంబం ధిత చెరపీల్లోనూ ముగ్గును భాగం చేస్తున్నా రంటే దీని ప్రాధాన్యమెంతో అర్థం చేసుకోండి. సైన్స్‌నే అబ్బురపరిచే కళ ఇది. మన పూర్వీకులు మనకు అందించిన సంపద. అందుకే.... చిన్నదో పెద్దదో ముంగిట ఓ ముగ్గెద్దాం ఇంటికి

# తిరుప్పావై

## 4వ పాశురము



ఆళి మళైక్కణ్ణా ! ఒన్రు నీ
కైకరవేల్,
ఆళియుళ్ పుక్కుముకన్దు
కొడార్తేఱి,
ఊళిముతల్వన్ ఉరువమ్బోల్
మెయ్కఱుత్తు
పాళియన్దోలుడై ప్పర్పనాపన్
కైయిల్
ఆళాపోల్ మిన్ని వలమ్బురిపోల్
నిన్ఱతిర్న్దు
తాళాదే శార్జముదైత్త శరమళై పోల్
వాళవులకినిల్ పెయ్ దాయ్
నాంగళుమ్
మార్గళి నీరాడ మకిళ్ న్దేలో
రెమ్బావాయ్

వరుణదేవుడు గంభీరస్వభావము కలవాడు. సముద్రములోని నీటిని పీల్చుతాడు. ఆకాశమును అధిరోహిస్తాడు. నీలిమేఘశ్యాముడు సర్వవ్యాపి, విశాలమైన సుందర భుజములు గలవాడు. పద్మనాభుడు. అతని చేతిలోని చక్రమువలె ప్రకాశించునట్లుగా మెరియాలి. పాంచజన్యము చేయు శబ్దములా ఉరుమాలి. దక్షి ణబాహువునగల సుదర్శన చక్రమువలె మెరయాలి. శార్‌‌ఙ్గముసుండి వెలువడు బాణ ములవలె ఆలస్యముకాకుండ వర్షించాలి. లోకములు సుఖించాలి. సంతోషంగా ఆ వర్షములో మార్గశిరస్నానముచేద్దాం అనుచు గోపికలను రండి అంటు కోరుతున్నది.

ఫలం: 'సత్సంగం లభిస్తుంది'

# తీపి తినాలనుందా..

ఒక్కోసారి ఏదైనా స్వీట్ తింటే బాగుండు అనిపిస్తుంది. మరికొన్ని సార్లేమో ఎలాగైనా సరే తీపి తినాల్సిందేనని గట్టిగా నిర్ణయించుకుంటాం. ఇలాంటి స్వీట్ క్రేవింగ్‌ను అదుపులో పెట్టుకోకపోతే కోరి అనారోగ్యాలను ఆహ్వానించిన వాళ్లమవుతాం. మరి ఏం చేయాలం టారా...

బాగా తీపి తినాలనిపించినప్పుడు పండ్లు తినడం మంచిది. వీటిలోని పోషకాలు ఆరోగ్యానికీ మేలు చేస్తాయి. ఎక్కువగా ఉండే పీచు పదార్థం అధిక బరువు నియంత్రణకూ తోడ్పడుతుంది.



◆ చిరుధాన్యాలతో తయారుచేసిన మిఠాయిలు ఇప్పుడు విస్తృతంగా అందు బాటులో ఉన్నాయి. వీటిని ఉపయోగించే శరీరానికి తగిన పోషకాలూ అందుతాయి.

◆ చిలగడదుంపలను బెల్లంతో ఉడికించి తీసుకున్నా తీపి తిన్న అనుభూతే కలుగుతుంది.

◆ సహజసిద్ధమైన తీపితో నిండిన ఖర్జూరాలనూ హాయిగా ఆరగించొచ్చు. ఇవి రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

◆ పాలల్లో రెండు, మూడు రకాల పండ్లను కలిపి స్మూతీ చేసుకుని తాగినా స్వీట్ క్రేవింగ్స్ తగ్గు తాయి.

◆ డ్రైఫ్రూట్స్ ను తీసుకున్నా తీపి తిన్న అనుభూతిని పొందొచ్చు.

# ఈ స్క్రబ్స్‌తో చేతులు కోమలం..



ఇంటి పని, వంట పని, గిన్నెలు తోమడం, బట్టలుతకడం.. వంటి రోజువారీ పనుల కారణంగా పదే పదే చేతులు నీళ్లలో నాని మరింత పొడిగా తయారవుతాయి. ఫలితంగా దురద, మంట పుట్టడం, అలర్జీలు.. వంటి సమస్యలొచ్చే అవకాశం ఉంది. మరి, వీటి నుంచి బయటపడాలంటే ఇంట్లో లభించే కొన్ని పదార్థాలతో స్క్రాబ్స్ తయారుచేసుకొని వాడితే ఫలితం ఉంటుంది. టేబుల్ స్పూన్ ఓట్మీల్ పొడి, అర టేబుల్‌స్పూన్ కొబ్బరి నూనె.. ఈ ఉత్పత్తులను బాగా కలుపుకొని చేతులు, మణి కట్టుపై మాస్క్ అప్లై చేసుకోవాలి. పావుగంట పాటు అలాగే ఉంచుకొని ఆపై గోరు వెచ్చటి నీటితో కడిగేసు కుంటే సరిపోతుంది. ఓట్మీల్ చర్మానికి తేమ నందించి కోమలంగా మార్చుతుంది.

ఈ ప్యాక్ను రోజూ ప్రయత్నించచ్చు. ఓట్మీల్ పొడిని ఇలా కూడా ఉపయోగించవచ్చు. ఒక టొమాటోను రెండు ముక్కలు చేసి.. ఒక ముక్కను ఓట్మీల్ పొడిలో అద్దాలి. దాంతో చేతిపై, మణికట్టుపై పదిహేను నిమిషాల పాటు మర్దన చేయాలి. ఆపై మరో టొమాటో ముక్కను ఇంతకుముందు లాగే ఓట్మీల్ పొడిలో ముంచి మరో చేతిపై రుద్దు కోవాలి. తర్వాత చల్లటి నీటితో కడిగేసుకుంటే సరి. రెండు టేబుల్ స్పూన్ల చక్కెరలో ఐదారు చుక్కల విటమిన్ 'ఇ' నూనె వేసి బాగా కలుపు కోవాలి. ఈ మిశ్రమాన్ని చేతులు, మణికట్టుపై అప్లై చేసి రెండు నిమిషాల పాటు మృదువుగా రుద్దుకోవాలి. ఆ తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి. విటమిన్ 'ఇ' డ్యామేజ్ అయిన చర్మాన్ని రిపేర్ చేసి తిరిగి ప్రకాశవంతంగా మార్చుతుంది.

# తేలిగ్గా వెన్న తీయొచ్చు

**బయట ఎంతో ఖరీదు పెట్టి నెయ్యి కొన్నా, ఇంట్లో స్వయంగా చేసి పెట్టుకున్న ఆ నేతి ఘుమఘుమా, రుచి ఎక్కడా దొరకవు. అందుకే ఇంట్లోనే పెరుగు చిలికి, వెన్న కాచుకుందాం అనుకునేవారికి భలే ఉపయోగపడుతుందీ కర్డ్ చర్నింగ్ మెషీన్.** కరెంట్‌తో పనిచేసే ఈ మెషీన్ ఒక స్టీల్ పాత్ర ఉంటుంది. ఇందులో



పెరుగు వేసి, మూత పెట్టి కవ్వాన్ని తగినంత ఎత్తులో అడ్జెస్ట్ చేసుకుంటే చాలు. స్విచ్ వేయగానే కవ్వం ముందుకీ, వెనక్కీ చేత్తో తిప్పినట్టుగా తిరుగుతుంది. పాత్రపైన మూత ఉంటుంది కాబట్టి ఆ మజ్జిగ తుంపర్లు బయటకు చిందే అవకాశం లేదు. లీటర్ పాలని ఐదు నిమిషాల్లో చిలికేస్తుంది. పనయ్యాక, పాత్రని శుభ్రం చేసుకోవడమూ తేలికే.

## రంగవల్లి



18 చుక్కలు, 6 వరుసలు, ఇటు అటు వదిలి 6 వరకు



- జానకి.ఎన్
కె.ఆర్.ఆర్.హిల్స్

**ముగ్గులకు ఆహ్వానం**

మా చిరునామా: ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్ ట్యాంక్‌బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80. Gmail: cheli@vaartha.com

కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు

## తెర

# చంద్రకళ క్యారెక్టర్ గుర్తుండిపోతుంది..



అనస్వర రాజన్

స్వప్న సినిమాస్ అప్ కమింగ్ మూవీ 'ఛాంపియన్' ఆసక్తికరమైన ప్రమోషనల్ కంటెంట్‌తో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో రోషన్, అనస్వర రాజన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్ సమర్పణ లో ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్‌తో కలిసి నిర్మిస్తు న్నారు. మిక్కీ జె మేయర్ అందించిన పాటలు చార్ట్ బస్టర్ అయ్యాయి. ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అనస్వర రాజన్ విలేకరలు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. టీజర్ లో మీరు చెప్పిన డైలాగ్స్ చాలా ఆకట్టుకున్నాయి.. తెలుగు డైలాగ్స్ చెప్పడం గురించి? నిజానికి తెలుగు భాష మీద నాకు పెద్ద అవగాహన లేదు. అయితే చాంపియన్ డైరెక్టర్ ప్రదీప్ గారు అలాగే యూనిట్లో అందరూ కూడా నాకు భాష విషయంలో ఎంతగానో సపోర్ట్ చేశారు. తెలుగు ప్రేక్షకులు చాలా గొప్ప మనసున్న ఆడియన్స్. నేను వేరే భాషలో చేసిన సినిమాలు చూసి ఎన్నో అద్భుతమైన సందేశాల్ని పంపారు.

# 'రాజా సాబ్' సాంగ్ 'సహన సహన' రిలీజ్



'రాజా సాబ్' సాంగ్ 'సహన సహన..' రిలీజ్ రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ 'రాజా సాబ్'. హారర్ కామెడీ జానర్ లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా 'రాజా సాబ్'ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్ గా నిర్మిస్తున్నారు నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న 'రాజా సాబ్' సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు 'రాజా సాబ్' సినిమా నుంచి సెకండ్ సింగిల్ 'సహన సహన..' రిలీజ్ చేశారు. హైదరాబాద్‌లోని ఓ మాల్ లో ఈ సాంగ్ లాంఛ్ ఈవెంట్ రెబల్ ఫ్యాన్స్, ప్రేక్షకుల సందడి మధ్య గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ 'రాజా సాబ్' మూవీలో సాంగ్స్ సూపర్బ్ గా వచ్చాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన సాంగ్ కు హ్యూజ్ రెస్పాన్స్ ఇచ్చారు.

# 'గుర్రం పాపిరెడ్డి' ఎంటర్ టైన్ మెంట్ ఇస్తుంది

- ఫరియా అబ్దుల్లా



నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా 'గుర్రం పాపిరెడ్డి'. ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. 'గుర్రం పాపిరెడ్డి' సినిమా ఈ నెల 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో సినిమా హైలైట్స్ తెలిపారు హీరోయిన్ ఫరియా అబ్దుల్లా. 'గుర్రం పాపిరెడ్డి' సినిమాలో నేను సౌధామిని అనే క్యారెక్టర్‌లో నటిస్తున్నాను. సౌధామిని నర్సుగా పనిచేస్తుంటుంది. డాక్టర్ చదువుకోవాలని అనుకుంటుంది. ఈ క్రమంలో గుర్రం పాపిరెడ్డి పరిచయమై తన కథంతా మార్చేస్తాడు. 'గుర్రం పాపిరెడ్డి' సినిమాలో వైవిధ్యమైన గెటప్స్‌లో కనిపిస్తా. సమ్మర్ లో ఆ గెటప్స్‌తో షూటింగ్ చేశాం. మేకప్‌తో రెడీ అయ్యేందుకు చాలా టైమ్ పట్టేది. అయితే యాక్టర్స్ కు ఇలా విభిన్నమైన మేకోవర్స్‌లో కనిపించే అవకాశం తక్కువసార్లు వస్తుంది. ఈ మూవీకి కొత్త ప్రొడ్యూసర్స్ అయినా ఎంతో ప్యాషనేట్ గా మూవీ చేశారు. మా యాక్టర్స్ అందరినీ కో ఆర్డినేట్ చేసుకుంటా సినిమాకు ఏం కావాలో అవన్నీ సమకూర్చారు.

# అడివి శేష్ 'డెకాయిట్' టీజర్ లాంచ్

వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న అడివి శేష్ తన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'డెకాయిట్' తో అలరించ బోతున్నారు. షానియల్ డియో దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. ఈ లవ్, యాక్షన్ డ్రామాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్. బాలీవుడ్



ఫిల్మ్ మేకర్ అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషించారు. శేష్ పుట్టినరోజు సందర్భంగా నిన్న ఒక ప్రత్యేక పోస్టర్‌ను రిలీజ్ చేసిన తర్వాత, మేకర్స్ ఈరోజు అద్భుతమైన టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ లవ్ స్టోరీ, రూత్ లెస్ జర్నీ, ఒక పెద్ద లక్ష్యంతో నడిచే హీరోని ప్రజెంట్ చేస్తోంది. ప్రేమ, దోపిడీ ఈ రెండు ప్రధాన అంశాల చుట్టూ కథనం అద్భుతంగా వుంది. మొదటిసారిగా మాస్‌ఓరియెంటెడ్ పాత్రలో కనిపించిన అడివి శేష్ అదరగొట్టారు. క్యారెక్టర్ మల్టీ షేడ్స్‌తో ఆకట్టుకుంది. శేష్ రగ్గడ్ అవతార్‌లో కనిపించిన తీరు అదిరిపోయింది. మదనపల్లె యాసలో మాట్లాడిన తీరు ఆకట్టుకుంది. మృణాల్ ఠాకూర్ పాత్ర శేష్ పాత్రలతో పాటు ప్రయాణిస్తుంది, అమాయకత్వం, ఎమోషన్ మధ్య ఊగిసలాడుతూ కథనానికి డెప్త్‌ని జోడిస్తుంది. టీజర్ అనురాగ్ కశ్యప్, ప్రకాష్ రాజ్, అతుల్ కులకర్ణి, సునీల్‌లను కీలక పాత్రలలో పరిచయం చేస్తుంది.

# డ్యాన్సర్స్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్

## ప్రెసిడెంట్‌గా శ్రీమతి.వి.వి. సుమలతాదేవి ప్రమాణస్వీకారోత్సవం



తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ప్రఖ్యాత కొరియో గ్రాఫర్ జానీ మాస్టర్ శ్రీమతి, వి.వి. సుమలతాదేవి ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రమాణ స్వీకారోత్సవాన్ని గురువారం నాడు హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీశైలం యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో.. .జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. ..'ఈ యూనియన్‌కు మొట్టమొదటి సారిగా మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికవ్వడం ఆనందంగా ఉంది. ..శ్రీమతి. వి.వి. సుమలతా దేవి మాట్లాడుతూ..' నా ఈ విజయానికి కారణమైన ప్రతీ ఒక్కరికీ, ఓటు వేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు. యూనియన్‌లో ఉన్న ప్రతీ ఒక్క సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నా" అన్నారు. ..ప్రముఖ నిర్మాత సి. కళ్యాణ్ మాట్లాడుతూ.. ..'శ్రీశైలం యాదవ్ గారే ఈ సంస్థకు మొదటగా డబ్బులు ఇచ్చారు. ..జానీ మాస్టర్ మాట్లాడుతూ.. ..మా మీద నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మేం ఇచ్చిన మాట ప్రకారం గెలిచిన బాడీ సహకారంతో యూనియన్ సంక్షేమం కోసం పాటు పడతాం.

# 'డేవిడ్ రెడ్డి'అభిమానులకు ఫుల్‌మీల్స్



రాకింగ్ స్టార్ మంచుమనోజ్ నటిస్తున్న కొత్త సినిమా "డేవిడ్ రెడ్డి". ఈ సినిమాను వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్, ట్రూ రాడిక్స్ బ్యానర్స్ పై వెంకట్ రెడ్డి, భరత్ మోటుకూరి నిర్మిస్తున్నారు. డైరెక్టర్ హనుమ రెడ్డి యక్కంటి రూపొందిస్తున్నారు. బ్రిటీష్ కాలం నాటి బ్యాక్ డ్రాప్ తో ఇంటెన్స్ యాక్షన్ డ్రామా కథతో భారీ పాన్ ఇండియా చిత్రంగా "డేవిడ్ రెడ్డి" సినిమా తెరకెక్కనుంది. ఈ చిత్రంలో మారియా ర్యబోషప్క హీరోయిన్ గా నటిస్తోంది. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడలో ఈ సినిమా రూపొందుతోంది. ఈ రోజు "డేవిడ్ రెడ్డి" సినిమా గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మనోజ్ గారిని మీరు ఎప్పుడూ చూడని విధంగా ఈ సినిమాలో చూస్తారు. ప్రొడ్యూసర్ భరత్ మోటుకూరి మాట్లాడుతూ "డేవిడ్ రెడ్డి" సినిమాను కేవలం మనోజ్ గారు మాత్రమే చేయగలరు. అనేక ఇబ్బందులు పెట్టిన తర్వాత ఒకరి నుంచి పుట్టుకొచ్చే ఆవేశమే ఈ సినిమా. ఆ ఆవేశమే బ్రిటీష్ వారి మీద తిరగబడేలా చేసింది

## విద్యార్థుల్లో ప్రతిభ వెలికితీసేందుకు ప్రతిభ పరీక్షలు దోహదం



గరివిడి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

విద్యార్థుల్లో నిగూడంగా దాగి ఉన్న ప్రతిభ వెలికితీసేందుకు ప్రతిభా పరీక్షలు దోహదకారిగా నిలుస్తాయని మాజీ మంత్రి, అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్తెంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో 21న పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రతిభ పరీక్షలకు సంబంధించిన పోస్టర్‌ని ఆయన, కళాశాల ప్రిన్సిపాల్ ఇతర అధ్యాపకులతో కలసి గురువారం ఆవిష్కరించారు. ముత్తెంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యా ర్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించేందుకు ఇటువంటి పరీక్షలు ఉపయుక్తంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షల్లో అత్యున్నత మార్కులు సాధనకు ఉపయోగపడే ప్రతిభ పరీక్షల్లో విద్యార్థులు పాల్గొని ప్రతిభ ప్రదర్శించుకోవాలని ఆయన కోరారు. ప్రిన్సిపాల్ భాస్కరరావుతో పాటు వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి గరికిపాటి అనీల్‌కుమార్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: మెడికల్ ఆఫీసర్ డా.క్రాంతి కిరణ్మయి

బలిజిపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త



ఈ నెల 21.22.23వ తేదీలలో జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని బలిజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా.క్రాంతి కిరణ్మయి సూచించారు. పీహెచ్సీలో గురువారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 5సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయనున్నట్లు ఆమె తెలిపారు. 21న బూత్ లెవెల్‌లో 22వ 23వ తేదీల్లో ఇంటింటికీ ఆశా, అంగన్వాడీ, వైద్య సిబ్బంది వెళ్లి సర్వే చేసి పల్స్ పోలియో చుక్కలు వేస్తారని ఆమె చెప్పారు. బలిజిపేట పీహెచ్‌సిలో 2,968 మంది పిల్లలు కు పోలియో చుక్కలు లక్ష్యంగా నిర్ణయించి నట్లు వైద్య అధికారిని చెప్పారు వైద్యులతో పాటు. అంగనవాడి సిబ్బంది, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుడు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి.. నిర్వాసితులకు న్యాయం చేయాలి..ఎమ్మెల్సీ రఘురాజు



శృంగవరపుకోట, డిసెంబర్18, ప్రభాతవార్త

జిందాల్ అల్యూమినియం పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పి గతంలో రైతుల నుంచి భూములు తీసుకున్నప్పుడు ఎన్నో హామీలు ఇచ్చారని, అవన్నీ ఇప్పుడు ఏమయ్యాయని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ప్రశ్నించారు. ఈ మేరకు గురువారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. గతంలో ప్రభుత్వం, రైతులు, జిందాల్ యాజమాన్యం మధ్య జరిగిన త్రైపాక్షి క ఒప్పందాన్ని తుంగలో తొక్కేశారని ఆరోపించారు. అల్యూమినియం రిఫైనరీ నుండి ఎంఎస్ఎంఈ పార్కుగా మార్చినప్పటికీ ఆభూముల్లో 50శాతం రైతులు భాగ స్వాములుగా ఉన్నారని అలాగే ప్రైవేట్ ల్యాండ్ హోల్డర్స్ కూడా వాటాదారులుగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. రైతులు ప్రమేయం లేకుండా ప్రభుత్వం చేసిన జీఓ నెం.14ను తాము వ్యతిరేకిస్తున్నా మన్నారు. నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉంటూ పోరాటం చేస్తామని ఎమ్మెల్సీ రఘురాజు స్పష్టం చేశారు.

## పిల్లల విద్యాభ్యాసంపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి : ఎంఈఓ విజయ్‌కుమార్

చీపురుపల్లి డిసెంబర్ 18, ప్రభాతవార్త



10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల విద్య పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని చీపురుపల్లి మండల విద్యాశాఖ అధికారి2 ఆర్.విజయ్‌కుమార్ విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. మెట్టపల్లి ఉన్నత పాఠశాల పరిధిలోని విద్యార్థుల తల్లిదండ్రులకు గురువారం రాత్రి సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రతి ఒక విద్యార్థి పాఠశాల బోధన అనంతరం ఇంటిదగ్గర శ్రద్ధగా చదివించడాన్ని తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకోవాలన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులు పోషక ఆహారం అందిస్తూ, వారి పట్ల పర్యవేక్షణ శ్రద్ధ చూపించాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రేజేటి విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు సుశీల, పద్మలత, పిడిలు సత్యన్నారాయణ, శ్రీను పాల్గొన్నారు.

## కె.వి.కె ఆధ్వర్యంలో రైతులకు పలు పంటలపై అవగాహన



కురుపాం, డిసెంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని రస్తాకుంటుబాయిలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రజ్ఞులు రైతులకు గురువారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. చిన్నఅంటిజోల, రాముడు గూడ గ్రామాలు సందర్శించి వివిధ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించారు. ప్రథమ శ్రేణి ప్రదర్శన భాగంగా సన్నజీవాల బరువు పెరగడల కోసం రైతులకు ఖనిజ లవణ మిశ్రమ ఇటుకలు పంపిణీ చేశారు. కెవి కే శాస్త్రవేత్తలు డా.అనుజి, వై.ఉమాజ్యోతి రైతులతో మాట్లాడి కెవికెలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలు గురించి తెలియజేశారు. మండల వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.శైలజ, గంగారావు, గ్రామసర్పంచ్ పార్వతి, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాతృభాషలో విద్యాబోధన పునరుద్ధరించాలి..

కురుపాం,డిసెంబర్18 ప్రభాతవార్త

దేశంలో మన రాష్ట్రంలో తప్ప మిగిలిన అన్ని రాష్ట్రాల్లో మాతృభాషలో విద్యాబోధన జరుగుతుందని విజయనగరం, పార్వతీపురం ఉమ్మడి జిల్లాల యుటిఎఫ్ అధ్యక్షులు బంకురు జోగినాయుడు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మజ్జి ఉపేంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆకుల జగదీశ్వరరావు గురువారం తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 19, 500 భాషలు ఉన్నాయని భారత రాజ్యాంగం 8 షెడ్యూలు ప్రకారం 22 ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా గుర్తించారన్నారు. దేశంలో అత్యధికంగా మాట్లాడే భాష తెలుగుభాష ఉందని వారన్నారు. మాతృభాషలో విద్యాబోధన మాత్రమే ప్రయోజనం చేకూరుస్తుందని, మంచి ఫలితాలు ఇస్తుందని జోగినాయుడు, ఉపేంద్ర,జగదీశ్వరరావు అన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు కొనసాగుతున్న వితరణ

తెర్లాం, డిసెంబర్ 18, ప్రభాతవార్త



మండల పరిధిలోని కే.సీతారాంపురం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు పలువురు నుంచి వితరణ కొనసాగుతూ వస్తోంది. గురువారం గ్రామానికి చెందిన బలగ జగన్నాథం నాయుడు పెద్ద మనసుతో ముందుకు వచ్చి అగ్ని ప్రమాద బాధితులకు నాలుగు రకాల వస్తువులతో పాటు ఆర్థిక సాయం అందించారు. ప్రమాద విషయం తెలుసుకున్న ప్రతి ఒక్కరూ స్పందిస్తూ ఈ రకమైన వితరణ చేయడం పట్ల బాధితులు, పలు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయంతో పాటు గృహాలు మంజూరయ్యాలా అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## మారుమూల గిరిసీమలకు రహదారులు.. భూమి పూజ చేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి



కురుపాం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

కురుపాం మండలంలోని మారుమూల గిరిసిమలైన టొంపలపాడు బిటి రహదారి నుంచి తులసి గ్రామం వరకు రూ.4.46 లక్షల వ్యయంతో చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గురువారం భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యం అని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు నేరుగా లాభం చేకూరుతుందని అన్నారు. గిరిశిఖర గ్రామాలకు పక్కా రహదారుల రూపకల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, డోలి మోతలకు పూర్తిగా స్వస్తి పలకడమే ప్రభుత్వ లక్ ్యమని ఆమె అన్నారు. గ్రామాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కద్రక కళావతి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కద్రక మల్లేశ్వర రావు, రాష్ట్ర మహిళా కార్యదర్శి బిడ్డిక పద్మావతి, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయక్, మండల కన్వీనర్ కె.వి.కొండయ్య, బీజేపీ మండల కన్వీనర్లు కద్రక అప్పలస్వామి, పూయక ఆనంద్, పీఏసీఎస్ చైర్మన్ దొల్లు కిషోర్, నాయకులు కడాయి, రమణమూర్తి, సుకేష్ చంద్రపండ, సుబ్బలక్షి ్మ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.వైసీపీని వీడి టిడిపిలోకి చేరికలు కురుపాం నియోజక వర్గం, కురుపాం మండలంలోని తిత్తిరి పంచాయతీ పరిధిలోని గుమ్మిడి గూడ, పులిపుట్టి, చిన తులసి, గుండం, దిగువ గుండం గ్రామాలకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పార్టీలోకి వచ్చిన కార్యకర్తలకు టీడీపీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు పనితీరు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే చొరవతో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సుమారు 100 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో టీడీపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు నచ్చి ఈ నిర్ణయం తీసుకున్నామని పార్టీ మారిన కార్యకర్తలు వెల్లడించారు.

## ..మంగళగిరి శిక్షణా కార్యక్రమానికి మండల టిడిపి నాయకులు..



పాచిపెంట, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో రెండు రోజులు పాటు జరగను శిక్షణ కార్యక్రమానికి పార్టీ మండల కమిటీ అధ్యక్షులు జి.యుగంధర్, ప్రధాన కార్యదర్శి మత్తుల బలరాం హాజరయ్యారు. దేశం పార్టీ బలోపేతంపై జరగనున్న ఈ శిక్షణ కార్యక్రమము నకు పాచిపెంట మండలం నుంచి ఈ ఇద్దరు నాయకులు వెళ్లారు. శిక్షణా కార్యక్రమం గురు, శుక్రవారం జరుగుతుందని, పార్టీ బలోపేతానికి ప్రతి

## డిసెంబర్ 21న జిల్లావ్యాప్తంగా పల్స్ పోలియో



పార్వతీపురం, డిసెంబర్ 18, ప్రభాతవార్త:

జిల్లాలో ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో రహిత భవిష్యత్తును అందించడమే లక్ష ్యంగా 21న పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్. భాస్కరరావు అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ఆయన మాట్లా డుతూ, జిల్లాలోని 05 ఏళ్ల వయస్సు గల 99,507 మంది చిన్నారులకు రెండు చుక్కల పోలియో మందు వేయాలని లక్ష ్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 905 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగ న్వాడీ కార్యకర్తల సమన్వ యంతో ఈ బృహత్తర కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రధాన బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో 19 ట్రాన్సిట్ బూత్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.వై.విజయ మోహన్, డా.ఎం.వినోద్, లెప్రసీ, టీబీ ఆఫీసర్ డాక్టర్ పి.ఎల్.రఘు, డాక్టర్ టి.జగన్మో హనరావు, డా.కె.ఎస్.సూర్యకౌశిక్, ఉప జిల్లా మీడియా అధికారి డి.వి.గిరిబాబు పాల్గొన్నారు.

## అటవీ పట్టాలు పంపిణీ చేయ్యాలి : గిరిజనులు డిమాండ్



సాలూరు డిశంబర్ 18 ప్రభాతవార్త

సాలూరు మండలం బొర్రపనుకు వలసలో గురువారం ఐటీడీఏ ఆర్ఓఎఫ్ఆర్ తాసిల్దార్ సంతోష్, రెవెన్యూశాఖ సిబ్బంది గిరిజనులకు అందవలసిన అటవీపట్టాలపై విచారణ చేపట్టారు. గతంలో అటవీపట్టాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిన రెవెన్యూశాఖ అధికారుల తీరును ఆర్ఓఎఫ్ఆర్ తాసిల్దార్ కు గిరిజనులు తెలియజేసారు.అలాగే ఇప్పటికైనా భూపట్టాలు అందజేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ సంతోష్ మాట్లాడుతు ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మర్రి.శ్రీనివాసరావు, ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు వంతల సుందర్రావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాడంగి గాసి తదితరులు పాల్గొన్నారు.

## 104 వైద్య సేవలు వినియోగించుకోవాలి : డాక్టర్ ఐశ్వర్య



పార్వతీపురం డిసెంబర్ 18, ప్రభాతవార్త

104 వైద్య సేవలను గ్రామాల్లో ప్రతి ఒక్కరు తప్పకుండా వినియోగించుకోవాలని డా.ఐశ్వర్య అన్నారు. గురువారం ఉదయం 104 వైద్య సిబ్బందితో కలిసి లచ్చిరాజ పేట గ్రామంలో రోగులకు ప్రత్యేక తనిఖీలు చేపట్టడం జరిగింది. డాక్టర్ మాట్లాడుతూ 104 వైద్య సేవల ద్వారా గ్రామాల్లో నేరుగా రోగులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఈ సేవలను ప్రతి ఒక్కరు తప్పకుండా వినియోగించుకోవాలని ఆమె అన్నారు. ఈ సీజన్ వ్యాధుల పట్ల రోగులు అప్రవంతంగా ఉండాలని తెలిపారు. ఏదైనా అనారోగ్యంగా ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు ఉంటారని వారిని సంప్రదించాలని రోగులకు తెలిపారు. ఓపీలు తనిఖీ చేసి వారికి మందులను అందించారు. ఎంఎల్సి హెచ్ సౌజన్య బి వి కే నాగలక్షి ్మ ఏఎన్ఎం,104 సిబ్బంది డిఆర్ రవీంద్ర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే పారదర్శక పాలన



రామభద్రపురం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే పరిపాలన పారదర్శకంగా కొనసాగుతుంద ని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కరణం విజయభాస్కర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నాయకత్వంలో డబల్ ఇంజన్ ప్రభుత్వం కొనసాగుతోందని అన్నారు. తమ టీడీపీ ప్రభుత్వం గత వైసిపి ప్రభుత్వం లాగా ఉద్యోగాలు అమ్ముకోలేదని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఇంటి స్థలములలో న్యాయం చెయ్యలేదని, అర్హులకు పథకములు అందించలే దని రామకృష్ణవిమర్శించారు. కుల, మతాలకు అతీతంగా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందిస్తున్నారని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాభివృద్ధికి పని చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో స్థానిక శాషనసభ్యుడు బేబీనాయన నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తూ, వ్యవసాయానికి సాగు నీరు,తాగు నీరు ప్రతీ గ్రామానికి అందేటట్లు పని చేస్తున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో వైకాపా నాయకులకు ఏమి చెయ్యాలో అర్థంకాక రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ఆధారాలు లేని ఆరోపణలు చేస్తు న్నారని, వాటిని ప్రతీ కార్యకర్త ఖండించాలని కోరారు. గత ప్రభుత్వంలో వైకాపా నాయకులు వాలం టీర్ నుండి హాస్టల్ కుక్ వరకు డబ్బులు తీసుకుని ఉద్యోగాలు వేయించడం ఎవరూ మర్చిపో లేదని, పనులకు ఎంతెంత వసూలు చేసారో అందరికీ తెలిసిందే అని దొంగే దొంగ దొంగ అని అరిచినట్లు ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు కరణం విజయభాస్కర్ మాట్లాడుతూ నియో జకవర్గంలో శాసనసభ్యుడు బేబి నాయన ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయడమే కాకుండా సంక్షేమ పథకాల్లో పేదరికాన్ని మాత్రమే గుర్తించి చేస్తున్నారని,అర్హులైన వారికి అన్యాయం జరగకుండా పని చేస్తున్నారని చెప్పారు.ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటు న్నారని పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కోట్ల రూపాయలు మంజూరు చేయించి ఆదుకుం టున్నారని అన్నారు. ఈ మధ్య మండలంలో వైకాపా నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, వాటిని మానుకోవాలని ప్రజలకవసరమైన వాటి కోసం పోరాడాలని హితవు పలికారు. నాయుడువలస గ్రామంలో పేదలకు ఇళ్ళు అర్హులందరికీ అందుతాయని,గతంలో ఇళ్ల స్థలాలు అమ్ముకోవడం, జరిగిన వారికే జరగడం కుదరదని స్పష్టం చేశారు.సమావేశానికి ముందు తెర్లాం మాజీ శాసనసభ్యుడు తెంటు లక్ష ్మనాయుడు తల్లి తెంటు సత్యవతమ్మ,ఇటీవల మరణించిన సాలూరు మార్కెటింగ్ కమిటీ సభ్యుడు పత్తిగుల్ల సత్యం నాయుడు, కొండకెంగువ మాజీ సర్పంచ్ కంచుపల్లి అప్పారావు మరణాలకు సంతాపం తెలిపారు. స్థానిక సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు, మండల పార్టీ కార్యదర్శి చింతల చిన్నమ్మతల్లి, కోటశిర్లాం, తారాపురం సర్పంచ్ ప్రతినిధులు తాడ్డి శ్రీనివాసరావు, బెవర సీతారాం, కొండకెంగువ, జన్నివలస మాజీ సర్పంచ్లు సిరిపురపు శ్రీనివాసరావు, పత్తిగుల్ల యోగి నాయుడు, పెదగెడ్డ ఛానల్ ఛైర్మన్ పూడి రామినాయుడు, నాయుడువలస నాయకులు లచ్చిపాత్రుని అప్పన్న పాల్గొన్నారు.



## నవదుర్గ మైనింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌కు లీజు అనుమతులు ఇవ్వండి.. ప్రజా సేకరణ వేదికలో పలువురు ప్రజా ప్రతినిధులు అభ్యర్థన

పాచిపెంట, డిసెంబర్ 18. ప్రభాతవార్త

మండల పరిధిలోనిపనస పెద్ది కొనవలస గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 531లో 14. 403 హెక్టార్లు నవదుర్గ మైనింగ్ ఇన్ఫ్రాక్సర్ యజమాని ఎన్ శ్రీనివాసరావు కు ప్రభు త్వం అనుమతులు మంజూరు కొరకు పనుకువలస సమీపంలో నిర్వహించిన ప్రజా సేకరణ వేదికలో పలువురు ప్రజా ప్రతినిధులు ప్రజలు ఆమోదం వ్యక్తం చేశారు. ప్రజా సేకరణ వేదిక మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్‌రెడ్డి, పర్యావరణ శాఖ ఈ.ఈ. కరుణశ్రీ, మైనింగ్ క్వారీ నిర్వహణపై లీజు అగ్రిమెంట్ కోసం ప్రజల నుండి అభిప్రాయం తెలుసుకున్నందుకు ఈ సమావేశం గురువారం నిర్వహించారు. ప్రజా సేకరణ వేదికలో పనుకోవలస సర్పంచ్ సీతారాం, మంచాడవలస ఎంపిటిసి సభ్యులు లక్షి ్మ, జిగిరాం సర్పంచ్ అల్లు సుభాషిని తదితరులు మాట్లాడుతూ మైనింగ్ నిర్వహణ వలన ఏ విధమైన ఇబ్బందులు లేవని పంచాయతీ పరిధిలో పలువురు ఉపాధి అవకాశాలు కల్పించారని మైనింగ్ నిర్వాహణ లీజు ఎగ్రిమెంట్ను ప్రభుత్వం నవదుర్గ మైనింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. శ్రీనివాసరావుకు అనుమతులు ఇవ్వాలని సభా వేదికలో వారు కోరారు.



## వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కోవడానికి సెంచూరియన్ శిక్షణ దోహదం

నెల్లిమర్ల, డిసెంబర్ 18, ప్రభాతవార్త

సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో నేర్చుకున్న వృత్తిపరమైన శిక్షణ తనకు ఎంతగానో దోహద పడిందని అనస్తీషియా పూర్వ విద్యార్థి కనకమహా లక్షి ్మ అన్నారు. గురువారం ఆమె పూర్వ విద్యార్థుల చర్చలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ నిజ జీవితంలో వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కోవడానికి నాణ్యమైన విద్య, ఆచరణాత్మక క్లినికల్ ఎక్స్‌పోజర్ ప్రతి విద్యార్థికి అవసరమన్నారు.మరో విద్యార్థి ఎన్. వెంకట శ్వేత క్లినికల్ లెర్నింగ్ అనుభవాలను పంచుకున్నారు. ఆపరేషన్ థియేటర్ విధానాలు, రోగి పర్యవేక్షణ, అనస్థీషియా పరికరాల నిర్వహణ, నిజమైన ఆసుపత్రి సెట్టింగ్‌లలో జట్టుకృషిలో ఆమె పొందిన విస్తృతమైన ఆచరణాత్మక అనుభవాన్ని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలనా తేజ డాక్టర్ ఎం.వినోద్ కుమార్, కె.సౌగంధిక, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.




## మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యం..... డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ పాణి

గజపతినగరం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మహిళా సాధికారతోనే అభివృద్ధి సాధ్యం అని వెలుగు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ పాణి అన్నారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపిఎం పి. నారాయణరావు ఆధ్వర్యంలో విజన్ బిల్డింగ్ 2 పై మూడోరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ,

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## ఆరోగ్య కార్యక్రమాలపై పిఆర్‌సి టీం పరిశీలన



కురుపాం,డిసెంబర్ 18, ప్రభాతవార్త

భారత ప్రభుత్వం జాతీయ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా "జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం అమల తీరును పరిశీలన కొరకు కేంద్రం నుంచి పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ టీమ్ సభ్యులు డాక్టర్ రమణ యడ్ల, డా.చీపురుపల్లి పాదాలు పార్వతీపురం మన్యం జిల్లాలో గురువారం పర్యటించారు. ఈమేరకు జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డా.టి.జగన్మోహనరావుతో కలిసి జిల్లాలో సీతంపేట ప్రాంతీయ ఆసుపత్రి, కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలను సందర్శించారు. ముందుగా ఆసుపత్రి సూపరిండెంట్స్, స్పెషలిస్ట్ వైద్యులతో సమీక్షి ంచి మానసిక ఆరోగ్య కార్యక్రమాలు, అందుతున్నటువంటి మానసిక వైద్య సేవలు, సిబ్బంది పనితీరును గురించి తెలుసుకుని రికార్డులు పరిశీలించారు. "డిస్ట్రిక్ మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ ద్వారా అందుతున్న మానసిక వైద్య సేవలు గురించి వివిధ అంశాలపై మాట్లాడారు. ఆసుపత్రిలో వివిధ విభాగాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మానసిక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మానసిక ఆరోగ్య సమస్యలతో ఉన్న వారిని సకాలంలో గుర్తించి తగు చికిత్సా,పర్యవేక్షణ ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సీతంపేట కెజిబివి పాఠశాల ను సందర్శించి మెంటల్ హెల్త్ కార్యక్రమాలపై సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకుని, మానసిక ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. సీతంపేట ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.బి.శ్రీనివాసరావు, కురుపాం సూపరిండెంట్ ఇంచార్జి డా.సునీల్‌కుమార్, స్పెషలిస్ట్ వైద్యులు, సైకియాట్రిక్ సోషల్ వర్కర్ కృష్ణారావు,ఎన్.సి.డి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఉదారత..... అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం



గజపతినగరం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండల ఉపాధ్యాయులు తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. పత్రికల్లో వచ్చిన పాపం పసివాళ్లు అనే కథనానికి స్పందించారు. మండల ఉపాధ్యాయ బృందమంతా ఏకమై తోచినంత సహాయం చేశారు. జామి మండలం జన్నీవలస గ్రామానికి చెందిన మైలపల్లి విజయ్, మైలపల్లి గౌతమ్, రామయ్య పాలెం కొత్తూరు నకు చెందిన మాతా గౌతమ్ ముగ్గురు అనాధ పిల్లలు. జామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటు న్నారు. గురువారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఈ ముగ్గురు అనాధ విద్యార్థులకు 20 రూపాయల నగదు, ఒక నెలకు సరిపడా కిరాణా సామాగ్రి, వంట దినుసులు, బట్టలు ఎంఈఓలు ఎస్.విమలమ్మ ,బి.సాయి చక్రధర్ చేతులమీదుగా అందజేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

గజపతినగరం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ఈనెల 19వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గజపతి నగరం సబ్‌స్టేషన్ మరమ్మత్తు పనుల్లో భాగంగా పెయింటింగ్ వేయు కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు బొబ్బిలి డివిజన్‌కార్యనిర్వహక ఇంజనీర్ బి.రఘు గురువారం తెలిపారు. మండలంలోని గంగచోళ పెంట, పట్రువాడ, కొత్త బగ్గాము, పాత బగ్గాము, బంగారమ్మ పేట, భూదేవి పేట, దావాలపేట, బూడిపేట,కొనిస, మెంటాడ, మర్రి వలస, సాలిపేట, చిట్టయ్య వలస, మధుపడ, మరుపల్లి, తమ్మారాయుడిపేట, గుడివాడ, ఎన్టీఆర్ పురం, శ్రీరంగరాజపురం, ఎం.వెంకటాపురం, గజపతి నగరం,పురిటిపెంట, సీతారాంపురం, పిడిసిల, గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.



## జనసేన పార్టీని వీడిన పెంట

మక్కువ డిసెంబర్ 18 ప్రభాతవార్త

మండల జనసేన సీనియర్ నాయకులు పెంట తిరుపతిరావు జనసేన పార్టీ నుండి తప్పుకుంటున్నట్లు విలేకరులకు తెలిపారు. మండలంలో గల ప్రత్యేక కారణాల వలన తాను పార్టీ నుండి తప్పుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికలు, అలాగే మండల, జిల్లా స్థాయిలో ఏర్పడిన రాజకీయ పరిస్థితులు, భవిష్యత్తులో పోషించాల్సి న పాత్రను సమగ్రంగా ఆలోచించిన తరువాత, జనసేన పార్టీ నుండి తప్పుకోవాలని నిర్ణయం తీసుకున్నానని అన్నారు.ఈ నిర్ణయం పూర్తిగా వ్యక్తిగతమైనది మాత్రమే అని ఇది ఎవరికీ వ్యతిరేకంగా తీసుకున్నది కాదని అన్నారు. ప్రజాసేవ, గ్రామ,మండల,జిల్లా అభివృద్ధి ఆయన లక్ష ్యం అది ఏ వేదికపై నుంచైనా కొనసాగుతుందని స్పష్టంగా తెలియజేస్తున్నానన్నారు .ఇంతకాలం తనను నమ్మి, తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు వేటగాని వలసి విద్యార్థి



పాచిపెంట, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన ఎస్‌జిఎఫ్ స్టేట్ లెవెల్ అథ్లెటిక్స్ కాంపిటీషన్లో అండర్ 17 విభాగంలో వేటగాని వలస పాఠశాల విద్యార్థి రవికుమార్, 400 మీటర్లు 200 మీటర్లు రన్నింగ్లో పాల్గొని 400 మీటర్ల విభాగంలో జాతీయ స్థాయికి ఎంపికై ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్ లక్నోలో జరుగుతున్నటువంటి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని వేటగానివలస గిరిజన బాలుర ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తోట రమేష్ తెలిపారు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది రవికుమార్ని అభినందించారు.



## జాతీయ వాలీబాల్ పోటీలకు అశ్విని ఎంపి

గరివిడి డిసెంబర్,18 ప్రభాతవార్త

శ్రీరాంనగర్ ఎస్.జి.డి.షరాఫ్ సీనియర్ సెకండరీ పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న మీసాల అశ్విని అండర్ 14 విభాగం జాతీయ వాలీబాల్ టోర్నమెంట్‌కు ఎంపికైంది.ఈ నెల 16 నుండి 18 వరకు నెల్లూరులో జరిగిన అండర్ 14 రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో విజయనగరం జిల్లా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన అశ్విని జట్టుకి రాష్ట్ర స్థాయి పోటీల్లో తృతీయ స్థానం లభించింది. అయితే అశ్విని వాలీబాల్‌లో తనదైన శైలిలో ఆట ప్రదర్శించి అండర్14 నేషనల్ టోర్నమెంట్ పోటీలకు ఎంపికైంది. తమ పాఠశాల విద్యార్థి జాతీయ వాలీబాల్ పోటీలకు ఎంపికవడం పట్ల శ్రీరాం విద్యాపీఠ్ కార్యదర్శి బలిజేపల్లి రవి,వ్యాయామ ఉపాధ్యాయులు బి వి ఎస్ ఆర్ మూర్తి,పి.సదానంద్ తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## వెలగని వీధిలైట్లు..... అంధకారంలో ఆ వీధులు

గజపతినగరం, డిసెంబర్ 18, ప్రభాతవార్త


మండలంలోని పురిటి పెంట పంచాయతీ పరిధిలో పలు వీధులు అంధకారంలో మగ్గుతున్నాయి. గత నాలుగైదు రోజులు గా వీధిలైట్లు వెలగకపోవడంతో వీధి ప్రజలు నానా అవస్థలకు, భయాందోళనకు గురవుతున్నారు. మామిడి బంధకాలనీ చెరువుగట్టు ఎదురుగా ఉన్న వీధిలో, ఆర్కే ఫ్యామిలీ మార్ట్ నకు ఎదురుగా ఉన్న వీధిలో మూడు, నాలుగు రోజులుగా వీధి లైట్లు వెలగడం లేదు.ఒకవైపు దొంగలభయం, మరోవైపు చీకటిలో నడిచి వెళ్లాలంటే భయం భయంగా ఉంటుందని వీధి ప్రజలు వాపోతున్నారు. పంచాయతీ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



## జాతీయ అవార్డుకు సీఎం అర్హులు

శృంగవరపుకోట డిసెంబర్18,ప్రభాతవార్త

బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అనే ప్రతిష్టాత్మక జాతీయ అవార్డుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అర్హులని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. పారిశ్రా మిక రంగ సంస్కరణలు, పెట్టుబడుల ఆకర్షణలో సీఎం చంద్రబాబు విజనరీ నాయకత్వానికి ఈఅవార్డు నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలు, న్యాయవేత్తలతో కూడిన అత్యున్నత స్థాయి జ్యూరీ సీఎం చంద్రబాబును ఈ అవార్డుకు ఎంపిక చేయడం ఆయన పాలనపై దేశవ్యాప్తంగా ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.సీఎం చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతోనే దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. సీఎం చంద్రబాబుకు జాతీయ అవార్డు రావడం పట్ల ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## వర్క్‌షాపులు విద్యార్థుల వృత్తి నైపుణ్య మెరుగుకి ఉపయుక్తం

గరివిడి డిసెంబర్,18 ప్రభాతవార్త

పశువైద్య విద్యార్థుల వృత్తి నైపుణ్యం మెరుగు పరచుకునేం దుకు వివిధ అంశాలపై నిర్వహించే వర్క్ షాపులు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయని గరివిడి పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డా.మక్కేన శ్రీను అన్నారు. స్థానిక పశు వైద్య కళాశాలలో వైల్డ్ సురక్షేప్రజారోగ్యం, భద్రత అంశాలపై సెంటర్ ఫర్ వైల్డ్ లైఫ్ స్టడీస్ సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు ప్రత్యేక వర్క్ షాపు జరిగింది. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కెన శ్రీను మాట్లాడారు. అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రజానీకం, అటవీ

## ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలకు రూ.15 కోట్లు నిధులు విడుదల : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, డిసెంబర్ 18, ప్రభాతవార్త

నియోజవర్గంకు సంబంధించి పొందూరు, సరుబుజ్జిలి, ఆమదాలవలస, బూర్జ ఆరోగ్య ఉప కేంద్రాలకు రూ.15 కోట్ల 57 లక్షల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ గురువారం తెలిపారు. ప్రజల ఆరోగ్య సదుపాయాలను బలోపేతానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అందులో భాగంగానే నియోజకవర్గంలో 33 గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలు, మూడు బ్లాక్ ప్రజా ఆరోగ్య యూనిట్లు, ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఒక సముదాయ ఆరోగ్య కేంద్రం నిర్మాణం కొరకు రూ.15 కోట్ల 57 లక్షల 20వేల రూపాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. వీటి నిర్మాణం పూర్తయిన పిదప ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. ఈ నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు ఎమ్మెల్యే రవికుమార్ ధన్యవాదములు తెలిపారు.

## ఒంద్రుజోలలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



కొత్తూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు కొత్తూరు మండల పరిధిలోని, ఒంద్రుజోల గ్రామ పంచాయతీలో ప్రముఖ సామాజికవేత్త, ఎంపీహెచ్ డెవలపర్స్ అధినేత బామిడి రాజు ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల సందర్భంగా మరియు సామాజిక బాధ్యతగా గ్రామంలోని సుమారు 80 మంది వృద్ధులకు చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, పంచాయతీలోని వృద్ధులందరికీ దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బామిడి రాజు మాట్లాడుతూ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మరెన్నో ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలని, ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సేవా కార్యక్రమంలో పలువురు ప్రముఖులు మరియు గ్రామ పెద్దలు నీటి సంఘం అధ్యక్షులు బామిడి సుందరరావు, పట్ట శ్యాంసుందర్, కోరాన్న అమ్మన్నాయుడు, ముద్దాడ సుందరరావు, రేగానా తిరుపతి, జంక శంకర్ ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ పెద్దలతో పాటు మహిళలు, యువత పాల్గొని రామ్మోహన్ నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైస్‌మిల్లులను తనిఖీ చేసిన ఆర్ఐ కృపారావు



సంతకవిటి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

మండలంలో సాయిప్రభ రైస్ మిల్, కొల్ల రైస్ మిల్‌ను ఆర్ఐ కృపారావు గురువారం సందర్శించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. తూకంలో కూడా తేడా లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన కేజీల లెక్కే రైతులు దగ్గర తీసుకోవాలని రైస్‌మిల్ యాజమాన్యానికి సూచించారు. అలా కాకుండా రైతును ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ప్రభుత్వ విప్ డా.బెందాళం అశోక్





కవిటి డిసెంబర్ 18 (ప్రభాతవార్త):

మండల మండల కేంద్రంలో గల శ్రీ చింతామణి భారత్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా ఉజ్వల గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ పాల్గొన్నారు. అశోక్ మాట్లాడుతూ ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మాజీ జెడ్పిటిసి బెందాళం రమేష్, ఏఎంసీ చైర్మన్ మణి చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ ఆరంగి మధు, టిడిపి నేతలు శ్రీనివాస్ రౌలో, బార్ల చిన్నబాబు, బెందాళం తిరుమలరావు, అరంగి రాజు, వజ్జ రంగ, భారత్ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు ప్రసాద్‌రావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు..

ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ విప్ అశోక్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు, అభిమానులు, లబ్ధిదారులు మరియు చింతామణి భారత్ గ్యాస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రతి మహిళ వ్యాపారవేత్తగా ఎదగాలి : వెలుగు పథక సంచాలకులు సుధారాణి



వీరఘట్టం, డిసెంబర్ 18 ప్రభాతవార్త :

వెలుగు కార్యకలాపాల్లో ఉన్న ప్రతి ఒక్క మహిళ వ్యాపారవేత్తగా ఎదగాలని, ఇందుకు వారంతా తమవంతు కృషి చేయాలని వెలుగు పథక సంచాలకులు సుధారాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో జరుగుతున్న ఎంసీఎల్ఎఫ్ విజన్ బిల్డింగ్ 2 శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళల కలలను నెరవేర్చేందుకు వీలుగా ఈ శిక్షణా కార్యక్రమాలని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. మహిళలకు బడ్జెట్ అంటే ఏంటో తెలియాలని, ఏ మేరకు బడ్జెట్ అమలు చేయాలి, రుణాలు తీసుకొని వాటిని తిరిగి ఎలా చెల్లించాలి తదితర అంశాలను తెలుసుకునేందుకే ఇటువంటి శిక్షణలు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. మహిళలు మహారాణులలా ఎదగాలంటే ముందుచూపు అవసరమని ఆమె చెబుతూ, ప్రతి ఒక్కరికి బడ్జెట్ చాలా అవసరమని దానికనుగుణంగా మెసులుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం శ్రీరాములు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు కే.లలిత కుమారి, ఏపీఎం కే.రాము, గరుగుబిల్లి, కొమరాడ, మక్కువలు ఏపీఎంలు అప్పలనాయుడు, సురేష్, జయ కుమార్‌లతో పాటు ఎలిసి ఆనంద్ వివోఏలు, ఎంఎంఎస్ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక అవగాహన కేంద్రంగా ఏరియా ఆసుపత్రి ఎంపిక



సీతంపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త

మానసిక ఆరోగ్య అవగాహన కేంద్రంగా పార్వతీపురం మన్యం జిల్లాలో సీతంపేట ఏరియా ఆసుపత్రి పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెల్నెస్ కేంద్రం ఎంపికైనట్లు కేంద్ర ఆరోగ్య అధ్యయనం అధికారి డాక్టర్ ఎడ్ల రమణ స్పష్టం చేశారు. గురువారం సీతంపేట ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రి నిర్వహణ రోగులకు అందుతున్న సేవలు వార్డుల నిర్వహణ సిబ్బంది పనితీరు అడిగి తెలుసుకున్నారు. మానసిక అవగాహనపై ఆసుపత్రిలో రోగులకు అవగాహన కల్పించడానికి ఈ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీనికి అవసరమైన ఏర్పాట్లను పరిశీలించడానికి తాను ఆసుపత్రిని సందర్శించి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి జగన్ మోహన్ రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ రామ్మోహన్‌నాయుడు జన్మదిన వేడుకలు



కోటబొమ్మాళి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు 39వ జన్మదిన వేడుకలు గురువారం స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయంలో, టిడిపి పార్టీ కార్యాలయంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ అధ్వర్యంలో కళింగ కోమటి రాష్ట్ర అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు ఘనంగా నిర్వహించారు. ఆయన కొత్తమ్మతల్లి ప్రధాన అర్చకులు సుసరాపు గణపతిశర్మ ఎంపీ రామ్మో హన్‌నాయుడు పేరున అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేకును కట్ చేశారు. అలాగే స్థానిక ప్రకాశనగర్ కాలనీలో టిడిపి సీనియర్ నాయకులు మజ్జి క్రిష్ణారావు, పలువురు టీడీపీ నాయకులు వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, నంబాళ శ్రీనివాసరావు, సాసుమంతు ఆనందరావు, దేవాది సింహాద్రి, బాడాన రమణమ్మ, కోరాడ గోవిందరావు, మెట్ట మోహనరావు, మంగి రవణ, మూగి అచ్చెయ్యరెడ్డి, పాల్గొన్నారు.

## యలమంచిలిలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్

జలుమూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త:



మండలంలోని జడ్పీహెచ్ఎస్ యలమంచిలి పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ గురువారం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యా యులు రఘు మాస్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 17 హైస్కూల్స్ పాల్గొని 68 ప్రాజెక్టులు ప్రదర్శనలు ఇచ్చారు. 165 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయిలో సైన్స్ ఫెయిర్‌లో విన్నర్స్‌గా ఏపీ మోడల్ స్కూల్ కరవంజి, జడ్పీహెచ్ఎస్ శ్రీముఖలింగం, యలమంచిలి, లింగాలపాడు, పాగోడు, లింగాలవలస, జడ్పీహెచ్ఎస్ కరవంజి విద్యార్థులకు బహుమతి ప్రధానం, సర్టిఫికెట్స్‌ను ఎంపీపీ వాన గోపి అందజేశారు. న్యాయ నిర్ణేతలగా మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎంవిఆర్ఎస్ ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయులు నియమింపబడి సెలెక్ట్ చేశారు. జడ్.పి.హెచ్.ఎస్ యలమంచిలి స్కూలులో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మంచి కోఆర్డినేషన్‌తో ఈ కార్యక్రమంను నిర్వహించి ఒక మంచి వాతావరణం నెలకొల్పినందుకు జడ్పిహెచ్ఎస్ లింగాలవలస పిఎస్ అసిస్టెంట్ బమ్మిడి శ్రీనివాసరావు, ఇప్పిలి వేణుగోపాలరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



పాతపట్నం, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదినం సందర్భంగా గురువారం ఢిల్లీలోని అక్బర్ రోడ్‌లో మంత్రి అధికారిక నివాసంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొని రామ్మోహన్ నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్ దంపతులు



రణస్థలం, డిసెంబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని బంటుపల్లి పంచాయతీ పరిధిలో గల నడుకుదిటిపాలెంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, ఆయన సతీమణి బంటుపల్లి సర్పంచ్ రజనితో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ఇఆర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం పరిశ్రమలు సామాజిక బాధ్యతగా గ్రామాల్లో ఇటువంటి ఆర్ ఓ మినరల్ వాటర్ ప్లాంట్ లను ఏర్పాటుకు ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం రెడ్డీస్ ఫౌండేషన్ యాజమాన్యానికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, డాక్టర్ రెడ్డీస్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు



కంచిలి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

కేంద్ర పౌర విమానాయ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కంచిలి వ్యవసాయ మార్కెట్ యార్డులో మండల పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు అందరికి పంచిపెట్టారు అనంతరం మాట్లాడుతూ రామ్మోహన్ నాయుడు తక్కువ వయసులోనే ఉన్నత పదవులు చేపట్టి రాష్ట్రానికి దేశానికి ఎంతో విలువ తెచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో కంచిలి మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తారు రోడ్డు పనులు ప్రారంభం



కంచిలి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

కంచిలి మండలం బురదపాడు గ్రామపంచాయతీలో ఎస్‌పల్లి నుండి బురదపాడు వరకు ఎమ్మెల్యే బెందళం అశోక్‌బాబు సహకారంతో రెండు కోట్ల రూపాయలతో తారు రోడ్డు పనులను మండల పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు ప్రారంభించారు. గ్రామ పెద్దలు పురుషోత్తం, రామారావు, హరిబాబు, సూర్యనారాయణ, భాస్కరరావు, కిషోర్, రమేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్లకు 68 మంది ఎంపిక



వీరఘట్టం, డిసెంబరు 18 ప్రభాతవార్త

మండలంలో వండువ శ్రీ శిరిడి సాయి బాబా ధ్యాన మందిరం ఆవరణలో గురువారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ పార్వతీపురం మన్యం వారి సౌజన్యంతో, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారి ఆధ్యర్యంలో, హిందుస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ వారి సహకారంతో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 68 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో 310 మంది కంటి రోగులను పరీక్షలు చేయగా 68 మందికి కంటి ఆపరేషన్ ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. 150 మందికి ఉచితంగా కంటి అద్దాలు తయారు చేసి తక్షణమే ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హిందుస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ వి.ప్రశాంత్, వండువ శ్రీ షిరిడి సాయినాధుని సేవ ఆత్మకుడు సింహాచలం శంకర్ ఫౌండేషన్ డీజీఎం వి.రమేష్ కుమార్, కంటి డాక్టర్ గౌతమి శంకర్ ఫౌండేషన్ క్యాంపు మేనేజర్ ఎన్.అప్పలరాజు క్యాంపు కో ఆర్డినేటర్ సిహెచ్ వెంకటరమణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస, డిసెంబర్ 18 (ప్రభాతవార్త)

ఆమదాలవలస మండలం తొగరాం సబ్ స్టేషన్‌లో ఆర్డిఎస్ఎస్ పనుల్లో భాగంగా నూతన ఫీడర్ల అనుసంధానం ఏర్పాటు వలన శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పనుల్లో భాగంగా శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తొగరాం, దూసి పేట, కొర్లకోట, జీకే వలస, నిమ్మతొర్లాడ, పాతూరు, కొర్నప, హనుమంతుపురం, చీమలవలస, పీర్ సాహెబ్ పేట, కలివరం, తమ్మయ్యపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని చెప్పారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని సూచించారు.

## సంతబొమ్మాళిలో ఘనంగా రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు



సంతబొమ్మాళి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

కేంద్రమంత్రి, శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు సంతబొమ్మాళి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు జీరు భీమరావు ఆధ్వర్యంలో నాయకులు రాంమోహన్ నాయుడు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పరస్పరం పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ నేత మనకు పార్లమెంటు సభ్యులుగా ఉండటం గర్వకారణమని కొనియాడారు. తెదేపా ప్రధాన కార్యదర్శి రెడ్డప్పన్న పిఏసిఎస్ అధ్యక్షులు కూచెట్టి కాంతారావు, తెలుగుదేశం యువ నాయకులు సుగ్గు శాంతి స్వరూప్ రెడ్డి, మాజీ ఎంపీపీ ధర్మార్జునరెడ్డి, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్ పుక్కల శ్రీనివాసరావు ధూపాన రమణారెడ్డి, అప్పిని వెంకటేష్, సూరాడ ధనరాజ్, మెండ అప్పారావు తెలుగుదేశం నాయకులు, తెలుగు యువత, తెలుగు మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు



కొత్తూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త :

కొత్తూరు మండల కేంద్రంలో కేంద్ర మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదినాన్ని మండల నాయకులు లోతుగడ్డ తులసి వరప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేదికను నినాదాలతో మారుమోగించిన కార్యకర్తలు రామ్మోహన్ నాయుడు నాయకత్వం మరింత వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సభలో మాట్లాడిన తులసి వరప్రసాద్ రావు రామ్మోహన్ నాయుడు సిక్కోలు జిల్లాకి గర్వకారణమైన నాయకుడని ప్రజలకు దగ్గరగా ఉండి సేవలందిస్తున్న ఆయన నాయకత్వం రాష్ట్రస్థాయిలోనూ విశేష గుర్తింపు పొందుతోందని అన్నారు. కార్యక్రమంలో పలువురు మండల టిడిపి నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, యువ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.


## జగతిపల్లి జిపిఎస్ పాఠశాలను సందర్శించిన పిఓ



సీతంపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త

సీతంపేట మండలం జగతిపల్లి జిపిఎస్ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని ఐటిడిఏ పిఓ పవర్ స్వప్నల్ గురువారం పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన ఉండాలని సూచించారు. అంగన్వాడీలో విద్యార్థులకు పోషకాహార భోజనం అందించాలని ఆదేశించారు. పెద్దపొల్ల గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడుతూ బాగా చదువుకోవాలని సూచించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని పాఠశాలలో ముస్తాబు కార్యక్రమం పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే విధంగా విద్యా ప్రగతి కార్యక్రమాన్ని అమలుపరచాలని సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామంలోని సచివాలయాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు.

## ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిడిఓ రమణమూర్తి




పాతపట్నం, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

స్థానిక ఏపి మోడల్ స్కూల్ నుందు జరుగుతున్న ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని గురువారం ఎంపిడిఓ హెచ్ ఎల్‌వి రమణమూర్తి పరిశీలించారు. మాండేటరీ బయోమెట్రిక్ అప్డేట్‌లో భాగంగా విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని, ఎంబియు1, ఎంబియు 2 పరిధిలో పెండింగ్ ఉన్న విద్యార్థులు బయోమెట్రిక్ మరియు డాక్యుమెంట్స్ అప్డేట్ చేసుకోవలసినదిగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ, వార్డు సచివాలయాల అధికారి బి.కృష్ణారావు, ఆధార్ నమోదు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉషోదయ యువజన సంఘానికి శ్రీకాకుళం నెహ్రూ యువ కేంద్రం వారు ఎమ్మెల్యే అశోక్ బాబు ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు. ప్రభాతవార్త-కవిటి

# శ్రీకాకుళం వార్త



## వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం



ఆమదాలవలస, డిసెంబర్ 18, (ప్రభాతవార్త)

ప్రజల జీవన విధానంలో ప్రతిరోజు ఏదో ఒక వస్తువు కొనుగోలు చేస్తూ వినియోగిస్తున్నామని, ఈ వినియోగంలో కొనుగోలుదారుడికి ఎదురైన సమస్యలు పరిష్కారానికి ప్రతి ఒక్కరూ వినియోగదారుల హక్కుల చట్టాన్ని విధిగా తెలుసుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు మొదలవలస రమేష్ అన్నారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాలు సందర్భంగా గురువారం ఆమదాలవలస ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద మండల వినియోగదారుల ఫోరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనైతిక వ్యాపార పద్ధతులు, మోసపూరిత ప్రకటనలు కారణంగా ప్రజలు నష్టపోతున్నారనే ఉద్దేశంతో ప్రతి కొనుగోలుదారుడుకి చట్టం రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం 1986 డిసెంబర్ 24న వినియోగదారులు చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. పెరుగుతున్న వాణిజ్య, వ్యాపారాలకు అనుగుణంగా ఈ కామర్స్, ఫిక్ కార్ట్, అమెజాన్, టెలీ మార్కెట్, డిజిటల్ చెల్లింపులు వంటి విధానాలను ఎదుర్కొనేందుకే 2019లో ఈ పాత చట్టాన్ని సవరణ చేస్తూ కేంద్ర ప్రభుత్వం వినియోగదారుడికి మరింత రక్షణ కల్పించేందుకే వినియోగదారుల ప్రొటెక్షన్ కౌన్సిల్ ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ చట్టం పనితీరు జిల్లా, రాష్ట్ర జాతీయ వినియోగదారుల కోర్టుల సేవలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని వినియోగించుకోవాలని సూచించారు. వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన చేసుకొని నాణ్యమైన ప్రమాణాలు గల వస్తు సేవలను పొందుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు, జిల్లా ప్రొడక్షన్ కౌన్సిల్ మెంబర్, టి.ధనుంజయరావు, ఫోరం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యాలయంలో రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు



పాతపట్నం, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశానుసారం కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మో హన్ నాయుడు జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ మామిడి సాయి గణేష్ పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు పైల బాబ్జీ, పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, తెదేపా నాయకులు శివాల చిన్నయ్య, శాసనపురి మధుబాబు, కలమట భుజంగరావు, పెద్దింటి శ్రీను, రామకృష్ణ, శంకర్, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## 'ముస్తాబు' కార్యక్రమం నన్ను ఎంతగానో ఆకర్షించింది

### విద్యార్థుల 'ముస్తాబు' చాలా బాగుందని చెప్పే పరిస్థితి -రాష్ట్రంలో 79 లక్షల మంది విద్యార్థులకు 'ముస్తాబు' అమలు -నిధుల్లేకుండానే అద్భుత కార్యక్రమాలు చేయొచ్చు



వీరఘట్టం, డిసెంబర్ 18 ప్రభాతవార్త :

మన్యం జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి చేసిన వినూత్న ఆలోచనతో పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రవేశపెట్టిన 'ముస్తాబు' కార్యక్రమం తనను ఎంతగానో ఆకర్షించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మన్యం జిల్లాలోని విద్యార్థులను తాను స్వయంగా చూసానని, విద్యార్థులే కలెక్టర్ ప్రవేశపెట్టిన 'ముస్తాబు' కార్యక్రమం చాలా బాగుందని చెప్పే పరిస్థితికి వచ్చారని కితాబిచ్చారు. చాలా మంది ఏదైనా పని చేయమంటే డబ్బులేవీ అని అడుగుతున్నారు. కానీ నిధుల్లేకుండానే అద్భుతమైన కార్యక్రమాలు చేయవచ్చని, దీనికి ఉదాహరణే 'ముస్తాబు' కార్యక్రమం అని అన్నారు. వినూత్న ఆలోచనలే ముఖ్యమని, అభివృద్ధి అంటే కేవలం నిధుల కేటాయింపు మాత్రమే కాదని, వినూత్న ఆలోచనలు మరియు ఉత్తమ విధానాలతో సంపదను సృష్టించవచ్చని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. సింపుల్ ఇన్నోవేషన్ ఐడియాలతో ప్రభావం ఎక్కువ ఉంటుందని పేర్కొన్నారు. అమరావతి సచివాలయంలో రెండో రోజు గురువారం జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొని, వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న జిల్లా కలెక్టర్లను సీఎం అభినందించారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా.ప్రభాకర రెడ్డిని సీఎం ప్రశంసిస్తూ, ఇటువంటి వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు పిలుపునిచ్చారు. మన్యం జిల్లా మాదిరిగా 'ముస్తాబు' కార్యక్రమాన్ని రాష్టంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 79 లక్షల మంది విద్యార్థులకు చేరేలా అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఇది అమలు చేస్తే, చిన్నారులకు అలవాటుగా మారుతుందని, అప్పుడు వాళ్ల ఇళ్ల పరిసరాలు కూడా బాగుపడతాయని, తద్వారా సుమారు 2 కోట్ల మంది కుటుంబ సభ్యులలో సామాజిక మార్పు వస్తుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పార్వతీపురం మన్యంలో 'ముస్తాబు' కార్యక్రమం అమలును వివరించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందించటమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని, తద్వారా పాఠశాల పరిసరాలు కూడా పరిశుభ్రంగా మారుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల హాజరు కూడా గణనీయంగా పెరుగుతోందని, రోగాల బారిన పడిన విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిందని వివరించారు. అనంతరం 'ముస్తాబు' కార్యక్రమంపై రూపొందించిన వీడియోను కలెక్టర్ ప్రదర్శించగా జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న విజ్ఞానం వెలికి తీయడానికే సైన్సు ప్రదర్శనలు



కోటబొమ్మాళి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

పిల్లల్లో దాగి ఉన్న విజ్ఞానం, ఆలోచనలు వెలికి తీయడానికి ఇలాంటి సైన్స్ ప్రదర్శనలు ఉపయోగపడతాయని మండల విద్యాశాఖ అధికారి 2 డి.గోవిందరావు అన్నారు. గురువారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి సైన్స్ ప్రదర్శన కార్యక్రమానికి 14 పాఠశాలల విద్యార్థులు, సైన్స్ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సైన్స్ ప్రదర్శనలో ఎంజెపి పాఠశాల విద్యార్థులు తయారుచేసిన వర్షపు నీరు సంరక్షణ ప్రాజెక్టు, అలాగే జర్జంగి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారుచేసిన పర్యావరణ హితమైన పురుగుల మందులు వాడకం అనే ప్రాజెక్టు, కురుడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు చేసిన కార్బో శుద్దీకరణ ప్రాజెక్టు, కోటబొమ్మాళి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు చేసిన పారిశ్రామిక ప్రయోజనకరమైన వాయువు ప్రాజెక్టు, కేజీబీవీ విద్యార్థులు చేసిన జీవిత ప్రక్రియ ప్రాజెక్ట్, నిమ్మాడ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారుచేసిన ఆరోగ్యం పరిశుభ్రత ప్రాజెక్టు మండల స్థాయి నుంచి ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపుతున్నట్లు ఎంఈఓ గోవిందరావు తెలిపారు. ఈ ప్రదర్శనకు న్యాయమూర్తులుగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు టి.సంతోషి, ఎం.సోమశేఖర్, ఎస్.జగదీశ్వరరావు, వై.మాధవి వ్యవహరించారు.

## పాఠశాలలో సైకిల్ స్టాండ్ ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థులు



సంతబొమ్మాళి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం వల్లేవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సైకిల్ పెట్టుకోవడానికి వసతులు లేక ఇబ్బంది పడుతుండేవారు. ఈ విషయం తెలుసుకున్న మనబడి వెల్ఫేర్ అసోసి యేషన్ సభ్యులు, పూర్వ విద్యార్థులు రూ.25వేలు ఆర్థిక సహాయంతో సైకిల్ షెడ్ నిర్మించి పాఠశాల విద్యార్థులకు సమస్య నెరవేర్చారు. ఈ నిర్మాణానికి టెక్కలి పట్టణానికి చెందిన వ్యాపారవేత్తలు కోరాడ రాంప్రసాద్ రూ.10 వేలు, తర్లన నారాయణమూర్తి రూ.5 వేలు, కోటబొమ్మాళి ఆర్ఎస్ కు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ వారణాసి సాయి కిషోర్ రూ.5 వేలు ఆర్థిక సహాయం చేశారు. అలాగే 1995-96 విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆ షెడ్‌కు సిమెంట్ గచ్చు వేయించారు. అదే విధంగా గోవిందపురం గ్రామానికి చెందిన రెయ్యి నీలకంఠేశ్వరరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వల్లేవలస, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు వల్లే వలస, గోవిందపురం విద్యార్థులకు సుమారు పదివేల రూపాయల విలువగల ఐడి కార్డులను అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి సూరిబాబు మాస్టర్, సెక్రటరీ గేదెల శివారెడ్డి, ఆర్థిక కార్యదర్శి ఇప్పిల అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## మండల బిజేపి అద్యక్షుడుగా లక్ష్మణరావు



కోటబొమ్మాళి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

కోటబొమ్మాళి బిజేపి మండల పార్టీ అద్యక్షుడుగా మండలం లఖందిడ్డి గ్రామానికి చెందిన గంగిట్ల లక్ష్మణరావు (బాల) బిజేపి అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా బిజేపి అద్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు గురువారం తెలిపారు. లక్ష్మణరావు నియామకంతో బిజేపి నాయకులు పూడి తిరుపతిరావు, అట్టాడ బాబ్జి, మెట్ట తిరుమలరావు అభినందనలు తెలిపారు.

19-12P8exHMNWJQE.qxd:19-12P8exHMNWJQE.qxd 1/1/02 7:11 AM Page 1





# నాంపల్లి కోర్టుకు హాజరైన మంత్రి సీతక్క

## కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చాలని 2021లో ధర్నా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 18:** తెలంగాణ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈరోజు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నమోదైన కేసు విచారణలో భాగంగా ఆమెతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కూడా కోర్టు ఎదుట హాజరయ్యారు.2021లో కరోనా మహమ్మారి తీవ్రంగా ఉన్న సమయంలో, కోవిడ్ చికిత్సను ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చాలని డిమాండ్ చేస్తూ సీతక్క, అప్పటి ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. కరోనా రోగులకు ఉచిత అంబులెన్స్ సేవలు అందించాలని, వ్యాధితో మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం చేయాలని వారు అప్పటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అయితే, లాక్‌డౌన్ నిబంధనలు అమల్లో ఉండగా ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించి, కరోనా వ్యాప్తికి కారణమవుతున్నారని ఆరోపిస్తూ అప్పటి కేసీఆర్ సర్కార్ సీతక్క, బల్మూరి వెంకట్‌పై కేసు నమోదు చేసింది. ఆ కేసుకు సంబంధించిన విచారణలో భాగంగానే ఇవాళ వారిద్దరూ న్యాయస్థానం ముందు హాజరయ్యారు.

# గిరిజన ఉద్యోగులకు బడ్జెట్ నిధులు విడుదల

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఉద్యోగులకు మూడవ విడత బడ్జెట్ నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రధానంగా రాష్ట్రంలోని అసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాల్లో గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న 4వ తరగతి ఉద్యోగుల గౌరవ వేతన మూడో విడత బడ్జెట్‌కు సంబంధించిన సొమ్మును విడుదల చేశారు. ఇందులో భాగంగా ఆసిఫాబాద్ జిల్లాలో పనిచేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగుల వేతన నిధులు రూ.42 లక్షల 50 వేలు, నిర్మల్ జిల్లాకు రూ.16 లక్షల 20వేలు, అదిలాబాద్ జిల్లాకు రూ.75 లక్షల 55 వేలు, మంచిర్యాల జిల్లాకు రూ.13 లక్షల 50 వేలు విడుదలయ్యాయి.

# హీరోయిన్ నిధిఅగర్వాల్‌కు చేదు అనుభవం

## కెపిహెచ్‌బి కాలనీలో కేసు నమోదు

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), డిసెంబరు 18, ప్రభాతవార్త:** సంపత్తి ప్రమోషన్‌కు హాజరైన ప్రముఖ సినీనటి నిధి అగ్రవాల్‌కు చేదు అనుభవం ఎదురయింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమెపై కొందరు అసభ్యంగా ప్రవర్తించడంతో నిర్వాహ కులపై కెపిహెచ్‌బి కాలనీ పోలీసులు కేసు నమోదు చేశారు. కెపిహెచ్బి కాలనీలోని లులు మాల్‌లో బుధవారం ప్రభాస్ హీరోగా నటించే రాజా సాబ్ రెండవ పాట లాంచ్ ఈవెంట్ జరుగుతోంది. లాంచ్ అనంతరం నిధి అగర్వాల్ తిరిగి వెళుతుండగా అభిమానులు సెల్ఫీ దిగే క్రమంలో ఒక్కసారిగా గుంపుగా ఆమెపై అసభ్యంగా ప్రవర్తిస్తూ తాకడంతో అసహనానికి గురయ్యారు. దీంతో ఫిర్యాదు ఆధారంగా అసభ్యంగా ప్రవర్తించినందుకు కెపిహెచ్‌బి కాలనీ పోలీసులు సుమోటాగా తీసుకొని నిర్వాకులపై కేసును నమోదు చేశారు. పాట లాంచ్ కార్యక్రమానికి హాజరవు తున్నట్లు ఎలాంటి పర్మిషన్ తీసుకోకపోవడం వల్లే రద్దీ పెరిగి ఇలాంటి సంఘటన చోటుచేసుకుందని అందుకే నిల్వకులపై కేసు దేశామని సీఐ రాజశేఖర్ రెడ్డి తెలియజేశారు.

# గాంధీ పేరును తొలగించిన ఈరోజు చరిత్రలో చీకటిరోజు

## పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** గాంధీ పేరును తొలగించిన ఈ గురు వారం రోజు చరిత్రలో చీటిరోజని పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపి గడ్డం వంశీకృష్ణ అన్నారు. పార్లమెంట్ సమావేశాలకు హాజరైన ఆయన మీడియాతో మాట్లా డారు. మహాత్మగాంధీ పేరును పార్లమెంట్ లో బిజెపి ప్రభుత్వం చంపేసిందని అన్నారు. 1948లో గాడ్సేను చంపినట్టుగానే మోడీ ప్రభుత్వం గాంధీ పేరును చంపే సిందని వ్యాఖ్యానించారు. ఉపాధి హామీ పథకం ఎంతోమంది పేదలకు ఉపయో గపడుతుందని చెప్పారు. ఇది ప్రజలు గమనించాలని అన్నారు. ఆర్ఎస్ ఎస్ ఎజెండాను అమలుపరుస్తున్నారని వ్యాఖ్యానించారు. నిరుద్యోగం పెరిగి పోతుంటే 2047 నాటికి వికసిత్ భారత్ ఎలా అవతరిస్తుందని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం దృష్టిలో అంబానీ, అదానీ భారత్ అన్నారు. గాంధీ ముక్త భారత్ చేయాలనే లక్ష్యంగా బిజెపి పనిచేస్తుందని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తుల కోసమే బిజెపి పాలకులు పనిచేస్తున్నారని చెప్పారు. గాంధీ పేరు ఎక్కడ ఉన్నా తుడిచి వేస్తూ తన పేరు ఉండేలా మోడీ చేస్తున్నాడని వ్యాఖ్యానించారు. ఇది మన దేశానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయం అని మండిపడ్డారు.

# అల్పాదాయ వర్గాల సొంతింటి స్వప్నం తీర్చనున్న హౌసింగ్ బోర్డు

## హైదరాబాద్, ఖమ్మం, వరంగల్‌లో 399 ఫ్లాట్లు విక్రయానికి సన్నాహాలు

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ హౌసింగ్ బోర్డు అల్పాదయ వర్గాలకు సొంత ఇంటి స్వప్నం సాకారం చేసేందుకు 399 ఫ్లాట్లను విక్రయానికి పెట్టింది. హైదరాబాద్, ఖమ్మం, వరంగల్ ప్రాంతాల్లోని 339 ఫ్లాట్లను అందు బాటులోని ధరలతో ఎక్కడ ఉన్నమార్కెట్ రేటుకు అనుగుణంగా యథాస్థితిలో ఉన్న ప్రాతిపదికన విక్రయిస్తున్నది. అల్పాదాయ వర్గాల ప్రజలకు మంచి వసతులతో కూడిన సొంత ఇంటి వసతిని కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఇప్పటికే అనేక కుటుంబాలు నివసిస్తున్న గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్ మెంట్లలోని ఫ్లాట్లను ఆ పర్గాలకు చెందిన వారికే కేటాయించాలనే నిర్ణయం తీసుకున్నామని హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ విపి గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ఇవన్నీ కూడా అభివృద్ధి చెందిన, అత్యధిక డిమాండ్ ఉన్న ప్రాంతాల్లోని ఫ్లాట్లే అని బహిరంగ మార్కెట్ కంటే చాలా తక్కువ ధరలతో విక్రయిస్తున్నట్లు ఆయన వివరించారు. వివిధ ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో హౌసింగ్ బోర్డు నిర్మించిన అపార్ట్‌మెంట్‌లలోని ఈ ఫ్లాట్లను ప్రత్యేకించి అఫర్డబుల్ హౌసింగ్ కింద అల్పా దాయ వర్గాల ప్రజల సొంత ఇంటి కలను నెరవేర్చాలన్న లక్ష్యంతో ఏడాదికి ఆరు లక్షల రూపాయల (నెలకు రూ.50 వేలు) ఆదాయం ఉన్న వారికే వీటిని కేటాయించాలనే నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి లోని 111 ఫ్లాట్లు, వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలోని అపార్ట్ మెంట్ లో 102 నూ, ఖమ్మంలో శ్రీరామ్ హిల్స్ వద్ద 126 ఫ్లాట్లు అందుబాటులో ఉన్నాయని వైస్ ఛైర్మన్ విపి గౌతం తెలిపారు. వీటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతూ దరఖాస్తు చేసుకున్న వారికి పూర్తి పారదర్శకమైన విధానంలో లాటరీ పద్ధతిలో కేటాయిస్తామన్నారు.ఫ్లాట్ల విస్తీర్ణం 450 చదరపు అడుగుల నుంచి 650 చదరపు అడుగుల వరకు ఉన్నదనీ, గచ్చి బౌలి ప్రాంతంలోని ఫ్లాట్ల ధర రూ.26 లక్షల నుంచి గరిష్టంగా 36.20 లక్షల వరకు మాత్రమే ఉన్నదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ఖమ్మం, వరంగల్ లో కనిష్టంగా రూ.19 గరిష్ఠంగా రూ.21.50 లక్షలకు, ఖమ్మంలో రూ.11.25 లక్షలకే అందుబాటులోకి తెచ్చా మన్నారు. ఈ ప్రాంతాల్లోని ఫ్లాట్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వారు ఆన్‌లైన్‌లోనూ, మీ సేవా కేంద్రాల్లోనూ దరఖాస్తు చేసుకోవచ్చును. గచ్చిబౌలి ప్రాంతం ఫ్లాట్ల కేటాయింపు లాటరీ ప్రక్రియ జనవరి 6వ తేదీన, వరంగల్‌లోని ఫ్లాట్ల కేటాయింపు జనవరి 8న, ఖమ్మం ఫ్లాట్ల లాటరీ జనవరి 10వ తేదీన నిర్వహిస్తారు. ఈ విక్రయాలకు సంబధించిన వివరాలన్నీ కూడా హౌసింగ్ బోర్డు వెబ్‌సైట్ హెచ్‌టిటిపిఎస్:// టిజిహెచ్‌బి.//సిజిజి.జిఐవి.ఐఎన్ లో అందుబాటులో ఉన్నాయి.

# పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ పునరుద్ధరణకు రూ. 14 కోట్లు విడుదల చేయాలి

## కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్‌కు ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి వినతి



**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** యాదాద్రి జిల్లా పోచంపల్లిలోని పోచం పల్లి హ్యాండ్లూమ్ పార్క్ పునరుద్ధరణకు అవసరమైన రూ 14.00 కోట్ల నిధులను తక్షణమే విడుదల చేయాలని భువనగిరి లోక్‌సభ సభ్యుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఢిల్లీలో కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్, హ్యాండ్లూమ్స్ కమిషనర్ డా. బీనామహాదేవన్ కలిసి వినతి పత్రం అందించారు.పోచంపల్లి ఇకాట్ హ్యాం డ్లూమ్ అభివృద్ధి పథకం కింద ఈ నిధులు అవసరమని ఎంపి సూచించారు. గతంలో బ్యాంకుల నుండి తీసుకున్న పిఎండి రుణాల బకాయిల కారణంగా ఈ హ్యాండ్లూమ్ పార్క్ నిర్వీ ర్యమై వేలానికి వెళ్లిందని తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హ్యాండ్లూమ్ పార్క్‌ను కొనుగోలు చేసి, సంప్రదాయ నేసవృత్తిదారుల జీవనోపాధిని కాపాడుతూ హ్యాండ్లూమ్ కార్య కలాపాలను పునరుజ్జీవింపజేయడానికి కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రంలోని హ్యాండ్లూమ్స్, టెక్స్‌టైల్స్, అప్పారెల్ ఎగుమతి పార్కుల కమిషనర్, గ్రేటర్ నోయిడాలోని ఎన్‌హెచ్ డిసి మేనేజింగ్ డైరెక్టర్ కు అధికారికంగా లేఖ రాశామని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం జౌళి మంత్రిత్వ శాఖ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పెండింగ్‌లో ఉన్న నిధులు విడుదల చేయాలని ఎంపి కోరారు. పోచంపల్లి ఇక్కత్‌కు ఉన్న అంతర్జాతీయ గుర్తింపు దృష్ట్యా, ఈ నిధులు విడుదలైతే హ్యాం డ్లూమ్ పార్క్ పునరు ద్ధరించబడటంతో పాటు స్థానిక చేనేత వృత్తిదారులకు ఉపాధి కల్పన, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతోందని వివ రించారు.

భారత దేశపు విలువైన హ్యాండ్లూమ్ సంస్కృతి వారసత్వ పరిరక్షణకు దోహదపడు తుందని ఎంపి తెలిపారు. చేనేత వృత్తిదారుల హితాన్ని దృష్టిలో ఉంచుకొని, చారిత్రక పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం సాను కూలంగా, వేగవంతమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉపాధి పథకం పేరు మార్పు గాంధీజీని అవమానించినట్లే

## పేరు తీసేస్తే చరిత్ర మారుతుందా?

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 18:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీజీ పేరును తొలగించడం ఆయ నను అవమానించినట్లేనని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన పేరును తొలగించడం సిగ్గుచేటని అన్నారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలన్న లక్ష్యంతో 2005లో ఆనాటి యూపీఎ ప్రభుత్వం చారిత్రాత్మకమైన ఉపాధి హామీ పథ కాన్ని తీసుకువస్తే గడచిన పది సంవత్సరాల నుంచి బిజేపీ ప్రభుత్వం ఆ ఎ ౕ ద ౕ క ా ని క ి తూట్లుపొడుస్తూ నీరు గారుస్తోందని గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శిం చారు. మహాత్మా గాంధీ పేరును తొలగించి, రాష్ట్రాలపై 40 శాతం భారాన్ని నెట్టడం పేదల పొట్ట కొట్టడమేనని దుయ్య బట్టారు. ఈ రోజు పార్లమెంట్‌లో తీసుకు వచ్చిన బిల్లు అభివృద్ధి తిరోగమనమేనని, రాష్ట్రాలపై మోయలేని భార మని అన్నారు. భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఈజిఏ) ఇప్పుడు వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్(విబి-జి ఆర్ఎఎం-జి))గా మార్చడం అన్యాయమని అన్నారు. లోక్‌సభలో బలవంతంగా గురువారం ఆమోదించిన ఈ కొత్త బిల్లు, పథకం స్వభావాన్ని, నిధుల సమీకరణను పూర్తిగా మార్చివేసిందని విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహనీయుడు, జాతిపిత మహాత్మా గాంధీ పేరు మీద 20 ఏళ్ల క్రితం యూపీఎ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం పేరు మార్చడం వెనుక కేంద్ర పాలకుల సంకుచిత మనస్తత్వం కనిపిస్తోందని, పేరు మార్చినంత మాత్రాన వారి వైఫల్యాల నుంచి కప్పిపుచ్చు కోలేరని అన్నారు. వికసిత్ భారత్ అని నినాదాలు ఇస్తూ, గ్రామీణ భారతానికి వెన్నెముకగా ఉన్న పథకాన్ని అగాధంలోకి నెడుతున్నారని మంత్రి ఆగ్ర హం వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రాల హక్కు లను కాలరాస్తూ, పేదల కడుపు కొడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# పర్యాటక సంపదకు రాష్ట్రం నిలయం



100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ కాంటెస్ట్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న జయేష్‌రంజన్. ఎండి వల్లూరు క్రాంతి తదితరులు.

## హండ్రెడ్ వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ కాంటెస్ట్‌లకు ఆహ్వానం

## టూరిజం ఎండి వల్లూరు క్రాంతి

**హైదరాబాద్ (బేగంపేట), డిసెంబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంతో పర్యాటక సంపద ఉందని, హండ్రెడ్ వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణా కాంటెస్ట్‌లకు ఆహ్వానం పలుకుతున్నట్లు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని టూరిజం శాఖ ఎండీ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం టూరిజం ప్లాజాలో నిర్వహించిన కార్యక్రమంలో హండ్రెడ్ వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పోస్టర్‌ను జయేష్ రంజన్‌తో కల్సి వల్లూరు క్రాంతి తదిత రులు ఆవిష్క రించారు. అనంతరం క్రాంతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పరిధిలోని వివిధ జిల్లాల్లో ఉన్న టూరిజం ప్రాంతాలైన నేచర్, వైల్డ్‌లైఫ్, ఆర్ట్, కల్చర్, హెరిటేజ్,వాటర్ బాడీస్, కులినరీ, ఫాం, రూరల్ స్టే, రిసార్ట్స్, స్పిరిచ్యువల్, అడ్వెంచర్ ఇలాంటి వాటిని గుర్తించి వాటి చరిత్ర, లోకేషన్, అక్కడికి ప్రయాణ దూరం,ఎంత ఖర్చు అవుతుంది. ఇలా పూర్తి వివరాలను ట్రావెల్ తెలంగాణా కు పంపాలన్నారు.అలా పంపిన వారందరికి కాంటెస్ట్‌లో ఎంపిక చేస్తామన్నారు.ఇందులో మొదటి బహుమతిగా రూ 50వేలు,రెండవ బహుమతి గా రూ30వేలు, మూడవ బహుమతిగా రూ 20వేలు అందజేయడం జరుగు తుందన్నారు. వీటితోపాటు 10 కన్సోలేషన్ బహు మతులు ఉంటాయన్నారు. ఈ కాంటెస్ట్ డిసెంబరు 10న ప్రారంభమైందని, జనవరి 5వరకు ఎంట్రీ చేసుకోవచ్చ న్నారు.విజేతలైన వారికి సంక్రాంతి రోజున బహుమతులు అందజేయ నున్నా మన్నారు. వీకెండ్ వండర్స్ కాంటెస్ట్ కోసం అన్ని జిల్లాల్లో కలెక్టర్ల ద్వారా పోస్టర్లను ఆవిష్క రించనున్నా మన్నారు. కస్టంటూర్స్‌ని ప్రతి ఒక్క రూ వినియోగించుకోవాలన్నారు. ఈ టూర్ లో వినియోగదారుడుకి కావాల్సిన అన్ని సౌకర్యాలు వివిధ రకాలైన ప్యాకేజీలలో అందిం చనున్నా మన్నారు. టూరిస్ట్ డిమాండ్‌కు అనుగుణంగా వారికి కావాల్సిన హోటల్, వాహనం ఇలా ప్రతి ఒక్కటీ అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జీఎం మాన్వీ మహేష్, ప్రియాంక,ఓంప్రకాష్,ఉత్తర మండలం డీసీపీ ఎస్.రష్మీపెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్‌పై ఈట్ రైట్

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** తెలంగాణ వ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖకు చెందిన గురుకులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ సొసైటీల్లో (ఈఎంఆర్ఎస్) ఫుడ్ పాయిజన్ జరగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే కొన్నేండ్లుగా సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఈట్ రైట్ కొనసాగుతుండగా తాజాగా ఎస్టీ గురుకులాల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. ఈ ఈట్ రైట్ కార్యక్రమంలో భాగంగా సురక్ష, పౌష్టికాహారం, శుభ్రమైన గురుకులం పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నది. గతంలో గురుకులాల్లో కుక్ లకు ట్రైనింగ్ ఇవ్వగా, గత 3 నెలలుగా ఈఎంఆర్ఎస్ పరిధిలో పనిచేస్తున్న 300 మంది టీచర్లకు నిపుణులతో ట్రైనింగ్ ఇప్పిస్తుండగా, ఈ ప్రక్రియ చివరి దశకు చేరుకున్నది. వీరిని హెల్త్ వెల్ నెస్ అంబాసిడర్లుగా అధికారులు ఖరారు చేశారు. కాగా రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్ స్టిట్యూషనల్ సొసైటీ పరిధిలో 145 స్కూళ్లు, ఏకలవ్య మోడల్ రెసి డెన్షియల్ సొసైటీ పరిధిలో 23 స్కూళ్లు ఉన్నాయి. ఇందులో సుమారు లక్ష మంది స్టూడెంట్లు చదువుతున్నారు. వీరికి పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు, వాటిలో ఉండే పోషకాలతో కూడిన బుక్ లను అధికారులు అంద జేశారు. అందరూ విద్యార్థులకు కలిపి ఈట్ రైట్ బుక్, 1 నుంచి 5 తరగతి వరకు ది ఎల్లో బుక్, 6 నుంచి 8వ తరగతి స్టూడెంట్స్ కు పింక్ బుక్, 9, 10 స్టూడెంట్స్ కు గ్రీన్ బుక్ అందజేశారు. వారంలో రెండు రోజులు స్టూడెంట్లతో ఈ బుక్ చదివించాలని టీచర్లను సొసైటీ అధికారులు సూచిం చారు. అంతేకాకుండా ఫుడ్ సేఫ్టీ, హెల్త్ ఆఫీసర్లను సైతం గురుకులాల్లో వారానికి ఒకసారి ఈట్ రైట్‌పై టీచర్లు, వార్డెన్లు, స్టూడెంట్స్‌కు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సొసైటీ అధికారులు నిర్ణయించారు.




యాప్‌ను ప్రారంభించి ప్రసంగిస్తున్న ఆచార్య వెలుదండ నిత్యానందరావు, కోట్లహనుమంతరావు, వనజ ఉదయ్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరెడ్డి తదితరులు

# తెలుగు వర్సిటీ యునిక్యాంపస్ యాప్ ఆవిష్కరణ

## విద్యార్థుల కోసం రూపొందించాం: విసి ఆచార్య వెలుదండ నిత్యానందరావు

**హైదరాబాద్ (నాంపల్లి), డిసెంబరు 18, ప్రభాతవార్త :** తెలుగు భాషా, సంస్కృతుల పరిరక్షణకు కట్టుబడివున్న తెలుగు విశ్వవిద్యాలయం విద్యార్థుల సౌకర్యార్థం యునిక్యాంపస్ పేరున ఒక ప్రత్యేక డిజిటల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు నాంపల్లి ప్రాంగణంలో విశ్వవిద్యాలయంలోని నందమూరి తారక రామారావు కళావేదికలో గురువారం యాప్‌ను లాంఛనంగా ఆవిష్కరించి మాట్లాడారు. నేటి ఆధునిక సాంకేతిక డిజిటల్ యుగంలో విద్యావ్యవస్థ కూడా ఆధునికతను అందిపుచ్చుకునే ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఇప్పటి విద్యార్థుల జీవనశైలి పూర్తిగా మొబైల్‌ఫోన్లపై ఆధారపడిన నేపథ్యంలో అవసరమైన సమాచారాన్ని ఒకే వేదికపై అందించాలనే సదుద్దేశంతో ఈ యాప్‌ను రూపొందించామని తెలిపారు. తెలుగు విశ్వవిద్యాలయం తన 40ఏళ్ల చరిత్రలో ఆధునిక సాంకేతికతను మేళవించి విద్యార్థులకు అందించిన ఈ యాప్ ఒక వరంగా నిలిచిపోతున్నందుకు గర్వంగా ఉందని అన్నారు. ఈ ప్రయత్నం ఇతర విశ్వవిద్యాలయాలకు కూడా స్ఫూర్తి ఆదర్శంగా నిలుస్తుందని నిత్యానందరావు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు విశ్వవిద్యాలయ కోర్సుల వివరాలు, సిలబస్, పరీక్షల తేదీలు, చెల్లించాల్సిన ఫీజుల వివరాలు, పరీక్షా ఫలితాలు, నోటిఫికేషన్లు వంటి ఉపయోగకర అంశాలు ఇకపై విద్యార్థుకు వారి మొబైల్‌లోనే అందుబాటులో ఉంటాయన్నారు. భవిష్యత్తులో ఈ యాప్ ద్వారా డిజిటల్ లైబ్రరీ లింకులు, అధ్యాపకులు అందించే లెక్చర్ నోట్స్, పరిశోధనా వ్యాసాలు వంటి పలు విద్యావనరులను కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ ప్రత్యేక యునిక్యాంపస్ యాప్‌ను కొటక్ మహేంద్ర బ్యాంక్ వారి సౌజన్యంతో రూపొందించబడినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొటక్ మహేంద్ర బ్యాంక్ జోనల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, సెంట్రల్ జోనల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి, పబ్లిక్ రిలేషన్ మేనేజర్ వెంకట సత్యప్రసాద్, డైరెక్టర్ శ్రీనివాస్, విశ్వవిద్యాలయం ఆర్థికాధికారి కె.ఎస్.సుహాసిని, పరిపాలనాధికారి నరసింహమూర్తి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి తెలుగు విశ్వవిద్యాలయం అకడమిక్ డీన్ డా. వనజ ఉదయ్ సమన్వకర్తగా వ్యవహరించారు.

# సిఎంకు చిత్తశుద్ధి ఉంటే జడ్పీ, మండల ఎన్నికలు నిర్వహించాలి

## భవిష్యత్‌లో బిజెపిదే తెలంగాణలో పాలన

## బిజెపిఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని విస్మరించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికలను వెంటనే నిర్వహించాలని అప్పుడు ప్రజలు ఏ పార్టీపై విశ్వాసం ఉంచుతున్నారో, ఎవరిపై వ్యతిరేకత ఉందో స్పష్టంగా తెలిపోతుందనీ బిజెపిఎల్పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సవాల్ విసిరారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో గురువారం నిర్వహిం చిన మీడియా సమావేశంలో గత 11 సంవత్సరాలుగా మోదీ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ భారీగా నిధులు కేటాయిస్తోందనీ దాని ఫలితంగానే కాంగ్రెస్,బిఆర్ఎస్ మద్దతుదారులు లక్షలాది రూపాయలతో ఓటర్లను ప్రలోభపెట్టినా తెలంగాణలో గతంలో ఎన్నడు లేని విధంగా అత్యధికంగా సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు గెలుచుకున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా మాత్రమే కాకుండా, తెలంగాణ రాష్ట్రంలో కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాలను బిజెపి ముం దుండి అమలు చేస్తోంది.మోదీ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తించి, ఆశీర్వదిస్తూ నిర్మల్ జిల్లాలో అత్యధిక సీట్లను గెలిపించి పార్టీకి బహు మానంగా ఇచ్చారు. ఇది ప్రజల విశ్వాసానికి స్పష్టమైన నిదర్శనం.రాబోయే రోజుల్లో కూడా రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహా ఫలితాలు వస్తాయని పూర్తి విశ్వాసం ఉంది. ఈ గ్రామ సర్పంచుల ఎన్నికల ఫలితాలు, రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు స్పష్టమైన సంకేతంగా నిలుస్తున్నాయి. ఇవి కేవలం ఆరంభం మాత్రమే, ఈ ఉత్సాహం, ఈ మద్దతు కొనసాగితే, రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా ఈ ఫలితాలు మార్గం సుగమం చేస్తున్నాయనీ అన్నారు.మేమంతా సమిష్టిగా పని చేస్తూ, రాబోయే ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచి తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని విశ్వాసం వ్యక్తంచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందనీ ఆయన అన్నారు. యావత్ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల అసంతృప్తి పెద్ద ఎత్తున వ్యక్తమవుతోంది. నిర్మల్ నియోజకవర్గంలో, మూడు విడతల పోలింగ్‌లో 128 గ్రామ పంచాయతీలకు గాను దాదాపు 80 గ్రామ సర్పంచులను బిజెపి మద్దతుగా గెలిపించినారని వివరించారు.ముధోల్ నియోజకవర్గంలో నిన్న పూర్తయిన ఎన్నికల్లో 178 గ్రామ పంచాయతీలకు గాను 98 గ్రామ పంచాయతీల్లో బిజెపి అనుకూలంగా ఫలితాలు వచ్చాయని చెప్పారు. ఈ ఫలితాలు ప్రజలు కాంగ్రెస్ పాలనను తిరస్కరిస్తూ, భారతీయ జనతా పార్టీపై ప్రజా విశ్వాసం పెరిగిందనడానికి స్పష్టమైన సంకేతాలే.అదేవిధంగా, ఖానాపూర్ నియోజకవర్గంలో కూడా నిర్మల్ జిల్లాకు చెందిన నాలుగు మండలాల్లో బిజెపికి అనుకూలంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. ఖానాపూర్ నియోజకవర్గంలో దాదాపు 36 గ్రామ సర్పంచులను బిజెపి మద్దతుతో గెలిపించారు.మొత్తంగా చూస్తే, నిర్మల్ జిల్లాలో 213 మంది గ్రామ సర్పంచులను భారతీయ జనతా పార్టీ మద్దతుతో ప్రజలు గెలిపించారు. గత రెండు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలన అవినీతిలో మునిగిపోయిందనీ ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమై,ఆరు గ్యారంటీలు, 420 హామీలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా గాడి తప్పిందని ఆయన విమర్శించారు. గ్రామ సర్పంచుల ఎన్నికల తీర్పు, అవినీతిలో కూరుకుపోయిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకతకు స్పష్టమైన ప్రతిబింబం అని ఆయన అభివర్ణించారు.సింబల్స్ లేవని, అధికారం ఉందని చెప్పి గెలిచిన సర్పంచులను కాంగ్రెస్ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేయడం సరికాదని హితవు చెబుతున్నాం.నిజంగా రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే, తక్షణమే మండలపరిషత్,జిల్లా పరిషత్,మున్సిపల్ ఎన్నికలు నిర్వహించితే, అప్పుడు ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై ఎంత వ్యతిరేకత ఉందో స్పష్టంగా బయటపడుతుంది.కేవలం రెండు సంవత్సరాల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇంతటి ప్రజావ్యతిరేకత కూడగట్టుకోవడం రేవంత్ రెడ్డి సర్కార్ వైఫల్యానికి నిదర్శనం అని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరవాలి.ఒకవైపు అవినీతి, మరోవైపు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయని పరిస్థితి.. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కుంభకోణాలు, అవినీతిలో మునిగిపోయి ప్రజలను పట్టించుకోవడం మానేసిందనీ ఆరోపించారు. 213 గ్రామాలలో గెలిచిన సరపంచ్‌లు, ఉప సర్పంచ్లు 1300 మంది వార్డ్ సభ్యులకు గురువారం 19 డిసెంబర్ 2025న నిర్మల్ లో సన్మాన కార్యక్రమం జరగనుందని తెలిపారు.



గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయం లో మీడియాతో మాట్లాడుతున్న ఏలేటి

# ఎసిబి వలలో కారేపల్లి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్

**కారేపల్లి, డిసెంబరు 18, ప్రభాతవార్త:** కారేపల్లి మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ (ఆర్ఐ) దౌలూరి శుభకామేశ్వరిదేవి ఎసిబి వలలో చిక్కారు. ఎసిబి డిఎస్పీ వై. రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి మండలానికి చెందిన ఓ వ్యక్తి దగ్గర ఆర్ఐ శుభ కామేశ్వరిదేవి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ నివేదికను రాసేం దుకు పదివేల రూపాయలు డిమాండ్ చేసింది. దీంతో బాధితుడి వద్దనుండి నగదు రూపంలో లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయింది. బాధితుని ఫిర్యాదుతో కారేపల్లి లోని ఆమె ఇంటి వద్ద ఎసిబి సిబ్బందితో వలవేసి పట్టు కున్న ట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఏదైనా పని చేసేందుకు లంచం అడిగితే ఏసీబీ టోల్‌ఫ్రీ నెంబర్ 1064 నెంబర్‌కు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఫిర్యాదుదారుని వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.






# అల్లూరి జిల్లా నిర్మాణ్ పథకం భేష్..

**- కలెక్టర్ దినేష్‌కుమార్‌ను అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**పాడేరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

విద్యా రంగంలో వినూత్న మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో అమలు చేస్తున్న "సూపర్ 50 ఇన్స్పిరేషన్ ఇంజిన్ ఆఫ్ నిర్మాణ్" కార్యక్రమంపై ముఖ్యమంత్రి ప్రశంసలు కురిపించారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ప్రజెంట్ చేశారు. 90 వేల మంది విద్యార్థులకు లబ్ధి, పదో తరగతి విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఖిమెంటారింగ్ఖి పద్ధతిని కలెక్టర్ దినేష్ కుమార్ ప్రవేశపెట్టారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని ఆశ్రమ పాఠశాలల్లో "టీచింగ్ ఎట్ రైట్ లెవల్" అనే విధానంతో ఖినిర్మాణ్ఖి కార్యక్రమానికి రూపకల్పన చేశారు. తెలుగు, ఇంగ్లీష్, లెక్కలు వంటి సబ్జెక్టుల్లో విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచేలా శిక్షణ నివ్వడంతో ఇప్పటివరకు సుమారు 90 వేల మంది విద్యార్థులు ప్రయోజనం పొందారనీ కలెక్టర్ దినేష్ కుమార్ వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు, విద్యాశాఖ ప్రారంభించే ఇలాంటి వినూత్న కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లే స్వయంగా పర్యవేక్షించి ముందుకు తీసుకెళ్లాలనీ సిఎం సూచించారు. టెక్నాలజీని ఉపయోగించుకుంటూ సరికొత్త ఆలోచనలతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కుప్పంలో ప్రారంభించిన విలువల బడి తరహాలోనే, చదువుతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలు మరియు క్రీడలను నేర్పించాలని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులు కేవలం రాష్ట్రానికే కాదు, యావత్ ప్రపంచానికి భవిష్యత్ ఆస్తులని, వారిలో గొప్ప పరివర్తన తీసుకురావాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు. అల్లూరి జిల్లాలో విజయవంతమైన ఈ నిర్మాణ్ మోడల్‌ను మరింత మెరుగుపరిచి, ఇతర ప్రాంతాల్లో కూడా అమలు చేసేలా కలెక్టర్లు చొరవ చూపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.





## ప్రపంచధ్యాన దినోత్సవంపై ఆర్ట్ ఆఫ్ లివింగ్ అవగాహన

**కొయ్యూరు డిసెంబర్ 18 ప్రభాతవార్త**



ఈ నెల 21 వ తేదీన ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు పరమ పూజ్య గురువులు శ్రీశ్రీ రవిశంకర్ స్థాపించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధులు యోగ ద్యానం పై అవగాహన కల్పించి ద్యానం చేయించారు.యోగ ద్యానం చేయడం వలన మనస్సు ను అదుపులో ఉంచుకోవచ్చని దాని ద్వారా విద్యార్ధులు మానసిక ఒత్తిడి తగ్గించుకొని విద్యలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ జలుమూరి వెంకట గిరిబాబు అన్నారు.21 వ తేదీన రాత్రి 8.30 కి శ్రీ శ్రీ రవిశంకర్ గారితో ఆన్లైన్ ద్యానం కార్యక్రమం లో పాల్గొనాలని సూచించారు.చిన్న వయస్సు నుండే యోగ ద్యానం అభ్యాసం చేయడం మంచిదని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. సుధ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ సభ్యులు జలుమూరి వెంకట గిరిబాబు, కె హరిదేవ్,కళాశాల ప్రిన్సిపాల్ కె.సుధ,ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ డా. వి.కె.టి.మహాలక్ష్మీ, పిడి ఎల్ రవణమ్మ, కళాశాల సిబ్బంది, 250 విద్యార్థినులు పాల్గొన్నారు.

## పసుపు రైతులకు పసుపు ప్రాసెసింగ్ యూనిట్లు పంపిణీ చేయాలి

**హుకుంపేట, డిసెంబర్ 18,ప్రభాతవార్త**



మండలంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర, మండల కార్యదర్శి టి క్రిష్ణరావు జీకే మండ పంచాయతీ గడ్డిమర్రి గ్రామంలో ఆదివాసులు పండిస్తున్న పసుపు పంటలను గురువారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతంలో పండిస్తున్న ఏజెన్సీ బంగారం పసుపు కిలో రూ.200 కొనుగోలు చేస్తే తప్పా రైతులకు గిట్టుబాటు రాదన్నారు.ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులకు ప్రభుత్వం ప్రాసెసింగ్ యూనిట్లు పంపిణీ చేయాలని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని ఎత్తివేసి ఉపాధిహామీ పథకంగా మార్చడాన్ని ఆదివాసి గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాలైన జివో నంబర్3 తదితర హక్కులు తొలగించడంతో ఆదివాసీ ప్రజలకు నిరుద్యోగులకు తీవ్రఅన్యాయం జరిగిందన్నారు.ఉపాధిహామీ చట్టంరక్షణకు పోరాటం చేయాలని గిరిజన సంఘంపిలిపు నిస్తుందన్నారు.కార్యక్రమంలో పసుపు రైతులు పాల్గొన్నారు.

## పాఠశాల సౌకర్యాలపై ఎస్టీ కమిషన్ సభ్యుడు సాయిరాం ఆగ్రహం

**డుంబ్రిగుడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



అరకులోయ నియోజకవర్గం, డుంబ్రిగుడ మండలం, బిజుమరవలస పాఠశాలలో కనీస వసతులు లేకపోవడంపై ఎస్టీ కమిషన్ సభ్యులు కిల్లో.సాయిరాం ఆగ్రహం వ్యక్తం చేసారు. గురువారం డుంబ్రిగుడ మండలంలో ఎస్టీ కమిషన్ సభ్యుడు సాయిరాం పర్యటించారు. ఈ సందర్భంగా బిజుమరవలస గ్రామంలో ఉన్న పాఠశాల సందర్శించి అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సాయిరాం మాట్లాడుతూ మూడు గ్రామాలకు బిజుమరవలస లో ఒకే పాఠశాల ఉందని, పాఠశాలలో తాగునీరు విద్యుత్ సదుపాయం లేదని చెప్పారు. ప్రకృతి ఒడిలో ఉన్న పల్లెల్లో నేటికీ కనీస సౌకర్యాలు లేక గిరిజనులు పడుతున్న అగచాట్లు వర్ణనాతీతమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో కమిషన్ సభ్యులతో పాటు చినలబుడు మాజీ సర్పంచ్ వంతల పూర్ణ, టీడీపీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బురిడి సోమ నాయుడు, సెంట్రల్ కాఫీ బోర్డ్ సభ్యులు టి విశ్వనాథం, తాజంగి టీడీపీ యువ నాయకులు కొర్రా కిరణ్, పెదబయలు గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పూజారి లక్ష్మీనారాయణ, అరకు వ్యాలీ టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కిల్లో మోహన్ దాస్, వార్డు సభ్యులు కిల్లో లక్ష్మీ, పై రామనాయుడు మరియు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**హుకుంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



మండలంలోని పట్టాం పంచాయతీ కుమ్మరి పుట్టు గ్రామంలో గురువారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. స్థానిక పాస్టర్ కె. యోహాను ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. క్రిస్మస్ సందర్భంగా ముందుగా కేక్ కటింగ్ నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. చిన్నారులు ప్రత్యేక క్రిస్మస్ గీతాలు ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు. క్రిస్మస్ చెట్టును ఏర్పాటు చేసి ఎగ్జిబిషన్ ద్వారా వాటి ఒక ప్రత్యేకతను వివరించారు. అనంతరం ముఖ అతిథిగా పాల్గొన్న పాస్టర్ జాకబ్ వాక్యసందేశం అందిస్తూ, క్రిస్మస్ ప్రేమ, శాంతి, దయలకు ప్రతీక అని తెలిపారు. లోక రక్షకుడైన యేసుక్రీస్తు జన్మించిన ఈ పవిత్ర దినం ప్రతి ఒక్కరి హృదయంలో నూతన ఆశను నింపుతుందని, ఆయన చూపిన ప్రేమ, క్షమ, సేవలను జీవితంలో ఆచరించాలని బోధించారు. అనంతరం హుకుంపేట మండల ఫెలోషిప్ అధ్యక్షులు కె. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, సమాజంలో ఉన్నవారికి సహాయం చేయడం, అందరితో ఐక్యతగా జీవించడం ద్వారా నిజమైన క్రిస్మస్ ఆత్మను ప్రతిబింబించవచ్చని అన్నారు. ఈ క్రిస్మస్ ప్రతి కుటుంబానికి ఆనందం, సమాధానం, దేవుని ఆశీర్వాదాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజారావు, పి. సమాయేలు, ఎస్. జాన్ విక్టర్, బి. సమాయేలు, మల్లన్న, డేవిడ్ ప్రసాద్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## చినలబుడు గ్రామంలో భారీగా టిడిపిలోకి చేరికలు

**అరకు రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



అరకులోయ మండలంలోని చినలబుడు పంచాయతీ పరిధిలోని గొందివలస, దొర వలస, గ్రామాల్లో గురువారం తెలుగుదేశం పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. టిడిపి సీనియర్ నాయకుడు కిల్లో శ్యామ్, ఆధ్వర్యంలో జిల్లా టిడిపి పార్టీలో చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి అరకు నియోజకవర్గం ఇన్ఛార్జి సియ్యారి దొన్నుదొర పాల్గొని పార్టీలో చేరిన వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అరకు టిడిపి ఇన్ఛార్జి సియ్యారి దొన్ను దొర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలు ప్రశంసిస్తున్నారని, ఈ అభివృద్ధి పనులను చూసి వైసిపి నాయకులు, ఇతర పార్టీల నాయకులు కార్యకర్తలు ఆకర్షితులై అభివృద్ధిలో భాగస్వామి కావాలని వారు కోరుకుంటూ టిడిపి పార్టీలో తీర్థం పుచ్చుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో చిన్నాలబుడు టిడిపి నాయకులు మాజీ ఎంపీటీసీ గొల్లోరి సుబ్బారావు, మాజీ ఎంపీటీసీ కిల్లో దయ, టిడిపి సీనియర్ నాయకుడు బురిడీ గోకుల్ దాస్, బుద్ది పరమానందం వార్డ్ మెంబర్, తామల్ల కన్నయ్య వార్డ్ మెంబర్, గొల్లూరి రాజు, మజ్జి నారాయణ, పంచాయతీ కమిటీ అధ్యక్షుడు భగత్ రాం, గ్రామ కమిటీ అర్జున్, కమిటీ మెంబర్ మధుసూదన్, కిల్లో బసవరావు, లోకో సీతారాం, సింహాద్రి, కొల్లూరి జగబంధు, కిల్లో బాబురావు, పొద్దు మోహన్, ముసిరి అప్పన్న, తామల భీమరాజు, గుమ్మడి రామన్న, కుర్ర సుబ్బారావు, సోమన్న తామల సోమన్న, కోటోయి పోలన్న, తామల జగబంధు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించేవర ఇక్కడే కొనసాగించాలి

**వి.ఆర్.పురం,డిసెంబర్ 18, ప్రభాతవార్త**



పోలవరం ప్రాజెక్ట్ బైరవపట్నం పునరావాస కాలనీల్లో తమకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేవరకు తమను ఇక్కడే కొనసాగించాలని, జీడిగుప్ప గ్రామ పంచాయతీ పరిధిలోని ముంపు గ్రామాల ప్రజలు అధికారులకు మొరపెట్టుకున్నారు. ఈ మేరకు గురువారం జీడిగుప్ప సచివాలయం వద్దసర్పంచ్ మూట్ల.బాలరాజు అధ్యక్షతన, అధికారులు నిర్వాసితుల ఓట్ల బదికై సమావేశం నిర్వహించారు. సమావేశానికి భైరవపట్నం లోని ఆర్.అండ్.ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న, జీడిగుప్ప గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల నిర్వాసితులు హాజరయ్యారు. అక్కడి పునరావాస కాలనీల్లో తమకు నీడ తప్ప ఎలాంటి వంటి ఆధారాలు లేవని, కాలనీలు కల్పించారుకాని, అక్కడ ఇంత వరకు ఎటువంటి మౌలిక వసతులు కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకోసం అక్కడ అన్ని వసతులు తమకు సమకూరే వరకు తమ ఓట్లు, ఆధార్, రేషన్ కార్డు అన్ని ఇక్కడే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. అంతే కాకుండా త్వరలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లోను తాము ఇక్కడే ఓట్లు వేస్తామని ఆమేరకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సమావేశంలో పీసా కమిటి సభ్యులు కదల.కొండారెడ్డి, వల్ల.గణపతి రెడ్డి, కోట్ల.ఆనంద రెడ్డి, కనుగుల.హేమలత, కెచ్చల.హరినాథ్ రెడ్డి, కనుగుల.పెద్ద శ్రీనివాస్ రెడ్డి, జీడిగుప్ప గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, సచివాలయ సిబ్బంది, జీడిగుప్ప గ్రామస్తులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన

**అరకురూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



సైబర్ నేరాలపై పోలీసుల ఆధ్వర్యంలో గురువారం మండలంలోని యండపల్లి వలస సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాలలో అవగా హన కార్యక్రమం జరిగింది. సైబర్ క్రైమ్ సీఐ వెంకటరమణ, అరకు సీఐ ఎల్ హిమగిరి ఈ కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా సైబర్ క్రైమ్ సీఐ వెంకటరమణ, అరకు సీఐ ఎల్ హిమగిరి విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలకు దూరంగా ఉండి, సైబర్ నేరాల గురించి జరుగుతున్న మోసాల గురించి తల్లిదండ్రులకు,గ్రామస్తులకు తెలియజేయాలని సూచించారు. అలాగే సైబర్ నెరగాళ్ల మీ ఐడి పాస్వర్డ్ ఎలా హ్యాంగ్ చేస్తారో తెలుసుకోవాలి, కమిషన్ ఆశ చూపించి కేసుల్లో ఇరికిస్తారన్నారు. ఎవరైనా సైబర్ మోసలకు మోసపోయిన వెంటనే సైబర్ ఫిర్యాదుల కోసం 1930 కి కాల్ చేయాలని, విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ బిందు, కరస్పాండెంట్ సిస్టర్ రూబీ, సిబ్బంది శ్రీను, వెంకట్రావు, కృష్ణారావు, లవకుశ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళాసంఘాల బడ్జెట్‌పై శిక్షణ

**రాజవొమ్మంగి, డిసెంబరు 18, ప్రభాతవార్త**



మహిళా సంఘాల ఆర్థిక, సామాజిక అవసరాలపై బడ్జెట్ ప్రణాళికపై శిక్షణా కార్యక్రమం రాజవొమ్మంగి మండల మహిళా సమైక్య కార్యాలయంలో మండల సమాఖ్య కార్యదర్శి దేవి అధ్యక్షతన మూడో రోజు గురువారం కొనసాగింది. ఐబిడి పియం కనకారావు మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులందరూ కూడా రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో వారికి కావలసినటువంటి అవసరాలకు వారే ప్రణాళికను ఎలా తయారు చేసుకోవాలనే విషయంపై వివరించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు సాగిన దేవి, ఎల్లం మంగ, కోసూరి లక్ష్మీ, పప్పుల పైడమ్మ, ఐ బి ఏ పి యం మధు,ఆరు మండలాల ఏపీఎంలు, సీసీలు, ఎల్సిలు అకౌంటెంట్లు పాల్గొన్నారు.

## కార్యదర్శికి ఘన సన్మానం

**రాజవొమ్మంగి, డిసెంబరు 18, ప్రభాతవార్త**



లోదొడ్డి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ పదోన్నతిపై వెళుతున్న హేమశ్రీ ని గురువారం లోదొడ్డి పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లోతా రామారావు మాట్లాడుతూ లోదొడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శిగా హేమ శ్రీ మూడున్నర సంవత్సరాలు ప్రజలకు సేవలు అందించారని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఆసమస్య పరిష్కారానికి వెంటనే కృషి చేసారన్నారు. ఇదే సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ గా పనిచేసిన అడ్డతీగల మండలం దుచ్చర్తి కి బదిలీ లో వెళ్లిన కృష్ణారెడ్డి ని కూడా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పొత్తూరి సత్యనారాయణ, కోటంశెట్టి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,వీఆర్వో చదల వెంకటరెడ్డి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి,ఆశ వర్కర్లు, ఏఎన్ఎం లు శ్రీనివాస్, సత్యనారాయణ, తేజ, కృష్ణ,రాజేశ్వరి,భవాని, గంగ పాల్గొన్నారు.

## పల్స్‌పోలియో నూరుశాతం పూర్తయ్యేలా కృషిచేద్దాం: ఎంపిపి

**రాజవొమ్మంగి, డిసెంబరు 18, ప్రభాతవార్త**



ఈనెల 21 న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో మండలంలో నూరు శాతం పూర్తి కావడానికి అందరూ కృషి చేద్దామని ఎంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. గురువారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంపై ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మూడు పి.హెచ్.సిల పరిధిలో 2,696 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి 67 బూత్‌లు, 9 రూట్లు, 7 మొబైల్ ద్వారా వైద్యశాఖ ప్రణాళిక ను రూపొందిందించిదన్నారు. జడ్డంగి డా. పావని మాట్లాడుతూ ప్రక్క దేశాల్లో పోలియో కేసులు నమోదు అవుతున్నాయన్నారు. ఆ ప్రభావం మనకు రాకుండా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమన్నారు. కార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మీ, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి, ఎంపిడిఓ లోకులయాదగిరేశ్వరరావు, యం.ఇ.ఓ సత్యనారాయణ దొర, వైద్యా ధికారులు డా. సుష్మ,డా.పావని,సర్పంచులు కొంగర మురళీ కృష్ణ, చీడి శివ,దాసరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న అలహాబాద్ హైకోర్టు జడ్జి మనీష్ కుమార్ నిగమ్

**పాడేరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారిని అలహాబాద్ హైకోర్టు జడ్జి మనీష్‌కుమార్ నిగమ్ కుటుంబ సభ్యులతో గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన వారికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు,కమిటీసభ్యులు హరి,రామకృష్ణ, ప్రసాద్ నాయుడు,బోనంగి రమణ, ఘన స్వాగతం పలికారు.ఆలయంలో ప్రత్యేకపూజలు అనంతరం ప్రత్యేక జ్ఞాపక అందజేశారు.

## కేజిబివిని సందర్శించిన సమగ్ర శిక్షా జీసిడిఓ కవిత

**అరకులోయ,డిసెంబర్ 18, ప్రభాతవార్త :**



అరకులోయ మండలం లోని యండపల్లి వలస కేజీబీవీ ని గురువారం సమగ్ర శిక్ష జి సి డి ఓ కవిత సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ప్రవేశపెట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు ను పర్యవేక్షించారు. పాఠశాల తరగతి గదులను సందర్శించి పిల్లలతో మాట్లాడి, ఏ విధంగా చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో ఆమె మాట్లాడుతూ 10 వ తరగతి వంటి ముఖ్యమైన పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు గాను, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి గాను విద్యాశాఖ వందరోజుల యాక్షన్ ప్లాన్ ను అమల్లోకి తీసుకు వచ్చిందని చెప్పారు. దీని వలన విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి అవకాశం ఉంటుందన్నారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేకంగా దృష్టి సారించడం జరుగుతుందని తెలియజేశారు. వందరోజుల యాక్షన్ ప్లాన్ వలన విద్యార్థుల్లో పురోగతి వచ్చిందా లేదా అన్న అంశంపై గత మూడు రోజులుగా అల్లూరి జిల్లాలోని పెదబయలు, హుకుంపేట,జికె వీధి,జి మాడుగుల, డుంబ్రిగుడ, అరకులోయ కేజీబీవీలను సందర్శించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె కృష్ణకుమారి, లత పాల్గొన్నారు.

## జిల్లాలో 400 మంది పట్టు పరిశ్రమ రైతులకు లబ్ది:జేసి

**పాడేరు,డిసెంబర్18, ప్రభాతవార్త**



అల్లూరు జిల్లా పట్టు పరిశ్రమ ప్రధాన కార్యాలయంలో స్కిల్ సమగ్ర2 పథకంపై పట్టు రైతులకు అవగాహన సదస్సులో పాల్గొన్న ఇంచార్జి జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూ జపేర్కొన్నారు. గురువారం ఉదయం జిల్లా పట్టు పరిశ్రమ కార్యాలయంలో జరిగిన పట్టు పరిశ్రమ రైతుల అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో 1954 పాడేరు డివిజన్ లో చింతపల్లి, అరకు పాడేరు లో మొదటి గా పట్టు పరిశ్రమను విరివిగా చేపట్టి రాష్ట్రంలోనే పట్టు ఉత్పత్తిని ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో అధిక పట్టుగుళ్లను సరఫరా చేసామన్నారు. 2014 సంవత్సరం నుండి ఇంతవరకు రైతులు ఇతర పంటల వైపు మొగ్గు చూపకుండా పట్టు పరిశ్రమ పంట లో నిమగ్నమై పట్టుగుళ్ల దారం ఉత్పత్తి చేస్తున్నారన్నారు. పట్టు పరిశ్రమ శాఖలో పదవి విరమణ ద్వారా ఉద్యోగుల సంఖ్య తగ్గడం వల్ల పట్టు పరిశ్రమ రైతులకు పట్టుపురుగుల ఉత్పత్తి తగ్గిందని గత మూడు సంవత్సరాల నుండి పట్టు రైతులకు అవగాహన కల్పిస్తూ పట్టు ఉత్పత్తిలో 400 మంది రైతు లతో సుమారుగా 800 ఎకరాలలో పట్టుపురుగుల మలబార్ సాగు చేస్తున్నమన్నారు. కార్యక్రమంలో జిల్లా పట్టు పరిశ్రమ అధికారి కె. అప్పారావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బి ఎస్ నందు, రైతులు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మూగబోయిన సెల్ సిగ్నల్ వినియోగ దారులకు తప్పనితిప్పలు

**డుంబ్రిగుడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



మండలంలోని కంద్రుం గ్రామ పంచాయతీలు గల బీఎస్ఎన్ఎల్ సేవలు నెల రోజులుగా మూగబోయింది. వినియోగదారులకు,ఆ పంచాయతీ పరిధిలోని విధులు చేపడుతున్న ఉద్యోగులకు తిప్పలు తప్పడం లేదు. ఆ పంచాయతీ పరిధి వినియోగదారులు, ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఉద్యోగులకు ముఖ ఆధారిత హాజరు కావడం, రోజు వారి సేవల కల్పనలో తీవ్ర ఆటంకంతో ఇక్కట్లకు గురువుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో బీఎస్ఎన్ఎల్ సేవల పట్ల వినియోగదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి బీఎస్ఎన్ఎల్ సేవల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని స్థానికులు, ఉద్యోగులు కోరుతున్నారు.

## నేడు జిల్లా వ్యాప్త నిరసనలు: ఉపాధి హామీ రద్దుపై సిపిఎం పిలుపు

**పాడేరు,డిసెంబర్18, ప్రభాతవార్త**




మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలకు నిరసనగా ఈనెల 19వ తేదీ గురువారం అన్ని మండలంలో గాంధీ విగ్రహాలవద్ద సత్యాగ్రహ, మౌనదీక్షలతో నిరసన తెలియజేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని సి. పి. ఎం పార్టీ అల్లూరి జిల్లా కమిటీ కార్యదర్శి పి. అప్పల నరస ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ కి చట్టబద్ధ హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (విబిజి ఆర్ఎమ్ జి) పేరుతో ఉపాధిహామీ పథకానికి "రాంరాం" పలకనున్నారని పేర్కొన్నారు. ఈ నెల 19వ తేదీ గాంధీజీ విగ్రహాల వద్ద సిపిఎం చేస్తున్న నిరసనల్లో పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని రాష్ట్ర కమిటీ కోరింది. ఈ ప్రెస్ మీట్ లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎల్. సుందర్ రావు, వి.దాస్ పాల్గొన్నారు.

## పిపిపి విధానంపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన

**పాడేరు,డిసెంబర్18, ప్రభాతవార్త**




రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు పిపిపి విధానాన్ని జివో నెం: 590, 107 108లు రద్దు చేయాలని కోరుతూ బుదవారం పాడేరు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ: ప్రభుత్వ నూతన వైద్య కళాశాలల్లో పబ్లిక్‌ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పిపిపి) విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రమాదకరమైనది. ఈ విధానం సామాజిక న్యాయం, విద్యార్థుల హక్కులు, ఉపాధి భద్రత, పేద, మధ్యతరగతి వర్గాల భవిష్యత్తుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు చూపుతుందన్నారు. ఇది రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలకు విరుద్ధమై, సామాజిక వర్గాల అభ్యున్నతికి భంగం కలిగించే చర్య. రాష్ట్రంలోని 10 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం జీవో నంబర్ 590ని జారీ చేయడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కూడ రాధాకృష్ణ, పెట్ల పోతురాజు, సింహాచలం, ఉల్లి సూరిబాబు, అమర్, దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫర్ యు ఫ్రెండ్స్ చారిటీ స్టేషనరీ పంపిణీ

**కొయ్యూరు డిసెంబర్ 18 ప్రభాతవార్త**



మండలంలోని, డౌనూరు పంచాయతీ, ముల్లమెట్ట గ్రామంలో విజయవాడ మంగళగిరి కి చెందిన ఫర్ యు ఫ్రెండ్స్ ఛారిటీ నుండి పుష్ప, వారి మిత్ర బృందం స్టూడెంట్స్ కి బుధవారం స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు టి మల్లేష్, ఈశ్వర్, రాహుల్, రాంబాబు. స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు జి. సింహాచలం పాల్గొని, చారిటీ యొక్క ఉదార స్వభావాన్ని, సేవా గుణాన్ని కొనియాడారు.